ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
శనివారం 12 ఆగస్టు 2017 • 16



జిల్లాలో కొన్నిచోట్ల వర్షం కురిసింది. పిఠాపురం, కాకినాడ, మండపేట తదితర చోట్ల భారీ వర్షం పడింది. మండపేటలో వాన దృశ్యమిది...

నామినేషన్లు 530

బీజేపీకి 9

నగర పంచాయతీపై ఏసీబీ దాడి.. లంచంతో దొరికిన మేనేజర్

- 7లో



నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు



కదన కుతూహలం

సొంత గూడు

టీడీపీలో డివిజన్ల వారీగా గెలుపు బాధ్యతలు .. అధిష్ఠానం పరిధిలో మేయర్ అభ్యర్థి ఎంపిక

బీజేపీకి 9 డివిజన్లపై టీడీపీ కేడర్‌లో అభ్యంతరం.. వైసీపీ తరపున విజయసాయి, బొత్స, చెవిరెడ్డి

16వ తేదీ నాటికి పది మంది ఎమ్మెల్యేలు రాక

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ)
కాకినాడ స్మార్ట్ సిటీలో గెలిచి తీరాలన్న పట్టుదలతో టీడీపీ, వైసీపీలు వ్యూహాలకు పదునుపెడుతున్నాయి. ఇరు పార్టీలూ తమ ముఖ్యనేతలను రంగంలోకి దించి ఇప్పటికే ప్రణాళికలు రూపొందించుకున్నారు. 48 డివిజన్లలో బలమైన అభ్యర్థులను దించాలన్న యత్నంతో వైసీపీ తరపున విజయసాయిరెడ్డి నాలుగు రోజులుగా ఇక్కడే ఉండి - మిగతా 15లో

కూల్చేశారు!



ధ్వంసం చేస్తున్న కట్టడాలు

అక్రమకట్టడాలు, ఆక్రమణలపై ఉక్కుపాదం

18 నెలల్లో 74 సెల్లార్స్ తొలగింపు

130 అక్రమ కట్టడాల కూల్చివేత

రాజమహేంద్రి కమిషనర్ విజయరామరాజు ప్రత్యేక దృష్టి

(ఆంధ్రజ్యోతి - రాజమహేంద్రవరం)
ఇక భవన నిర్మాణాలు పట్టణ ప్రణాళిక ప్రకారమే ఉండాలి. నిబంధనలు కచ్చితంగా అమలు చేయాల్సిందే. ప్రభుత్వ భూములను రోడ్ల మార్జిన్లను కూడా ఆక్రమించుకోడానికి వీల్లేదు. ఇది చెప్పడం కాదు, ఆచరణలో చూపించారాయన. ఆయనే రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ వి విజయరామరాజు. ఆయన బాధ్యతలు స్వీకరించిన తర్వాత అక్రమ కట్టడాలు, ఆక్రమణలపై ఉక్కుపాదం - మిగతా 15లో



కాకినాడ కచ్చేరిపేటలో నిర్మించిన జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ గృహ ప్రవేశం శుక్రవారం రాత్రి జరిగింది. గుమ్మడికాయ కొడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, దేవుడి చిత్రపటాలతో డిప్యుటీ సీఎం చినరాజప్ప, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు తదితరులు

రైల్ కార్పొరేషన్ పరిధిలో..

కోటిపల్లి-నరసాపురం ప్రాజెక్టు.. నిధులున్నా పురోగతిలేని రైల్వేలైన్ నిర్మాణం


కార్పొరేషన్ వల్ల ప్రాజెక్టుకు మోక్షం కలిగేనా.. వేగంగా రైల్వే భూసేకరణ సర్వే

(ఆంధ్రజ్యోతి-అమలాపురం)
దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ నిర్మాణం ఇకపై ఏపీ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ పర్యవేక్షణలో జరగనుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టే ఈ ప్రాజెక్టు కార్పొరేషన్ పరిధిలోకి వెళ్లనుంది. గత మూడు కేంద్ర రైల్వే బడ్జెట్‌లలో రూ.650 కోట్లకు పైబడి నిధులు - మిగతా 15లో



మినీ లోకం





అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో శుక్రవారం 1022 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.10లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.లక్షా27వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	18
ఓల్డ్‌సీసీ	47	15
న్యూసీసీ	47	10
ప్రకాశ్‌సదన్	86	12
ఎస్‌జీహెచ్	59	8
హరిహరసదన్	140	45
సత్యనికేతన్	60	25
వనదుర్గ	12	5



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి శుక్రవారం 962మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.32404 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.13498 వచ్చినట్టు ఇన్‌చార్జి ఆలయసహాయ కమిషనర్ ఎం.లక్ష్మీనారాయణ తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	63
రిటైల్	77
విత్‌స్కిన్	108
స్కిన్‌లెస్	127

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.46
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.46

అల్లం వెల్లుల్లి పేస్ట్... వెల్లుల్లి రేకలు... కీరదోస ముక్కలు

ఫామ్ టు హోమ్!



విక్రయాల కోసం ప్యాక్ చేసిన అల్లం వెల్లుల్లిపేస్ట్, కీరదోస ముక్కలు, స్వీట్‌కార్న్ మొక్కజొన్నపొత్తులు

రైతుబజార్లలో 'ఫామ్ టు హోమ్' ద్వారా విక్రయాలు

మార్కెటింగ్‌లో వినూత్న ప్రయోగాలు చేస్తున్న రైతుబజార్ల అధికారులు

రాజమహేంద్రవరం అర్బన్: జిల్లా రైతుబజార్ అధికారులు మార్కెటింగ్‌లో వినూత్న ప్రయోగాలు చేస్తున్నారు. ఇప్పటికే తాజా కూరగాయలను రైతులే నేరుగా ఫామ్ టు హోంపేరుతో ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి విక్రయాలు చేస్తుండగా, తాజాగా మరో సరి కొత్త కార్యక్రమానికి రాజమహేంద్రవరంలో శ్రీకారం చుట్టారు. తాజా కూరగాయలతో పాటు నాన్ వెజ్ కూరల్లోనూ, వెజిటేరియన్ మషాలా వంటల్లోనూ తప్పనిసరిగా వాడే అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను ఇళ్ల వద్దే విక్రయించేందుకు రంగం సిద్ధం చేశారు. అల్లం వెల్లుల్లి పేస్ట్‌తోపాటు శుభ్రం చేసిన వెల్లుల్లి రెబ్బలు, కీరదోస ముక్కలను ప్యాక్‌చేసి విక్రయించేందుకు నిర్ణయించారు. రాజమహేంద్రవరంలో మొత్తం ఏడు రైతుబజార్లు ఉండగా ప్రయోగాత్మకంగా తొలిసారి గణేష్‌చౌక్ రైతుబజార్ ద్వారా ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. ఫామ్ టు హోమ్ రైతులే వీటిని కూడా విక్రయిస్తారు. ప్రస్తుతం గణేష్‌చౌక్ రైతుబజార్ నుంచి వారానికి రెండురోజులు ఫామ్ టు హోం పద్ధతిలో రైతులు కూరగాయల విక్రయాలు చేస్తున్నారు. బుధ, గురు వారాల్లో ఒక ప్రత్యేక వాహనంలో తాజా కూరగాయలు తీసుకెళ్లి నిర్దేశిత ప్రదేశాల్లో విక్రయిస్తున్నారు. బుధవారం గోరక్షణపేట ఎంకే బిల్డింగ్స్, రామకృష్ణా థియేటర్ వెనుక ఎండోమెంట్ కాలనీ, గానుగవీధి, అన్నపూర్ణమ్మపేట రైల్వేగేటు సెంటర్‌లోను, గురువారం విద్యానగర్, మల్లికార్జున నగర్, సీటీ ఆర్ఐ క్వార్టర్స్, జడ్జిబంగ్లా రిజర్వాయర్ వాటర్ ట్యాంకులు వద్ద కూరగాయల విక్రయాలు చేస్తున్నారు. ఇప్పటికే ఈ విధానంలో కూరగాయల విక్రయాలు సక్సెస్ కావడంతో రైతుబజార్ల రాష్ట్ర సీఈఓ సూచనల మేరకు జిల్లా ప్రత్యేకాధికారి బి.రామచంద్రరావు ఈ వినూత్న ఆలోచనకు రంగం సిద్ధం చేశారు.

ఇది ఎలా అంటే...

గణేష్‌చౌక్ రైతుబజార్ ద్వారా మూడు రోజులక్రితం దీన్ని ప్రారంభించారు. అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను 100 గ్రాములు, 200 గ్రాములు ప్యాకెట్లలో విక్రయిస్తారు. 100 గ్రాములు ధర రూ.13, 200 గ్రాములు ధర రూ.26గా నిర్ణయించారు. వెల్లుల్లి రేకలు (శుభ్రం చేసి ప్యాక్ చేసినవి) 100 గ్రాములు రూ.8 ధర పెట్టారు. కిలో రూ.80గా నిర్ణయించారు. ఇక కీరదోస ముక్కలను కూడా ప్యాక్ చేసి అమ్ముతున్నారు. ప్యాకెట్ రూ.10లకు విక్రయిస్తున్నారు. తాజా అల్లం వెల్లుల్లి పేస్ట్, వెల్లుల్లి రేకలకు గృహిణుల ఆదరణ బాగా ఉంటుందని భావిస్తున్నారు. కీర దోస ముక్కలకు వాకర్స్ వంటి వర్గాల నుంచి డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తున్నారు. గణేష్‌చౌక్ రైతుబజార్‌లో స్వీట్‌కార్న్ మొక్కజొన్న పొత్తుల విక్రయాలను కూడా ఇటీవల ప్రారంభించారు. ఒక ప్రత్యేక కౌంటర్ పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఉడకబెట్టిన పొత్తు ఒకటి రూ.15లకు, పచ్చిది రూ.10లకు అమ్ముతున్నారు. వీటికి మంచి డిమాండ్ ఉందని రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ శ్రీనివాస్ తెలిపారు.

రైతు కనీస ఆదాయం రూ.10వేలు పైనే ఉండాలి


ఎంతో శ్రమకోర్చి పంటలు పండించే రైతుకు నెలకు కనీస ఆదాయం రూ.10వేల పైనే ఉండాలనే ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. గణేష్‌చౌక్ రైతుబజార్ ద్వారా అల్లం వెల్లుల్లి పేస్ట్, వెల్లుల్లి రేకలు, కీరదోసను ప్రయోగాత్మకంగా ప్రారంభించాం. డిమాండ్ మేరకు దశలవారీగా అన్ని ప్రాంతాల్లోనూ వీటి అమ్మకాలు విస్తరిస్తాం.

బి.రామచంద్రరావు, రైతు బజార్ల జిల్లా ప్రత్యేకాధికారి

'శ్రీకృష్ణాష్టమి 14న జరుపుకోవడమే శాస్త్రసమ్మతం'

అమలాపురం రూరల్: ఈ ఏడాది శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఎప్పుడు జరుపుకోవాలన్న సందిగ్ధత నెలకొంది. కొందరు పంచాంగకర్తలు, పండితులు ఈనెల 14వ తేదీ సోమవారమే శ్రీకృష్ణాష్టమిని జరుపుకోవాలంటే.. శ్రీకృష్ణ జయంతిని ఈనెల 15న జరుపుకోవాలని మరికొందరు వాదిస్తున్నారు. ఇప్పటివరకు పూర్వగణితం, దృక్‌గణితం అనుసరించే పంచాంగకర్తల మధ్య సమన్వయం లేకపోవడంతో పుష్కరాలు మొదలుకుని పలు పండుగల విషయాల్లో ఎన్నో సమస్యలొచ్చాయి. కానీ ఇప్పుడా పరిస్థితి లేకపోయినప్పటికీ శ్రీకృష్ణాష్టమి ఎప్పుడు జరుపుకోవాలో తెలియని అయోమయ పరిస్థితిని కొందరు కల్పించారు. పంచాంగ సరళి నిర్ణయం మేరకు ఈనెల 14న శ్రీకృష్ణాష్టమిని జరుపుకోవడమే శాస్త్రసమ్మతమని పంచాంగకర్తలు చెబుతున్నారు. ప్రముఖ పంచాంగ కర్త తంగిరాల వారు ఈనెల 14న శ్రీకృష్ణ జన్మాష్టమిని జరుపుకోవాలని, 15న గోకులాష్టమి, శ్రీకృష్ణజయంతిని జరుపుకోవాలని రాయడం విశేషం.


అర్ధరాత్రి జన్మించిన కృష్ణభగవానుడు



శ్రీకృష్ణ భగవానుడు అష్టమి తిథిలో రోహిణి నక్షత్రంలో అర్ధరాత్రి వేళ జన్మించాడు. అందువల్ల 14వతేదీ రాత్రి అష్టమి ఉన్నందున అదేరోజు కృష్ణాష్టమిని జరుపుకోవడం శాస్త్రసమ్మతం. 14వ తేదీ రాత్రి 7.46 గంటలకు అష్టమి తిథి ప్రారంభమవుతుంది. 15వ తేదీ రాత్రి అసలు అష్టమి గడియలే ఉండవు. కనుక 14న కృష్ణాష్టమిని పురస్కరించుకుని ఉట్టికొట్టే కార్యక్రమాలు నిర్వహించాలి.

-ఉపద్రష్ట కృష్ణమూర్తి, పంచాంగకర్త

ఎవరి సంప్రదాయం వారిదే



శ్రీకృష్ణాష్టమి విషయంలో ఎవరి సంప్రదాయం వారిదే. గతంలో ఎప్పుడోగానీ ఇటువంటి పరిస్థితి ఉత్పన్నంకాలేదు. శ్రావణ బహుళ అష్టమి నిషీధవ్యాపిని ప్రకారం 14వ తేదీ రాత్రి 7.43గంటలకు ప్రారంభమై అష్టమి మరుసటిరోజు సాయంత్రం 5.37 గంటల వరకు ఉంటుంది. అందువల్ల 14నే కృష్ణాష్టమిని జరుపుకోవాలి. వైష్ణవ సంప్రదాయంలో ఉదయం పూట అష్టమి తిథి ఉన్న రోజునే శ్రీకృష్ణాష్టమిగా పరిగణిస్తారు. వైష్ణవ సంప్రదాయం ప్రకారం శ్రీకృష్ణజయంతి 15న జరుపుకుంటారు. స్మార్త మాధ్వ సంప్రదాయం ప్రకారం 14వ తేదీన కృష్ణాష్టమిని జరుపుకుంటారు.

-కాలెపు భీమేశ్వరరావు సిద్ధాంతి, పంచాంగకర

ఒక మంచి పుస్తకం

పదిమంది మంచి స్నేహితులతో సమానం

నేడు జాతీయ గ్రంథాలయ దినోత్సవం

దేవిచౌక్(రాజమహేంద్రవరం): ఒక మంచి పుస్తకం పదిమంది ఉత్తమమైన స్నేహితులతో సమానం అని పెద్దలు అంటారు. అందుకే చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ.. ఓ మంచి పుస్తకం కొనుక్కో అన్నారు. ఎలక్ట్రానిక్ యుగంలో పుస్తక పఠనంపై శ్రద్ధ తగ్గింది. దీంతో విద్యార్థి దశనుంచే యువత చెడుమార్గాలవైపు పయనిస్తోంది. దాంతో సమాజం పక్కదారి పడుతోంది. నేడు గ్రంథాలయ దినోత్సవం సందర్భంగా కథనం.జిల్లాలో గ్రంథాలయ సంస్థకు అనుబంధంగా 117శాఖ, గ్రామీణ గ్రంథాలయాలున్నాయి. 146 పుస్తక నిక్షిప్త కేంద్రాలున్నాయి. స్థానిక సంస్థలు వసూలుచేసే గ్రంథాలయ సెస్‌తో ఇవి నడుస్తాయి.

● తల్లిదండ్రులు చొరవ చూపాలి

యువత అరచేతిలో ఉన్న సెల్‌ఫోన్‌కు అతుక్కుపోతోంది. అదే ప్రపంచం అనుకుని జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు. ఇంటర్‌నెట్ వినియోగిస్తున్నవారిలో పదిశాతంమంది కూడా జీవితానికి ఉపయోగపడే పుస్తకాలు చదవడం లేదు. సెల్‌ఫోన్‌లో చూసేవి ఆ క్షణం వరకే గుర్తుంటాయి. కానీ ఒక మంచి పుస్తకం మన దగ్గరుంటే ఎప్పుడైనా దానిలో మంచి విషయాలను ఉపయోగించుకోవచ్చు. సాంకేతికత అందుబాటులో లేనిరోజుల్లో పుస్తకాలే సర్వస్వం. అవే జీవిత నిర్దేశాలు. గతంలో ప్రపంచ విశేషాలు, స్ఫూర్తిప్రదాతల గాథలు, పిల్లల చందమామ కథలు, కాశీ మజిలీ కథలు అన్నీ పుస్తకాలే. చాలా సినిమాలు పుస్తకాలపై ఆధారపడి తీసినవే ఉంటాయి. అంత గొప్పతనం ఉన్న పుస్తక పఠనం నేటి తరానికి దూరంగా ఉంది. సెల్‌ఫోన్‌ను ఎన్ని వేలు పెట్టైన పిల్లలకు కొని ఇచ్చేస్తున్నారు. అది పిల్లల్ని వక్ర దారిలో పెడుతుందేగానీ సక్రమమైన మార్గం చూపడం లేదని ఎన్నో సంఘటనలు రుజువు చేశాయి. నేటి ఈ పోకడలో పిల్లలు మంచి పుస్తకాలు చదివేలా లేదా అవి ఉచితంగా అందుబాటులో ఉండే గ్రంథాలయాలకు వెళ్లేలా తల్లిదండ్రులు చొరవ చూపాలి.

● పోటీ పరీక్షలకు గ్రంథాలయాలే ఆధారం

ఇప్పుడంటే కంప్యూటర్, సెల్‌ఫోన్‌ల ముందు కుర్చుంటున్నారు కానీ.. కొన్నాళ్లక్రితం యువత పోటీ పరీక్షలకు గ్రంథాలయాలకు వెళ్లి నోట్సు ప్రిపేర్ చేసుకునేవారు. ఆ విధానంలో సమయాన్ని సద్వినియోగం చేసుకునేవారు. పుస్తకం గొప్పతనం అదే. ఇప్పుడు ఇంటర్‌నెట్ ముందు కూర్చుని గంటలో 50నిమిషాలు ఏవేవో చూస్తు పది నిమిషాలు మాత్రమే సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

● గ్రామాల్లో గ్రంథాలయాలు అవసరం

పట్టణాల్లో గ్రంథాలయాలు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిని గ్రామాల విద్యార్థులే ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారనేది పలువురు పెద్దల మాట. గ్రామాల్లో గ్రంథాలయం సౌకర్యం లేక ఎంతో మంది నిరుద్యోగులు అవస్థలు పడుతున్నారు. పంచాయతీలు కూడా పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను అందుబాటులో ఉంచితే ఎంతోమంది నిరుద్యోగులకు ఉపయోగపడతాయి.

● గ్రంథాలయాల పటిష్టతకు కృషి చేస్తున్నాం

చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన ఏడాదిన్నర కాలంలో గ్రంథాలయాల పటిష్టతకు ఎన్నో చర్యలు చేపట్టాం. ఏజెన్సీ ప్రాంతమైన అడ్డతీగలలో కూడా గ్రంథాలయం ఏర్పాటుచేశాం. అన్ని గ్రంథాలయాల్లో పోటీపరీక్షలకు అవసరమైన పుస్తకాలను ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో అందుబాటులో ఉంచుతున్నాం. సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. 230మంది అవసరం కాగా అవుట్ సోర్సింగ్ సిబ్బందితో కలిసి 100మంది ఉన్నారు. 31 పోస్టులకు ప్రభుత్వం అనుమతి మంజూరు చేసినా కోర్టు కేసులో ఉండడం వల్ల ముం దుకు వెళ్లలేకపోతున్నాం. కాకినాడలో శిథిలావస్థలో ఉన్న కేంద్ర గ్రంథాలయాన్ని అధునాతనంగా ఐదంతస్తుల భవనంగా రూపొందించే ఆలోచనలో ఉన్నాం. యువతకు పోటీపరీక్షలకు అవసరమైన పుస్తకాలను ఏర్పాటు చేసి ఆసరాగా ఉండేలా చర్యలు చేపడుతున్నాం.

-నల్లమిల్లి వీర్రెడ్డి, చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ

మహిళా గ్రూపులకు రుణ సౌకర్యం కల్పనలో జిల్లా ప్రథమం

కలెక్టర్ కార్తికేయ మిశ్రా



ఎన్నికల కమిషనరు నిర్వహించిన వీడియో సమావేశంలో పాల్గొన్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కలెక్టరేట్: మహిళా గ్రూపులకు రుణ సౌకర్యం కల్పించడంలో రాష్ట్రంలో మొదటి స్థానం పొందిన ఈ జిల్లాలో పలు మహిళా చైతన్య కార్యక్రమాలు అమలుచేసి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కోర్టు హాల్లో డీఆర్డీఏ అమలుచేస్తున్న కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో ఈ ఏడాది 52,920 స్వయం సహాయక సంఘాలకు రూ.1,223.22 కోట్లు రుణ సహాయం అందించడం లక్ష్యం కాగా 6495 గ్రూపులకు రూ.223 కోట్లు అందించామని తెలిపారు. ఈ బ్యాంకు లింకేజీని వేగవంతం చేసి ఆగస్టు నెలాఖరు నాటికి రూ.300 కోట్లకు పెంచాలన్నారు. డీఆర్డీఏ ఏరియా కో-ఆర్డినేటర్లు బాధ్యతాయుతంగా పని చేసి ఆయా మండలాల్లో ప్రగతి సాధించడానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో స్త్రీనిధి పథకంపై కలెక్టర్ సమీక్షిస్తూ ఈ ఏడాది రూ.80.66 కోట్లు లక్ష్యం కాగా రూ.25.76 కోట్లు రుణాలు అందజేశామన్నారు. ఈ నెలాఖరునాటికి రూ.40 కోట్లకు పెంచి రుణాలు అందజేసేందుకు చర్యలు చేపడతామన్నారు. వచ్చే వారం నుంచి డీఆర్డీఏ ప్రగతిని, ఏరియా కో-ఆర్డినేటర్ల వారీగా సమీక్షిస్తామని, పూర్తి వివరాలతో హాజరుకావాలన్నారు. ఎస్‌హెచ్‌జీ గ్రేడింగ్‌లో అన్ని గ్రూపులను రూ.50 వేలకు తీసుకెళ్లాలని, గ్రూపులకు గ్రేడింగ్ పెంచారన్నారు. తుని, బిక్కవోలు ఎస్‌హెచ్‌జీ గ్రేడింగ్‌లో వెనుకబడి ఉన్నాయన్నారు. సమావేశంలో డీఆర్డీఏ పీడీ మల్లిబాబు, మెప్మా పీడీ కేవీకే రత్నబాబు, ఏపీడీ శ్రీనివాస్ కుమార్, డీపీఎంలు, ఏపీఎంలు పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐ ఓటర్ల వివరాలు సేకరించాలి

రాష్ట్రంలో ఎన్ఆర్ఐ ఓటర్ల వివరాలు సేకరించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్ కలెక్టర్లకు సూచించారు. శుక్రవారం ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్ఆర్ఐ ఓటర్ల నమోదుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఫారం 6(ఎ)లో నమోదు చేయించాలన్నారు. రెండు రాష్ట్రాల్లోనూ 13 లక్షల మంది ఎన్ఆర్ఐ ఓటర్లు ఉంటారన్నారు. జులైలో నూతన ఓటర్ల నమోదు కోసం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో నమోదైన ఓటర్లు, తొలగింగిన ఓటర్ల వివరాలను సమర్పించాలని సూచించారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ ఎన్ఆర్ఐ ఓటర్ల వివరాలు సేకరిస్తామన్నారు. సమావేశంలో రంపచోడవరం ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్, జాయింట్ కలెక్టర్-2 రాధాకృష్ణమూర్తి, డీఆర్వో జితేంద్ర, జిల్లాలోని సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

లక్ష్యాల మేర లబ్ధిదారులను ఎంపిక చేయాలి

బ్యాంకర్లు లక్ష్యాల మేర లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపికను ఆయా బ్యాంకుల శాఖల్లో జరపాలన్నారు. ఈ నెల 11న మునిసిపల్ ప్రాంతాల్లో, మండలాల్లో 16వ తేదీ వరకు లబ్ధిదారుల ఎంపిక నిర్వహిస్తారన్నారు. 25వ తేదీలోగా 80 శాతం లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. సమావేశంలో రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి దినేష్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డేవిడ్‌రాజు, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.జ్యోతి, మైనారిటీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాస్త్రి, లీడ్ బ్యాంకు జిల్లా మేనేజరు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



బహిరంగ సభ జరిగే ప్రదేశాన్ని పరిశీలిస్తున్న జేసీ మల్లికార్జున

15న జగ్గంపేటలో ముఖ్యమంత్రి బహిరంగ సభ

జగ్గంపేట: జగ్గంపేట-గోకవరం రోడ్డులో మోడల్ డిగ్రీ కళాశాల వద్ద ఈ నెల 15న ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొనే బహిరంగ సభ స్థలాన్ని జాయింట్ కలెక్టర్ మల్లికార్జున శుక్రవారం పరిశీలించారు. హెలిపాడ్‌ను చూసి రోడ్ల పరిస్థితిపై అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. జేసీ వెంట పెద్దాపురం ఆర్డీవో విశ్వేశ్వరరావు, డీఎస్పీ చిలక రామారావు, తహసీల్దార్ ఎల్. శివమ్మ, ఎంపీడీవో జి.వాసుదేవరావు, ఆర్ఐ దొరకయ్య, సీఐ కాశీవిశ్వనాథం, ఎస్ఐ ఆలీఖాన్ ఉన్నారు. అనంతరం జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో జేసీ పాల్గొని సీఎం బహిరంగ సభ, పురుషోత్తపట్నం రెండో దశ ప్రారంభం విజయవంతమయ్యేలా అధికారులు విస్తృత చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ మారిశెట్టి భద్రం, మండల, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

నేడు యూటీఎఫ్ జిల్లా శాఖ మధ్యంతర కౌన్సిల్ సమావేశం

భానుగుడి (కాకినాడ): యూటీఎఫ్ జిల్లా శాఖ మధ్యంతర కౌన్సిల్ సమావేశం కచేరీపేటలోని యూటీఎఫ్ హోమ్‌లో శనివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం వరకు జరుగుతుందని ఆ సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డీవీ రాఘవులు, టి.కామేశ్వరరావు తెలిపారు. జిల్లా ఆఫీసు బేరర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్లు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు, ఐక్యోపాధ్యాయ పత్రిక డైరెక్టర్లు, మండల, పట్టణ, నగర శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు, జిల్లా కౌన్సిలర్లు విధిగా హాజరు కావాలని కోరారు.

ప్రతిష్టాత్మకంగా సర్వే అకాడమీ శిక్షణా కేంద్రం

ఈ నెల చివరి వారంలో ప్రారంభానికి ఏర్పాట్లు: జేసీ మల్లికార్జున

కలెక్టరేట్: సామర్లకోట వీఆర్వో విస్తరణ కేంద్రంలో రెవెన్యూ, సర్వే సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి సర్వే అకాడమీ శిక్షణా కేంద్రాన్ని ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ మల్లికార్జున తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో రెవెన్యూ, సర్వే అకాడమీ శిక్షణా కేంద్రం ఏర్పాటుపై జేసీ సమీక్షించారు. సిబ్బందికి క్షేత్రస్థాయిలో హద్దులు, సరిహద్దులు, భూ విషయాలపై ప్రజావాణిలో అర్జీలు వస్తున్నందున వాటిని పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. సామర్లకోటలోని వీఆర్వో విస్తరణ శిక్షణా కేంద్రంలో రెవెన్యూ, సర్వే శిక్షణా అకాడమీని ఆగస్టు చివరి వారంలో ఏర్పాటు చేస్తామన్నారు. దీనిని ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. సమావేశంలో విజయవాడ సర్వే అకాడమీ వైస్ ప్రిన్సిపాల్ సుబ్బారావు, సామర్లకోట వీఆర్వో, విస్తరణ కేంద్రం ప్రిన్సిపాల్ కైలాసగిరీశ్వర్, జడ్పీ సీఈవో పద్మ, సర్వే శాఖ సహాయ సంచాలకుడు నూతనకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాట్రేనికోన మండలం కందికుప్ప గ్రామంలో శాక్రిమెంటల్ లైట్‌హౌస్ భూమిని అటవీ శాఖ ఆక్రమించిందని ఆరోపణలు వస్తున్నందున ఈ నెల 18న జాయింట్ సర్వే నిర్వహించాలని జేసీ మల్లికార్జున సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఆయన చాంబర్‌లో శుక్రవారం సంబంధిత శాఖల అధికారులతో లైట్‌హౌస్ భూ ఆక్రమణలపై సమీక్షించారు. లైట్‌హౌస్‌కు సంబంధించిన 99.94 ఎకరాల భూమిలో కొంత భాగాన్ని అటవీ శాఖ ఆక్రమించిందని విశాఖ లైట్‌హౌస్ డైరెక్టర్ తెలిపారని జేసీ పేర్కొన్నారు. వీటికి సంబంధించిన శాఖల అధికారులు సర్వే నిర్వహించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో అమలాపురం ఆర్డీవో గణేష్ కుమార్, సర్వే శాఖ సహాయ సంచాలకుడు నూతనకుమార్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

15 నుంచి 18 వరకు విజయవాడలో ఆర్గానిక్, నర్సరీ మేళా

జిల్లా నుంచి 150 మంది రైతుల ఎంపిక

కాకినాడ (ఆంధ్రజ్యోతి): ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు విజయవాడలో ఆర్గానిక్ కమ్ నర్సరీ మేళా జరగనుంది. రాష్ట్ర ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ మేళాకు మన జిల్లా నుంచి 150 మంది రైతులను ఎంపిక చేశారు. వీరు కాకుండా కడియంలోని నర్సరీల యజమానులు, ప్రకృతి వ్యవసాయం, ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేస్తున్న ఔత్సాహికులు అనేక మంది ఈ మేళాకు వెళ్లడానికి ఉత్సాహం చూపుతున్నారు. ఉద్యానవన శాఖ జిల్లా అధికారులు ఇప్పటికే ఆయా రైతులు, ఆసక్తి ఉన్న వారికి సమాచారం అందించారు. 15న మేళాను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభిస్తారు. 18 వరకు నాలుగు రోజులపాటు వరుసగా రోజుకొక అంశంపై నిపుణులతో సెమినార్లు ఏర్పాటుచేశారు. ఆర్గానిక్, ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి ఉన్న రైతులతో పాటు ఇప్పటికే ఈ రంగంలో ఉన్న రైతులు సెమినార్‌కి హాజరుకావాలని ఉద్యానవన శాఖ సహాయ సంచాలకుడు గోపికుమార్ విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సెమినార్లకు హాజరుకావడం వల్ల మార్కెటింగ్ నెట్‌వర్క్ ఏర్పడుతుందని ఆయన చెప్పారు.

గుణాత్మకమైన విద్యనందించాలి


పాఠశాల తనిఖీ చేస్తున్న ఎంఈవో

గంగవరం: విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో గుణాత్మక విద్యనందించాలని ఎంఈవో మల్లేశ్వరరావు సూచించారు. శుక్రవారం మండలంలోని రాజుపేటలొద్ది మండల పరిషత్ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులు పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించారు. పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యాబోధన చేయాలని సూచించారు. ఆయన వెంట హెచ్ఎం కె.వెంకటేశ్వర్లు ఉన్నారు.

సీహెచ్.గంగవరంలో తాగునీటి కష్టాలు


పని చేయని చేతిపంపు

దేవీపట్నం: చేతిపంపులు పనిచేయక, విద్యుత్ మోటారు మొరాయించడంతో తీవ్ర తాగునీటి సమస్యతో ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని పాముగండి పంచాయతీ సీహెచ్.గంగవరంలో కొంతకాలంగా తాగునీటి సమస్య ఉంది. తమ మొర ఆలకించే వాళ్లు లేకపోయారని ఆ గిరిజన గూడెం ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సుమారు 120 కుటుంబాలుండే ఈ గ్రామంలో భూగర్భజలాలు అడుగంటడంతో రక్షిత మంచినీటి పథకంలో వాటర్‌ట్యాంక్ నిర్మాణం చేపట్టారు. తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం, విద్యుత్ మోటారు మొరాయించడంతో గ్రామస్తులు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అడ్డతీగలలో కరెంటు కష్టాలు

అడ్డతీగల: అడ్డతీగలలో సమయపాలన లేని విద్యుత్ కోతలతో ప్రజలు అనేక ఇక్కట్లు పడుతున్నారు. వారం రోజులుగా విద్యుత్ సరఫరా గంటకు నాలుగుసార్లు నిలిచిపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తహసీల్దార్, మండల పరిషత్ తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో కంప్యూటర్లు పనిచేయక పనులు నిలిచి పోతున్నాయి. నాలుగు రోజులు వరుస సెలవులు కావడంతో ప్రజలు అవసరాల కోసం శుక్రవారం బ్యాంకు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద పడిగాపులు కాశారు. ఆయా ఖాతాదారులకు సేవలందించడానికి విద్యుత్ సరఫరాలేకపోవడంతో ఇబ్బందులు పడ్డారు. అడ్డతీగల సబ్‌స్టేషన్‌లో ప్రధాన అధికారి ఏఈ బదిలీపై వెళ్లిన తరువాత ఆస్థానాన్ని భర్తీచేయకపోవడమే దీనికి ప్రధాన కారణం. పరిపాలన వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో విద్యుత్ సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించడంలేదు. అడ్డతీగల సబ్ఇంజినీర్ కూడా లేకపోవడంతో నాలుగు రోజులు నుంచి ప్రజల కష్టాలు వర్ణనాతీతం. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి అడ్డతీగల సబ్‌స్టేషన్‌కు ఏఈ, సబ్ ఇంజనీర్ నియమించి కష్టాలు తీర్చాలని కోరుతున్నారు.

విద్యార్థులకు సైకిల్‌బుట్టల పంపిణీ

తొండంగిరూరల్: బడికొస్తా పథకంలో భాగంగా పంపిణీ చేసిన సైకిల్‌లకు అమర్చే బుట్టలను శుక్రవారం అద్దరిపేట హైస్కూల్‌లో పంపిణీ చేశారు. ఐరన్‌తో ఆకర్షణీయంగా ఉన్న బుట్టలపై బడికొస్తా లేబుల్ అంటించారు. విద్యార్థులు పుస్తకాలు భద్రపరుచుకొనేందుకు వీలుగా అవి ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయులు వి.అప్పారావు, అప్పలరాజు, రాజు పాల్గొన్నారు.

పునరావాస ప్రాంతం మార్పుపై గిరిజనుల ఆగ్రహం


ఏనుగులగూడెం గ్రామస్థులు

దేవీపట్నం: పోలవరం ప్రాజెక్టులో నిర్వాసిత గిరిజనులకు చేపడుతున్న పునరావాసంపై అధికారుల తీరుపై ఏనుగులగూడెం గ్రామానికి చెందిన గిరిజనులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని ఏనుగులగూడెం, మూలపాడు, గానుగుగొంది గ్రామాలకు ఇళ్ల స్థలాల సేకరణలో భాగంగా దేవారం పంచాయతీ మునినిగుంట సమీపంలోని పుంతలొద్దు ప్రక్కన కొంతస్థలాన్ని రెవెన్యూ అధికారులు నాలుగేళ్ల క్రితం సేకరించారు. ఇదంతా ఆయా గ్రామాల గిరిజనుల గ్రామసభల ఆమోదంతో లబ్ధిదారుల ఇష్ట ప్రకారమే స్థలసేకరణ చేపట్టారు. ఈమూడు గ్రామాలకు సుమారు 200 కుటుంబాలకు సరిపడా స్థలసేకరణ చేశారు. 2016లో ఏనుగుగూడెం గ్రామ ప్రజలు పండగ వాతావరణంలో పురోహితునితో తహసీల్దార్ సురేష్‌బాబు ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు. ఇంతవరకు అంతా సవ్యంగానే జరిగింది. తాజాగా పునరావాస ప్రక్రియ ఊపందుకున్న తరుణంలో శుక్రవారం రెవెన్యూ అధికారులు ప్రదర్శించిన తీరు ఏనుగులగూడెం గ్రామ గిరిజనులను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. సేకరించిన స్థలంలో ఏనుగులగూడెం గ్రామాన్ని తప్పించి గంగంపాలెం గ్రామాన్ని చేర్చారు. ఏనుగులగూడెం గ్రామానికి ఇందుకూరు పంచాయతీ చినభీంపల్లి గ్రామంలో పునరావాసం కల్పిస్తున్నామని తహసీల్దార్ ప్రకటించడం గిరిజనులను అయోమయానికి గురిచేసింది. ముందు తమకు సేకరించిన స్థలాన్ని తమకు కాదని గంగంపాలెం గ్రామానికి కేటాయించటం రెవెన్యూ అధికారుల ఆంతర్యమేమిటని గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. వారం రోజుల క్రితం ఐటీడీఏ అధికారులు, ఆర్అండ్ఆర్ అధికారులు గ్రామానికి వచ్చి పునరావాస ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పనలో ఏవి ఎక్కడ ఉండాలనే విషయమై గ్రామసభ ద్వారా గ్రామస్తులతో సమాలోచనలు జరిపారు. ఇదంతా జరిగాక తమను వేరే చోట పునరావాసం కల్పించటమేమిటని గిరిజనులు ప్రశ్నిస్తున్నారు. రెవెన్యూ అధికారుల తీరుపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని గ్రామానికి చెందిన ముర్రం పెంటన్నదొర, మడకం చిన వెంకన్నదొర, కుంజం భద్రందొర పేర్కొన్నారు.

16న రుణ దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు

వై.రామవరం: మండలంలోని ట్రైకార్, బీసీ, మైనార్టీ, కాపు రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు ఈనెల 16వ తేదీన మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఎంపీడీవో బాపన్నదొర తెలిపారు. మండలంలో రుణాల కోసం 521 మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. ట్రైకార్ రుణాలు 78 యూనిట్లు, బీసీలకు ఆరు, కాపులకు రెండు, మైనార్టీలకు ఒక యూనిట్ లక్ష్యంగా ప్రతిపాదనలు చేశామన్నారు. దరఖాస్తులు చేసుకున్న వారంతా ఉదయం 10గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో హాజరుకావాలన్నారు.

వర్షంతో మెట్ట పంటలకు జీవం

తొండంగిరూరల్: కొద్దిరోజులుగా విపరీతమైన ఉష్ణోగ్రతలు నమోదయిన నేపథ్యంలో శుక్రవారం కురిసిన వర్షం మెట్ట పంటలకు జీవం పోసింది. ఆకాశం మబ్బులతో నిండి తెలికపాటి వర్షం కురవడంతో వాతావరణమంతా ఆహ్లాదకరంగా మారింది. కొన ఊపిరితో ఉన్న పత్తి, వరినారుమళ్లకు కురిసిన వర్షం మేలు చేకూరుస్తుందన్నారు.

రామకృష్ణామిషన్ సేవలు అభినందనీయం


శిబిరంలో మందులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ తదితరులు

గంగవరం: ఏజెన్సీలో గిరిజన సంచార వైద్యశాల పేరుతో రామకృష్ణామిషన్ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంపీపీ తీగల ప్రభ అన్నారు. శుక్రవారం మండలంలోని జగ్గంపాలెంలో రామకృష్ణామిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జడేరు, రంపచోడవరంలో నిర్వహించే వైద్య శిబిరాలకు మండలం నుంచి అధిక సంఖ్యలో రోగులు వస్తున్నారని, వీరి సేవలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. రామకృష్ణా మిషన్ కార్యదర్శి స్వామి కపాలీషా నందాజీ మాట్లాడుతూ జగ్గంపాలెంలో నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరంలో సుమారు వంద మందికి వైద్య పరీక్షలు నిర్వహించామని, వీరిలో 32మందికి రక్తపరీక్షలు, ముగ్గురికి ఈసీజీ నిర్వహించామన్నారు. శిబిరంలో వైద్య నిపుణులు పరాసర వైద్య సేవలందించారు. రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రంగ బాబు, వైస్ ఎంపీపీ మునల య్యదొర, క్యాంప్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జడేరు ఉప సర్పంచ్ నాగిరెడ్డి, రామకృష్ణామిషన్ సిబ్బంది పాల్గొన్నారు.

గోండ్వాను అధికారిక భాషగా గుర్తించాలి

గోండ్వానా నిఘంటువు విడుదలలో వక్తలు


నిఘంటువుని విడుదల చేస్తున్న కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ సహాయ మంత్రి కులస్తే

చింతూరు: గోండ్వానా భాష నిఘంటువుని శుక్రవారం రాత్రి న్యూఢిల్లీలో కేంద్ర గిరిజన సంక్షేమశాఖ సహాయ మంత్రి కులస్తే విడుదల చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన గోండ్వానా రచయితలు, ప్రొఫెసర్లు దాదాపు రెండేళ్లగా ఆదివాసీలు నివసిస్తున్న వివిధ రాష్ట్రాలు పర్యటించి దేశం మొత్తంమీద ఆదివాసీలు (గోండ్వానాలు)ఒకే భాష మాట్లాడాలన్న లక్ష్యంతో ఓ నిఘంటువుని తయారు చేశారు. రాష్ట్ర, ప్రాంత విభజనల నేపథ్యంలో దేశంలోని గోండ్వానా జాతి భాష కూడా ఒక్కో ప్రాంతంలో ఒక్కోరకంగా మారడంతో ఇకపై గోండ్వానా జాతి అంతా ఒకే భాష గొడుగు కిందకు రావాలన్నది వారి లక్ష్యంగా ఉంది. ఈక్రమంలో తయారు చేయబడ్డ నిఘంటువును గోండ్వానా రచయితులు, సంఘాల నాయకులు మంత్రి కులస్తే విడుదల చేశారు. ఈసందర్భంగా కులస్తే మాట్లాడుతూ గోండ్వానా నిఘంటువు తయారు చేయడం హర్షణీయమని, వారి కృషి అభినందనీయమన్నారు.

స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



డిక్షనరీలు అందజేస్తున్న ఎంపీడీవో కేఆర్ విజయ

రాజవొమ్మంగి: ప్రభుత్వం గిరిజన విద్యార్థినులకు అందిస్తున్న స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కేఆర్ విజయ అన్నారు. అమరావతి గురుకుల కార్యదర్శి కార్యాలయం నుంచి వచ్చిన విక్రమ్ శంకర్‌నారాయణ డిక్షనరీలను గిరిజన బాలికలకు అందజేశారు. ఈసందర్భంగా శుక్రవారం గురుకుల కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీడీవో విజయ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు మేధాశక్తిని పెంపొందించుకుకు అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ క్రీడలపై దృష్టి సారిస్తే శారీరక దారుఢ్యంతో పాటు, మానసిక వికాసం పెంపొందడంతో విద్యలో మరింత రాణించవచ్చన్నారు. గురుకుల కళాశాలలో 290మంది బాలికలుండగా డిక్షనరీలతో పాటు, 25ప్లాస్టిక్ కుర్చీలు, ఎనిమిది అద్దాల బీరువాలు, విద్యార్థినులకు రెండు జతల బూట్లు, నాలుగు జతల యూనిఫామ్స్ అందించినన్నట్లు ప్రిన్సిపాల్ ఏ.బాబూజీరావు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పక వేయించాలి

ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్

రంపచోడవరం: తట్టు రూబెల్లా వ్యాధులు 15ఏళ్లలోపు పిల్లలకు మాత్రమే సోకుతుందని అధ్యాయనాల్లో వెల్లడవంతో ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేసే కార్యక్రమం చేపట్టినట్లు ఐటీడీఏ పీవో ఎఎస్ దినేష్‌కుమార్ అన్నారు. తొమ్మిది నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతంగా జీవించాలన్నారు. తట్టు రూబెల్లా వ్యాధుల నివారణకు ఈనెల 1వ తేదీ నుంచి పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో వ్యాక్సినేషన్ వేసే కార్యక్రమాలు చేపట్టారన్నారు. చిన్నారుల్లో న్యూమోనియా విరేచనాలు, మెదడువాపు వంటి వ్యాధులకు కారణమయ్యే ప్రాణాంతక తట్టు, కంటిలోపాలు, వినికిడి లోపాలు, మెదడు, గుండెకు సంబంధించిన సమస్యలకు దోహదంచేసే రూబెల్లా వ్యాధులు ఎదుర్కోవడానికిఎంఆర్ టీకాలు వేయించు కోవాల న్నారు. రూబెల్లా పిల్లలపై తక్కువ ప్రభావం చూపుతుందని, దద్దుర్లు, తేలికపాటి జ్వరం, వికారం, కళ్ల కలక దీని లక్షణాలని, దీనితో పాటు చెవి వెనుక భాగాల్లో శోషరస గ్రంధులు ఉబ్బుతాయన్నారు. దీనికి స్పష్టమైన చికిత్స వ్యాక్సినేషన్ మాత్రమేనన్నారు. తట్టు వైరస్ ద్వారా వ్యాపిస్తుందని, ఇది వైకల్యాన్ని కలిగిస్తుందని, మరణానికి కూడా కారణం అవుతుందన్నారు. ఇది చాలా వేగంగా వ్యాపించే వ్యాధని, వ్యాధిగ్రస్తుడైన వ్యక్తి దగ్గినపుడు, తుమ్మినపుడు ఇతరులకు వ్యాప్తి చెందుతుందన్నారు. శరీరం మీద దద్దుర్లు, విపరీతమైన జ్వరం, జలుబు, కళ్లఎర్రబారడం ఇవన్నీ తట్టు వ్యాధి లక్షణాలన్నారు.

శిథిలస్థితి భవనాలకు వేలం పాట: ఎంపీడీవో

రాజవొమ్మంగి: మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రమాద భరితంగా ఉండి శిథిలస్థితిలో ఉన్న పాఠశాల భవనాలను వేలం పాట ద్వారా కొనుగోలుచేసి కూల్చివేయడానికి అనుమతులకు సంప్రదించాలని ఎంపీడీవో కేఆర్ విజయ కోరారు. శుక్రవారం ఎంపీడీవో విలేకరులతో మాట్లాడుతూ మర్రిపాలెం, సూరంపాలెం, దాకరాయి, చిన్న రెల్లంగిపాడు, బడదనాంపల్లి, శరభవరం, దూసరపాము, కొండ లింగంపర్తి, వంచంగి, గింజర్తి, దోనెలపాలెం, జడ్డంగి, తంటికొండ, చిన్నయ్యపాలెం, కరుదేవపాలెం, మెల్లిమెట్ల, లాగరాయి, కింద్ర గ్రామాల్లోని మండల విద్యాశాఖ ఆధీనంలోని ఎంపీపీ పాఠశాలల శిథిల భవనాలకు, ఒగిపాలెం, అమీనాబాద్ కాలనీ, చీడిపాలెం, కిర్రాబు గ్రామాల్లోని జీపీఎస్ పాఠశాలల శిథిల భవనాలను కూల్చి వేసేందుకు వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఔత్సాహికులు వెంటనే మండల పరిషత్ కార్యాలయంలో వివరాలకు సంప్రదించాలన్నారు.

17, 18, 19తేదీల్లో రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

రంపచోడవరం: 2017-18 సంవత్సరానికి సంబంధించి వివిధ కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు రుణాల మంజూరుకు ఈనెల 17,18,19తేదీల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి బి.సరస్వతి తెలిపారు. ఎస్టీ ట్రైకార్ 84, బీసీ 12, ఎస్సీ 5, కాపు 11, మైనార్టీకి 6 యూనిట్లకు బ్యాంక్ అధికారులు, స్క్రీనింగ్ కమిటీ సభ్యుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. 17న ఆంధ్రాబ్యాంక్ సిరిగిందలపాడులో, 18న స్టేట్ బ్యాంకు రంపచోడవరంలో, 19న యూనియన్ బ్యాంకు రంపచోడవరంలో లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని సరస్వతి తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

రంపచోడవరం: 70ఏళ్ల స్వాతంత్య్ర భారతంలో గిరిజనుల విద్య, వైద్యం, ఉపాధి అనే అంశంపై స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ, ఏజెన్సీ యువజన సంఘం ఆధ్వర్యంలో వ్యాచరచన, బహుముఖ పోటీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఈ.నరిమల్లిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలను ఎంపిక చేశారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ ప్రశాంతి, భవాని, రాజ్‌కుమార్, విజయలక్ష్మి, శ్రీనివాసరావు, ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యురాలు ఈ.జ్యోతి, ఏ.దుర్గాభవాని తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

చింతూరు: ఏపీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల (పీటీజీ, బాలురు)లో అధ్యాపక పోస్టులకు అర్హులైన ఎస్టీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.సుబాకరరావు సూచించారు. పాఠశాలలో సాంఘిక శాస్త్రం (టీజీటీ) 1, సామాన్యశాస్త్రం (టీజిటి)2,గణితం (పీటీజీ) 3 పోస్టులు ఖాళీగా ఉన్నాయ న్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 16వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 18న డెమో నిర్వహిస్తామని, మరుసటి రోజు ఫలితాలు ప్రకటిస్తామన్నారు.

గణపతి దేవాలయంలో కుంకుమ పూజలు



మోతుగూడెం: చింతూరు మండలం మోతుగూడెంలోని గణపతి దేవాలయంలో శుక్రవారం మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం కావడంతో మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. కుటుంబంలో అందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యా లతో ఉండాలని వరలక్ష్మీదేవిని వేడుకొన్నారు. కుంకుమ పూజల తంతును అర్చకుడు పవన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో రత్నాకర్, సూరినాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

'పల్లెబాట'ను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

ప్రత్యేకాధికారి ప్రసాదరావు



పల్లెబాటలో గిరిజనులతో మాట్లాడుతున్న అధికారులు

మారేడుమిల్లి: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగం నేరుగా ప్రజలతో మమేకమై కావాలని, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పరిశీలనకు అధికారులు పల్లెబాట పట్టాలని మండల ప్రత్యేకాధికారి హెచ్.వి.ప్రసాదరావు ఆదేశించారు. ప్రజల వద్దకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్లేలా సీఎం ఆదేశాలతో కలెక్టర్ కార్తికేయ ఉత్తర్వుల మేరకు పల్లెబాట కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. దీని ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులు, వాటిపై ప్రజాభిప్రాయ సేకరణ, ప్రజా సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన విధానాలు, ప్రజా అవసరాలు తెలుసుకోవడానికి ఈకార్యక్రమం దోహదం చేస్తుందన్నారు. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుని పల్లెబాట కార్యక్రమం విజయవంతమయ్యేలా లక్ష్యాలను రూపొందిస్తామన్నారు. పల్లెబాట కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేసే అధికారులపై శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. శుక్రవారం మండల అభివృద్ధి అధికారి కెఎస్ సూర్యనారాయణతో కలిసి కుండాడ, కుట్రవాడ, పాములేరు, వేజువాడ గ్రామాల్లో పర్యటించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, రేషన్ డిపోలు, ఉపాధి హామీపనులు, సీసీ రోడ్ల నిర్మాణం తదితర అంశాలను పరిశీలించారు. కూడూరు, పాములేరు గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వేజువాడ గ్రామంలో పాఠశాల నిర్వహణకు పక్కా భవనం లేకపోవడంతో పూరి గుడిసెలో పాఠశాల నిర్వహించడంపై సంబంధిత శాఖాధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. గ్రామంలోని తాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. వీటిపై జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కె.సత్యనారాయణరెడ్డి, ఉపాధి హామీ ఏపీవో ఐ.సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పింఛన్లు ఇవ్వాలి



గంగవరం: మండలంలో అర్హులైన గిరిజనులందరికీ సామాజిక పింఛన్లు అందించాలని సీపీఐ మండల కార్యదర్శి ఎం.రమాదేవి డిమాండ్ చేశారు. శుక్రవారం గంగవరంలో వృద్ధులు, వితంతువులు, సీపీఐ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అర్హులకు పింఛన్లు అందడంలేదని, అధికారులు చుట్టూ చెప్పులు అరిగే విధంగా తిరుగుతున్నా వారి గోడు పట్టించుకునే నాథుడే కరువయ్యాడన్నారు. మండల కార్యాలయంలో అధికారులు అందుబాటులో ఉండటంలేదన్నారు. ఉపాధిహామీ పథకంలో చాలా అవినీతి జరుగుతుందని, అధికారులంతా కుమ్మక్కై దొంగమస్తర్లు వేసి ప్రజాధనాన్ని దోచుకుంటున్నారని ఆమె ఆరోపించారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. సీపీఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

'ఏటీఏ పోరాట ఫలితంగానే పదోన్నతులు'



సమావేశంలో మాట్లాడుతున్న కణితి శేఖర్

ఎటపాక: ఏటీఏ (ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్) పోరాట ఫలితంగానే ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన ఉపాధ్యాయులకు వంద శాతం పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని ఏటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కణితి శేఖర్ అన్నారు. శుక్రవారం సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశం కొత్తకొండేపల్లి గ్రామంలో జరిగింది. ఈసందర్భంగా శేఖర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం, మైదాన ప్రాంతాన్ని వేర్వేరు యూనిట్లుగా పరిగణించి, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని ఏటీఏ సుదీర్ఘ పోరాటం చేస్తూ కోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేసిందన్నారు. దీని ఫలితంగానే నేడు ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం పదోన్నతులు కేవలం గిరిజన ఉపాధ్యాయులకే వర్తించేలా ప్రభుత్వం ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు. ఏజెన్సీ ప్రాంతం, మైదాన ప్రాంత ఉపాధ్యాయులకు వేర్వేరుగా సీనియార్టీ జాబితాను రూపొందించి, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయులు పూనెం శ్రీను, సరిం రాజులు, కణితి రామకృష్ణ, పూనెం కిరణ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ



విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

మోతుగూడెం: చింతూరు మండలం మోతుగూడెం పంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం యూనిఫామ్స్ పంపిణీ చేశారు. పాఠశాలలోని 92మంది విద్యార్థులకు సర్పంచ్ ఏ.సీత, ఎంపీటీసీ సభ్యురాలు సుశీల అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. విద్యార్థులకు ప్రభుత్వం అందించే యూనిఫామ్స్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసందర్భంగా మోతుగూడెం (స్కూల్ కాంప్లెక్స్ సెక్రటరీ) ప్రధాన ఉపాధ్యాయుడు కబ్బారావు మాట్లాడుతూ కాం ప్లెక్స్ పరిధిలోని 8 ప్రాథమిక పాఠశాలలు, ఒక జిల్లా పరిషత్ పాఠశాలల్లో 345 విద్యార్థులకురెండేసి జతల చొప్పున యూనిఫామ్స్ పంపిణీ చేశామన్నారు. రత్నాకర్, సూరినాయుడు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి



శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపీపీ కారం శిరమయ్య

వరరామచంద్రాపురం: ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు ద్వారా ఏజెన్సీలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ కారం శిరమయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని పెదమట్టపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎన్టీఆర్ వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల్లో ఉన్న కార్పొరేట్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాల్లో గుండె, ఎముకలు, కంటి సంబంధిత వ్యాధులు, స్త్రీ సంబంధిత వ్యాధులు కిడ్నీ, క్యాన్సర్ లాంటి పెద్ద వ్యాధులు ఇక్కడే వైద్య పరీక్షలు చేస్తున్నారన్నారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ప్రభుత్వం ఉచితంగా ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందించే అవకాశం ఉందన్నారు. వైద్య శిబిరాలను తప్పకుండా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిబిరానికి వచ్చిన కాకినాడ డీబీఆర్ కేర్‌వెల్, రాజమహేంద్రవరం గౌతమీ కంటి ఆసుపత్రి వైద్యులు 283మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ వైద్య సేవల జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ రాజు, డివిజన్ టీమ్ లీడర్ సతీష్, రేఖపల్లి వైద్యాధికారి డాక్టర్ సుబ్రహ్మణ్యం, వైద్యులు డాక్టర్ రామ్మూర్తి, డాక్టర్ సుమిత, డాక్టర్ కల్యాణ్, హెల్త్ సూపర్‌వైజర్ డి.శ్రీనివాస్, వైద్య మిత్రలు సర్వేశ్వరరావు, సుహాసిని లక్ష్మీ, జయలక్ష్మి, శ్రీదేవి, యాంకో హనుమంతు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మొక్కలతోనే మనిషి మనుగడ

నెల్లిపాక అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు



పాఠశాలలో విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎటపాక: మొక్కలతోనే మనిషి మనుగడ సాధ్యపడుతుందని, ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఒక మొక్కను తమ వంతుగా నాటాలని నెల్లిపాక అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం వనం-మనం కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో మొక్కలు పంపిణీ చేశారు. మండలంలోని సీతాపురం ప్రాథమిక పాఠశాల, సీతాపురం జడ్పీ పాఠశాల, గొమ్ముకొత్తగూడెం, కాపవరం, గొమ్ముకోయగూడెం గ్రామాల్లో పది వేల మొక్కలను ఉచితంగా అందించారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ గౌతమి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మండపేట బస్టాండ్‌కు రూ.45 లక్షల మంజూరు



మండపేటలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణంపై మున్సిపల్ చైర్మన్ ప్రకాష్‌తో మాట్లాడుతున్న రామచంద్రపురం డీఎం

మండపేట: మండపేటలో ప్రయాణికుల సౌకర్యార్థం సూర్యామహల్ వద్ద ఉన్న పాత బస్టాండ్ స్థానే నిర్మాణానికి ప్రభుత్వం రూ.45లక్షలు మంజూరు చేసిందని రామచంద్రపురం అర్టీసీ డీఎం అప్పలనాయుడు తెలిపారు. శుక్రవారం మండపేట వచ్చిన ఆయన ఆర్టీసీ ఇంజినీర్లతో కలిసి బస్టాండ్ నిర్మించే ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మండపేట మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్‌ను కమిషనర్‌ను వీ.వీ. కన్యాకూమారి చాంబర్‌లో కలిసి బస్టాండ్ నిర్మాణంపై చర్చించారు. ప్రస్తుతం ఉన్న బస్టాండ్‌కు అదనంగా మరికొంత స్థలం అవసరమని మున్సిపాల్టీ కేటాయించాలని వారు కోరారు. ఆర్టీసీ బస్టాండ్ నమూనాను చైర్మన్ ప్రకాష్ పరిశీలించారు. ఇప్పటివరకు మండపేట బస్టాండ్ మండపేట లయన్స్‌క్లబ్ అధీనంలో ఉండేది. ఇక నుంచి ఆర్టీసీ అధీనంలోకి వచ్చేస్తుంది. బస్‌స్టాండ్‌పైన విశ్రాంతి గదుల కార్యాలయంతో పాటు కింది భాగంలో దుకాణాలు సముదాయం నిర్మించాలని భావిస్తున్నారు.

పాతబడిన బస్టాండ్ స్థానే కొత్తది నిర్మిస్తే ప్రయాణికులు అనుకూలంగా ఉంటుంది. ఏడిద రోడ్డులో నిరుపయోగంగా ఉన్న బస్టాండ్‌ను కూడా వినియోగించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. బస్టాండ్ నిర్మాణానికి సహకరించాలని అర్టీసీ అధికారులు మున్సిపల్ అధికారులను కోరారు. అందుకు తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు.

పుష్కర లిఫ్ట్‌తో మెట్టలో 37వేల ఎకరాలకు సాగునీరు



గండేపల్లి మండలం తాళ్ళూరులో పుష్కర లిఫ్ట్ ప్రారంభిస్తున్న జడ్పీ చైర్మన్ నవీన్‌కుమార్

గండేపల్లి: మండలంలోని తాళ్ళూరులోని పుష్కర లిఫ్ట్ ద్వారా మెట్టలోని 37 వేల ఎకరాల సాగునీరందుతుందని జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మండలం లోని తాళ్ళూరులోని పుష్కర లిఫ్ట్ ద్వారా పుష్కర నీటిని విడుదల చేశారు. నవీన్‌కుమార్ మాట్లాడుతూ మెట్ట ప్రాంతంలో భూములన్నీ బీడుగా ఉండేవని, పుష్కర కాలువ నీటి ద్వారా పంటలు సస్యశ్యామలమవుతున్నాయన్నారు. గతంలో పుష్కర లిఫ్ట్‌లో మోటార్లు మరమ్మతులకు గురయ్యాయని, ప్రస్తుతం వాటిని సరిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా చేస్తామన్నారు. అధికారులు నీటి సరఫరాలో ఆటంకం కలగకుండా చూడాలన్నారు. రైతు సంక్షేమమే టీడీపీ లక్ష్యమన్నారు. పురుషోత్తపట్నం ఫేజ్-2 ద్వారా ఎన్నోవేల ఎకరాలకు నీరం దించేందుకు సీఎం చంద్రబాబు చర్యలు తీసుకోవడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో అత్తులూరి సాయిబాబు, లిఫ్ట్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి జైలు శిక్ష

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి గరిమెళ్ల నరసింహారావు తీర్పునిచ్చినట్టు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణ కుమార్ ఆధ్వర్యంలో సీఐ చింతా సూరిబాబు, బాజీలాల్ 16వ నెంబరు జాతీయ రహదారి, నగరంలో పలు ప్రాంతాల్లో శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం తాగి బైక్‌లు, ఆటోలు నడుపుతున్న 15 మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వారిని ఫస్ట్ స్పెషల్ జేఎస్‌సీఎం న్యాయమూర్తి వద్ద హాజరు పరచగా 13మందికి రూ.రెండు వేల చొప్పున జరిమానా విధించారు. మిగిలిన ఇద్దరు గాంధీపురానికి చెందిన రంధి వెంకన్న అనే ఆటోడ్రైవర్‌కు ఐదురోజులు జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా, దమ్ము దివ్య సత్య కామేశ్వరరావు అనే ఆటో డ్రైవర్‌కు వారం రోజుల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించారని, ఈ ఇద్దరిని రిమాండ్ నిమిత్తం సెంట్రల్ జైల్‌కు తరలించినట్టు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

ఏవీ నగరంలో చోరీ

● 6 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, నగదు అపహరణ

తొండంగి రూరల్: ఏవీ నగరంలో గురువారం అర్ధరాత్రి పిర్ల గంగారావు ఇంట్లో దొంగలు పడి సుమారు 6లక్షలు విలువైన బంగారం, నగదు చోరీ చేసినట్టు పోలీసులు తెలిపారు. గంగారావుకు పెంకుటిల్లు, డాబా ఉన్నాయి. డాబా ఇంట్లో బీరువా, ఇతర సామగ్రి ఉండగా కుటుంబసభ్యులతో కలిసి పెంకుటింట్లో నిద్రించారు. అర్ధరాత్రి డాబా ఇంట్లో దొంగలు పడి బీరువా తలుపులు తెరిచి బంగారు ఆభరణాలు, నగదు అపహరించారు. ఉదయం బీరువా తెరిచి ఉండడం గుర్తించి చోరీ జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. హెడ్‌కానిస్టేబుల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైసీపీకి గుత్తుల సాయి గుడ్ బై!



ముమ్మిడివరం: వైసీపీ రాష్ట్ర కార్యదర్శి గుత్తుల వెంకటసాయిశ్రీనివాసరావు టీడీపీలోకి చేరేందుకు రంగం సిద్ధమైంది. ముమ్మిడివరం నియోజకవర్గంలో టీడీపీకి శెట్టిబలిజ సామాజికవర్గంనుంచి సరైన నాయకుడు లేకపోవడం, ఆ సామాజికవర్గం ఓటు బ్యాంకును కూడబెట్టేందుకు గుత్తుల సాయిని పార్టీలోకి చేర్చేందుకు పావులు కదిపింది. ఇప్పటికే ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు, ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు, హోంమంత్రి చినరాజప్ప సమక్షంలో మంతనాలు జరిపి పార్టీలో గుత్తుల సాయికి సముచిత స్థానం కల్పించి ఆయనను పార్టీలో చేర్చుకునేందుకు ఒప్పందం కుదిరినట్టు సమాచారం. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమక్షంలో అమరావతిలో ఈ నెల 14వ తేదీన ఒంటిగంటకు టీడీపీలో చేర్చేందుకు ముహూర్తం కూడా నిర్ణయించుకున్నారు. 12వ తేదీన వైసీపీకి సాయి రాజీనామా చేయనున్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి బీసీ సామాజికవర్గంవారు గుత్తుల సాయి వెంట టీడీపీలో చేరేందుకు రంగం సిద్ధమైంది. ఈ నెల 14వ తేదీ ఉదయం 7 గంటలకు ముమ్మిడివరం నుంచి బీసీ సామాజికవర్గానికి చెందిన నాయకులు 8 బస్సులు, 60 కార్లలో భారీఎత్తున సాయివెంట అమరావతి వెళ్లనున్నారు. గుత్తుల సాయి 1987లో గాడిలంక సర్పంచ్‌గా రాజకీయ ఆరంగ్రేటం చేశారు. 1989లో అసెంబ్లీ ఎన్నికల్లో బత్తెన సుబ్బారావు విజయానికి కృషి చేశారు. డీసీసీ సభ్యుడిగా రాజకీయాల్లో క్రియాశీల పాత్ర పోషిస్తూ వచ్చారు. 1996లో మరోసారి గాడిలంక సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2001లో టీడీపీ గాలికి ఎదురొడ్డి కాంగ్రెస్ పార్టీ తరపున ముమ్మిడివరం ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించారు. 2006లో గన్నవరం జడ్పీటీసీగా కాంగ్రెస్ తరపున విజయం సాధించారు. 2009లో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ ఆశించి భంగపడిన సాయి ముమ్మిడివరం నుంచి అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పొందారు. రాజశేఖరరెడ్డి మరణానంతరం మాజీమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ ముఖ్యఅనుచరుడిగా జగన్మోహన రెడ్డి వెనక ఉంటూ 2014లో ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చవిచూశారు. 2016 వరకు వైసీపీలో నియోజకవర్గ కో ఆర్డినేటర్‌గా పనిచేశారు. అయితే ఆ తర్వాత అదనపు కో ఆర్డినేటర్‌గా పితాని బాలకృష్ణను నియమించడంతో గుత్తుల సాయి, పితాని వర్గీయుల మధ్య మనస్పర్థలు తలెత్తాయి. పితాని బాలకృష్ణ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా దూసుకుపోవడం, సాయి వర్గీయులకు అంతగా ప్రాధాన్యమివ్వకపోవడంతో మనస్తాపానికి గురైన సాయి, అతడి అనుచర వర్గం తటస్థంగా ఉంటూ వచ్చారు. దీంతో టీడీపీ గుత్తుల సాయి, అతని సామాజిక వర్గాన్ని తమ పార్టీ వైపు మలుచుకునేందుకు చేసిన ప్రయత్నాలు సఫలమయ్యాయి. ఇప్పటికే రెండు, మూడుసార్లు జిల్లామంత్రుల సమక్షంలో సాయిని పార్టీలో చేర్చే విషయంపై చర్చించి భవిష్యత్‌లో పార్టీలో తగిన గుర్తింపు ఇచ్చేలా హామీను కూడా ఇచ్చినట్టు సమాచారం. రానున్న అసెంబ్లీ ఎన్నికనాటికి గుత్తుల సాయి సామాజికవర్గాన్ని టీడీపీవైపు మలుచుకుని పార్టీని నియోజకవర్గంలో మరింత బలిష్టం చేసే ప్రయత్నాలు వ్యూహరచనలో భాగమే ఇదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

పీఠంలో వైభవంగా 'శ్రావణ శుక్రవారం'



రాయవరం: మండలంలోని వెదురుపాక విజయదుర్గాపీఠంలో శ్రావణ శుక్రవారం పూజలు వైభవంగా నిర్వహించారు. శ్రావణమాసం మూడో శుక్రవారం పురస్కరించుకుని పీఠం పీఆర్వో వాడ్రేవు వేణుగోపాల్(బాబి) ఆధ్వర్యంలో వేకువజామునుంచి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. విజయవేంకటేశ్వరస్వామికి సుప్రభాతసేవ, తులసిదళ అర్చనలు, లక్ష్మి, వేంకటేశ్వరస్వామికి అష్టోత్తర సహస్రనమాలతో కుంకుమ అర్చనలు, నీరాజన మంత్రపుష్పాలు, భవానీ సమేత అష్టలింగేశ్వరస్వామికి ఏకవార రుద్రాభిషేకాలు, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ జరిపి లక్ష్మిఅష్టోత్తరపూజలు జరిపారు. వెదురుపాక పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు సామూహిక కుంకుమార్చనల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్ని దర్శించిన అనంతరం పీఠాధిపతి గాడ్ ఆశీస్సులు పొందారు.

'జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై శ్రద్ధ వహించాలి'



సామర్లకోట: గ్రామాలలో సమగ్ర పారిశుధ్య చర్యలలో భాగంగా జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై ప్రజలలో చైతన్యం తీసుకురావాలని పంచాయతీరాజ్ అడిషినల్ కమిషనర్ ఎం.సుధాకర్ అన్నారు. సామర్లకోట విస్తరణ శిక్షణా కేంద్రం ఆవరణలో శుక్రవారం జీరో వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఈవోపీఆర్డీలు, బీఎల్‌పీవోలకు ఒక రోజు అవగాహన సదస్సు ప్రిన్సిపాల్ కైలాష్ గిరీశ్వర్ నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవీ రామ్‌గోపాల్, మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

రాజవరం సమీపంలో పేలుడు

● అడవి పందుల వేటలో బాటసారికి గాయాలు

కోరుకొండ: మండలంలోని కణుపూరు పంచాయతీ పరిధిలోని రాజవరం దుర్గమ్మగుడి సమీపంలో గురువారం రాత్రి జరిగిన పేలుడులో గుంపన వెంకటరమణ కాలికి గాయాలయ్యాయి. ఆయనను 108లో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి సమాచారం మేరకు ఎస్ఐ ఆర్.మురళీమోహన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. కణుపూరు, రాజవరం మధ్య శాగో, కర్రపెండలం తోటలు ఎక్కువగా పెంచుతారు. దుంప తోటలకు సమీప అటవీ ప్రాంతం నుంచి అడవి పందులు వస్తుంటాయి. నాటు బాంబులు ఇతర పేలుడు పదార్థాలను పొదలచాటున అమర్చి అడవిపందులను వేటాడుతుంటారు. వన్యప్రాణి సంరక్షణా చట్టం ప్రకారం అడవి పందుల మాంసాన్ని విక్రయించకూడదు. దుంపతోటల ముసుగులో కణుపూరు, రాజవరానికి చెందిన కొందరు నాటుబాంబులు, ప్రేలుడు పదార్థాలతో అడవిపందులను మట్టుపెట్టి మాంసాన్ని రహస్యంగా అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే రాజవరంలో ప్రేలుడు జరిగింది. రాజవరం దుర్గమ్మగుడి సమీపంలో యూకలిప్టస్ తోటలో పొదల మాటున పేలుడుపదార్థం ఉంచారు. భూమిలో పాతిపెట్టి ఒక వైర్‌ను తోట చుట్టూ కడతారు. అడవిపంది కాలికి ఈవైర్ తగలగానే పెద్ద శబ్దంతో పేలిపోతుంది. ఆ పేలుడుకు అడవిపంది చనిపోతోంది. దురదృష్టవశాత్తు జగ్గంపేట మండలం గొల్లలగుండకు చెందిన గుంపన వెంకటరమణ గతరాత్రి మోటారు బైక్‌పై శ్రీరంగపట్నం వస్తుండగా రాజవరం దుర్గమ్మగుడి సమీపంలో ఆగి మూత్ర విసర్జన కోసం రోడ్డు పక్కన ఉన్న యూకలిప్టస్ తోటలోకి వెళ్లాడు. అడవిపందులకోసం అమర్చిన వైరు కాలికి తగిలడంతో బాంబు పేలి గాయాలయ్యాయి. వెంటనే వెంకటరమణను చికిత్సకోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తరచుగా అడవిపందులను వేటాడటం వల్ల బాటసారురు, పశువులకు అనర్థాలు జరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అటవీశాఖకు చెందిన కొందరి అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ ప్రాంతాల్లో అడవిపందుల వేట యథేచ్ఛగా సాగుతోంది. ఇప్పటికైనా అటవీ, పోలీస్‌శాఖల అధికారులు అడవిపందులను వేటాడే వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. అడవిపందుల కోసం పేలుడు పదార్థం అమర్చిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలిసింది.





కిర్లంపూడిలో ఓఎస్‌డీతో మాట్లాడుతున్న ముద్రగడ. పక్క చిత్రంలో ముద్రగడకు మద్దతు తెలుపుతున్న కాపు నాయకులు

ముద్రగడ పాదయాత్రను అడ్డుకున్న పోలీసులు

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం తలపెట్టిన ఛలో అమరావతి నిరవధిక పాదయాత్రను శుక్రవారం కూడా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన అక్కడే డ్యూటీలో ఉన్న ఓఎస్‌డీ రవిశంకర్‌రెడ్డి, పెద్దాపురం డీఎస్పీ రామారావు, జగ్గంపేట సీఐ కాశీవిశ్వనాథంతో మాట్లాడారు. ప్రతిరోజూ ఇదే పరిస్థితి తమకెందుకని తమను అరెస్టుచేసి జైలులో పెడితే పోలీసుల శ్రమ తగ్గుతుంద న్నారు. జైలులో పెట్టినప్పటికీ బెయిల్ కోసం ప్రయత్నించమన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా పోలీసులను బందోబస్తుకు ఏర్పాటుచేసి నిరంకుశ పాలన సాగిస్తున్నదన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు మాసాల్లో హామీలు అమలుచేస్తామని చెప్పి ఇప్పుడు జాప్యం చేస్తున్నారు. పోలీసుల నుంచి స్పందన లేకపోవడంతో ఆయన వెనుదిరిగి ఇంట్లోకి వెళ్లారు. అనంతరం ముద్రగడ కాపు జేఏసీ నాయ కులతో నిరసన తెలుపుతూ చంద్రబాబుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మధ్యాహ్నం కంచాలను వాయిస్తూ కాపుల ఆకలికేకలు వినిపించారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు, తుమ్మలపల్లి రమేష్, గౌతు స్వామి, గుండా వెంకటరమణ, సర్పంచ్ నాగబాబు, చల్లా సత్యనారాయణ తదితరులున్నారు.

ముద్రగడను కలిసిన కాంగ్రెస్ నేతలు: కాపు ఉద్యమనేత ముద్రగడను కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, మాజీ ఎమ్మెల్సీ గిడుగు రుద్రరాజు, డీసీసీ పంతం నానాజీ కలిసి సంఘీభావం తెలిపారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు పాదయాత్రకు అనుమతి తీసుకోలేద న్నారు. తాము అధికారంలో ఉన్న పాదయాత్రను అడ్డుకోలేదన్నారు. సీఎం చంద్రబాబు ముద్రగడ పాదయాత్రను అడ్డుకుని కాపులపై కక్షసాధింపు చర్యలు తీసుకుంటున్నారు. తుని సంఘటన బాధ్యులు ప్రభుత్వానికి తెలుసునని రెండేళ్లు గడిచినా విచారణ జరపకుండా అరెస్టు చేస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.




లంచం తీసుకుంటూ పట్టుబడిన మేనేజర్ శ్రీలక్ష్మి నుంచి వాంగ్మూలం రికార్డు చేస్తున్న ఏసీబీ డీఎస్పీ సుధాకర్. పక్క చిత్రంలో ఫిర్యాదిదారు వెంకటరమణ

నగర పంచాయతీపై ఏసీబీ అధికారుల దాడి

రూ.3 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన మేనేజర్ శ్రీలక్ష్మి

ముమ్మిడివరం: బీసీ కార్పొరేషన్ రుణం మంజూరుకు నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్‌వోసీ) కోసం రూ.3వేలు లంచం తీసుకుంటుండగా ముమ్మిడివరం నగర పంచాయతీ మేనేజర్ బి.శ్రీలక్ష్మిని శుక్రవారం ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. వివరాలిలా వున్నాయి. ముమ్మిడివరం మార్కెట్ ప్రాంతానికి చెందిన మట్టపర్తి వెంకటరమణ బీసీ కార్పొరేషన్ రుణానికి నోఅబ్జెక్షన్ సర్టిఫికెట్ అవసరమైంది. దీంతో ఈనెల 1న కమిషనర్ రవివర్మకు ఎన్‌వోసీకి దరఖాస్తు చేసుకున్నాడు. ప్రతిరోజూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో మేనేజర్ లక్ష్మిని కలిశాడు. ఎన్‌వోసీకి సంబంధించి రూ.5వేలు లంచం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. దీంతో వెంకటరమణ రూ.3వేలు ఇస్తానని ఆమెతో ఒప్పందం కుదుర్చుకున్నాడు. లంచం ఇచ్చేందుకు ఇష్టం లేని వెంకటరమణ రాజమహేంద్రవరం ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ డీఎస్పీ ఎం.సుధాకర్, ఇన్‌స్పెక్టర్ పుల్లారావు, మోహనరావు, సిబ్బంది వలపన్ని పట్టుకున్నారు. శుక్రవారం శ్రీలక్ష్మికి రూ.3వేలు ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. ఆమె నుంచి వాంగ్మూలం రికార్డు చేసి అరెస్ట్ చేసి రాజమహేంద్రవరంలోని ఏసీబీ కార్యాలయానికి తరలించారు. అక్కడి నుంచి విజయవాడ ఏసీబీ కోర్టుకు తరలిస్తున్నట్టు డీఎస్పీ సుధాకర్ తెలిపారు.




అమలాపురంలో ఏఐటీయూసీ ఉత్తరాంధ్ర జిల్లాల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సీ రవికిరణ్ వర్మ, ఓబులేసు

దోపిడీ రహిత సమాజానికి ఏఐటీయూసీ కృషి

అమలాపురం టౌన్: దోపిడీ రహిత సమాజానికి కృషి చేస్తున్న ఘనత ఏఐటీయూసీకి దక్కుతుందని ఉభయ తెలుగు రాష్ట్రాల కార్యదర్శి జి.ఓబులేసు పేర్కొన్నారు. తూర్పుగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాలకు చెందిన ఏఐటీయూసీ కార్యకర్తల సైద్ధాంతిక శిక్షణ తరగతులు శుక్రవారం దుడ్డువారి అగ్రహారంలోని విశ్వబ్రాహ్మణ సామాజిక భవనంలో ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణ తరగతులకు ఎమ్మెల్సీ కె.రవికిరణ్‌వర్మ, మున్సిపల్ ఛైర్మన్ చిక్కాల వినాయకరావులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత రాష్ట్ర కార్యదర్శి కిర్ల కృష్ణారావు ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రారంభోత్సవ సభలో ఓబులేసు మాట్లాడుతూ కార్మికవర్గ పోరాటమే చట్టాల అమలుకు ఏకైక మార్గమని పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ రావుల రవీంద్రనాథ్, పి.సత్తార్, బి.రామయ్య, మీసాల సత్యనారాయణలు పలు అంశాలపై కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మీసాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆహ్వాన సంఘ ప్రధాన కార్యదర్శి కొప్పుల సత్తిబాబు, కోశాధికారి గుత్తుల విజయభాస్కర్, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఉప్పలపాటి చంద్రదాసు, దేవ రాజేంద్రప్రసాద్, డి.నారాయణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిర్ల కృష్ణ, కొండా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

నలుగురికి పాముకాట్లు

కాకినాడ క్రైం: వేర్వేరు ప్రాంతాలకు చెందిన నలుగురు పాముకాట్ల బారినపడి కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. యు.కొత్తపల్లి మండలం, కొమరగిరికి చెందిన మరుకుర్తి రాజు(45) గురువారం రాత్రి ఇంటికి వెళుతుండగా పాముకాటుకు గురయ్యాడు. కుటుంబీకులు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు. సామర్లకోట మండలం వేట్లపాలెం గ్రామానికి చెందిన రిమ్మలపూడి సురేష్(32) శుక్రవారం పొలంగట్టుపై నిలబడి పని చెయ్యిస్తుండగా పాముకాటుకు గురయ్యాడు. దీన్ని గమనించిన స్థానికులు 108లో జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు. యు.కొత్తపల్లి మండలం, నాగులాపల్లికి చెందిన సీహెచ్ ఏడుకొండలు(65) శుక్రవారం వరిచేలో పనిచేస్తుండగా పాముకాటుకు గురయ్యాడు. దీంతో సహచరులు 108లో జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు. కాకినాడ రూరల్ మండలం సర్పవరంనకు చెందిన పి.వెంకటరమణ(45) శుక్రవారం పూలతోటలో పనిచేస్తుండగా పాముకాటుకు గురయ్యాడు. తీవ్ర అస్వస్థతు గురైన అతన్ని స్థానికులు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు. నలుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు జీజీహెచ్ అత్యవసర విభాగ వైద్యులు తెలిపారు.

మూఢ నమ్మకాలకు బాలింత మృతి

కొత్తపల్లి: మూఢనమ్మకాల కారణంగా బాలింత మృతి చెందిన సంఘటన వాకతిప్పలో జరిగింది. వాకతిప్ప గ్రామానికి చెందిన ప్రసాద్ భార్య ఐదునెలల కిందట రెండో కాన్పులో ఆడశిశువుకు జన్మనిచ్చింది. ఇటీవల ఆమె తీవ్రమైన కడుపునొప్పి, విరేచనాలు కావడంతో గురువారం పీహెచ్‌సీకి తీసుకెళ్ళారు. పరీక్షల అనంతరం అత్యవసర చికిత్స కోసం కాకినాడ జీజీహెచ్‌కు రిఫర్ చేశారు. డాక్టర్ మాటను పెడచెవిన పెట్టి తన భార్యకు ఎవరో చెడుపు పెట్టారని భావించి దాన్ని తీయించుకొన్నారని సమాచారం. శుక్రవారం మధ్యాహ్నం బాలింతకు అనారోగ్యం తీవ్రం కావడంతో మృతి చెందింది. బాలింతకు చెడుపు కాదని కేవలం పచ్చకామెర్లు సోకడంతో వైద్యుల సలహాను పాటించకపోవడంతో ఆమె మృతి చెందిందని గ్రామస్తులు చెబుతున్నారు.




విజిలెన్స్ దాడులు నిర్వహిస్తున్న దృశ్యం

విజిలెన్స్ సోదాలు...రైస్ మిల్లు సీజ్

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం రూరల్ తొర్రేడు విజిలెన్స్ అధికారులు శ్రీవెంకటేశ్వర మోడ్రన్ రైస్ మిల్లుపై గురువారం అర్ధరాత్రి దాడులు జరిపారు. విజిలెన్స్ సీఐ సాయిప్రసాద్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి రూ.27 లక్షల 87 వేల 348 రూపాయల విలువైన పీడీఎస్ బియ్యం, ధాన్యంతో పాటు ఆటోను సీజ్ చేసినట్టు అర్బన్ ఎంఎస్‌వో కృష్ణ సుధీర్ తెలిపారు. రైస్ మిల్లుకు కస్టోడియన్‌గా కోరుకొండ మండలం గాడాలకు చెందిన రైస్‌మిల్లు యజమానిని నియమించారు. రైస్ మిల్లు యజమానులపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ దాడుల్లో విజిలెన్స్ తహసీల్దార్ గోపాలరావు ఏఎస్‌వో ప్రసాద్, ఏజీపీవో భాస్కర్, వీఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు ప్రొజెక్షన్ అనే రోగం



గుడా చైర్మన్ గన్నికృష్ణ

రాజమహేంద్రవరం సిటీ: ప్రతిపక్షనేత జగన్ ఒక వింత రోగంతో బాధపడుతున్నట్టు తనకు అనుమానం వచ్చి తనకు తెలిసిన వైద్యులను అడిగితే అది ప్రొజెక్షన్ అనే రోగమని అంటారని చెప్పారని గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ అన్నారు. రాజమహేంద్రవరంలోని తన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రతిపక్ష నేతగా బాధ్యతాయుతమైన పదవిలో ఉండి, ఒకసారి చెప్పుతో కొడతానని, మరోసారి నడిరోడ్డుపై కాల్చేస్తానని, ఇప్పుడేమో ఉరి తీయాలని వ్యాఖ్యలు చేసిన జగన్ తీరు చూస్తుంటే అతని మానసిక పరిస్థితి దెబ్బతిన్నట్టు అనిపిస్తున్నదన్నారు. వెంటనే అతనికి వైద్యం చేయించాలని లేకపోతే నడిరోడ్డుపై ప్రజలనే కాల్చేస్తాడని అనిపిస్తుందని, అందువల్ల అతనికి అత్యవసరంగా వైద్యం అందించాలని తాను ప్రభుత్వాన్ని కోరుతాన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతంగా చేస్తుంటే దానికి ప్రతిపక్షనేత, మరి కొంతమంది అడ్డుపడుతున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి చంద్రబాబును జగన్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం చూస్తుంటే అటువంటి వ్యక్తి ఈ సమాజంలో ఉండడం ప్రమాదకరమని, దూరంగా పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

చిన్నింపేట కర్మాగారం వద్ద కొనసాగుతున్న దీక్షలు

ఏలేశ్వరం: మండల పరిధిలోని చిన్నింపేట గ్రామంలో గల రాజ్‌కుమార్ జీడిపిక్కల కర్మాగారం కార్మికులు తమ ఆందోళనను శుక్రవారం ఉధృతం చేశారు. ఏఐసీసీటీయూ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొసిరెడ్డి గణేశ్వరరావు నేతృత్వంలో ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్‌కు చెందిన మహిళా ఉద్యోగ కార్మికులు వరుసగా మూడవరోజు విధులను బహిష్కరించి సమ్మెను కొనసాగించారు. కర్మాగారం యాజమాన్యం డిమాండ్లపై స్పందించకపోడంతో మహిళా కార్మికులు ఫ్యాక్టరీ ఎదుట బైఠాయించి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. సభలో గణేశ్వరరావు మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయడం లేదని ఆరోపించారు. తమ వేతనాల నుంచి కొంత మొత్తాన్ని పీఎఫ్, ఈఎస్ఐ వంటి వాటి నిమిత్తం కడుతున్నా నేటికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయలేదని కార్మికులకు మెరుగైన వైద్యం, రవాణా భత్యం చెల్లింపు వంటి డిమాండ్లను పరిష్కరించేంత వరకు ఆందోళనను ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సామన జయలక్ష్మి, కె.కృష్ణవేణి, దాడి అమ్మాజీ, పసుపులేటి కృష్ణవేణి, ఎస్.భాగ్యలక్ష్మి, మంగ, అప్పలరాజు, అపర్ణ, అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



చిన్నింపేటలోని కర్మాగారం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టిన మహిళా కార్మికులు

బృందావనమది అందరిది!



శ్రీకృష్ణాష్టమి సందర్భంగా కాకినాడ రామారావుపేటలో శ్రీచైతన్య స్కూలులో చిన్నారులు... కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు



ఛల్ బేటా.. సెల్ఫీ లే..లే..లే..రే!

క్లిక్ క్లిక్ ముందు వాటి ఆకలి తీరాకే.. నేను!



మండపేట: మండలంలో భారీ వర్షం.. పశువులకు గ్రాసాన్ని తీసుకువెళుతున్న ఓ రైతు

అశ్వవాహనంపై..వధూవరులు



ఆత్రేయపురం: హైటెక్‌యుగంలో కను మరుగవుతున్న సంప్రదాయాలు ఇంకా కొనసాగడం విశేషమే. పల్లెల్లో వధూ వరులను పల్లకి, అశ్వవాహనాలపై ఊరేగింపు నిర్వహించి వివాహాలు చేస్తున్నారు. శుక్రవారం ఆత్రేయపురం ఎస్‌బీఐ క్యాషియర్ యలమర్తి వెంకటేశ్వరరావు(బాబ్జీ) కుమార్తె భవ్య శ్రీరాముల వివాహవేడుక సందర్భంగా వధూవరులను అశ్వవాహనంపై ఊరేగించారు. పుర వీధుల వెంట అశ్వవాహనంపై వెళుతున్న నవ వధూవరులను ప్రజలు ఆశీర్వదించారు. చిన్నాపెద్దా అందరూ ఆసక్తిగా తిలకించారు.



అలుపెరగని రచన అవంత్స సోమసుందర్ (దాచిన చిత్రం)



సోమసుందర్‌కు లభించిన పురస్కారాల్లో ఒకటి..

నేడు అక్షర తపస్వి ఆవంత్స సోమసుందర్ ప్రథమ వర్ధంతి

పిఠాపురం

'ఒక వీరుడు మరణిస్తే...వేలకొలది ప్రభవింతురు!
ఒక నెత్తుటి బొట్టులోనె...ప్రళయాగ్నులు ప్రజ్వరిల్లు!'

అని నినదించిన 'వజ్రాయుధ' కవి, విమర్శకుడు అక్షరతపస్వి డా.ఆవంత్స సోమసుందర్ మరణించి నేటికి ఏడాది..ఇంకా ఆయన రచనలు అందరి గుండెల్లో నినదిస్తున్నాయి..సోసు మాటలు సాహిత్యాభిమానులు, కవులు, రచయితల మదిలో మెదులుతూనే ఉన్నాయి.ఆయన రచించిన పలు రచనలు, గ్రంథాలు విశేష ప్రాచుర్యం పొందాయి.. తన పేరుపై లిటరరీ ట్రస్టు ఏర్పాటు చేసి సాహితివేత్తలకు ఏటా పురస్కారాలు అందించి సత్కరించడమే కాదు యువకవులను ప్రోత్సహించిన డాక్టర్ సోమసుందర్ ప్రథమ వర్ధంతి, విగ్రహావిష్కరణల సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.

13వ ఏటనే కలం పట్టి... 1924 నవంబరు 18న శంఖవరంలో జన్మించారు. 1929లో పిఠాపురంలోని పినతల్లి ఆవంత్స చిట్టి వెంకాయమ్మ, వెంకట్రావులు దత్తత తీసుకొన్నారు. దీంతో ఇంటి పేరు మారి ఆవంత్స సోమసుందర్ అయ్యారు. 13వ ఏటనే కవిత్వ రచన చేశారు. ప్రాథమిక విద్య పిఠాపురంలో.ఉన్నత విద్యను కాకినాడ పీఆర్ కళాశాలలోనూ చదివారు.

వజ్రాయుధం ఇలా.. స్వాతంత్ర్య ఉద్యమంలో సోమసుందర్ చురుకుగా పాల్గొన్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని అరెస్టయి జైలుకు వెళ్లారు. తుని సబ్‌జైలులో జైలు శిక్ష అనుభవించారు. ఆ సమయంలోనే అభ్యుదయ కవిత్వం వైపు మరలారు. పోలీసుల లాఠీచార్జిలో తీవ్రంగా గాయపడి జైలులో ఉన్న సమయంలో ...

రండి రండి ఉక్కుముక్కు కాకుల్లారా... రండగ్ర్రా గద్దల్లారా రండి రండి
సమరంలో క్షతగాత్రుడనై పడిపోయిన... నా శరీరాన్ని తినివేయండి....
అంటూ కలాన్ని సంధించారు. ఇక అక్కడ నుంచి ఆగలేదు...

వజ్రాయుధంతో ప్రారంభమైన ఆయన కలం మరణించే వరకూ ఆగలేదు.

రేపు సోమసుందర్ విగ్రహావిష్కరణ..

పిఠాపురం పాతబస్టాండు వద్ద గల సూర్యరాయ విద్యానంద గ్రంథాలయ ఆవరణలో ఆదివారం సాయంత్రం 6.30గంటలకు డాక్టర్ ఆవంత్స సోమసుందర్ విగ్రహావిష్కరణ, ప్రథమ వర్ధంతి కార్యక్రమాలు జరగనున్నాయి. మాజీ ఎంపీ, దక్షిణప్రాంత హిందూ ప్రచార సభ చైర్మన్ డాక్టర్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ సోసు విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం జరిగే సభలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. డాక్టర్ కె.వెంకట్రావు అధ్యక్షతన జరిగే సభలో ఆంధ్రాయూనియవర్సిటీ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ చందు సుబ్బారావు పాల్గొంటారని, సోసు రచనలపై సన్నిధానం నరసింహశర్మ, వాడ్రేవు వీరలక్ష్మిదేవి, శశికాంత్ శాతకర్ణి, డాక్టర్ గజరావు సీతారామస్వామి, విజయశేషేంద్ర శాతకర్ణి ప్రసంగించనున్నారు.

పురస్కారాలు.. 2002లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఆత్మగౌరవ పురస్కారం లభించింది. ఎన్టీఆర్ జాతీయ స్మారక అవార్డు, రాజ్యలక్ష్మి ఫౌండేషన్ అవార్డు, రాజారామ్ సాహితీ పురస్కారం, ప్రతిష్టాత్మకమైన సోవియట్‌భూమి నెహ్రూ అవార్డు, కళారత్న పురస్కారం,లోక్‌నాయక్ పురస్కారం, గురజాడ 150వ జన్మదిన పురస్కారం, విశాలాంధ్ర విశిష్ట సత్కారంలు పొందగా, పొట్టి శ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయంప్రతిభా పురస్కారం, గౌరవ డాక్టరేట్ పొందారు.



వజ్రాయుధం ఇంకా నినదిస్తూనే ఉంది..



1944 నుంచి 48 వరకూ రాసిన కవితలను ఎంపిక చేసి 1949 మార్చిలో వజ్రాయుధాన్ని ముద్రించారు. 1946 అక్టోబరు 26న దొడ్డి కొమరయ్య మరణంపై రాసిన కవితతో ఇది ప్రారంభమవుతుంది. తెలంగాణా సాయుధ పోరాటం ఇతివృత్తంగా రచించిన వజ్రాయుధం సంచలనం సృష్టించింది. సమాజంలో ఉద్రిక్తతలు రెచ్చగొడుతుందంటూ 1950 ఫిబ్రవరి 6న అప్పటి ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం వజ్రాయుధాన్ని నిషేదించింది. 1956లో నిషేధాన్ని ఎత్తివేశారు. దీనిని హిందీ, మరాఠీ భాషల్లో అనువదించారు. ఈ పుస్తకాన్ని ఆరుసార్లు ముద్రించారు. 125కి పైగా గ్రంథాలు, కథానికలు రచించారు. వీటిల్లో గోదావరి జలప్రళయం, కాగళి, వెన్నెల్లో కోనసీమ, మా ఊరు మారింది, జీవనలిపి, ఆర్రుపర్ణి తదితరాలు ప్రాచుర్యం పొందాయి. ఆంధ్రరాష్ట్ర ఉద్యమ సమయంలో రాసిన కాహళి, 1953లో గోదావరి నదికి వరదలు వచ్చిన సమయంలో రాసిన గోదావరి జలప్రళయం, వెన్నెల్లో కోనసీమ, మిణుగురులు, రక్తాక్షి, రాలిన ముత్యం, మా ఊరు మారింది, ఆంగ్లసీమలో ఆమని వీణలు, సోమసుందర్ కథలు, గురజాడ గురుత్వాకర్షణ, మేఘరంజని, విజ్ఞానశాస్త్ర నేపథ్యంలో వెలువరించిన కవితా సంపుటి ఆగతానికి శుభారంభం, సోషల్ రియలిజమ్ సిద్దాంత సారాంశంతో కాలం వీలునామా, కర్నాటక, కేరళ, తమిళనాడుల్లోని యాత్రా స్థలాలు సందర్శించిన సమయంలో రాసిన అక్షయ తరంగణి, ఉర్దూ సాహిత్యంలో ఉన్నత శిఖరాలు తదితర పుస్తకాలు, అనువాదంలో హెల్లీ జీవితం, సీకింగ్ మై బ్రోకెన్ వింగ్ లాంటి గ్రంథాలు అనువదించారు. లేఖా సాహిత్యంలో, సంచారి దీపశిఖ కథా సంకలనం, సమాగమం నవలిక రచించారు. కలలు-కన్నీళ్లు పేరిట ఆత్మకథను రాసుకున్నారు. అనారోగ్యానికి గురయినా సహాయకుల సహకారంతో రచనలు కొనసాగించారు. రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ షష్టిపూర్తి సందర్భంగా శ్రీశ్రీతో పాటు పలువురు కవులపై రాసిన వ్యాసాలతో కూడిన శరచ్చంద్రిక పుస్తకాన్ని రచించి బహుమతిగా అందజేశారు. ఇదే ఆయన చివరి రచన. కడప నుంచి వెలువడే సంవేదన పత్రికతో సోమసుందర్‌లో ఆధునిక సాహిత్యంపై ఆసక్తి పెరిగింది. మిత్రులతో కలిసి 1968నుంచి 1975 వరకూ కళాకేళి పత్రికను నడిపారు.

సాహితీవేత్తలకు ప్రోత్సాహకంగా.... 2001 లో తన తోటి సాహితీవేత్తలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో సోమసుందర్ లిటరరీ ట్రస్టు ప్రారంభించి ఏటా పురస్కారాలు అందజేస్తూ వచ్చారు. తనకు లభించిన పురస్కారాలు ద్వారా వచ్చిన నగదు, తన పేరున ఉన్న ఆస్తులను అమ్మి ఈ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ప్రతీ ఏటా ఆయా రంగాల్లో ప్రముఖులకు డాక్టర్ ఆవంత్స సోమసుందర్ సాహిత్య పురస్కారం, రాజహంస కృష్ణశాస్త్రి పురస్కారం, రాంషాస్మారక విమర్శక పురస్కారం, గురజాడ కథాప్రభాస పురస్కారాలను పలువురు ప్రముఖులకు అందజేశారు. తాను మరణించిన తర్వాత ట్రస్టు నిరతంరం కొనసాగాలన్న తపనతో అందుకు తగ్గ ఏర్పాట్లు చేశారు. పలువురు యువ కవులకు శిక్షణ ఇచ్చారు.

ఆ తిట్లు ఏవి...?

సోమసుందర్‌తో తిట్టించుకోవాలని అందరూ ఎదురు చూసేవారు...ఆ తిట్ల దీవెనలు లేకపోవడం లోటుగానే ఉందని పలువురు సాహితివేత్తలు, కవులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా చెవుల్లో ఆయన మాటలే వినిపిస్తున్నాయని వారు చెబుతుండటం అవి ఎంత ప్రభావాన్ని చూపాయన్న దానిని తెలియజేస్తున్నాయి.ఎవరైనా రచన చేసి పుస్తకం పంపిస్తే దానిని చదివి వారికి అభిప్రాయం చెప్పడం ఆయన అలవాటు, పుస్తకం పంపకున్నా అది మంచి రచనయితే పరిచయం లేకున్నా ఫోన్ చేసి అభినందించడం సో.సుకు ఉన్న సృహుద్భావకతకు నిదర్శనమని వారు తెలిపారు.

మహాజనులకు విజ్ఞప్తి

అది చెప్పుల స్టాండ్ కాదు..

స్వాతంత్ర్య పోరాటంలో అశువులు బాసిన..అమరవీరుల స్థూపం..

ఆత్రేయపురం: అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అందరూ అటుగా చూసుకుంటూనే వెళుతుంటారు. కానీ ఎవ్వరూ ఇదేమిటని ప్రశ్నించరు..అయ్యో!అని బాధపడరు..ఈరోజున మనం తిరిగే నేల కోసం, పీల్చే గాలి కోసం, భావితరాల స్వేచ్ఛ కోసం స్వాతంత్ర్య పోరాటంలో ఉద్యమించి అశువులు బాసిన అమరవీరులు వారు.. తమ ప్రాణాలు పోగొట్టుకున్నది..తమ కుటుంబం కోసం కాదు..భావి తరాలు స్వేచ్ఛావాయువులు పీల్చాలని..తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలిన త్యాగమూర్తులు వారు... అలాంటి వారిని నిరంతరం జ్ఞప్తికి తెచ్చుకునేలా, ఒక స్ఫూర్తి కోసం, ఉత్తేజం కోసం.. చారిత్రక ప్రసిద్ధిగాంచిన వాడపల్లిలో నిర్మించిన అమరవీరుల స్థూపం ఇది.. ప్రస్తుతం దీనిని చెప్పుల స్టాండ్‌గా మార్చివేశారు. స్వాతంత్రోద్యమ సమయంలో గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం నిర్వహిస్తున్న రోజులు. సుమారు 86ఏళ్ల క్రితం చైత్రశుద్ధ ఏకాదశి రోజున వాడపల్లి వేంకటేశ్వరస్వామి తీర్థ కల్యాణోత్సవాలు నిర్వహిస్తున్నారు. స్వామివారి రథంపై గాంధీజీ చిత్రపటం, మువ్వన్నెల జెండా రెపరెపలాడాయి. బ్రిటీష్ పాలకులు గాంధీజీ చిత్రపటం మువ్వన్నెల జెండా తొలగించాలని ఆదేశించారు. దేశభక్తులు ససేమిరా అనడంతో బ్రిటీష్ పాలకులు కాల్పులు జరిపారు. కొంతమంది దేశభక్తులు మృత్యువాత పడ్డారు. ఆ అమరుల సంస్మరణార్థం వాడపల్లి వెంకన్న ఆలయం ఎదురుగా స్థూపం నిర్మించారు. ప్రభుత్వం పంద్రాగస్టు వేడుకలకు సన్నద్ధమవుతున్న తరుణంలో ఇక్కడ స్థూపం వద్ద.. దేవాలయానికి వెళ్లే భక్తులు చెప్పులస్టాండ్‌గా మార్చడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.



వాడపల్లిలో అమరవీరుల స్థూపం వద్ద దుస్థితి



నామినేషన్లు వేసిన అభ్యర్థుల సంఖ్య 530

బరిలో ఎంతమందనేది 16న తేలిపోతుంది..



కాకినాడ కార్పొరేషన్: కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల ప్రక్రియలో భాగంగా గత నాలుగు రోజులుగా స్వీకరించిన నామినేషన్ల వడపోత ప్రక్రియను శుక్రవారం నిర్వహించారు. మొత్తం 554 నామినేషన్లు దాఖలుకాగా అందులో 24 నామినేషన్లను తిరస్కరించారు. దీంతో బరిలో 530 మంది అభ్యర్థులు నిలిచినట్లయ్యింది. మొత్తం 50 డివిజన్లకు 42, 48 డివిజన్లు మినహా 48 డివిజన్లకు ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. అందుకనుగుణంగా ఈ నెల 7 నుంచి 15 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించారు. శుక్రవారం నామినేషన్ల వడపోత ప్రక్రియను పూర్తిచేశారు. టీడీపీ 39 డివిజన్లలో అభ్యర్థులను నిలిపింది, మిత్రపక్షమైన బీజేపీకి 9 డివిజన్లు కేటాయించింది. వైసీపీ 48 డివిజన్లలో అభ్యర్థులను నిలిపింది. కాంగ్రెస్ 15 డివిజన్లలో అభ్యర్థులను నిలపగా బీఎస్పీ 6, సీపీఐ 1, సీపీఎం 1డివిజన్లలో అభ్యర్థులను బరిలో నిలిపారు. దాదాపు అన్ని వార్డుల్లోనూ స్వతంత్ర్య అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేశారు. 8 డివిజన్లలో టీడీపీ నుంచి ముగ్గురు అభ్యర్థుల చొప్పున నామినేషన్లు దాఖలు చేయగా ఆరు డివిజన్లలో వైసీపీ నుంచి ముగ్గురు చొప్పున బరిలో ఉన్నారు. టీడీపీ పార్టీ నుంచి మేయర్ స్థానం ఆశిస్తున్న ఐదుగురు జనరల్ మహిళా అభ్యర్థులు వైసీపీ నుంచి మేయర్ స్థానం ఆశిస్తున్న ముగ్గురు జనరల్ మహిళా అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ నెల 16న నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసేలోగా టీడీపీ, వైసీపీలు వారి పార్టీల అభ్యర్థులతో చర్చలు జరిపి ఉపసంహరణ చేయించనున్నారు. దీంతో కార్పొరేషన్ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి.

బీజేపీకి 9 సీట్లు

ఆర్థికమంత్రి యనమల సమక్షంలో చర్చలు అంగీకరించిన బీజేపీ శ్రేణులు

కాకినాడ సిటీ: టీడీపీ, బీజేపీ చర్చలు ఫలించాయి. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఈ పార్టీ పొత్తులో భాగంగా సీట్ల కేటాయింపు కొలిక్కి వచ్చాయి. ఎట్టకేలకు బీజేపీకి అధికార టీడీపీ 9 సీట్లు కేటాయించింది. ఇటీవల బీజేపీ నేతలు తమకు 20సీట్లు పైనే కేటాయించాలని డబల్ డిజిట్‌తో తమ అభ్యర్థులు పోటీ చేస్తారని ఆ పార్టీకి చెందిన నేతలు ధీమా వ్యక్తం చేశారు. కాకినాడలో ఆ పార్టీకి ఉన్న క్యాడర్ దృష్ట్యా టీడీపీ వారి వాదనను ఏకీభవించలేదు. చివరకు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు సమక్షంలో శుక్రవారం ఆయన అతిథిగృహంలో సీట్ల కేటాయింపుపై చర్చలు జరిగాయి. ఆయన సూచనలు, సలహాలతో ఉభయలు పొత్తుతో ముందుకు సాగాలనిఒక అంగీకారానికి వచ్చారు. చివరకు 9 సీట్లు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. ఈ చర్చల్లో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కిమిడి కళావెంకట్రావు, డిప్యూటీ సీఎం నిమ్మకాయల చినరాజప్ప, దేవాదాయ శాఖా మంత్రి, బీజేపీ నేత పైడికొండల మాణిక్యాలరావు, శాసన సభలో బీజేపీ ఉపనేత విష్ణుకుమార్ రాజు, శాసన మండలి ఇన్‌చార్జ్ చైర్మన్ రెడ్డిసుబ్రహ్మణ్యం, ఎంపీ తోట నరసింహం, జిల్లా టీడీపీ అధ్యక్షులు నామన రాంబాబు, డీసీసీబీ చైర్మన్ వరుపుల రాజా తదితరులు పాల్గొన్నారు.



యనమల అతిథిగృహంలో బీజేపీ, టీడీపీ నేతల చర్చలు



నూతన కార్యాలయంలోకి అడుగుపెట్టిన డిప్యూటీ సీఎం చినరాజప్ప, ఎమ్మెల్యేలు కొండబాబు, గొల్లపల్లి సూర్యారావు, అనంతలక్ష్మి

టీడీపీ జిల్లా నూతన కార్యాలయం ప్రారంభం

కొబ్బరికాయ కొట్టి లోపలికి అడుగు పెట్టిన ఉపముఖ్యమంత్రి రాజప్ప

కాకినాడ (ఆంధ్రజ్యోతి): కాకినాడ కచ్చేరిపేటలో ఉప్పుటేరు దగ్గర నిర్మాణంలో ఉన్న జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ గృహప్రవేశంశుక్రవారం రాత్రి 8.45 గంటలకు ముహూర్త సమయానికి ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప కొబ్బరికాయ కొట్టి లోనికి ప్రవేశించారు. ఈ సందర్భంగా వేద పండితులు మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు జరిపి కార్యాలయంలోని పలు విభాగాల మంత్రుల కొబ్బరికాయ కొట్టారు. భవననిర్మాణం ఇంకా 50శాతం పూర్తి కావాల్సి ఉంది. కానీ ముహూర్తం కుదరడంతో కార్యాలయాన్ని ప్రారంభించేశారు.కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు నామన రాంబాబు, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, ఎమ్మెల్యేలు వనమాడి వెంకటేశ్వరరావు, పిల్లి అనంతలక్ష్మి, గొల్లపల్లి సూర్యారావు, అయితాబత్తుల ఆనందరావు, పులపర్తి నారాయణమూర్తి, పలువురు జడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.

1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ

2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకీ, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4

3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4

4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26

5. ఒక వరసలో అమృత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరోస్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18

6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24
సి) చెప్పలేం డి) ఏదీకాదు

7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలసిన ప్రయాణి కుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని.
సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు


8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు

9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462

10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి





Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

ఎ) 65 బి) 92 సి) 48 డి) 64

11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9

12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం
సి) బుధవారం డి) సోమవారం

13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు

14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని.
సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు

15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner
4. Market 5. Minister
ఎ) Master బి) Minister
సి) Market డి) Mobile

16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J

17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల అయిదో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W

18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యథాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S

19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం
సి) గురువారం డి) బుధవారం

20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం
సి) సోమవారం డి) బుధవారం

21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు

22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం
సి) గురువారం డి) ఏదీకాదు

23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిమిషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°

24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర
సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం

25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు
సి) మామగారు డి) ఏదీకాదు

27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త
సి) మేనమామ డి) మేనకోడలు

28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు
సి) అల్లుడు డి) మామగారు

29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ
సి) మేనల్లుడు డి) మేనత్త

30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు
సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు

32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు

33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు

34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు

35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B

36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం
సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation
4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5
సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6

38. 1. Rain 2. Rainbow 3. Child
4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5
సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు JOBS

టిఎస్‌సిఏబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టిఎస్‌సిఏబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

వయసు: 55 ఏళ్ల మించరాదు

అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సీఏఐఐబీ/ డిబిఎఫ్/ డిప్లొమా కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్‌ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్ల మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7

చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001

వెబ్‌సైట్: www.tscab.org

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

స్కాలర్‌షిప్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్టులకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేటెడ్, నాన్ ఇన్విజిలేటెడ్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేటెడ్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.

రిజిస్ట్రేషన్ లింక్: http://www.time4education.com/local/articlecms/page.php?id=1030

వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నుముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్




ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ


19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రధనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్‌ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్‌ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్‌ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం

రౌతులపూడి: మొకలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఎంఈవో ఎస్వీనాయుడు కోరారు. రామకృష్ణాపురంలో విద్యార్థుల తల్లి దండ్రులకు ఆయన మొక్కలు పంపిణీ చేశారు. పర్యావరణం వల్ల కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం కె.కె.వెంకటర మణ తదితరులు పాల్గొన్నారు.







ఏలేశ్వరం కన్యకా పరమేశ్వరి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహిస్తున్న మహిళలు. పక్క చిత్రంలో శంఖవరంలోని అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

భక్తి శ్రద్ధలతో శ్రావణ శుక్రవారం పూజలు

ఏలేశ్వరం: శ్రావణ శుక్రవారం పూజలతో మండలంలోని పలు గ్రామాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. తెల్లవారుజాము నుంచి గ్రామాల్లోని అమ్మవార్ల ఆలయాలన్నీ భక్తులతో కళకళలాడాయి. నర్సీపట్నం రోడ్డులోని శ్రీదుర్గాదేవి, యర్రవరం ధనలక్ష్మి అమ్మవారి ఆలయం, లింగంపర్తి, ఏలేశ్వరం శ్రీవాసవి కన్య కా పరమేశ్వరి అమ్మవారి ఆలయాలు కిటకిటలాడాయి. పలువురు మహి ళలు సామూహిక కుంకుమ పూజలు, లలిత సహస్ర నామ, దేవీభాగవత పారాయణ పఠనం, భజ నలు వంటి పలు ఆధ్యాత్మిక పూజలు నిర్వహించారు.

శంఖవరంలో: మండలంలోని కత్తిపూడి, నెల్లిపూడి, శంఖవరం తదితర గ్రామాలలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని ఘనంగా పూజలు నిర్వహించారు. శంఖవరం కనకదుర్గమ్మ ఆలయంలో అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పలువురు మహిళలు వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలన్నీ భక్తు లతో కిటకిటలాడాయి. కత్తిపూడి కన కదుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని సుందరంగా అలంకరించి కుంకుమ పూజలు నిర్వహించారు.

ప్రత్తిపాడు: మండలంలో శ్రావణ శుక్రవారం పూజలు, వ్రతాలను పలువురు మహిళలు ఘనంగా నిర్వ హించారు. మండలంలోని కనకదుర్గ మ్మ ఆలయాలు కిటకిటలాడగా, ధర్మవరం విజయదుర్గ ఆలయానికి భక్తులు పోటెత్తారు. ప్రత్తిపాడులోని కనకదుర్గ ఆలయం, రాచపల్లి అడ్డురోడ్డులోని దుర్గమ్మ ఆలయం, లంపకలోవ, ఏలూరు, ఒమ్మంగిల లోని అమ్మవార్ల ఆలయాలు కిటకిటలాడాయి.



ప్రత్తిపాడు మండలం ధర్మవరం కనకదుర్గమ్మ ఆలయం వద్ద బారులుతీరిన భక్తులు





సిరిపురంలో కనకదుర్గమ్మ, విఘ్నేశ్వర, కుమారస్వామి విగ్రహాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్తులు

కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ప్రారంభం

ఏలేశ్వరం: సిరిపురం గ్రామంలో శుక్ర వారం కనకదుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు ఆలయ, ఉత్సవ కమిటీల నేతృ త్వంలో జరగనున్న ఈ కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు శుక్రవారం వేదపండి తులు కె.పార్వతీశ్వర రవికుమార్ నేతృత్వంలో గణపతిపూజ, పుణ్యాహవచనం, మండపారా ధన, అగ్నిప్రతిష్ఠాపన వంటి పలు పూజలతో ఉత్సవాలకు అంకురార్పణ జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు వెంట రాగా విఘ్నేశ్వరుని, కుమారస్వామి విగ్రహాలతో కనకదుర్గమ్మ విగ్ర హాన్ని గ్రామంలో ఘనంగా ఊరేగించారు. శని వారం 9.14 గంటలకు అమ్మవారి విగ్రహ ప్రతి ష్ఠాపన నిర్వహిస్తామని ఆలయ కమిటీ ప్రతిని ధులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దనే కుల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ మజ్జూరి సూర్యనారాయణ, ఎంపీటీసీ కాళ్ల నూకరత్నం, మాజీ ఎంపీటీసీ సంగన ప్రభోజీ, సహకార బ్యాంకు ఉపాధ్యక్షుడు సోము సూర్యుడు, వెలు గూరి హరేరామ్, టిటిరిశెట్టి తాతాజీ తదిత రులు పాల్గొన్నారు.





కత్తిపూడిలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం. పక్క చిత్రంలో ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో కొవ్వొత్తుల ర్యాలీ

కొనసాగుతున్న ఆందోళనలు

శంఖవరం: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతి ఇవ్వా లంటూ కత్తిపూడి, శంఖవరం కాపు నాయ కుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కత్తి పూడి కోరలమ్మ గుడి వద్ద నుంచి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గౌతు సుబ్రహ్మణ్యం, ఉపసర్పంచి గౌతు దొరబాబు, గౌతు వాసు, గౌతు అర్జిబాబు, గెడ్డం రాజ బాబు, గౌతు గోవిందరాజులు, అదట్రా వెంక టేశ్వరరావు, పడాల చిన్నా, పడాల సతీష్ తది తరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: కాపు ఉద్యమనేత ముద్రగడ కు మద్దతుగా శుక్రవారం ధర్మవరంలో కొవ్వొ త్తుల ర్యాలీ నిర్వహించారు. సీతంపేటలో కాపు యువకులు, విద్యార్థులు, మహిళలు కొవ్వొ త్తుల ప్రదర్శన జరిపారు. ఈ ఆందోళన లో కాపు నాయకులు చల్లా సత్తిబాబు, నానిపల్లి చంటి, త్రిమూర్తులు, శ్రీను తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ కోఆర్డినేటర్ పర్వత

2019 ఎన్నికల్లో వైసీపీ అధికారమే లక్ష్యంగా కృషి

ఏలేశ్వరం: వైసీపీ అధికారంలోకి వస్తేనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయని ఆపార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం తిరు మాలి గ్రామంలో బూత్‌స్థాయి కమిటీల ఏర్పాటు, వైసీపీ ప్రకటించిన నవరత్న పథకా లపై అవగాహన కల్పించేందుకు పార్టీ శ్రేణు లతో సమావేశాన్ని నిర్వహించారు. ఆపార్టీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అలమండ చల మ్మయ్య, పార్టీ మండల కన్వీనర్ కాశెపు నూకా పతిరావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్ర మంలో వైసీపీ కోఆర్డినేటర్ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 2019 ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సూతి కృష్ణప్రసాద్, బందిల అంకాలు, బద్ది కృష్ణ, వెన్నా శ్రీను, చవ్వాకుల నాగబాబు, వెన్నా నాగేశ్వరరావు, కోలా చిట్టిబాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి
ఎమ్మెల్యే వరుపుల

ప్రత్తిపాడు: వ్యవసాయ రంగం అభివృ ద్ధికి సీఎం చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నా రని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బా రావు అన్నారు. మండలంలోని ఇ.గోకవరం గ్రామం వద్ద గల మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు సుబ్బారెడ్డిసాగర్ జలాలను శుక్ర వారం షట్టర్లు ఎత్తి ఆయకట్టు పొలాలకు నీటిని విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లా డుతూ రైతాంగ సమస్యల పరిష్కారంతో పాటు సాగునీటి వనరుల అభివృద్ధి తదితర అంశాలకు చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. జిల్లాలో పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకంతో పలు ప్రాంతాలు సస్య శ్యామలం కానున్నాయని తెలిపారు. సమావే శంలో ప్రత్తిపాడు ఏఎంసీ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, తెలుగుదేశం పార్టీ మండల అధ్య క్షుడు గొంతిన సురేష్, సుబ్బారెడ్డిసాగర్ తాగునీటి సంఘం అధ్యక్షుడు చక్కపల్లి బూరయ్య, సాగర్ ఏడమకాలువ సాగునీటి సంఘం అధ్యక్షుడు సమ్మెట చక్రం, టీడీపీ నాయకులు జల్లిగంపల ప్రభాకరరావు, చీకట్ల నాని, వైస్ ఎంపీపీ కాకినాడ గుర్రాజు, ఈశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భూములు పంచాలంటూ ర్యాలీ

రౌతులపూడి: పారుపాక, ఎస్.అగ్రహారం, కోదూరు గ్రామాలలో ఉన్న కొండపోడు భూములను పేదలకు పంచాలంటూ సీపీఐ ఎంఎల్ సభ్యులు ర్యాలీ నిర్వహించారు. జిల్లా కమిటీ సభ్యులు సామిరెడ్డి నారాయణమూర్తి ఆధ్వర్యంలో ర్యాలీగా తహసీల్దారు కార్యాల యం వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ భూములను కరప మండలం వేళంగి గ్రామా నికి చెందిన కొందరు అన్యాయంగా అనుభవి స్తున్నారని ఆరోపించారు. భూస్వాముల ఆక్ర మణలో ఉన్న భూములను స్వాధీనం చేసు కుని పేదలకు పంచాలని డిమాండు చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దారు ఎం.సావిత్రికి అందజే శారు. కార్యక్రమంలో ఆవాల నారాయణ మూర్తి, ఎం.సింహాచలం, లచ్చారావు తదిత రులు పాల్గొన్నారు.



రౌతులపూడిలో ధర్నా నిర్వహిస్తున్న సీపీఐ ఎంఎల్

● సినిమా గైడ్

ఏలేశ్వరం:


వెంకటసూర్య	లై
జయశ్రీ	నేనే రాజు నేనే మంత్రి

కత్తిపూడి:

సత్యనారాయణ	లై

రౌతులపూడి:

శ్రీమహాలక్ష్మి	గురు



డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

ఉపాధ్యాయ సమస్యలపై డీఈవోకు వినతిపత్రం

ప్రత్తిపాడు: ఉపాధ్యాయ సమస్యలపై డీఈవో అబ్రహంకు శుక్రవారం ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయుల సమస్యలకు సంబంధించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయ సంఘాల నేతలు కోరారు. డీఈవోను కలిసిన వారిలో పీఆర్టీయూ ప్రదీప్, ఏపీటీఎఫ్ వెంకట్రావు, సుబ్రహ్మణ్యం, యూటీఎఫ్ ప్రభాకర్ వర్మ, ఎస్టీయూ సుబ్బారావు తదితరులున్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ వేయిద్దాం

రౌతులపూడి: ఎంఆర్ వ్యాక్సిన్ వేయించి చిన్నారులు వ్యాధులబారిన పడ కుండా చూడాలని ఎంపీపీ ఇటంశెట్టి సూర్యభాస్కరరావు అన్నారు. శుక్రవారం ములగపూడి, రాజవరం, దిగిసివాడ, రామకృష్ణాపురం, గంగవరం, దారపల్లిలో వైద్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ములగపూడిలో వ్యాక్సిన్‌ను ప్రారం భించి 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్‌ను అందించాల న్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ చెన్నాడ సత్తిబాబు, అంకంరెడ్డి సతీష్‌కు మార్, తమరాల సత్యనారాయణ, ఐతే లక్ష్మీ, ఎంఈవో ఎస్వీనాయుడు, కె.వెంక టరమణ తదితరులు పాల్గొన్నారు.

అడవిపంది మాంసం పట్టివేత



జగ్గంపేట: మండలంలోని మల్లిశాల శివారు తిరుమలాయపాలెం రోడ్డులో సింగరమ్మతల్లి దగ్గర కొండపై జీడిమామిడి తోటలో అడవిపంది మాంసాన్ని శుక్రవారం అటవీశాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. విద్యుత్ తీగలు ఏర్పాటుచేసి అడవిపందుల మాంసాన్ని అమ్మడానికి సిద్ధపడుతుండగా డోకుబుర్ర లాజరు, మర్రి మంగరాజు, సేనాపతి ప్రసాద్, బొండా అర్జునుడు, మత్తుల ఏసు, ఇంజరపు ఏసుపై కేసు నమోదుగా నలుగురు పరారైనట్టు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్టు అధికారులు తెలిపారు.



తంటికొండలో వ్రతాలు చేస్తున్న మహిళలు

వరలక్ష్మి వ్రతాలు

జగ్గంపేట/కిర్లంపూడి: మండల గ్రామాల్లో శుక్రవారం వరలక్ష్మి వ్రత పూజలు మహిళలు ఘనంగా జరుపుకున్నారు. జగ్గంపేటలోని రావులమ్మతల్లి, దుర్గాదేవి ఆలయాలు మహిళా భక్తులతో కిటకిటలాడాయి. కిర్లంపూడి వాసవీ కన్యకాపరమేశ్వరి, జగపతినగరం అభయదుర్గాలయం, రామచంద్రపురం కనకదుర్గాలయం, గోనేడ వేణుగోపాల స్వామి ఆలయంలో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

తంటికొండ వెంకన్న ఆలయంలో పూజలు

గోకవరం: మండలంలోని తంటికొండలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం ఆచరించారు. ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన పూజలో పాల్గొన్న 300 మంది మహిళలకు జాకెట్టు ముక్క, గాజులు, శనగలు వాయినం, లడ్డూ ప్రసాదంతోపాటు స్వామి ఫొటో అందజేశారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర, ధర్మకర్తలు పాలాడి వెంకటేశ్వరరావు, పులపల్లి కృష్ణమూర్తి, నెల్లి శ్రీనువాసరావు, వై.వీరబాబు, దాసరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



కిర్లంపూడిలో..

మోస్తరు వాన

జగ్గంపేట/గండేపల్లి: జగ్గంపేట, గండేపల్లి మండల గ్రామాల్లో శుక్రవారం మోస్తరు వాన కురిసింది. ఉదయం ఒక్కసారిగా ఆకాశంలో మేఘాలు కమ్ముకుని చిరుజల్లులతో ప్రారంభమై మోస్తరు వాన కురవడంతో వాతావరణం చల్లబడింది. శుక్రవారం పెళ్ళిళ్ళు, పలు శుభకార్యాలుండడంతో ప్రజలు కొంత ఇబ్బంది పడ్డారు.

ఎంఆర్ టీకా తప్పనిసరి

గోకవరం: తొమ్మిది నెలల నుంచి 15ఏళ్ల లోపు చిన్నారులకు తప్పనిసరిగా ఎంఆర్ టీకా వేయించాలని రంపయర్రంపాలెం సర్పంచ్ కర్రి అరుణకుమారి శివరామకృష్ణ అన్నారు. మండలంలోని పెంటపల్లి ఎంపీయూపీ పాఠశాల్లో 160మంది విద్యార్థులకు శుక్రవారం ఎంఆర్ టీకా వేశారు. ఎంఆర్ టీకా ఆవశ్యకతను విద్యార్థులకు సర్పంచ్ వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం వై.వెంకన్న, వైద్య సిబ్బంది నాగలక్ష్మి, శిరీష, అంగన్‌వాడీ వర్కర్లు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రూ.28.72 లక్షల చంద్రన్న బీమా చెక్కుల పంపిణీ



లబ్ధిదారుడికి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే నెహ్రూ

జగ్గంపేట: చంద్రన్న బీమా పథకం ద్వారా నియోజక వర్గంలో 61మందికి రూ.28.72లక్షలు మంజూరైనట్టు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. శుక్రవారం జగ్గంపేటలోని జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ స్వగృహంలో నిర్వహించిన సమావేశంలో లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే అందించారు. జగ్గం పేట 19 మందికి రూ.9.67లక్షలు, కిర్లంపూడి 15మందికి రూ.8.34లక్షలు, గండేపల్లి ఆరుగురికి రూ.1.55లక్షలు, గోక వరం 21 మందికి రూ.9.16లక్షలు చెక్కులను లబ్ధిదా రులకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, ఎంపీపీ గుడేల రాణి, వైస్ ఎంపీపీ మారి శెట్టి భద్రం, అత్తులూరి సాయిబాబు, జీను మణిబాబు, పాలచర్ల సత్యనారాయణ, మంతెన నీలాద్రిరాజు, నీలం శ్రీను, జంపన రవి, ఏపీఎం సన్యాసిరావు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ముద్రగడకు మద్దతుగా ఆందోళనలు, నిరసనలు





కిర్లంపూడి, జగ్గంపేటలో ధర్నా చేస్తున్న కాపులు

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా మండల గ్రామాల్లో ఆందోళనలు, నిరసనలు కొనసాగుతున్నాయి. 17 రోజులుగా ముద్రగడ నివాసం వద్దే పాదయాత్రను అడ్డుకోవడం పట్ల గ్రామాల్లో కాపు నాయకులు, మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఛలో అమరావతి నిరవధిక పాదయాత్ర అనుమతివ్వాలని కోరుతూ శుక్రవారం వేలంకలో సుబ్బారాయుడు ఆలయం వద్ద కాపు నాయకులు, మహిళలు సీఎం చంద్రబాబుకు జ్ఞానోదయం కలిగి కాపులకు ఇచ్చిన హామీలు అమలు పరిచేలా ముందుకు రావాలని పూజలు చేశారు. ముక్కొల్లులో కాపు నాయకులు, మహిళలు కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. పలు నియోజకవర్గాల నుంచి కాపు నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో తరలివచ్చి ముద్రగడకు సంఘీభావం తెలుపుతున్నారు. మండలంలోని గ్రామాల్లో మధ్యాహ్నం గరిటెలతో కంచాలు మోగించి కాపుల ఆకలి కేకలు ప్రభుత్వానికి తెలియజేయడం, రాత్రికి కొవ్వొత్తుల ప్రదర్శనలు చేపడుతున్నారు. మరోపక్క పోలీసు పహారా కొనసాగుతూనే ఉంది. కాపుల ప్రదర్శనలు, ర్యాలీలు, ఆందోళనలపై పోలీసులు నిఘా ఉంచారు.

కాపుల అర్ధనగ్న ప్రదర్శన

జగ్గంపేట: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి మద్దతుగా శుక్రవారం కాపులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కాపు జేఏసీ నేత తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట సెంటర్‌లో కాపులు పేపకాయల రాజారామ్, కర్రి బాబ్జి, బత్తిన ఏసుబాబు, శివప్రసాద్, కురుమళ్ల నాగేశ్వరరావు, గణేష్, తోట నాగేంద్ర, గంధం ప్రసాద్, నీలం వీరబాబు తదితరులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఛలో అమరావతి పాదయాత్రకు అనుమతి కోరుతూ వినూత్నంగా అర్ధనగ్న ప్రదర్శన చేశారు.

విద్యార్థులకు యూనిఫారాల పంపిణీ



గోకవరం: మండలంలోని రంపయర్రంపాలెం ఎంపీపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు శుక్రవారం ఆ పాఠశాల చైర్మన్ జి.బాబూరావు యూనిఫారాలు పంపిణీ చేశారు. సుమారు 150 మంది విద్యార్థులకు యూనిఫారాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కర్రి అరుణకుమారిశివరామకృష్ణ, ఎంపీటీసీ నరాల కళావతి తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న వ్యవసాయ కూలీ సంఘం సభ్యులు

'గిరిజనులకు పాస్ పుస్తకాలివ్వాలి'

గోకవరం: మండల శివారు గిరిజన గ్రామమైన భూపతిపాలెంలో కొండపోడు వ్యవసాయం చేసుకుని జీవిస్తున్న గిరిజనులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామస్తులు సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ కార్యదర్శి బుగతా బంగార్రావు ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఆందోళనకారులు పంచాయతీ కార్యాలయం నుంచి ప్రదర్శనగా రెవెన్యూ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం గంటసేపు ధర్నా చేపట్టారు. గోవిందపురానికి చెందిన 200మంది గిరిజనులు తమ సమీప గ్రామమైన భూపతిపాలెంలో కొండ పోరంబోకు భూమిని శుభ్రంచేసుకుని ఐదేళ్ల నుంచి సాగు చేసుకుంటున్నారు. వీరిలో 150 మందికి పట్టాదారుపాస్ పుస్తకాలు మంజూరు చేయాలని అధికారుల చుట్టూ అనేక పర్యాయాలు తిరుగుతున్నా ఫలితం కనిపించకపోవడంతో తాము ఆందోళన చేపట్టాల్సి వచ్చిందన్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి కొండపోడు భూమిని సాగు చేసుకుంటున్న గిరిజనులకు తక్షణం పట్టాదారుపాస్ పుస్తకాలు మంజూరుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ పివివి.గోపాలకృష్ణకు అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ నాయకులు జక్కంపూడి రాజు, నాగులపల్లి అచ్చారావు, అల్లా చంద్రరావు, వందమంది సంఘ సభ్యులు పాల్గొన్నారు.

'టీడీపీ కార్యకర్తల ఆగడాలు అరికట్టాలి'

జగ్గంపేట: పెద్దాపురం నియోజకవర్గంలో ఆయా గ్రామాల్లో రైతు కూలీ సంఘం సభ్యులపై, భూములపై టీడీపీ కార్యకర్తల ఆగడాలు అరికట్టాలని ఏపీ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం జగ్గంపేటలో రైతు కూలీ సంఘం నాయకులు ఆందోళన నిర్వహించి తహసీల్దార్ శివమ్మకు వినతిపత్రం అందించారు. రామేశంపేట మెట్టదోపిడీని అడ్డుకుని దళితుల భూములను కాపాడిన రైతు కూలీ సంఘం కార్యకర్తలపై రైతు కూలీ సంఘం సాధించిన భూములపై ఈ మధ్యకాలంలో దాడులు చేస్తూ వివిధ రకాల కేసుల్లో ఇరికిస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బి.రమేష్, కె.రామలింగేశ్వరరావు, కె.సతీష్ పాల్గొన్నారు.

పాఠశాలకు గాంధీ విగ్రహం బహూకరణ



గోకవరం: తాను చదివిన పాఠశాలకు భవిష్యత్తులో మరెన్నో సహాయ సహకారాలందిస్తానని పూర్వ విద్యార్థి గజ్జిరపు శ్రీను అన్నారు. గోకవరం ఎంపీపీ మోడల్ పాఠశాలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా శుక్రవారం గాంధీ విగ్రహాన్ని ఆయన అందజేశారు. గతంలో హెచ్ఎంగా పనిచేసిన జి.వెంకటరమణ, ప్రస్తుత హెచ్ఎం డీవీఎస్.గణపతిరావు ఆధ్వర్యంలో శ్రీను గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గతంలో ఆయన పాఠశాల ఆవరణను చదును చేయించిన విషయాన్ని ఉపాధ్యాయులు గుర్తుచేశారు. అనంతరం దాత శ్రీనును ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మలిరెడ్డి గంగయ్య, కె.పద్మనాభరావు, బి.రామకృష్ణ, సీహెచ్.వెంకట్రావు, ఎం.సుధాలక్ష్మి, ఎం.సూర్యావతి తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

జగ్గంపేట

స్క్రీన్-1	లై
స్క్రీన్-2	జయ జానకి నాయక
రాజవేణి	మాయామాల్
కృష్ణవేణి	నక్షత్రం
వెంకటరత్నం	పెద్దలకు మాత్రమే
శ్రీ నాగేశ్వరా	నేనే రాజు నేనే మంత్రి

పోలవరం వంతెనపై మట్టి తొలగింపు

సీఎం బహిరంగ సభ దృష్ట్యా చర్యలు



జగ్గంపేట: స్థానిక గోకవరం రోడ్డులో సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద ఉన్న పోలవరం వంతెనపై మట్టి తొలగింపు పనులు చేపట్టారు. సీఎం చంద్రబాబు బహిరంగ సభ దృష్ట్యా తొలగింపు చర్యలు తీసుకున్నారు. ఆర్అండ్‌బీ అధికారులు సిబ్బందితో మట్టిని తొలగిస్తున్నారు. బహిరంగ సభ ప్రాంగణం వద్ద తుప్పలు, మట్టిని తొలగించి స్థలాన్ని చదును చేస్తున్నారు. రహదారి మరమ్మతు పనులు జరుగుతున్నాయి. పొక్లెన్ల సహాయంతో మట్టిని తొలగించారు.



ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్‌లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

✦ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉప జాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.

✦ **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.

✦ **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.

✦ **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

✦ ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.

✦ ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

రక్షించుకుందాం !

WORLD elephant DAY August 12th

❖ అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.

❖ గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.

❖ అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.

❖ ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?

గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.

తండ్రి : !!!!!!!!!!!!

సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?

మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!

సుత్తివేలు : !!!!!!!!!!!!!!!

రంగులద్దండి



ఔనా!

● గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.

● ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.


చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▸ ....
2. రుపుమ ▸ ....
3. పిపులు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▸ ....
2. RHUS ▸ ....
3. SLEA ▸ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. చిలుక 2. మరుపు 3. పిలుపు జంబ్లింగ్ వర్డ్స్ : 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

కూల్చేశారు!

(ఒకటవ పేజీ తరువాయి)

మోపారు. మొదట ఆయన సెల్లార్లపై దృష్టిపెట్టారు. పెద్దపెద్ద అపార్టుమెంట్లు, భవనాలు నిర్మించి కొందరు కక్కుర్తితో సెల్లార్లలో కూడా వివిధ వ్యాపారాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఇది పట్టణ ప్రణాళికా విధివిధానాలకు విరుద్ధమని, పార్కింగ్ స్థలంగా ఉండాల్సిన సెల్లార్లు దుర్వినియోగం చేయడం నేరమని హెచ్చరించడమేకాక 18 నెలల్లో 74 సెల్లార్లలోని వ్యాపారాలు మూయించి పార్కింగ్ స్థలాలుగా ఏర్పాటు చేశారు. అలాగే అనుమతుల్లేకుండా అపార్టుమెంట్లపై అదనపు ఫ్లోర్లు నిర్మించిన 130 కట్టడాలను ధ్వంసం చేశారు. వాటి వివరాలను సీఎం డ్యాష్‌బోర్డులో కూడా పెట్టించారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల నుంచి ఆయనపై కొంత వ్యతిరేకత వచ్చింది. కానీ ఆయన చేస్తున్న పనులు నగరాభివృద్ధికి ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేయడానికి అనుకూలంగా ఉండడంతో మెజార్టీ ప్రజల సహకారంతోపాటు రాజకీయనేతల అండ కూడా లభించింది. దీంతో ఆయన ఈ 18 నెలల కాలంలో అక్రమ కట్టడాలు, ఆక్రమణలపై దృష్టిపెట్టారు. నగరంలోని సుబ్బారావునగర్ ప్రధానకూడలిలో జంక్షన్ విస్తరణలో భాగంగా ఆరు ఇళ్లు తొలగించి వాంబే గృహాల్లో పునరావాసం కల్పించారు. ఇదే ప్రాంతంలో ఒక ప్రభుత్వ స్థలంలోని ఆక్రమణలను తొలగించారు. లాలాచెరువు హైస్కూల్ ఎదురుగా రహదారికి రెండువైపులా ఆక్రమణలను తొలగించడంతోపాటు రోడ్డు విస్తరణలో 24 గృహాలను తొలగించి వారికి ఆవ వాంబే గృహాల్లో పునరావాసం కల్పించారు. తాడితోట జంక్షన్ అభివృద్ధిలో భాగంగా మాస్టర్‌ప్లాన్‌కు అనుగుణంగా 80 అడుగుల రహదారి విస్తరణకోసం 13 ఆక్రమణలను తొలగించారు. రహదారి అభివృద్ధి, డ్రైన్ నిర్మాణం చేపట్టారు. స్వామిథియేటర్ ఎదురుగా శ్మశానవాటిక ఎదురుగా 13 ఆక్రమణలను తొలగించి రహదారి నిర్మించారు. ముగ్గపేట నుంచి గానుగవీధి వరకూ రహదారిని విస్తరించి మురుగుకాల్వ నిర్మాణ పనులు చేపట్టారు. ఇక్కడ భవన యజమానుల మద్దతు కూడా కూడగట్టుకున్నారు. మోరంపూడి ప్రాంతంలో లారీల స్టాండును తొలగించి హుకుంపేట పరిధిలోని ఎస్‌టిపీ ప్లాంటుకు తరలించారు. లారీస్టాండులో ఉన్న ఐదు పెద్ద షెడ్లను తొలగించి స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. గవర్నమెంట్ ఆర్ట్సు కాలేజీ నుంచి కిలోమీటరన్నర దూరం వరకూ జీఎన్‌టీ రోడ్డు కిరువైపులా ఉన్న చిరువ్యాపారులను తరలించి జడ్జి బంగ్లా రోడ్డులో చోటు కల్పించారు. వాణిజ్య హోర్డింగులు తొలగించి ఈ ప్రాంతాన్ని గ్రీన్‌బెల్టుగా అభివృద్ధి చేస్తున్నారు. 44,47 డివిజన్ల ప్రాంతంలోని ఇందిరా సత్యనగర్ పుంత ప్రాంతంలో 13 ఆక్రమణలు తొలగించారు. సంజీవనగర్‌లో 60 అడుగుల రోడ్డు కోసం ఆక్రమణలను తొలగించారు. కొత్త మాస్టర్ ప్లాన్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో మరింత కఠినంగా వ్యవహరించనున్నట్టు కమిషనర్ విజయరామరాజు చెప్పారు. నిరంతరం నిఘా పెడుతున్నామని, పక్కా ప్రణాళిక రూపొందించామని కమిషనర్ తెలిపారు.

కదన కుతూహలం

(ఒకటవ పేజీ తరువాయి)

కసరత్తు చేశారు. టీడీపీ ఇప్పటికే అన్ని డివిజన్లలోనూ ఎన్నికల ఇన్‌ఛార్జిలను నియమించారు. ఈ ఇన్‌ఛార్జిలు తమకు అప్పగించిన వార్డులలో పార్టీ బలాలు, బలహీనతలు, గ్రూపులు తదితర అంశాలపై గురు, శుక్రవారాలలో విశ్లేషణలు చేసుకుని, నివేదికలు రూపొందించుకున్నారు. ఏయే వర్గాలు పార్టీకి దూరంగా ఉన్నాయి.. పార్టీకి చెందిన నాయకులెవరైనా తమకు విలువలేదని వైసీపీలోకి జంప్ చేస్తున్నారా? లేక పార్టీలోనే ఉంటూ సహాయ నిరాకరణ చేస్తారా? వంటి వాటిపైనా టీడీపీ లోతైన విశ్లేషణలు చేసుకుంటోంది. వైసీపీ బలమైన అభ్యర్థులను దించిన కొన్ని చోట్ల టీడీపీ తరపున బలహీనమైన అభ్యర్థులను దించడంపై పార్టీ కేడర్‌లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది నాయకులు లోపాయికారి ఒప్పందాలు పెట్టుకుని ఇలా చేస్తున్నట్లు అధిష్ఠానానికి ఫిర్యాదు చేయడానికి కొంతమంది టీడీపీ నాయకులు సిద్ధమవుతున్నారు. ఇక వైసీపీ ముఖ్యనేతలు, జగన్‌కి అత్యంత నమ్మకమైన నాయకులు..విజయసాయిరెడ్డి, బొత్స సత్యనారాయణ, చెవిరెడ్డి భాస్కరరెడ్డి క్షేత్రస్థాయిలో పరిస్థితులను బేరీజువేసుకుని అభ్యర్థుల ఎంపికలో తలనొప్పులు లేకుండా చక్కబెట్టగలిగారు. ముందు రోజు టీడీపీ తరపున నామినేషన్ వేయడానికి సిద్ధమైన ఒక నాయకుడిని మరునాడు వైసీపీ తరపున నామినేషన్ వేయించి టీడీపీకి ఝలక్ ఇచ్చారు. ఈనెల 16వ తేదీ నాటికి వైసీపీ ఎమ్మెల్యేలు, అంబటి రాంబాబు వంటి ముఖ్యనేతలు కాకినాడ చేరుకుని.. ఇక్కడే మకాం వేయనున్నారు. ఒక్కో ఎమ్మెల్యేకి రెండేసి వార్డులు అప్పగించనున్నారు.

మేయర్ అభ్యర్థి ఎంపిక అధిష్ఠానానిదే

టీడీపీ నుంచి మేయర్ అభ్యర్థిత్వం కోసం ఓ అరడజను మంది పోటీపడుతున్నారు. మేయర్ పదవి జనరల్ మహిళకు రిజర్వు కావడంతో నగరంలో టీడీపీ నాయకులు తమ భార్యలను రంగంలోకి దించాలని ప్రయత్నిస్తున్నారు. ఈ మేరకు ఇప్పటికే నామినేషన్లు కూడా వేశారు. అయితే టీడీపీ అధిష్టానం మాత్రం ప్రత్యక్ష రాజకీయాలలో ఉండే మహిళలలో సమర్థులకు ఇస్తే బాగుంటుందన్న కోణంలో ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీకి దీర్ఘకాలంగా సేవలందించి, ప్రజలలో మంచి పేరున్న మహిళలు ఎవరున్నారన్నదానిపై పార్టీ ఇప్పటికే ఆరాతీసినట్లు సమాచారం.

బీజేపీ సర్దుబాటు సీట్లపై టీడీపీలో అభ్యంతరం

కాకినాడ నగరంలో బీజేపీకి పెద్దపట్టులేదని.. ఇవి జనరల్ ఎన్నికలైతే మోదీ ప్రభావం ఉంటుంది తప్ప.. ఈ ఎన్నికలలో ఉండదని.. బీజేపీకి ఇచ్చిన సీట్లకు నీళ్లొదులుకోవాల్సి వస్తుందంటూ పలువురు టీడీపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఉన్న 48 వార్డులలో 9 సీట్లు ఎలా ఇస్తారంటూ టీడీపీ నాయకులను ప్రశ్నిస్తున్నారు. వైసీపీకి ధీటుగా నిలబడే బీజేపీ అభ్యర్థులు ఎవరున్నారంటూ ప్రశ్నిస్తున్నారు. ఈ వ్యవహారం టీడీపీలో అసంతృప్తికి దారితీస్తోంది. 'బీజేపీ నుంచి సానుకూల ఫలితాలు రాకపోతే.. నెపం నెట్టేందుకు ఉపయోగపడుతుందన్న ఉద్దేశంతో ఇలా చేయడం సరికాదు..' అంటూ టీడీపీలో కొంతమంది అధిష్ఠానానికి ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారు. తొలి రోజు చర్చలలో రెండు సీట్లిస్తామన్న నాయకులు.. ఈ రోజు 9 ఎలా ఇవ్వడానికి అంగీకరించారంటూ పలువురు టీడీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. అయితే అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లిన తర్వాతే సీట్ల సర్దుబాటు చేశామని టీడీపీ పెద్దలు నచ్చచెప్పే పనిలో ఉన్నారు.

రైల్ కార్పొరేషన్ పరిధిలో..

(ఒకటవ పేజీ తరువాయి)

కేటాయించినప్పటికీ ఈపనులు ప్రారంభించకపోవడంపై నీలినీడలు అలముకున్నాయి. తాజాగా రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేస్తూ జారీ చేసిన ఉత్తర్వులతో ప్రాజెక్టు ప్రారంభం మరింత జాప్యం జరుగుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గత కొన్ని దశాబ్ధాలుగా గోదావరి జిల్లాల ప్రజల ఆందోళనలతో మంజూరైన కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ నిర్మాణపనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ప్రాజెక్టు నిర్మాణ వ్యయం రూ.2,500 కోట్లను దాటే చేరుకుంటుంది. బాలయోగి మరణానంతరం ఈ ప్రాజెక్టులో పెద్దగా పురోగతి లేదు. అయితే ఎంపీ పండుల రవీంద్రబాబు గత మూడేళ్లకాలంలో ప్రధాని మోదీ ప్రభుత్వహయాంలో భారీగా బడ్జెట్‌లో నిధులు కేటాయింపు చే యించడంతో సఫలీకృతులయ్యారు. ప్రాజెక్టు వ్యయంతో 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయవల్సివుంది. కేంద్రం ఇప్పటివరకు బడ్జెట్‌లో విడుదల చేసిన నిధులకు రాష్ట్రప్రభుత్వం తరపున రూ.50 కోట్లను ఇటీవలకాలంలో విడుదల చేశారు. వెరసి రూ.680 కోట్లు ఈ ప్రాజెక్టు అమలుకు సిద్ధంగా ఉన్నాయి. అయితే గౌతమి నదిపై కోటిపల్లి-ముక్తేశ్వరం మధ్య వారధి నిర్మాణానికి కాంట్రాక్టు సంస్థలు ముందుకు రాకపోవడంతో ముచ్చటగా మూడోసారి టెండర్లు పిలిచారు. ఈసారి గౌతమి, వైనతేయ, వృద్ధగౌతమి నదీపాయలపై వంతెనల నిర్మాణం కోసం రైల్వేశాఖ టెండర్లు పిలిచింది. ఈ టెండర్లు పరిశీలన దశలో ఉన్నాయి. అయితే తాజాగా ఎంపీ రవీంద్రబాబు కేంద్ర రైల్వేమంత్రి సురేష్‌ప్రభును కలిసి తక్షణమే కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ నిర్మాణపనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందించారు. మంత్రి సురేష్‌ప్రభు ఇందుకు సానుకూలంగా స్పందించి పనులు ప్రారంభించాలని రైల్వేశాఖను ఆదేశించారు. ఇప్పటివరకు కోటిపల్లినుంచి భట్నవిల్లి వరకు రైల్వేలైన్ నిర్మాణానికి సంబంధించి భూసేకరణ పూర్తయ్యింది. భట్నవిల్లి స్టేషన్ ప్రాంతం నుంచి బోడసకుర్రు మీదుగా రైల్వేశాఖ ల్యాండ్ ఎక్విజేషన్‌లో భాగంగా సర్వేను కొనసాగిస్తోంది.

కార్పొరేషన్ పరిధిలోకి కోటిపల్లి-నరసాపురం ప్రాజెక్టు

ఈతరుణంలో రాష్ట్రప్రభుత్వం ఏపీ రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఏర్పాటుచేస్తూ దీనికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఛైర్మన్ హోదాలో నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కార్పొరేషన్ ఎండీని రాష్ట్రప్రభుత్వం, కేంద్ర రైల్వేమంత్రిత్వశాఖ కలిసి సంయుక్తంగా నియమించాల్సివుంది. ఈ నియామకంతోపాటు కార్పొరేషన్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తిచేయడంలో కొంత కాలయాపన జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. ఈ కార్పొరేషన్ పరిధిలోకి కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ ప్రాజెక్టు చేర్చారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల ఆర్థికసాయంతో కార్పొరేషన్ చేపట్టే ఏడు ప్రాజెక్టులలలో కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ ప్రాజెక్టు ఒకటి. అయితే రైల్వేశాఖ ఇప్పటికే జాయింట్ వెంచర్ కంపెనీని ఏర్పాటుచేసి ప్రాజెక్టు అమలుకు కీలకచర్యలు చేపట్టింది. రైల్వే కార్పొరేషన్ వల్ల ప్రాజెక్టుపై వివిధ స్థాయిల్లో పెత్తనాలు పెరిగిపోయి అభివృద్ధికి అవరోధం ఏర్పడుతుందని కొందరు నిపుణులు చెబుతున్నారు. మొత్తంమీద వచ్చే రైల్వేబడ్జెట్‌లోగా కోటిపల్లి-నరసాపురం రైల్వేలైన్ పనులు ప్రారంభం కాకపోతే ప్రాజెక్టు భవిష్యత్ ప్రశ్నార్థకమని నిపుణులు పేర్కొంటున్నారు.

'అమరవీరుల త్యాగాన్ని వృథా కానివ్వం'

అమలాపురంటౌన్: ఎస్సీ వర్గీకరణను అడ్డుకునేందుకు ప్రాణాలు విడిచిన అమర వీరుల త్యాగాలను వృథా కానీయమని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఎంఏకే భీమారావు అన్నారు. మాల మృతవీరుల సంస్మరణ దినోత్సవాన్ని శుక్రవారం అమలాపురం దుడ్డువారి అగ్రహారంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉబ్బన శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా భీమారావుతోపాటు రాష్ట్ర కార్యదర్శి పినిపే రాధాకృష్ణ హాజరయ్యారు. ముందగా పీవీ రావు, ఇతర మాల వీరుల చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్సీ వర్గీకరణ జరగకుండా చేయడమే మృతవీరులకు ఇచ్చే నిజమైన నివాళి అని భీమారావు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమన్నారు. దళితుల ఐక్యత కోసం మాల మహానాడు నిరంతరం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అయితాబత్తుల మధు, పోతుమూడి రవికుమార్, గోగి మూర్తి, రేవు ప్రసాద్, రేవు ఈశ్వరరావు, నూకపెయ్యి గంగాధర్, మాకే ప్రభుదాసు, కె.ప్రవీణ్, మెట్టి వెంకటేశ్వరరావు, ఐ.రాంబాబు, మాకే చిన్నా, ఎం.శ్రీను, దేవరపల్లి బాబులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న భీమారావు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదువులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదువులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



పిఠాపురం పాదగయ క్షేత్రంలో భారీ క్యూ

ఆలయాలకు 'శ్రావణ' శోభ

పిఠాపురం: పాదగయ పుణ్యక్షేతం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ శుక్రవారం కావడంతో అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. వరలక్ష్మి వ్రతాలు వైభవంగా జరిగాయి. పుర్హుతికా అమ్మవారు, రాజరాజేశ్వరీదేవి, కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వాములను దర్శించుకున్నారు. ఉదయం 5.30 గంటలు నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ మూడు విడతలుగా వ్రతాలు నిర్వహించారు. పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ దంపతులతో పాటు 2,400 మందికి పైగా మహిళలు వ్రతాల్లో పాల్గొన్నారు. వ్రతాలు చేసుకున్న మహిళలకు శ్రీపాదశ్రీవల్లభ సంస్థానం తరపున చీరలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్, కార్యనిర్వహణాధికారి చందక దారబాబు, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రజాప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



కాకినాడ బాలాత్రిపురసుందరి ఆలయంలో భక్తుల సందడి

ఉత్సాహంగా మొదలైన జిమ్నాస్టిక్స్ పోటీలు

వివిధ జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారుల రాక



అబ్బురపరిచే విన్యాసాలు

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కాకినాడ స్పోర్ట్స్: జిల్లా జిమ్నాస్టిక్స్ సంఘం, లయన్స్ క్లబ్ ఎలైట్ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా క్రీడా మైదానంలో అంతర్ జిల్లాల జిమ్నాస్టిక్స్ పోటీలు శుక్రవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తూర్పు, గుంటూరు, కృష్ణా, కడప, ప్రకాశం, చిత్తూరు, అనంతపురం, నెల్లూరు, విశాఖ జిల్లాల నుంచి 200 మంది క్రీడాకారులు పోటీలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిమ్నాస్టిక్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లయన్ విశ్వేశ్వరరావు అధ్యక్షత నిర్వహించిన సభలో లయన్స్ క్లబ్ ఎలైట్ జిల్లా గవర్నర్ డీఎస్ఎస్వీ వర్మ మాట్లాడుతూ క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. పోటీల నిర్వహణకు ఓఎన్జీసీ, రిలయన్స్, కేజీ డి-6, శ్రీప్రకాష్ విద్యా సంస్థలు తోడ్పాటు అందించాయన్నారు. శాప్ అసిస్టెంట్ డైరెక్టర్ (టెక్నికల్) ఎస్వీ రమణ మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారన్నారు. జిమ్నాస్టిక్స్ అకాడమీకి రూ.1.20 కోట్లు మంజూరయ్యాయన్నారు. జిమ్నాస్టిక్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామరాజు మాట్లాడుతూ కాకినాడలో శాప్ బాలికల అకాడమీ త్వరలో ప్రారంభమవుతుందన్నారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి (డీఎస్డీవో) సయ్యద్ సాహెబ్ మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తితో రాణించాలని కోరారు. రిథమిక్ విభాగంలో అనన్య, పేర్లల్‌బార్ విభాగంలో చంద్రస్వరూప్, ఫ్లోర్ విభాగంలో కిరణ్‌కుమార్, వాల్టింగ్‌లో అభినవ్, పార్లల్ బీమ్‌లో ఐశ్వర్య విన్యాసాలు అబ్బురపరచాయి. జిమ్నాస్టిక్స్ సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారావు, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్ష, ఇన్‌చార్జి కార్యదర్శులు చుండ్రు గోవిందరాజులు, రవిరాజు, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ బాదం బాలకృష్ణ, లయన్స్ క్లబ్ సభ్యులు బడే గోవిందరావు, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లింగమల్లు కృష్ణమూర్తి, రీజియన్ చైర్‌పర్సన్ ఈవీవీ ఈశ్వర్‌కుమార్, జిల్లా జిమ్నాస్టిక్స్ సంఘం ఆద్యులు బుచ్చినారాయణ, రిలయన్స్ ప్రతినిధి సుబ్రహ్మణ్యం, శ్రీప్రకాష్ విద్యా సంస్థల కార్యదర్శి విజయ్‌ప్రకాష్, ఆర్ఎంసీ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కె.స్వర్ణరాజు, పోటీల నిర్వహణా కార్యదర్శి విఠల్, జిమ్నాస్టిక్ కోచ్, పీఈటీ ప్రసాద్, డీఎస్ఏ జిమ్నాస్టిక్స్ కోచ్ మనోహర్ పాల్గొన్నారు.

తొలిరోజు పోటీల విజేతలు

అండర్-10 బాలికల విభాగంలో ఫ్లోర్ ఎక్స్‌సైజ్ బ్యాలెన్సింగ్ బీమ్‌లో ఐశ్వర్య (కృష్ణ), రూపం (గుంటూరు), కీర్తన (కృష్ణ) ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. టీమ్ చాంపియన్‌షిప్ విభాగంలో కృష్ణా జట్టు 42.5 స్కోర్‌తో మొదటి స్థానాన్ని, గుంటూరు జట్టు 41.55 స్కోర్‌తో ద్వితీయ స్థానాన్ని, కడప జట్టు 21.90 స్కోర్‌తో తృతీయ స్థానాన్ని సాధించాయి. బాలుర ఫ్లోర్ ఎక్స్‌సైజ్ విభాగంలో ఎం.అమీత్‌రత్న (తూర్పు), శివగణేష్ వీరబాబు (తూర్పు), వి.నవీన్ (విశాఖ), ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. టేబుల్ వాల్ట్ విభాగంలో ఎం.అమిత్‌రత్న (తూర్పు), సీహెచ్ మధుకృష్ణ (గుంటూరు), డి.అరవింద్ దత్త (కృష్ణ) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. టీమ్ చాంపియన్ షిప్ విభాగంలో విశాఖ జట్టు 106.66 స్కోర్‌తో ప్రథమస్థానాన్ని, తూర్పు జట్టు 97.72 స్కోర్‌తో ద్వితీయ స్థానాన్ని, గుంటూరు జట్టు 91.92 స్కోర్‌తో తృతీయ స్థానాన్ని సాధించాయని పోటీల నిర్వహణా కార్యదర్శి విఠల్ తెలిపారు.

23 నుంచి తిరుచానూరులో శతచండీ యాగం



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రాజమహేంద్రవరంసిటీ: నవ్యాంధ్ర అభివృద్ధిని కాంక్షిస్తూ తిరుపతి సమీపంలోని తిరుచానూరు శిల్పారామంలో శ్రీ అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో శతచండీ యాగం నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ పీఠాధిపతి శివానందలహరి స్వామి తెలిపారు. ఈ నెల 23 నుంచి 28వ తేదీ వరకు యాగం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాజమహేంద్రవరం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం మాట్లాడారు. మైలవరపు విజయకుమార్, ప్రతాప్‌కుమార్ శర్మల బ్రహ్మత్వంలో జాతీయ గ్రామరత్న అవార్డు గ్రహీత వి.మదన్‌మోహననాయుడు, పి. సందీప్ ఆధ్వర్యంలో 23 నుంచి 28 వరకు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. అనంతరం శతచండీయాగం పోస్టర్ ఆవిష్కరించారు. భక్తులు 97383 33333, 98486 56608, 92469 22468 నంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఎం.శ్రీనివాస్, బోడపాటి చక్రవర్తి, తొర్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సంపదను పరిరక్షించుకోవాలి

రాష్ట్ర అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ పీకే సారంగి



కార్యక్రమంలో మాట్లాడుతున్న పీకే సారంగి

దివాన్‌చెరువు: ప్రకృతి సంపదను పరిరక్షించాల్సిన అవసరం ప్రతిఒక్కరిపైనా ఉందని రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ పికే సారంగి విద్యార్థులకు సూచించారు. ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో శుక్రవారం 'వనం-మనం' కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె శ్రీరమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సారంగి మాట్లాడుతూ నన్నయ విశ్వవిద్యాలయం ప్రకృతి ఒడిలో ఉండడం గోదావరి వాసులు చేసుకున్న అదృష్టమన్నారు. నన్నయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు మాట్లాడుతూ మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ సాధ్యమన్నారు. భవిష్యత్తు తరాలకు మొక్కలే జీవనాధారం అన్నారు. నిరంతర ప్రక్రియగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. ఇప్పటికే రెండు వేల మొక్కలను విశ్వ విద్యాలయానికి తీసుకువచ్చామని చెప్పారు. నిరంతరం మొక్కల పెంపకం కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. రాజానగరం జడ్పీటీసీ కొల్లం రత్నం, డీఎఫ్‌వో శ్రీహరగోపాల్, నందిని, ప్రసూన, వెంకట్, నన్నయ విశ్వ విద్యాలయం డీన్‌లు ఆచార్య ఎస్ టేకి, ఆచార్య పి.సురేష్‌వర్మ, డాక్టర్ వెంకటేశ్వరరావు, డాక్టర్ వై.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్‌లు పి.పెర్సిస్, డాక్టర్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి చెస్ పోటీలకు ఎంపిక



సాయిరామ్‌ను అభినందిస్తున్న దృశ్యం

అమలాపురంరూరల్: రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో ప్రతిభ కనబరిచిన మొగిలి చైతన్య సాయిరామ్ జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్టు భట్లపాలెం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కె.రవిసుధీర్ శుక్రవారం తెలిపారు. ఈనెల 7,8,9 తేదీల్లో విశాఖపట్నంలో జరిగిన 47వ ఏపీ రాష్ట్ర జూనియర్ అండర్-19 ఓపెన్ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను సాయిరామ్ కైవసం చేసుకున్నాడన్నారు. సెప్టెంబరు 3 నుంచి 11వ తేదీ వరకు అహ్మదాబాద్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాడని చెప్పారు. సాయిరామ్‌ను బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్ బోణం వెంకటరాజేష్, వైస్ ప్రిన్సిపాల్ ఎంఎస్ మదన్, డిప్లమో ప్రిన్సిపాల్ ఎ.రాజ్‌గోపాల్, ఏవో కృష్ణారావు తదితరులు సాయిరామ్‌ను అభినందించారు.



ఒక కాయ.. మూడు మొక్కలు

మామిడికుదురు: కొబ్బరి కాయకు ఒక కొబ్బరి మొక్క .. రెండు మొక్కలు రావడం సహజం .. కాని లూటుకుర్రు గ్రామంలో కొబ్బరి నారు కోసం కొబ్బరి వ్యాపారి బోనం బాబు వేసిన మడిలో కొబ్బరి కాయకు మూడు మొక్కలు మొలడం అందర్ని ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ మొక్కను చూసేందుకు రైతులు వస్తున్నారు.

మృతవీరుల సంస్మరణ దినం

ఉప్పలగుప్తం: ఎస్.కొత్తపల్లిలో మాలమహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం మృతవీరుల సంస్మరణ దినం పాటించారు. మాలమహానాడు కన్వీనర్ కొంకి వెంకటబాబ్జీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అమరవీరులకు నివాళులర్పించారు. రిజర్వేషన్ల విషయంలో సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలని కోరారు. మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి పెయ్యల శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు పెయ్యల పరశురాముడు, గెద్దాడ బుద్దరాజ్, బడుగు సత్యనారాయణ, పులపర్తి వెంకటేశ్వరరావు, కొంకి బాలకృష్ణ, గోసంగి శ్రీను, నల్లా శ్రీనివాసరావు, పాము సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అమలాపురంటౌన్: అమలాపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ పి.సత్యశేఖర్ తెలిపారు. సబ్‌స్టేషన్‌లోని 11 కేవీ లైన్, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద వివిధ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని, అందుకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

రెగ్యులర్ వైద్యాధికారి లేకపోవడంతో జీతాల పంపిణీకి ఇబ్బందులు

రెండు నెలలుగా మూడు పీహెచ్‌సీల సిబ్బంది అవస్థలు

ఉప్పలగుప్తం: మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బందికి సకాలంలో జీతాలు అందడం లేదు. రెగ్యులర్ వైద్యాధికారి లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.జీతాలకు సంబంధించిన పత్రాలు పూర్తిచేసి పంపించడంలో జాప్యం జరుగుతోంది. దీనివల్ల సకాలంలో సిబ్బందికి జీతాలు అందడం లేదు. రెండునెలల క్రితం వరకు భీమనపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి చిక్కం వివేక్ ఆధ్వర్యంలోనే ఉప్పలగుప్తం పీహెచ్‌సీ నిర్వహించేవారు. అనంతరం ఎస్.యానాంలో మరో పీహెచ్‌సీ ఏర్పాటుచేయడంతో అది కూడా


ఉప్పలగుప్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ఆయన పరిధిలోకే వచ్చింది. అయితే నెల క్రితం ఆయన సెలవుపై వెళ్లడంతో వైద్యాధికారి లేకుండా పోయారు. ప్రస్తుతం ఉప్పలగుప్తం, భీమనపల్లి పీహెచ్‌సీలు కాంట్రాక్టు వైద్యుల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. వైద్యసేవలు సక్రమంగానే అందుతున్నప్పటికీ పాలనాపరమైన అంశాల్లో ఆటంకాలు ఎదురవుతున్నాయి. ప్రధానంగా వైద్యఆరోగ్య సిబ్బంది జీతాల విషయంలో వైద్యాధికారి లేకపోవడం మరీ ఇబ్బందిగా మారింది. ఆగస్టు నెల జీతాలు కూడా వచ్చే అవకాశం ఉండదని ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే ఈ మూడు పీహెచ్‌సీలకు వైద్యాధికారిని నియమించాలని లేదా తక్షణం ఉద్యోగులకు జీతాలు అందేలా వేరే అధికారికి బాధ్యతలు అప్పగించాలని పీహెచ్‌సీల ఛైర్మన్లు చిక్కం పెద్దబ్బులు, చీకట్ల సత్తిబాబు జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారికి విజ్ఞప్తిచేశారు.

త్వరితగతిన ఇళ్లు నిర్మించుకోవాలి

తహసీల్దార్ వడ్డి సత్యవతి


లబ్ధిదారులతో మాట్లాడుతున్న సత్యవతి

అల్లవరం: ఎన్టీఆర్ గ్రామీణ హౌసింగ్ ప్రోగ్రాంలో ఇళ్లు మంజూరైన ప్రతి లబ్ధిదారుడు విధిగా ఇళ్లు నిర్మించుకోవాలని అల్లవరం తహసీల్దార్ వడ్డి సత్యవతి అన్నారు. అల్లవరంలో గృహ లబ్ధిదారులను శుక్రవారం కలిసి ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. అల్లవరం మండలంలో ఎంపీడీవో వి.శాంతామణి, హౌసింగ్ ఏఈ ప్రసాద్‌రాజు, సిబ్బంది గ్రామాల్లో పర్యటించి ఎన్టీఆర్ గ్రామీణ హౌసింగ్ ప్రోగ్రాంపై సూచనలిచ్చారు. అల్లవరంలో 61 కొత్త ఇళ్లు మంజూరయ్యాయని, త్వరగా నిర్మించుకోవాలని తహసీల్దార్ కోరారు.

తక్షణం గృహ నిర్మాణ పనులు చేపట్టాలి

ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

అమలాపురం రూరల్: ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద రుణాలు మంజూరు అయిన వారు సత్వరం గృహనిర్మాణ పనులు చేపట్టాలని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, ఆర్డీవో జి.గణేష్‌కుమార్ తెలిపారు. ఎ.వేమవరంలో సర్పంచ్ దాసం రమామణి అధ్యక్షతన శుక్రవారం గృహనిర్మాణాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. అర్హులైన పేదలందరికీ గృహనిర్మాణ రుణాలు అందజేస్తున్నట్లు చెప్పారు. ముందుగా ఎ.వేమవరం నూతన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ నిధులు రూ.15 లక్షలతో చేపట్టే భవన నిర్మాణ పనులు సత్వరం పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మండల ఇంజనీరింగ్ అధికారి పీఎస్ రాజ్‌కుమార్‌ను ఆదేశించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మి, తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ, ఎంపీడీవో ఎ.శారదారాణి, సొసైటీ అధ్యక్షుడు రావూరి వెంకటరామారావు, ఉపసర్పంచ్ సంసాని సూర్యనారాయణ, దాసం గోపాలకృష్ణ, లింగోలు వెంకటగంగాధర నెహ్రూ, ఎంపీటీసీ సభ్యుడు లింగోలు నాగపావని, దుర్గా భగవన్నారాయణ, వీర్రాజు, రాకుర్తి సత్యనారాయణ, శ్రీరామ్మూర్తి, కార్యదర్శి పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

అభివృద్ధికి చిరునామాగా నిలిచిన వెంకయ్యనాయుడు

రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ యాళ్ల దొరబాబు


సమావేశంలో మాట్లాడుతున్న దొరబాబు

అమలాపురంటౌన్: అభివృద్ధికి చిరునామాగా నిలిచిన వెంకయ్యనాయుడు తెలుగుప్రజలు గర్వపడే ఏకైక నాయకుడిగా ఎదిగారని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ యాళ్ల దొరబాబు అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి జాతీయ అధ్యక్షునిగా పార్టీకోసం పనిచేసిన ఘనత వెంకయ్యనాయుడికి దక్కుతుందన్నారు. భారత ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శుక్రవారం పట్టణ బీజేపీ కార్యాలయం వద్ద విజయోత్సవం నిర్వహించారు. మండలశాఖ అధ్యక్షుడు గుమ్మళ్ల రెడ్డినాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భరతమాత చిత్రపటానికి బసవా శివరామప్రసాద్ పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణ ప్రజలకు మిఠాయిలు పంచారు. కార్యకర్త స్థాయినుంచి దేశ ఉపరాష్ట్రపతి వరకు ఎదిగిన వెంకయ్యనాయుడు జీవిత విశేషాలను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆర్‌వీ నాయుడు వివరించారు. నాయకులు యర్రమిల్లి పాండురంగారావు, ముదునూరి రంగరాజు, మోకా వెంకటసుబ్బారావు, సంసాని వెంకటరత్నకుమార్, డాక్టర్ పెయ్యల శ్యామ్‌ప్రసాద్, చిట్టూరి రాజేశ్వరి, దేవాదుల సూర్యనారాయణమూర్తి, నిమ్మకాయల వెంకటరెడ్డినాయుడు, జంగా రాజేంద్రకుమార్, సరెళ్ల ప్రసాద్, కర్రి తాతారావు, మాకే ప్రభుదాస్, మల్లాడి హనుమంతరావు, అరిగెల తేజ పాల్గొన్నారు.

సామూహిక వరలక్ష్మి వ్రతాలు

అమలాపురంటౌన్: అమలాపురం గ్రామదేవత శ్రీసుబ్బాలమ్మ, నూకాలమ్మ, రాజ్యలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం ప్రాంగణంలో శ్రావణమాస శుక్రవారాన్ని పురస్కరించుకుని సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన 150 మంది మహిళలు వ్రతాల్లో పాల్గొన్నారు. భక్తులు సత్యనారాయణ రెడ్డి, శ్రీసీతారామ కంప్యూటర్స్ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ నిర్వహించారు. దేవస్థానం ఛైర్మన్ పెద్దిరెడ్డి సాయివుల్లయ్య నాయుడు ఆధ్వర్యంలో ధర్మకర్తలు అరిగెల నాని, బి.సత్యకృష్ణ వర్మ, కాశే.వెంకన్న, కె.బుచ్చిరాజు, గంటి నాగలక్ష్మి, దేశినీడి శ్రీనివాసరావు, యర్రంశెట్టి నారాయణ మూర్తి, అరిగెల వెంకన్న నాయుడు తదితరులు పాల్గొని భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. జడ్పీటీసీ సభ్యురాలు అధికారి జయవెంకటలక్ష్మీ, కౌన్సిలర్లు నల్లా శ్రీదేవి పార్వతి, యక్కల సాయిలక్ష్మీలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి దాతలు విరాళాలు అందించి సహకరించాలని శ్రీసుబ్బాలమ్మ దేవస్థానం ఆలయ కార్య నిర్వహణాధికారి వీవీవీ ఎస్ఎన్ మూర్తి కోరారు.


సామూహిక వ్రతాలు నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా సామూహిక కుంకుమ పూజలు

అమలాపురం రూరల్: బండారులంక శ్రీభువనేశ్వరీ సమేత త్రయంబకేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాస శుక్రవారాన్ని పురస్కరించుకుని జాన సోమరాజు దంపతులు అమ్మవారికి అష్టద్రవ్య అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహిళలు సామూహిక కుంకుమ పూజలు చేశారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలలో ఒకరిని


కుంకుమ పూజలు చేస్తున్న దృశ్యం

లక్కీడ్రా ద్వారా ఎంపిక చేసి జై శ్యామల టెక్స్‌టైల్స్ బహుమతులు అందించింది. అనంతరం అఖండ దీపారాధన చేశారు. ఆలయ పురోహితులు గుమ్మిడి సద్గురు సత్యనారాయణ ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు జరిగాయి. కార్యక్రమంలో పీవీ కన్నా, చింతా శంకర మూర్తి, పుత్సల వరదరాజులు, పిచ్చిక శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు దినోత్సవ సభ

అల్లవరం: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలుచేస్తున్న ఫసలీ బీమా యోజన పథకం రైతులపాలిట వరమని, కేంద్రం సబ్సిడీపై ఇస్తున్న ఎరువులు, యంత్రాలు, సేంద్రియ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ యాళ్ల దొరబాబు అన్నారు. బెండమూర్లంక గ్రామపంచాయతీవద్ద ఎస్‌బీఐ సౌజన్యంతో లక్ష్మీవెంకటేశ్వరా క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ రైతు దినోత్సవ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుక్లబ్ అధ్యక్షుడు, భారతీయ కిసాన్‌సంఘ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాళ్ల వెంకటానందం మాట్లాడుతూ రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. వ్యవసాయ శాఖ సహాయసంచాలకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం సాగులో యాంత్రీకరణను ప్రోత్సహిస్తోందన్నారు. కొమరగిరిపట్నం ఎస్‌బీఐ బీఎం జోగిరాజు మాట్లాడుతూ దీర్ఘకాలంగా రైతులు చెల్లించాల్సిన అప్పు సింగిల్ సెటిల్మెంట్ ద్వారా చెల్లించి తిరిగి బ్యాంకు రుణాలు పొందాలన్నారు. సర్పంచ్ కాండ్రేగుల నాగమణి, మండల వ్యవసాయాధికారి కె.ధర్మప్రసాద్, రైతు నాయకులు కోరుమిల్లి సత్యనారాయణాచార్యులు, నీటి సంఘం అధ్యక్షుడు యాళ్ల అబ్బులు, యాళ్ల బాబి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దొరబాబు

● **సినిమా గైడ్**

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి	
స్క్రీన్-1	గౌతమ్‌నంద
స్క్రీన్-2	బాహుబలి
గణపతి	వైశాఖం
రమా	నిన్నుకోరి
శేఖర్ స్క్రీన్-1	నక్షత్రం
స్క్రీన్-2	దర్శకుడు
శ్రీలలిత	ఇదేం దెయ్యం
వెంకటరామా	జాబ్‌హరిమేట్‌సజీల్
వెంకటరమణ	ఫిదా



రవీంద్రభారతిలో కృష్ణాష్టమి

అమలాపురంటౌన్: అమలాపురం రవీంద్ర భారతి పాఠశాలలో శుక్రవారం జగద్గురువు శ్రీకృష్ణ భగవానుని జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు కృష్ణాష్టమి సంబరాలు జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ సూర్యకళ ఆధ్వర్యంలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు.

బైక్ ర్యాలీలతో నిరసన

కోనసీమలో కొనసాగుతున్న కాపుల ఆందోళనలు

అమలాపురం టౌన్: కాపు అనుబంధ కులాలకు బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాపు ఉద్యమ నేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో శుక్రవారం అమలాపురంలో పాలబిందెలతో మోటారుసైకిళ్లపై వినూత్న ర్యాలీ నిర్వహించారు. ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రకు అనుమతినివ్వాలని తాతాజీ డిమాండు చేశారు. బీసీ రిజర్వేషన్లు కల్పించేవరకు ఉద్యమం విరమించేది లేదని హెచ్చరించారు. నిరసన ప్రదర్శనలో నాయకులు ఆదిమూలం ప్రకాశరావు, మేడిశెట్టి నాగు, యేడిద శ్రీను, వర్రే శేషు, నూకల వీరేంద్ర, ఆదిమూలం ఎర్రశ్రీనివాసరావు, కంచుమర్తి రాము, కె.నాగు, డి.సత్తిబాబు, గిడుగు బుజ్జి, ఆదిమూలం నాగేశ్వరరావు, గారపాటి బుల్లిరాజు, గండు రాజు, జక్కంపూడి బాలాజీ, కొమ్మూరి త్రిమూర్తులు, అన్యం సాయి, కల్వకొలను బాబి, సాధనాల మురళి, నల్లా శ్రీనులు పాల్గొన్నారు.

నల్లా విష్ణుమూర్తి ఆధ్వర్యంలో ర్యాలీ

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి స్వగృహం వద్దనుంచి శుక్రవారం మోటారుసైకిల్ ర్యాలీ ప్రారంభమైంది. కాపు జేఏసీ రాష్ట్ర కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో గండువీధి, నల్లావీధి, కల్వకొలను వీధి, ఎన్టీఆర్ మార్గ్, ఎర్రవంతెన, జాతీయ రహదారి, మహీపాలవీధి, ముస్లింవీధి మీదుగా ర్యాలీ నిర్వహించారు. కాపులకు ఇచ్చిన హామీలు అమలుచేయాలంటూ నినాదాలు చేశారు. దారిపొడవునా పలువురు వ్యాపారులు సంఘీభావం తెలిపారు. నాయకులు సూదా గణపతి, నల్లా అజయ్, నల్లా సంజయ్, యేడిద దొరబాబు, పత్తి దత్తుడు, చిట్నీడి శ్రీను, మామిడిపల్లి రాము, కురసా అంజి, వంగా నాయుడు పాల్గొన్నారు.



తాతాజీ ఆధ్వర్యంలో పాల బండ్లతో ప్రదర్శన



నల్లా విష్ణుమూర్తి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

అమలాపురం టౌన్: విద్యార్థులు విలువైన సమయాన్ని బంగారు భవితకు బాటలు వేసుకునేందుకు వెచ్చించాలని అమలాపురం డీఎస్పీ ఏవీఎల్ ప్రసన్నకుమార్ సూచించారు. ఎట్టి పరిస్థితులోను అసాంఘిక స్వార్థపూరిత శక్తుల చేతుల్లోకి వెళ్లరాదని హితవు పలికారు. కులం, మతం ప్రాతిపదికగా విద్యార్థులు విచక్షణ, వివేచన కోల్పోరాదన్నారు. అమలాపురం ఎస్‌కేబీఆర్ కళాశాలలో శుక్రవారం యాంటీ ర్యాగింగ్ అనే అంశంపై పట్టణ ఎస్ఐ పి.విజయకుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ ప్రసన్నకుమార్ ర్యాగింగ్ వల్ల జరిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే విద్యార్థుల భవిత అగమ్యగోచరం అవుతుందన్నారు. పట్టణ సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పోలీసు కేసు నమోదు అయితే అతనికి భవిష్యత్తు ఉండదన్నారు. విద్యావ్యవస్థ, రాజకీయాలు వేర్వేరు అని ప్రతి విద్యార్థి గుర్తించాలన్నారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ వక్కలంక కృష్ణమోహన్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డీవీ రమణ, డాక్టర్ పాపారావు, పెచ్చెట్టి కృష్ణకిషోర్, డాక్టర్ ప్రసాదరావు, డాక్టర్ ఏవీఎస్ శర్మ, డి.సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఆశీష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

'సీఎం చంద్రబాబుపై వైఎస్ జగన్ విమర్శలు దారుణం'

అంబాజీపేట: నేర ఆరోపణలతో జైలుకెళ్లి వచ్చిన ప్రతిపక్ష నేత వైఎస్.జగన్ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక సీఎం చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నారని ఎంపీపీ దాసరి వీరవెంకట సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు బొంతు పెదబాబు అన్నారు. అంబాజీపేటలో మండల టీడీపీ కార్యదర్శి గుడాల ఫణి ఆధ్వర్యంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షనేతగా ఉన్న చంద్రబాబు ఎన్నడూ ఎవరిపైనా విమర్శలు చేయలేదన్నారు. జగన్ మతిభ్రమించి చంద్రబాబును కాల్చిచంపుతానని, ఉరితీయాలని మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ ఓ రౌడీలా రెచ్చగొట్టే ధోరణితో మాట్లాడుతున్నారన్నారు. ప్రతిపక్షనేతగా ఉన్న జగన్ హుందాతనాన్ని కాపాడుకోకుండా ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారన్నారు. జగన్‌కు ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు నేదునూరి వెంకటరమణబాబు, సొసైటీ అధ్యక్షుడు గణపతి వీరరాఘవులు, నాయకులు అరిగెల బలరామమూర్తి, పబ్బినీడి రాంబాబు, దైవపు నందయ్య, దొమ్మేటి పరమేశ్వరరావు, మేడిద చిన్న, తదితరులు పాల్గొన్నారు.

మాల మృతవీరుల సంస్మరణ దినోత్సవం

అమలాపురంటౌన్: కోనసీమ మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం అమలాపురం గడియార స్తంభం సెంటర్‌లో మాలమృత వీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 1997 ఆగస్టు 11వ తేదీన హైదరాబాద్‌లో పీవీ రావు ఆధ్వర్యంలో జరిగిన అసెంబ్లీ ముట్టడిలో అసువులు బాసిన పానింగి శేషయ్య, గోవతోట నారాయణ, సత్యారామ్, సుదర్శన్ తో పాటు మెట్టి సత్యనారాయణ (రెడ్డి)కు నివాళులర్పించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన దమనకాండకు నిరసనగా కార్యకర్తలు నినాదాలు చేశారు. ఎస్సీ వర్గీకరణ జోలికివస్తే ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని కోనసీమ మాలమహానాడు అధ్యక్షుడు పెయ్యల శ్రీనివాసరావు హెచ్చరించారు. నాయకులు డీబీ లోక్, పెయ్యల పరశురాముడు, జంగా బాబూరావు, మట్టా వెంకటరావు, బడుగు సత్యనారాయణ, ఉండ్రు బుల్లియ్య, నాతి శ్రీనివాసరావు, జల్లి శ్రీనివాసరావు, కొంకి వెంకటబాబ్జి, యలమంచిలి బాలరాజు, నక్కా సంపత్ కుమార్, గూటం సాయి, జేఏఎస్ రాజ్‌కుమార్, అయితాబత్తుల సుభాషిణి, గెద్దాడ బుద్దరాజ్, గంటి చిరంజీవి, పోతుల సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.



సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

గరగపర్రు బాధితుల అరెస్టు అన్యాయం

బహుజన సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ జిత్తుగ సత్యనారాయణ

అల్లవరం: పశ్చిమ గోదావరి జిల్లా గరగపర్రు సంఘటనలో బాధితులుగా ఉన్న వారిని ఏలూరులో బస్సులో ఉండగా అరెస్టు చేయడం దారుణమని బహుజన సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ జిత్తుగ సత్యనారాయణ అన్నారు. ఇలాంటి చర్యలను మానుకోవాలని సూచించారు. అక్రమ అరెస్టులు అన్యాయమని ఆయన అన్నారు. గరగపర్రు సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇప్పటికైనా నిజమైన బాధితులకు న్యాయం చేయాలని అన్నారు.

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

రెవెన్యూ అధికారి చిట్టిబాబు మృతికి సంతాపం

అమలాపురం టౌన్: అమలాపురం ఆర్డీవో కార్యాలయంలో కోనేరు రంగారావు కమిటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న నక్కా చిట్టిబాబు శుక్రవారం ఉదయం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. గత కొంతకాలంగా చిట్టిబాబు కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు భార్య లలిత, కుమార్తె వెంకటరమ్యలు ఉన్నారు. డిసెంబరు నెలాఖరునాటికి ఆయన పదవీ విరమణ చేయాల్సి ఉంది. ఆర్డీవో జి.గణేష్ కుమార్, తహసీల్దార్ బండి బేబీజ్ఞానాంబ, డిప్యూటీ తహసీల్దార్ వాసా ఎస్.దివాకర్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కేశవదాసు రాంబాబు, రెవెన్యూ కార్యాలయ, తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితోపాటు రేషన్ డీలర్లు సంతాపం తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, చిల్లా పురుషోత్తమ్ చిట్టిబాబు భౌతికకాయాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. కోనసీమ ఐక్యవేదిక నాయకులు డీబీ లోక్, ఇసుకపట్ల రఘుబాబు, జంగా బాబూరావు, పెయ్యల శ్రీనివాసరావు, గెడ్డం సురేష్‌బాబు, ములపర్తి సత్యనారాయణ, ఉండ్రు బుల్లియ్య, పెయ్యల పరశురాముడు, సాపే బాలరవి, సాధనాల వెంకట్రావు, పెనుమాల చిట్టిబాబు, కాట్రు సత్యచంద్రమోహన్, కాశి శేషారావు, నక్కా సంపత్‌కుమార్, కడిమి అర్జునరావు, ఎంఏకే భీమారావు, అయితాబత్తుల సుభాషిణి సంతాపం వ్యక్తం చేశారు.



చిట్టిబాబు(ఫైల్‌ఫొటో)

అల్లవరంలో

నక్కా చిట్టిబాబు మృతిపట్ల తహసీల్దార్ వడ్డి సత్యవతి, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ దుర్గాశ్రీరామచంద్రమూర్తి, కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు, చౌకడిపో డీలర్లు సంతాపం తెలిపారు.

ఉప్పలగుప్తంలో

రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుబ్బారావు ఆధ్వర్యంలో సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు. డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సీ, సీనియర్ అసిస్టెంట్ సీహెచ్ కుమారిదేవి, వీఆర్వోల సంఘం అధ్యక్షుడు నాగులపల్లి పల్లంరాజు, వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు నేదునూరి పట్టాభిరామయ్య, ఇన్‌చార్జి ఏఎస్‌వో గుర్లింక సద్గురుప్రసాద్ పాల్గొన్నారు.



250 మందికి వైద్యపరీక్షలు

అనపర్తి : దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు హోమియో వైద్యం ఎంతో ఉపకరిస్తుందని రామవరం హోమియో వైద్యాధికారిణి అంజమ్మ అన్నారు. శుక్రవారం అనపర్తి మండలం మహేంద్రవాడలో వైద్య శిబిరాన్ని పొలమూరు నీటి సంఘం అధ్యక్షుడు తేతలి సత్తిరెడ్డి ప్రారంభించారు. సుమారు 250 మంది రోగులకు ఉచితంగా హోమియో మందును పంపిణీ చేశారు. సర్పంచ్ అన్నపూర్ణ, ఉప సర్పంచ్ తేతలి అబ్బూస్‌రెడ్డి, కార్యదర్శి చిన్నారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



బదిలీపై వెళ్తున్న సత్యనారాయణను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

సత్యనారాయణ
సేవలు ప్రశంసనీయం

బిక్కవోలు: పందలపాక ఏఏ పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా విద్యా బోధన చేసి బిక్కవోలు రాతిచెరువుపేట ప్రాథమిక పాఠశాలకు బదిలీ అయిన కేతా సత్యనారాయణను శుక్రవారం పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రస్తుత హెచ్‌ఎం బండారు శ్రీనివాసరావు మాట్లాడుతూ సత్యనారాయణ మాష్టారు పాఠశాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లమిల్లి భాస్కరరెడ్డి, వై.నాగేంద్ర ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.



బలభద్రపురంలో టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

1721 మంది విద్యార్థులకు
ఎమ్మార్ టీకాలు

బిక్కవోలు: మండలంలో శుక్రవారం తట్టు, రూబెల్లా వ్యాధులు రాకుండా 1721 మంది విద్యార్థులకు ఎమ్మార్ టీకాలు వేసినట్టు వైద్యాధికారి వై.అనంతకుమార్ తెలిపారు. ఇళ్లపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, రంగాపురంలోని రెండు ప్రాథమిక పాఠశాలలో 1039 మందికి, బలభద్రపురం ఉన్నత పాఠశాల, మెయిన్ ప్రాథమిక పాఠశాలలో 682 మందికి టీకాలు వేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు చవితి
ఉత్సవాలకు శ్రీకారం

బిక్కవోలు: ప్రాచీన లక్ష్మీగణపతి ఆలయంలో ఈ నెల 25న నిర్వహించే వినాయకచవితి ఉత్స వాలను ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శనివారం ఉద యం పందిరి రాట వేసి ప్రారంభించనున్నట్టు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చాగంటి సాయి బాబారెడ్డి తెలిపారు.

• సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ లై

సత్యగౌరి గౌతమ్‌నందా

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సత్కారం

బిక్కవోలు: బిక్కవోలు ఉన్నతపాఠశాలలో గత ఎనిమిదేళ్లుగా విద్యాబోధనలో కృషి చేసి బదిలీపై వెళ్లిన పన్నెండు మంది ఉపాధ్యాయులను శుక్రవారం పాఠశాలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు,గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ద్వారంపూడి వీర్రాఘవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలు ప్రశంసనీయమన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకుని పనిచేయాలన్నారు. బదిలీపై వెళ్లిన పీడీ గోవిందరాజులు, ఉపాధ్యాయులు రాయుడు, సత్యనారాయణ, జోగారావు, నరసింహారావు, శ్రీనివాసు, వెంకటేశ్వరరావు, కృష్ణారెడ్డి, సరోజిని, రాజ్యలక్ష్మి, సుబ్రహ్మణ్యం, బ్రహ్మానందలను సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుభాకరరెడ్డి, సత్యనారాయణమూర్తి, కృష్ణమూర్తి, పితాని సత్యనారాయణ, జిల్లా బాల్‌బాడ్మింటన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు మానుకొండ వీర్రాఘవరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



బిక్కవోలులో పీడీ గోవిందరాజులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వ్యాక్సిన్ వికటించి విద్యార్థికి అస్వస్థత?

అనపర్తి : అనపర్తి మండలం రామవరం గ్రామానికి చెందిన విద్యార్థి అస్వస్థతకు గురై కాకినాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పాఠశాలలో వేసిన ఎమ్మార్ వ్యాక్సిన్ వికటించడం వల్ల విద్యార్థి అస్వ స్థతకు గురయినట్టు అనుమానం వ్యక్తమవుతోంది. రామవరం గ్రామానికి చెందిన సబ్బెళ్ల సుధాకరరెడ్డి నీరజా సీత దంపతుల కుమారుడైన సబ్బెళ్ల శ్రీ వెంకటరెడ్డి రాయవరం మండలంలోని సోమేశ్వరంలో అమ్మమ్మ ఇంటి వద్ద ఉంటూ తాపేశ్వరంలోని మెహర్ బాబా విద్యానికేతన్‌లో మూడవ తరగతి చదువుతున్నాడు. అయితే సోమవారం పాఠశాలలో విద్యార్థులందరితోపాటు వెంకటరెడ్డికి ద్వారపూడి పీహెచ్‌సీ సిబ్బంది వ్యాక్సిన్ వేశారు.

అదే రోజు వెంకటరెడ్డికి తీవ్ర జ్వరం రావడంతో బంధువులు గ్రామంలోని ఆర్ఎంపీ వైద్యుడికి చూపించారు. అయినప్పటికీ జ్వరం తగ్గలేదు. మరుసటి రోజు వాంతులు కావడంతో రామచంద్రపురంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. అక్కడి వైద్యుల సలహా మేరకు శుక్రవారం కాకినాడలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలుడు కోలుకుంటున్నాడని బంధువులు తెలిపారు. తమ కుమారుడికి వ్యాక్సిన్ వికటించిందా లేక వేరే అనారోగ్యం వల్ల ఇలా జరిగిందా తేలాలని, ప్రస్తుతం వెంకటరెడ్డి కోలుకుంటున్నాడని తమతో మాట్లాడుతున్నాడని శనివారం ఐసీయూ నుంచి వార్డుకు పంపుతామని డాక్లర్లు తెలిపినట్టు తండ్రి సుధాకర రెడ్డి తెలిపారు.

చంద్రన్న బీమాతో శ్రమ జీవులకు ధీమా

అనపర్తి : చంద్రన్న బీమా పథకం అసంఘటిత కార్మికులకు ధీమాగా నిలిచిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం అనపర్తి మండలం రామవరంలో ఎమ్మెల్యే స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో చంద్రన్న బీమా లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ఆసరా కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ సందర్భంగా బిక్కవోలు మండలం కొంకుదురు లో ప్రమాదవశాత్తు మృతి చెందిన నల్లమిల్లి రామారెడ్డి కుటుం బానికి రూ.5లక్షలు, సహజ మరణం పొందిన తొస్సిపూడి గ్రామానికి చెందిన కొప్పోజు సింహాచలం, మిడతాని లక్ష్మి, ఊలపల్లి గ్రామానికి చెందిన బండారు వెంకటరమణ, ఆర్ఎస్ పేటకు చెందిన శ్రీను కుటుంబాలకు రూ.30వేల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బేరా వేణమ్మ, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యుడు సత్తి దేవదానరెడ్డి, వైఎస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



బీమా చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

అంగన్‌వాడీ కేంద్రంలో చేరిన వర్షపు నీరు



రంగంపేట: రామేశ్వరంపేట అంగన్‌వాడీ కేంద్రంలో వర్షపు నీరు చేరడంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. వర్షం అధికంగా కురవటంతో పైకప్పులోంచి నీరు గదిలోకి చేరింది. వెంటనే అధికారులు ఈ అంగన్‌వాడీ కేంద్రానికి మరమతులు చే యించాలని తల్లితండ్రులు కోరుతున్నారు.

విద్యుత్ కోతతో ప్రజల అవస్థ

రంగంపేట: ఉదయం నిలిచిపోయిన విద్యుత్ సరఫరా రాత్రి 8 గంటలకు కూడా పునరుద్ధరించలేదు. ఉదయం 10 గంటలకు వర్షం రావటంతో పెద్దాపురం వద్ద చెట్లు పడి సరఫరా నిలిచిపోయినట్టు విద్యుత్‌సిబ్బంది తెలిపారు. విద్యుత్ లేకపోయినా అధికారులు పట్టించుకోకపోవటంతో టెలిఫోన్ ఎక్స్ఛేంజీ , బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయాలలోని ఇంటర్‌నెట్‌లు పనిచేయక ఇబ్బంది పడ్డారు.

మొక్కుబడిగా హెచ్‌ఎంల సమావేశం

రంగంపేట: స్థానిక విద్యా వనరుల కేంద్రం(ఎంఆర్‌సీ)లో మం డల ప్రదానోపాధ్యాయుల సమా వేశం మొక్కుబడిగా సాగింది. ఉదయం నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపోవటంతో మధ్యా హ్నం సమావేశం నిర్వహించాలని చూసినా హెచ్ఎంలు నిరాకరించారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయుల పరిచయం తప్ప పెద్దగా విషయాలు ఎంఈవో శ్రీనివాసరావు తెలియజేయకపోవటతో హెచ్‌ఎంలు నిరాశ వ్యక్తం చేశారు. హెచ్‌ఎం లసమావేశంలో ఎంఈవో కన్నా సిబ్బంది ఆధిక్యత వ్యక్తం చేయటంతో సీనియర్ ఉపాధ్యాయుడు ఒకరు నిరసన వ్యక్తం చేసి, ఉన్నతాధికారులలకు ఫిర్యాదు చేస్తానంటూ చెప్పటం విశేషం . విద్యుత్‌సరఫరా లేకపోవటంతో సమావేశం అయిందనిపించారు. మండలంలోని హెచ్‌ఎంలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

పూడిక తీత పనులు ప్రారంభం

రంగంపేట: జి దొంతమూరు లోని మెయిన్ డ్రైన్‌లో పూడిక తీత పనులు దాదాపు పదేళ్ల తర్వాత శుక్రవారం ప్రారంభించారు. ఈ పంచాయతీకి ఎన్ని కలు జరగకపోవటంతో తహసీల్దార్ కృష్ణమూర్తి ప్రత్యేక అధికారిగా వ్యవహరిస్తున్నారు. ఈ మెయిన్ డ్రైన్ వాటర్ ట్యాంకునుంచి పంచాయతీ కార్యాలయం మీదుగా జేసీబీతో పూడిక తీసి బయటకు తోలుతున్నారు. గ్రామస్తులు ప్రత్యేకాధికారికి కృతజ్ఞతలు తెలిపారు.



కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంటు చేయాలి

రంగంపేట: విద్యుత్ సంస్థలో కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని స్టేట్ ఎలక్ట్రికల్ ఎం ప్లాయిస్ యూనియన్ రీజనల్ కార్యదర్శి డి.రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని రం గం పేట, దొంతమూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లోని కాంట్రాక్ట్ కార్మికుల స మావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ షిప్ట ఆపరేటర్‌లు,కంప్యూటర్ ఆపరేటర్లుగా వేలాది మంది కాంట్రాక్టు కార్మికులు విద్యుత్‌సంస్థలో పనిచేస్తున్నారని తెలిపారు. వీరికి తగిన వేతనం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించినా ఫలితం లేదన్నారు. 13 జిల్లాలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ పర్మినెంటు చేయాలని కోరారు. లేనిపక్షంలో యూనియన్ పోరాటానికి సిద్ధంగా ఉందన్నారు .కాంట్రాక్టు కార్మికుల యూనియన్ అధ్యక్షుడు డి.సుబ్బారావు కార్యదర్శి నరసింహారావు(నరేష్), అచ్యుత రామారావు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

పెదపూడి మండల ప్రెస్ క్లబ్
అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి


అనపర్తి(పెదపూడి) : ఏపియూడబ్ల్యుజె పెదపూడి మండల అధ్యక్షుడిగా నల్లమిల్లి అనంత కృష్ణారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం మండలంలోని గొల్లల మామిడాడ స్వామి అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో ఏపియూడబ్ల్యుజె మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యుడు ద్వారంపూడి బంగారారెడ్డి అధ్యక్షతన జరిగింది. జిల్లా ఉపాధ్యక్షుడు కర్రి శ్రీనివాస రెడ్డి ఎన్నికల అధికారిగా మండల ప్రెస్‌క్లబ్ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా నల్లమిల్లి అనంత కృష్ణారెడ్డి గౌరవ అధ్యక్షుడిగా వెంకట్రావు, కార్యదర్శిగా వారణాసి శ్రీనివాస రావు, ఉపాధ్యక్షుడిగా కర్రి సత్తిబాబు, ట్రెజరర్‌గా కర్రి గంగాధరరెడ్డి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమల్లి మూలారెడ్డి, పెదపూడి మండల అధ్యక్షురాలు జుత్తుగ సూర్యకుమారి, జడ్పీటీసీ సభ్యుడు చిర్రా వరప్రసాద్ అభినందించారు.

90 శాతం ఎమ్మార్
వ్యాక్సినేషన్ పూర్తి

అనపర్తి :రామవరం, కుతుకులూరు పీహెచ్‌సీల పరిధిలో 90శాతం రుబెల్లా వ్యాక్సినేషన్ పూర్తి చేసినట్టు వైద్యాధికారులు తెలిపారు. మండలంలోని ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాక్సినేషన్ దాదాపు పూర్తి చేసినట్టు తెలిపారు. మహేంద్రవాడలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సర్పంచ్ అన్న పూర్ణ, కార్యదర్శి చిన్నారెడ్డి సమీక్షించారు.

మాజీ ఉపసర్పంచ్
నాగిరెడ్డికి పితృవియోగం

అనపర్తి : అనపర్తి మండలం కుతుకులూరు మాజీ ఉప సర్పంచ్ సబ్బెళ్ల నాగిరెడ్డి తండ్రి సబ్బెళ్ల పనసారెడ్డి(94) గురువారం కుతుకులూరులో మృతి చెందారు. పనసారెడ్డికి ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. వైసీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తేతలి రామారెడ్డి, నల్లమిల్లి శేషారెడ్డి సంతాపం ప్రకటించారు.




సబ్బెళ్ళ పనసారెడ్డి

ఘనంగా
కృష్ణాష్టమి ఉత్సవాలు

రంగంపేట: రామేశ్వరంపేట యూపీ స్కూల్‌లో కృష్ణాష్టమి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. విద్యార్థులతో ఉట్టి కొట డం కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు కూడా పాత పద్ధతిని కొనసాగిస్తూ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.





నగరం ఆటోల మయం



కోటిపల్లి బస్టాండ్‌లో ఎటు వెళ్తాయో తెలియని విధంగా ఆటోలు

దేవీచౌక్(రాజమహేంద్రవరం): నగరంలో రోజురోజుకూ ట్రాఫిక్ గణనీయంగా పెరుగుతోంది. దీనికితోడు ఆటోల మయంగా కూడా మారింది. కనుచూపు మేరలో ఎటుచూసినా ఆటోలే దర్శనమిస్తున్నాయి. రోజుకు 20కి పైగా ఆటోలు రోడ్లపైకి రావడంతో అవసరానికి మించి ఆటోలు నగర రోడ్లపై తిరుగుతున్నాయి. ఎవరూ పట్టించుకునేవారు లేకపోవడంతో అధికశాతం ఆటోవాలాలు ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏ కూడలిలో చూసినా 30 ఆటోలకు తక్కువగా ఉండడం లేదు. రోడ్డు ఎంత వెడల్పు ఉంటే అంత మేర వీరే ఆక్రమించుకోవడంతో ఇతర వాహనదారులకు తీవ్ర ఇబ్బందిగా ఉంటుంది. ఆకతాయిలపై సంబంధిత అధికారులు కాస్త పట్టు సడలించడంతో ప్రయాణికులపట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారు. నగరంలో తిరుగుతున్న ఆటోలకు అధికారులు చెబుతున్న లెక్కలకు పొంతన కుదరడం లేనట్టుగా పరిస్థితిఉంది. వీరిపై పర్యవేక్షణ లోపించడంతో నిబంధనలకు అతీతులుగా భావిస్తూ ట్రాఫిక్ అస్తవ్యస్తానికి కారణమవుతున్నారు. వీరిలో వీరికే పోటీ పెరిగిపోవడంతో ఒకరికి మించి మరొకరు వేగంగా వెళ్తూ ఓవర్ టేక్ చేసే క్రమంలో ద్విచక్ర వాహనదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఆటోలపై నిఘా, తనిఖీలు ఈ మధ్య కాలంలో కొరవడ్డాయి. అందువల్ల నిబంధనల మేరకు వయస్సు లేని యువకులు ఎక్కువయ్యారని, కనీసం

ఎటువెళ్తారో తెలియని అయోమయం

యూనీఫామ్ కూడా వేసుకోవడం లేదని ప్రయాణికులు అంటున్నారు. ఎంత మంది చోదకులకు డ్రైవింగ్ లైసెన్సులు ఉన్నాయనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల సమక్షంలోనే డ్రైవర్ల వాదోపవాదాలు నిత్యకృత్యమయ్యాయి. దీంతో మహిళలు, యువతులు తీవ్ర ఇబ్బందులకు గురౌతూ రక్షణ పరంగా భయపడుతున్నారు. సిగ్నల్స్ దగ్గర సైతం ఇష్టం వచ్చినట్టు తిప్పేస్తున్నారు. వెనుక వచ్చే వాహనాలను కనీసం గమనించడం లేదు.

● ఆటో బేలు ఎక్కడ

నగర ట్రాఫిక్ క్రమబద్ధీకరించే క్రమంలో మున్సిపల్ కమిషనర్ వి.విజయ రామరాజు ట్రాఫిక్ ఎడ్వైజరీ కమిటీ సమావేశం ఏర్పాటుచేసి పలు నిర్ణయాలు తీసుకున్నారు. వాటిలో ప్రధానమైనది ఆటో బేల ఏర్పాటు. ఆటోలు ఎక్కడ పడితే అక్కడ, ఎలా పడితే అలా నిలిపేయడం, ఆకస్మాత్తుగా ఆపడం వంటివి నివారించడానికి ఆటోబేలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దానికి అణుగుణంగా నగరంలో 54 ప్రదేశాలను రవాణాశాఖ గుర్తించింది. అక్కడ మార్కింగ్ చేసి సూచన బోర్డులు ఏర్పాటు చేయడం నగరపాలక సంస్థ చేయాల్సిఉంది. ఏళ్లు గడచినా ఆ దిశగా ఒక్క అడుగూ పడలేదు. దీంతో ఆటోలను అదుపు చేసే వారే లేకుండా పోయినట్టు కనబడుతోంది. కమిషనర్ ప్రస్తుతం సబ్‌కలెక్టర్‌గా ఉన్నందున ఆటోబేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. ఆటోలను క్రమబద్ధీకరిస్తే మినహా ట్రాఫిక్ సమస్య అధిగమించడం కష్టమని అంటున్నారు.

ప్రకృతి చట్టాల్ని తెలియజేసేదే భగవద్గీత

ఐదోరోజు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలో సత్యగోపినాథ్‌దాస్



సత్యగోపినాథ్‌దాస్ ఆధ్యాత్మిక ప్రవచనం

గోదావరి సిటీ: ప్రకృతి చట్టాల్ని తెలియజేసేది భగవద్గీత అని మానవ జీవితంలో మనిషి ఏం చేయాలి.. ఏం చేయకూడదు. అనేది తెలిపేది భగవద్గీత అని.. ఇస్కాన్ మందిర అధ్యక్షుడు సత్యగోపినాధ్‌దాస్ అన్నారు. రాజమహేంద్రవరం ఇస్కాన్ మందిరంలో ఐదోరోజు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సత్యగోపినాధ్‌దాస్ ప్రభు భక్తులనుద్దేశించి భాగవత, భగవద్గీత ఆధ్యాత్మిక ప్రవచనాలు వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో భగవద్గీత పోటీలు నిర్వహించామని, ఆ పోటీల్లో 30వేలమంది పాల్గొంటే దానిలో మొదటి బహుమతి నెల్లూరు, కడప పిల్లలకు వచ్చిందన్నారు. అందులో నెల్లూరుకు చెందిన ముస్లిం బాలుడు బహుమతి ప్రదానోత్సవంలో మాట్లాడుతూ తమ పెద్దలు భగవద్గీత మన మతానికి సంబంధించినది కాదు చదవద్దు అని అన్నారని, అంతపెద్ద బహుమతి పొందాలంటే చదవాలి కాబట్టి చదివి బహుమతి పొందానన్నాడన్న విషయాన్ని సత్యగోపినాధ్‌దాస్ గుర్తు చేశారు. భగవద్గీతలో మతం గురించి ఎక్కడా లేదని, మానవుడి జీవిత విధానం గురించి తెలిపేదే భగవద్గీత అని ఆ బాలుడు అన్నాడని చెప్పారు. ముస్లిం మసీదుకు ఖురాన్ తీసుకుని వెళ్తాడని, క్రిస్టియన్ చర్చికి బైబిల్ పట్టుకువెళ్తాడని, కానీ ఏ హిందూ కూడా దేవాలయానికి భగవద్గీత తీసుకువెళ్లరని, ప్రతి హిందూ దేవాలయానికి భగవద్గీత తీసుకువెళ్లాలని అప్పుడు ప్రపంచ శాంతి, సోదర భావం పెంపొందుతుందని ఆ బాలవాక్కులను సత్యగోపీనాథ్‌దాస్ గుర్తుచేసి భగవద్గీత ఆవశ్యకతను వివరించారు. ఉదయం 7.30 గంటలకు దర్శనహారతి, గురుపూజ అనంతరం భాగవత ప్రవచనాలు జరిగాయి. సాయంత్రం 4 గంటలకు నరసింహగాయత్రి హోమం అనంతరం గౌరవహారతి జరగ్గా రాధాగోపినాధ్‌లకు అశ్వవాహన సేవ జరిగింది. సాంస్కృతి కార్యక్రమంలో భాగంగా రాత్రి 8 గంటలకు శ్రీఅయ్యగారి సత్యప్రసాద్ బృందం వీణ కచేరి జరిగింది.

పనులు మొదలెట్టి

వదిలేశారు..

దానవాయిబాబు గుడి-పనసచెట్టు సెంటర్ రోడ్డు డ్రైనేజీ పనుల తీరిదీ.. స్థానికులు అవస్థలు.. నిర్లక్ష్యం వీడని అధికారులు



దానవాయిబాబు-పనసచెట్టు సెంటర్ రోడ్డు వద్ద దుస్థితి..

రాజమహేంద్రవరం అర్బన్: రాజమహేంద్రవరం సిటీ క్వారీ ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో



డ్రైను నిర్మాణం మొదలెట్టి మధ్యలోనే వదిలేసిన దృశ్యం

అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. 48వ డివిజన్‌లో చేపట్టిన రోడ్డు విస్తరణ, డ్రైనేజీ నిర్మాణం, జంక్షన్ అభివృద్ధి పనులే ఇందుకు నిదర్శనంగా కనిపిస్తున్నాయి.

రెండు నెలల క్రితం దానవాయిబాబు గుడి నుంచి పనసచెట్టు సెంటర్ వరకూ రోడ్డు విస్తరణ, జంక్షన్ అభివృద్ధి పనులు చేపట్టారు. దీనికోసం అనేక ఇళ్లు పాక్షికంగాను, ఒకటి, రెండుచోట్ల నివాసగృహాల్లోని గదులను పూర్తిగాను తొలగించారు. పక్కా భవనాలు కూడా కూల్చివేతకు గురయ్యాయి. అనంతరం రెండు నెలల తర్వాత ఒకవైపున డ్రైనేజీ పనులు ప్రారంభించారు. ఒకటి, రెండు రోజులు పని చేసి ఆ తర్వాత పనులు నిలిపివేశారు. ఈ డ్రైన్ కూడా వంకర టింకరగా నిర్మించారు. నాణ్యత కూడా అంతంతమాత్రంగానే ఉంది. ఈ సీసీ డ్రైన్ కనీసం ఇరవై, పాతిక మీటర్లు కూడా ఉండదు. ప్రస్తుతం ఈ పనులు పూర్తిగా నిలిచిపోయాయి. మళ్లీ ఎప్పుడు మొదలవుతాయో కూడా తెలీదు. దీంతో ఇక్కడి స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కూలగొట్టిన ఇళ్లను అప్పోసప్పో చేసి తిరిగి కట్టుకుందామనుకున్నా అధికారులు పక్కా డ్రైనేజీ నిర్మిస్తేనే కానీ తమ స్థలం ఎంత వరకూ ఉందో తెలియదని, ప్రస్తుతం పనులు జరగడం లేదని, దీంతో తమ గోడు వినేవారు, ఇబ్బందులు పట్టించుకునేవారే లేకుండా పోయారని ఇక్కడి బాధితులు వాపోతున్నారు. నగరపాలక సంస్థ స్థలం ఎంతవరకూ ఉందో మార్కింగ్ చేసుకుని డ్రైనేజీ నిర్మించి హద్దులు ఏర్పాటు చేస్తేనే కానీ బాధితులు అడుగుముందుకు వేసే అవకాశం లేదు. డ్రైనేజీ పనులు జరక్కపోవడంతో ఇళ్లల్లోని మురుగునీరంతా అక్కడే నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతోంది. కొన్నిచోట్ల మురుగునీరు నిలిచిపోతోంది. ఇళ్లను ఆనుకునే మురుగుకాల్వలు పారుతున్నాయి. దీంతో దోమలు ప్రబలుతున్నాయి. రోగాలు వ్యాపించే అవకాశాలు కనిపిస్తున్నాయి. నగరపాలక సంస్థ అధికారులు ఈవిషయంపై వెంటనే దృష్టిసారించాలని, తమను సమస్యల నుంచి గట్టెక్కించాలని కోరుకుంటున్నారు.

ఉక్కపోతతో సతమతం: ఊరిస్తున్న మబ్బులు

కొత్తపల్లి: ఉక్కపోతతో మండల ప్రజలు సతమతమవుతున్నారు. ఎండాకాలంలో ఎండ వేడికి, ప్రస్తుత ఎండ తీవ్రతకు ఉక్కపోతతో ప్రతీ ఒక్కరూ నీరసించిపోతున్నారు. దట్టమైన మబ్బులు ఆవరించడం, కాసేపట్లో చినుకులు పడతాయని ఆశించిన ప్రజలకు మరలా కాసేపటికి ఎండ రావడంతో ప్రజలు తీవ్ర నిరాశనుగురవుతున్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఉన్నట్టుండి 12గంటల సమయంలో ఆకాశంలోదట్టమైన మేఘాలు ఆవరించాయి. కాసేపు చిరుజల్లులు పడాయి.. దీంతో చల్లదనం మాట ఎలా ఉన్నా చినుకులతో తడిచిన రోడ్లవెంబడి వేడి పైకి రావడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరిఅయ్యారు.



మహిళకు చీర అందజేస్తున్న గ్రంధి బాబ్జీ

బాలాత్రిపురసుందరి ఆలయానికి పోటెత్తిన భక్తులు

నాగమల్లితోట జంక్షన్: శ్రావణ శుక్రవారం సందర్భంగా దేవాలయం వీధిలోని బాలాత్రిపురసుందరి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండ బాబు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈవో, ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సౌక ర్యాలు కల్పించారు. అనంతరం భక్తులకు చీరలు పంపిణీ చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కుటుంబమే నాగరికతకు ఊయల


ప్రతాప్‌నగర్ (కాకినాడ): కుటుంబమే నాగరికతకు ఊయల అని జగన్నాథపురం ఆదిత్య బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జయసుధాకరరెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా జరుపుకునే కుటుంబ దినోత్సవాన్ని శుక్రవారం ఆదిత్య బీఈడీ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరతరాలుగా కుటుంబాన్ని ఉన్నతంగా నిలబెట్టు కుంటూ, నైతిక విలువలు కాపాడుకుంటూ ఉమ్మడి ఆదర్శ కుటుంబాలు నేటికీ చక్కని ప్రేరణగా నిలవాలంటే మంచి సంప్రదాయాలు కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన డిబేట్ పోటీలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ శేషారెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి, అధ్యాపకులు భానుమూర్తి, భార్గవరాముడు తదితరులు పాల్గొన్నారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కాకినాడ క్రైం: వ్యక్తిగత కారణాలతో తీవ్ర మనస్థాపానికి చెందిన ఓ వ్యక్తి ఆత్మహ త్యాయత్నానికి పాల్పడి కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... కాజులూరు మండలం కొత్త మంజేరుకు చెందిన గుల్లా సుధాకర్ (40) ఆటో డ్రైవరుగా పని చేస్తుంటాడు. అయితే అతడు సరిగా పనికి వెళ్లకపో వడంతో తల్లి గ్రేసమ్మ మందలించింది. దాంతో తీవ్ర మనస్థాపానికి గురైన సుధాకర్ శుక్ర వారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతడిని గమనించిన కుటుంబీకులు 108 అంబులెన్సులో జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతున్నాడు. గొల్లపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డీఎల్‌పీవో విచారణ వాయిదా

తిమ్మాపురం (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురంలోని పెద్ద చెరువు మధ్యలో నిర్మించిన కట్టడాన్ని పడగొట్టినా చర్యలు తీసుకోలేదని, అదే స్థానంలో మరలా కట్టడాన్ని నిర్మించాలని కోరుతూ కర్రి వెంకటరాజు డీపీవోకు దాఖలు చేసిన ఫి ర్యాదుపై డీఎల్‌పీవో నాగలత తన కార్యాలయంలో శుక్రవారం విచారణ నిర్వహించారు. ఈ విచారణకు సర్పంచ్ హాజరు కాలేదు. పంచాయతీ కార్యదర్శి మాత్రమే హాజరైనం దున సంబంధిత రికార్డులు తీసుకురానందున, పిటిషన్‌దాఖలుదారు మరికొంత సమాచా రం పంచాయతీ కార్యదర్శిని కోరినందున సదరు విచారణను వాయిదా వేసినట్టు డీఎల్ పీవో తెలిపారు. దీనికి సంబంధించిన విచారణను ఈ నెల 16వ తేదీ ఉదయం 11 గంట లకు డీపీవో కార్యాలయంలో నిర్వహిస్తామని, ఆ రోజున ప్రస్తుత పాలకవర్గం సమయం లోని పంచాయతీ రికార్డులతో కార్యదర్శి కాకినాడ డివిజనల్ పంచాయతీ అధికారి కార్యా లయంలో సిద్ధంగా ఉండాలని తెలిపారు.



విచారణ నిర్వహిస్తున్న డీఎల్‌పీవో నాగలత





వాకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇంద్రపాలెం లిటిల్‌బడ్స్ స్కూలులో విద్యార్థులకు టీకాలు వేస్తున్న దృశ్యం

కొనసాగుతున్న ఎంఆర్ వ్యాక్సినేషన్

ఇంద్రపాలెం (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం తూరంగి, పండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్ కొనసాగుతోందని వైద్యాధికారులు డాక్టర్ కన్యాకుమారి, డాక్టర్ ప్రశాంతి తెలిపారు. ఇంద్రపాలెంలోని లిటిల్‌బడ్స్, శ్రీ విద్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ఉన్నత పాఠశాల, వాకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు శుక్రవారం ఎంఆర్ టీకాలు వేశారు.

విద్యార్థులకు బ్యాగ్‌ల పంపిణీ

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట పంచాయతీ పరిధిలోని ఏపీఎస్పీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బెనర్జీ అందజేసిన బ్యాగులు, బూట్లను ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి శుక్రవారం ఉదయం పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఎవరికి వారు వారికి తోచిన విధంగా ఏదొక రూపంలో సహాయం చేయాలని సూచించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి ఉపయోగిస్తున్న బియ్యాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, జడ్పీటీసీ సత్యవతి చలపతి, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ప్రకా ష్‌గౌడ్, ఎంఈవో గణేష్‌బాబు, రమణయ్యపేట మాజీ సర్పంచ్ అడబాల రత్నప్రసాదరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగులు అందజేస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

వాకలపూడిలో గ్రామసభ

వాకలపూడి (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం వాకలపూడి పంచాయతీ వద్ద శుక్రవారం నిర్వహించిన గ్రామసభకు సంబంధిత గ్రామ ప్రత్యేకాధికారి ఎన్నికల విధి నిర్వహణలో ఉండటంతో హాజరుకాలేదు. దీంతో ఆ సభకు హాజరైన సభ్యుల ని ర్ణయం మేరకు చొక్కా. జగన్ అధ్యక్షతన రిక్విజిషన్ గ్రామసభ నిర్వహించారు. గత పాలక వర్గం ప్రత్యేకాధికారి పాలనపై చర్చించి గ్రా మ ప్రత్యేకాధికారి కార్పొరేషన్ ఎన్నికల విధి నిర్వహణలో ఉన్నందున గ్రామసభకు హాజ రుకానందున ఎన్నికల అనంతరం ప్రత్యే కాధికారి అధ్యక్షతన గ్రామసభ కోసం సదరు అంశాన్ని వాయిదా వేశారు. పంచాయతీ కార్యదర్శి రత్నం చేస్తున్న అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామ పంచాయతీలో 2017-18 సంవత్సర టెండర్లపై చర్చించి నిర్ణయం తీ సుకోవడంపై చర్చించారు. అనంతరం పంచా యతీ కార్యదర్శి తీసుకున్న నిర్ణయాన్ని సమ ర్థిస్తూ కార్మికులను మభ్యపెట్టే టెండర్లను రద్దు చేసి కార్మికులకు నేరుగా జీతాలు అం దిస్తున్న కార్యదర్శి చర్యలను అభినందించా రు. గ్రామ సభలో వీవీ రమణరావు, రాఘవ రావు, జాన్‌బెజ్, ఎం.ఆనంద్, వి.ప్రవీణ్, మ హ్మద్‌గౌస్, ప్రకాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరువుభత్యం విడుదలకు ఉత్తర్వులు జారీ

భానుగుడి: ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులకు 2016 సంవత్సరం జూలై నెల నుంచి రావా ల్సిన కరువుభత్యం (డీఏ) విడుదలకు ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి ఎం.రవిచంద్ర శనివారం జీవో నెం.140 జారీ చేశారని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డీవీ రాఘవులు, టి.కామే శ్వరరావు తెలిపారు. 2016 జూలై నెల నుంచి 2017 ఆగస్టు వరకు బకాయిలను ఉద్యోగుల భవి ష్యనిధి ఖాతాలో జమ చేస్తారన్నారు. 2017 సెప్టెంబరు నెల జీతాల నుంచి నగదుగా చెల్లిస్తార న్నారు. ప్రస్తుత ఉన్న 18.34 శాతం ఉన్న కరువుభత్యం 3.668 శాతం పెరిగి 22.008 శాతం అయ్యిందన్నారు. సీపీఎస్ ఉద్యోగులకు బకాయిలలో 10 శాతం వారి ప్రాన్ ఖాతాలకు సర్దుబాటు చేసి మిగిలిన సొమ్మును నగదు రూపంలో చెల్లిస్తారన్నారు. 2017 డిసెంబరులో ఉద్యోగ విరమణ చేసే వారికి బకాయిల మొత్తాన్ని నగదుగా చెల్లిస్తారని వివరించారు.

విద్యాభివృద్ధికి సహకారం అందజేస్తాం

గొల్లప్రోలు: విద్యాభివృద్ధికి పూర్తి సహకారం అందజేస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. స్థానిక జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో 1988లో చదివిన విద్యార్థులు పాఠశాల విద్యార్థులకు కంచాలు బహూకరించారు. వాటిని హెచ్ఎం ప్రశాంతికి వారు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాదేపల్లి శ్రీనివాస్, రావూరి సత్యనారాయణ, ఆకొండి ప్రభాకరశాస్త్రి, సామిదాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు కంచాలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

నోటు పుస్తకాల ఉచిత పంపిణీ

ఇంద్రపాలెం (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దుర్గా సోముప్రసాద్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నోటుపుస్తకాలను శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు. 1 నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న సుమారు 150 మందికి పుస్తకాలు, పలకలను సోముప్రసాద్ కుమార్తె స్వాతి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పలివెల వీరబాబు, ఉదయ్‌భాస్కర్, ప్రధానోపాధ్యాయురాలు జీఎంకే కుమారి తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఎంయూ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆ సంఘ నేతలు


ఘనంగా ఎన్ఎంయూ 50వ వార్షికోత్సవం

భానుగుడి: ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) 50వ వార్షికోత్సవాన్ని కాకినాడ డిపో కార్యాలయం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యూనియన్ పతాకాన్ని ప్రాంతీయ కార్యదర్శి ఓఆర్ బాబు ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్ఎం యూను 1967 సంవత్సరం ఆగస్టులో డి.రామ్మోహనరావు ఏర్పాటు చేశారన్నారు. ఈ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా లేకుండా స్వతంత్రంగా కొనసాగుతోందన్నారు. యూనియన్‌గా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు కార్మికుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్నదన్నారు. ఈ మధ్యకాలంలో కార్మికుడి నుంచి రూ.10 వసూలు చేసి రూ.10 లక్షల ప్రమాద బీమా పథకం ప్రవేశపెట్టామన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఎం రావు, కేవీఎస్ రాజు, వీవీ రెడ్డి, బండారు, ఏవీ రావు, రాజబాబు, పద్మ, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి

డీఈవోకు పీఆర్టీయూ నాయకుల వినతి

కాకినాడ (ఆంధ్రజ్యోతి): విద్యా శాఖ పరిష్కరించాల్సిన కొన్ని సమస్యలు ఏళ్ల తరబడి పెండింగులో ఉన్నాయని, వాటిని సకాలంలో పరిశీలించి న్యాయం చేయాలని పీఆర్టీయూ జిల్లా నాయకత్వం శుక్రవారం డీఈవో అబ్రహాన్ని కలిసి వినతిపత్రం అందించింది. మూడున్నర సంవత్సరాల కాలంగా జిల్లాలో నెలవారీ పదోన్నతులు చేపట్టలేదని, సుమారు 80 మందికి పైగా గెజిటెడ్ హెచ్ఎంల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఖాళీ పోస్టుల వల్ల పాఠశాలల నిర్వహణ కష్టంగా ఉందని, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులకు పదోన్నతులు వెంటనే చేపట్టాలని కోరారు. జీవో నెం.3పై క్లారిఫికేషన్ వచ్చిన అనంతరం ఎస్ఏ, ఇతర సబ్జెక్టులు, పీఈలకు పదోన్నతి కల్పించాలన్నారు. వేసవి సెలవుల్లో నిర్వహించిన వృత్యంతర శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయు లకు ఆర్జిత సెలవులు మంజూరు ఉత్తర్వులు విడుదల చేయాలని, డీఈవో పూల్ ఉపాధ్యాయులకు వారు కోరుకున్న పాఠశాలలకు రిలీవింగ్ ఉత్తర్వులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పెండింగులో ఉన్న ఉపాధ్యాయుల సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని, పదోన్నతులకు అన్ని కేడర్ల ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలను డీఈవో సైట్‌లో ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంచాలని, వర్క్ అడ్జస్ట్‌మెంట్‌లో భాగంగా ఉన్నత పాఠశాలలకు అవసరమైన సబ్జెక్టు టీచర్లను సర్దుబాటు చేయాలని కోరారు. డీఈవోను కలిసిన వారిలో సంఘ రాష్ట్ర అసోసియేట్ ఉపాధ్యక్షుడు నీలం వెంకటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు పీఎస్‌వీవీ సత్యనారాయణ (ప్రసాద్), ప్రధాన కార్యదర్శి చింతాడ ప్రదీప్‌కుమార్ ఉన్నారు.



డీఈవోకు వినతిపత్రం ఇస్తున్న పీఆర్టీయూ నాయకులు

నూతన సభ్యత్వాలతో సమాజానికి బహుళ ప్రయోజనం

రోటరీ క్లబ్ జిల్లా మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ సతీష్‌బాబు

కార్పొరేషన్: రోటరీ క్లబ్‌లో నూతన సభ్యత్వాలను చేర్చడం ద్వారా సమాజానికి బహుళ ప్రయోజనాలు చేకూర్చే అవకాశం కలుగుతుందని రోటరీ జిల్లా మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ ఎం.సతీష్‌బాబు పేర్కొన్నారు. రోటరీ క్లబ్ కాకినాడ ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడలో ఇంటర్ సిటీ రోటరీ క్లబ్‌ల సమావేశాన్ని నిర్వహించారు. దీనిని ఆయన జ్యోతిప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్‌బాబు మాట్లాడుతూ రోటరీక్లబ్‌ల అభివృద్ధికి నూతన సభ్యత్వాలను చేర్చడం ఎంతో అవసరమన్నారు. కొత్త సభ్యులకు రోటరీ ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించాలని సూచించారు. వారి వృత్తుల్లో అభివృద్ధితో పాటు స్నేహభావం పెరుగుతుందన్నారు. అంతర్జాతీయ రోటరీలో సభ్యుడిగా గుర్తింపు రావడం గొప్ప విషయమన్నారు. రోటరీకి చెల్లించే ప్రతి రూపాయి ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని ఆదుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. వ్యక్తిగతంగా కాక సామాహికంగా చేపట్టే సేవా కార్యక్రమాలతో అనేక ప్రయోజనాలు అందించవచ్చన్నారు. రోటరీ క్లబ్‌లను అనుసంధానం చేస్తూ సమావేశం నిర్వహించిన క్లబ్ అధ్యక్షుడు చొడవరపు మూర్తి అభినందనీయుడన్నారు. కార్యక్రమంలో రోటరీ అసిస్టెంట్ గవర్నర్లు వాకచర్ల సూర్యం, రవి, జిల్లా పూర్వపు గవర్నర్లు టీవీఎస్ ఆంజనేయమూర్తి, ఎల్.సత్యనారాయణ, డాక్టర్ ఎస్‌వీఎస్ రావు, ఉదయభానులతో పాటు రోటరీ క్లబ్ కాకినాడ అధ్యక్ష, కార్యదర్శులు చొడవరపు మూర్తి, నామన రమేష్, మెంబర్‌షిప్ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ గమిని కాశి, వై.జగన్, ఆవాల మూర్తి తదితరులు పాల్గొన్నారు.



మాల మృతవీరుల చిత్రపటాలవద్ద నివాళులర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

మాల మృతవీరులకు నివాళి

కాకినాడ (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణకు వ్యతి రేకంగా 1997 ఆగస్టు 11న హైదరాబాద్ బషీర్‌బాగ్ వద్ద మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత పీవీ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనలో మృతి చెందిన వీరులను జాతి ఎప్పటికీ మరువదని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పండు అశోక్‌కుమార్ అన్నారు. మృతవీరుల సంస్మరణార్థం శుక్రవారం కాకినాడలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతవీరులు పొనింగి శేషయ్య, గోపతోటి నారాయణ చిత్రపటాల వద్ద నివాళి అర్పించారు. కార్యక్రమంలో నాయకులు పెయ్యిల పరశరాముడు, నాతి శ్రీనివాసరావు, సాధనాల చంటి తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ఆనంద్	లై
అంజని	నక్షత్రం
గీత్	టాయిలెట్ (హిందీ)
సంగీత్	నేనే రాజు నేనే మంత్రి
దేవీప్రియ1	ఫిదా
దేవీప్రియ2	నేనే రాజు నేనే మంత్రి
దేవీప్రియ3	జబ్ హేరీ మీట్ సేజల్ (హిందీ)
శ్రీప్రియ	జయ జానకి నాయక
పద్మప్రియ	నేనే రాజు నేనే మంత్రి
సీ1	జయ జానకి నాయక
సీ2	జయ జానకి నాయక
మయూరి	లై
సత్యగౌరి	నిన్ను కోరి
తిరుమల	నేనే రాజు నేనే మంత్రి
వీర్‌కమల్	లై
లక్ష్మి	లై

13న బహుజన రచయితల వేదిక సమావేశం

కాకినాడ సిటీ: కాకినాడ అంబేద్కర్ భవన్‌లో ఈ నెల 13న గరగపర్రు అంశంపై బహుజన రచయితల వేదిక సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కన్వీనర్ మురళీకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గరగపర్రు సాంఘిక బహిష్కారంపై రాసిన కవితలను పుస్తకాల రూపంలో ప్రచురించేందుకు చర్యలు చేపడతామన్నారు.



శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

రవీంద్రభారతిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నాగమల్లితోట జంక్షన్: జగన్నాథపురంలోని రవీంద్ర భారతి స్కూలులో కృష్ణాష్టమిని ముందస్తుగా నిర్వహించారు. తొలుత గణపతి ప్రార్థన చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీకృష్ణపూజ జ్యోతిప్రజ్వలనతో వేడుకను ప్రారంభించి శ్రీకృష్ణ జననం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల గీతాలాపనలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులు అల్లూరి సీతారామరాజు, శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణల్లో అలరించారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల జోనల్ ఇన్‌చార్జి శ్రీనివాస్, డీన్ ఊర్వశి, ప్రధానోపాధ్యాయురాలు వి.మాధవి తదితరులు పాల్గొన్నారు.

'గోమాతలను కాపాడండి'

నాగమల్లితోట జంక్షన్: ఎస్పీసీఏలో ఆశ్రయం పొందుతున్న గోమాతలు సరైన పర్యవేక్షణ లేక ఇటీవల పెద్ద సంఖ్యలో మరణించాయి. దీనిపై పలువురు పశు ప్రేమికులు స్పందించారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీ, డిప్యూటీ సీఎలంకు వినతిపత్రం అందజేశారు. ఎస్పీసీఏలో గోవులను మాత్రమే అనుమతించాలని, కుక్కలను ఆ ప్రాంతంలో ఉంచకుండా వేరేచోట సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి విజ్ఞప్తి చేశారు.

రేపు కరపలో ఉచిత వైద్య శిబిరం

కరప: కరప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు పెంకే శ్రీనివాసబాబా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శ్రీనివాసబాబా తెలిపారు. విజయవాడ హెల్ప్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో గుండె జబ్బులు ఉన్నవారికి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈసీజీ, గుండె స్కానింగ్ వంటి అధునాతన పరీక్షలు చేసి సమస్యలున్న వారికి మందులు పంపిణీ చేస్తామని చెప్పారు. ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీనివాసబాబా శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ ప్రవీణ



వీడియో సమావేశంలో రైతులకు సూచనలిస్తున్న ప్రవీణ

కరప: వ్యవసాయ శాఖ సూచనలు, సలహాలను పాటిస్తూ రైతులు సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ పీఎల్ఆర్‌జే ప్రవీణ సూచించారు. శుక్రవారం ఆమె నడకుదురులోని ఏరువాక కేంద్రంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధితో కలిసి వీడియో సమావేశంలో రైతులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా ప్రవీణ మాట్లాడుతూ ప్రస్తుత వరి పంట ఊడ్చి/వెదజల్లి 20 రోజులు కావస్తోందన్నారు. సాగులో ఖర్చులు తగ్గించుకుని దిగుబడులు పెంచుకునే దిశగా రైతులు ఆలోచించాలన్నారు. కలుపు నివారణ మందులు, ఎరువులు, నీటి యాజమాన్య పద్ధతులను క్షుణ్ణంగా తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. రెండు రకాల కలుపు మందులను కలిపి వినియోగించరాదని, అలాచేస్తే వరి ఎదుగుదల లోపిస్తుందన్నారు. కలుపు మొక్కలను బట్టి మందులు వాడాలన్నారు. ఉల్లికోడు, పాముపొడ, ఊసపోటు వంటి చీడపీడల పట్ల రైతులు అప్రమత్తంగా ఉంటూ సిఫారసు చేసిన మందులను మాత్రమే ఉపయోగించాలన్నారు. అవసరం లేకపోయినా గుళికలను ఇష్టానుసారంగా వాడటం మంచి పద్ధతి కాదన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో రిలయన్స్ ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజరు సీహెచ్ వరహాలు, సస్యరక్షణ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.నందకిషోర్ పాల్గొన్నారు.

ఒకే టీకాతో రెండు ప్రాణాంతక వ్యాధుల నిర్మూలన



విద్యార్థికి ఎంఆర్ టీకా వేస్తున్న వైద్య సిబ్బంది, చిత్రంలో వైద్యాధికారి శివలీల

కరప: మండలంలోని పలు గ్రామాల్లో మీజిల్స్, రుబెల్లా టీకా శిబిరాలు కొనసాగుతున్నాయని మండల వైద్యాధికారి కె.శివలీల తెలిపారు. శుక్రవారం నాడు పెనుగుదురు, పాతర్లగడ్డ, గొర్రిపూడి గ్రామాల్లో పలు బృందాల నేతృత్వంలో ఎంఆర్ శిబిరాలు నిర్వహించారు. ఈ మూడు గ్రామాల్లో 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు 1423 మంది పిల్లలుండగా వారిలో 1328 మందికి టీకా వేశామన్నారు. మిగిలిన వారికి కూడా టీకాలు ఇప్పిస్తామన్నారు. తల్లిదండ్రులు ఎటువంటి అపోహలకు తావివ్వకుండా తమ పిల్లలకు నిర్భయంతరంగా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని సూచించారు. ఒకే టీకాతో రెండు ప్రాణాంతక వ్యాధుల నిర్మూలనకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తోందన్నారు. పీహెచ్‌సీ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగిన

వ్యక్తి మృతి

కాకినాడ క్రైం: వ్యక్తిగత కారణాలు, కుటుంబ కలహాల నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురైన ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడి కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... కాకినాడ రూరల్ మండలం తూరంగి ఏఎస్ఆర్ కాలనీకి చెందిన పూడి సన్యాసిరావు (60) వ్యక్తిగత కారణాలతో తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఈ నెల 6న ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతడిని కుటుంబీకులు జీజీహెచ్‌కు చికిత్స నిమిత్తం తరలించాడు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడు. ఇంద్రపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు

కరప: శ్రావణ మాసం మూడో శుక్రవారం సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పూజాదికాలు నిర్వహించారు. మండలంలోని పలు ఆలయాలకు వేకువజామునే మహిళలు తరలివెళ్లి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి కుంకుమార్చనలు, సామూహిక పూజలు జరిపారు. పలు ఇళ్లల్లో వరలక్ష్మీదేవి వ్రతం ఆచరించి సాయంత్రం దుర్గాదేవి, సంతోషిమాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కరప, పెనుగుదురు, నడకుదురు, వేళంగి, అరట్లకట్ట, పెద్దాపుర్పాడు, గొర్రిపూడి, గురజనాపల్లి, వేములవాడ, కూరాడ, సిరిపురం, వాకాడ, వలసపాకల, పాతర్లగడ్డ, విజయరాయుడుపాలెం గ్రామాల్లో దుర్గాదేవి, సంతోషిమాత ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి.



కరపలో దుర్గాదేవిని దర్శించుకునేందుకు వచ్చిన మహిళలు

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	లై
శ్రీవీరేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
సత్య (నీలపల్లి)	జయ జానకి నాయక
దేవీమహల్(తాళ్లరేవు)	నేనే రాజు నేనే మంత్రి

యానాం సమాచారం



ముగింపు సభలో ప్రదర్శన ఇస్తున్న విద్యార్థులు

ముగిసిన ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్

యానాం: యానాం విద్యా శాఖ పరిధిలో సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో పడే భారత్-బడే భారత్‌లో భాగంగా జరుగుతున్న ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ శుక్రవారం సాయంత్రం నారాయణ ఇ-టెక్నో స్కూలులో ఘనంగా ముగిసింది. నారాయణ ఇ-టెక్నో స్కూలు విద్యార్థులు, గిరియాంపేట పెరుంతలైవార్ కామరాజ్‌నాడార్ ఉన్నత పాఠశాలలు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు వినూత్నంగా, వినోదంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం విజేతలకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రాంతీయ విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్, సర్వశిక్షాభియాన్ ఏడీపీసీ కమిడి ప్రభాకరరావు, నారాయణ ఇ-టెక్నో స్కూలు ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, గిరియాంపేట పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు శశికాంత్‌వర్మ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



టేబుల్ టెన్నిస్‌లో తలపడుతున్న విద్యార్థినులు

ముగిసిన టేబుల్ టెన్నిస్ మీట్

యానాం: యానాం నియోజకవర్గంలోని మెట్టకూరులో జరుగుతున్న నవోదయ విద్యాలయ సమితి రీజనల్ టేబుల్‌టెన్నిస్ మీట్ శుక్రవారం ముగిసినట్టు ప్రిన్సిపాల్ ఎం.అనురాధ తెలిపారు. ముగింపు వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు విద్యార్థులకు, ఎస్కార్టు ఉపాధ్యాయులకు, ఈ మీట్‌కు సహకరించిన ప్రతీ ఒక్కరికీ జ్ఞాపికలు అందజేశారు. ఎనిమిది క్లస్టర్ల విద్యార్థులు చక్కని ఆటతీరు ప్రదర్శించారు. ప్రతిభ చూపించిన 30 మంది విద్యార్థులను మూడు కేటగిరీలుగా ఎంపిక చేసి యానాంలో శిక్షణ ఇస్తారు. వారిని ఈ నెల 25, 26, 27 తేదీల్లో రాజస్థాన్ రాష్ట్రంలోని అల్వాన్ నవోదయ విద్యాలయ సమితిలో జరిగే జాతీయ టేబుల్ టెన్నిస్ మీట్‌కు పంపిస్తామని అనురాధ చెప్పారు.

గీతా మందిరంలో 14న కృష్ణాష్టమి వేడుకలు

యానాం: స్థానిక కామిశెట్టి వారి వీధిలో గల గీతా మందిరంలో ఈ నెల 14వ తేదీన కృష్ణాష్టమి నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గీతా మందిరం యాజమాన్యం, ఆర్య వైశ్య, వైశవివేన్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. 14వ తేదీ ఉదయం నుంచి గీతా మందిరంలో వేదపారాయణం, కోలాటం, శ్రీకృష్ణ, గోపిక, వేషధారణ, ఉట్టికొట్టడం జరుగుతాయి. చిన్నారులు వివిధ వేషధారణల్లో పాల్గొనవచ్చని, ఉత్తమ ప్రదర్శనలకు బహుమతి అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల వారు 9866454799, 9030201666 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి

ఆత్రేయపురం: నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్టు ఎంపీడీవో జేఏ ఝాన్సీ పేర్కొన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, కాపు కార్పొరేషన్ల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు రుణాలు మంజూరు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 16న ఎస్‌బీఐ ఆత్రేయపురం, 17న పులిదిండి ఆంధ్రాబ్యాంకు, 18న రాజవరం సిండికేటు బ్యాంకు, 19న ర్యాలి ఆంధ్రాబ్యాంకు, 21న లొల్ల సిండికేటు బ్యాంకు, 22న పులిదిండి ఆంధ్రాబ్యాంకు, 23న ఆత్రేయపురం ఐడీబీఐ బ్యాంకుల వద్ద లబ్ధిదారులతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

● మినీ ఇంటర్వ్యూ



రూ.15లక్షలతో సీసీ రోడ్లు

ఎలుగుబంటి నాగమణిరామకృష్ణ
సంధిపూడి సర్పంచ్

●గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తున్నారా?
రూ.15లక్షల వ్యయంతో పనులు జరుగుతున్నాయి. దీనిలో పంచాయతీ, ఉపాధి హామీ పథకం నిధులతో సీసీరోడ్లు నిర్మాణాలు చేస్తున్నాం. పంచాయతీ నిధులతో కల్వర్టు నిర్మాణం చేయడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

●మినరల్ వాటర్ ప్లాంటు ద్వారా నీరు అందిస్తున్నారా?
మినరల్ వాటర్ ప్లాంటు ద్వారా మంచినీరు సరఫరా జరుగుతోంది.రూ.73వేల వ్యయంతో ప్లాంట్‌ను రిపేరు చేయించాం.

●గ్రామంలో పారిశుధ్యం ఎలా ఉంది?
ఇటీవల పారిశుధ్య వారోత్సవాలు నిర్వహించి డ్రైన్లు, రోడ్లపై చెత్తను తొలగించాము.

●అంగన్‌వాడీ భవనాలు నిర్మిస్తున్నారా?
అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు రెండు స్థలాలు కేటాయింపులు చేసి తీర్మానాలు చేశాము. అంగన్‌వాడీ సెంటర్లు అద్దె భవనాలు కొనసాగుతున్నాయి. నిధులు కేటాయింపు చేస్తే తక్షణం నిర్మాణాలు చేపడతాం.

● ఆలమూరు

నేటి నుంచి పవిత్రోత్సవాలు

ఆత్రేయపురం: ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయంలో స్వామివారి పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ఈవో వై.వెంకటేశ్వరరావు తెలిపారు. సకల దోష పరిహారార్థం మూడు రోజులు ఆలయంలో స్వామి వారి పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

14న హుండీ లెక్కింపు

ఆత్రేయపురం వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 14న హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నట్టు ఆలయ ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు తెలిపారు. దేవాదాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు స్వామి వారి హుండీ లెక్కింపు ఉదయం 9గంటల నుంచి నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వివిధ శాఖల అధికారులు గ్రామస్థులు, ధర్మకర్తల మండలి సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

● సినిమా గైడ్


రావులపాలెం:

అక్షర-1	లై
అక్షర-2	నక్షత్రం
పద్మశ్రీ	జయజానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

దాతల సహకారంతో పురాతన ఆలయం అభివృద్ధి

రూ.3.5లక్షలతో భక్తుల విశ్రాంతి భవనం

ఆలమూరు: పురాతన ఆలయాల ప్రాధాన్యతను గుర్తించి దాతల సహకారంతో అభివృద్ధి వైపు సాగుతున్న ఆలయం ఆలమూరులోని నవజనార్దన స్వామి ఆలయం. నవజనార్దనస్వామి ఆలయాలలో ఒకటిగా పేరుగాంచిన ఆలమూరు ఆలయాన్ని ఇటీవల దాతలు అభివృద్ధికి ముందుకొస్తున్నారు. ఆలయానికి వెనుకభాగంలో రూ.3.5లక్షల వ్యయంతో ఆలమూరుకు చెందిన వ్యాపారవేత్త వెత్సా జవహర్‌లాల్‌నెహ్రూ వీరవెంకట నాగలక్ష్మి దంపతులు అభివృద్ధి చేసి భక్తుల విశ్రాంతికి అలాగే ఆల యంలో జరిగే కార్యక్రమాలలో భోజనశాలగా ఉపకరించే విధంగా నిర్మించారు. ఈ ఆలయంలో శుభకార్యాలు జరుగుతుంటాయి. ఆలయ అభివృద్ధి దాతలు చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.


దాత వెత్సా జవహర్‌లాల్‌నెహ్రూ


ఆలమూరు జనార్దనస్వామి ఆల యంలో రూ.3.5లక్షలతో నిర్మించిన విశ్రాంతి కేంద్రం

రహదారులపై ప్రమాదాలను నివారించండి

రావులపాలెం రూరల్: రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను అరికట్టాలంటూ పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తహసీల్దార్ సీహెచ్ ఉదయభాస్కర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. రావులపాలెం కళావెంకట్రావు సెంటర్‌నుంచి ఊబలంక వెళ్లే రోడ్డు, పలు రహదారులపై ఇసుకమేటలు పేరుకుపోయి ఉండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై అధికారులు స్పందించి రహదారిపై ఇసుక మేటలను తొలగించి స్పీడ్‌బ్రేకర్లను ఏర్పాటుచేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో సుధాకరరెడ్డి, కంకటాల పవన్ మణికంఠ, అంగర కిషోర్, నందికోన సురేంద్ర, పవన్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

స్వామివారికి వెండి కవచం బహూకరణ

రావులపాలెం రూరల్: రావులపాలెం ముసలిరామాలయం ప్రాంగణంలో శ్రీసీతారామచంద్రస్వామివారికి ఒక భక్తుడు అరకిలో బరువు గల వెండి కవచాన్ని బహూకరించాడు. యలమర్తి సత్యశేఖర్, ధనలక్ష్మి దంపతులు బహూకరించిన ఈ వెండి కవచాన్ని ఆలయ అర్చకులు పాణింగపల్లి జనార్దన కేశవమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి అలంకరించారు.



కంచాలతో కాపుల నిరసన

కొత్తపేట: మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు ప్రభుత్వం అడ్డుపడుతుందని మండల కాపు జేఏసీ నాయకులు స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కంచాలను వాయిస్తూ కాపుల ఆకలికేకలకు ప్రభుత్వం స్పందించాలని, వెంటనే రిజర్వేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు చీకట్ల ప్రసాద్, పెదపూడి బాపిరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లి హరిశ్చంద్రప్రసాద్, సలాది వెంకటేశ్వరరావు, సలాది బ్రహ్మాజీరావు, పాయసం సతీష్, మట్టా భాస్కరరావు, పేపకాయల చిన్నా తదితరులున్నారు.


కొత్తపేట లో కంచాలతో నిరసన వ్యక్తం చేస్తున్న కాపునాయకులు

చెముడులంకలో సామూహిక సీమంతాలు

ఆలమూరు: ఆలమూరు మండలం చెముడులంకలో శుక్రవారం సామూహిక సీమాంతాలు నిర్వహించారు. సర్పంచ్ బుడిగ వీరవెంకట్రావు ఆధ్వర్యంలో పండ్లు, స్వీట్లను పంపిణీ చేశారు. గర్భిణులు తీసుకోవలసిన పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తమ్మన శ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎన్.వెర్నెమ్మ, అంగన్‌వాడీ సంఘం అధ్యక్షురాలు సుశీల తదితరులు పాల్గొన్నారు


చెముడులంకలో సీమంతాలు నిర్వహిస్తున్న సర్పంచ్ తదితరులు

తాళ్లమ్మను గాజులతో అలంకరణ

కొత్తపేట: కొత్తపేట కమ్మిరెడ్డిపాలెం గ్రామదేవతను శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం గాజులతో అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు విశేషసంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేకపూజలు చేశారు.



చెట్టుపడడంతో ఇల్లు ధ్వంసం

రావులపాలెం రూరల్: ఇటీవల కురిసిన వర్షాలకు, ఈదురుగాలులకు వృక్షం శుక్రవారం ఒక ఇంటిపై పడి ధ్వంసమైంది. రావులపాలెం నుంచి కొమరాడ వెళ్లే దారిలో కాల్వగట్టు చెంతనే నివాసం ఉంటున్న కొత్తా వీరభద్రరావు ఇంటిపై చెట్టుపడింది. దీంతో ఆ ఇల్లు దెబ్బతింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు విజ్ఞప్తి చేశాడు.



అర్హుల గుర్తింపునకు సమావేశం


మండల స్క్రీనింగ్ కమిటీ సమావేశ దృశ్యం

కొత్తపేట: ప్రభుత్వం ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ల దరఖాస్తుదారుల్లో అర్హులను గుర్తించేందుకే సమావేశం ఏర్పాటు చేసినట్టు ఎంపీపీ రెడ్డి అనంతకుమారి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ ప్రాంగణంలో ఎంపీపీ రెడ్డి అనంతకుమారి అధ్యక్షతన లబ్ధిదారుల ఎంపికపై మండల స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈనెల 16వ తేదీనుంచి 19వ తేదీవరకు మండల పరిషత్ కార్యాలయంలో కార్పొరేషన్ల దరఖాస్తుదారులందరికీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ముందుగా మండల స్క్రీనింగ్‌కమిటీ సమావేశం జరిపి అర్హులను గుర్తిస్తామన్నారు. అర్హులను గుర్తించేందుకే సమావేశం ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు దర్నాల రామకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి మోహన్, బూశి వెంకటరమణ, స్క్రీనింగ్ కమిటీ సభ్యులు కోరం జయకుమార్, అజ్జరపు అర్జున్, ఎంపీడీవో పి.వీణాదేవి పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఆత్రేయపురం: ప్రసిద్ధిగాంచిన అమ్మవారి ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్రేయపురంలోని మల్లమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల ఆల యాలు భక్తులతో కిటకిటలాడాయి. ర్యాలి గాయత్రీదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం, ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి ఆలయాల్లో భక్తజనం కిటకిటలాడారు.


లొల్లలాకుల వద్ద వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు

హెల్మెట్ విధిగా ధరించాలి

ఆత్రేయపురం: మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్ఐ జేమ్స్ రత్నప్రసాద్ శుక్రవారం లొల్ల లాకులవద్ద ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తీసుకుంటామన్నారు. హెల్మెట్ విధిగా ధరించాలని కోరారు. ప్రతి వాహనాన్ని ఆపి పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆత్రేయపురం పోలీస్‌స్టేషన్‌ను సీఐ పెద్దిరాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలందించారు.

ఎంఆర్ టీకాలు

ఆత్రేయపురం: ర్యాలి, ఆత్రేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మిజిల్స్‌రూబెల్లా టీకాలు వేశారు. వైద్యాధికారులు దుర్గాప్రసాద్, శ్రీనివాసవర్మ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ టీకాలు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి తొమ్మిది నెలలనుంచి 15ఏళ్లలోపు చిన్నారులకు టీకాలు నిర్వహించే కార్యక్రమం చేపట్టారు.

కృష్ణాష్టమి వేడుకలు

రావులపాలెం రూరల్: రావులపాలెం రవీంద్రభారతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ప్రిన్సిపాల్ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలలో అలరించారు. విద్యార్థులు సంప్రదాయ నృత్యాలు, గీతాలతో అలరించారు. కార్యక్రమంలో కిరణ్మయి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


రావులపాలెం రవీంద్రభారతి పాఠశాలలో సాంస్కృతిక దుస్తుల్లో చిన్నారులు

మద్యం దుకాణం తొలగించాలంటూ ఆందోళన

మారేడుబాక(మండపేట): మండలంలోని మారేడుబాక రోడ్డులో ఉన్న మహిళానగర్ సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ కాలనీవాసులు విద్యార్థులు చేస్తున్న ఆందోళన 8వరోజుకు చేరింది. శుక్రవారం మద్యం దుకాణంను తొలగించాలని స్థానికులు నిరసన తెలిపారు. సీఐటీయు జిల్లాకార్యదర్శి కె.కృష్ణవేణి సంఘీభావం తెలిపారు. దుకాణం కారణంగా విద్యార్థులు కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. షాపు తొలగించకుంటే తమ ఆందోళన ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



మండపేటలో వ్రతమాచరిస్తున్న మహిళలు

మండపేటలో శ్రావణ శుక్రవారం వ్రతాలు

మండపేట/కపిలేశ్వరపురం: పట్టణంలో శ్రావణ శుక్రవారం వ్రతాలను నిర్వహించారు. దేవదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో వరలక్ష్మీవ్రతాలను జనార్దనస్వామి ఆలయంలో సామూహిక వరలక్ష్మీవ్రతాలను నిర్వహించారు. బ్రహ్మశ్రీ ఖండవిల్లి పవన్‌కుమార్, హనుమాన్‌చార్యుల నేతృత్వంలో వ్రతాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో నిర్వహించిన వ్రతాలకు మంచి స్పందన చేకూరింది. పట్టణంలో మహిళలు భారీగా తరలివచ్చారు. ఆలయమంతా శ్రావణ శోభ కొట్టొంచినట్టు కనిపించింది. మండపేటలోని బూరుగుంట చెరువు వద్ద నిర్మించిన మహాలక్ష్మి ఆలయం వద్ద కూడా వ్రతాలు ఆచరించారు. కలవపువ్వు సెంటరు, సత్య శ్రీ రోడ్డు, పాటిమీద, గాంధీనగర్, వేగుళ్లవీర్రాజు నగర్‌లో ఉన్న అమ్మవారి ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని వాసవీమాత ఆలయం, ఆలమూరు మాజీ ఎమ్మెల్యే వీ.వీ.ఎస్.ఎస్.చౌదరి నిర్మించిన అష్టలక్ష్మి ఆలయంలో కూడా వ్రతాలు జరిగాయి. అధికసంఖ్యలో మహిళలు పాల్గొని సామూహిక వ్రతాలు ఆచరించారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కపిలేశ్వరపురం మండలంలోని అంగర శ్రీవైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు కె. బాలబాలాజీ ఆచార్యులు మహిళలతో వరలక్ష్మి వ్రతాన్ని జరిపారు. పూజలో పాల్గొన్న మహిళలకు అమ్మవారి రూపు, రవిక, వస్త్రం, రక్షాబంధన్, ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో అంగర, పడమరఖండ్రిక, పరిసర గ్రామాల మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలతో ఆరోగ్యం పదిలం

రాయవరం: ఎంఆర్ టీకాలతో చిన్నారుల ఆరోగ్యరక్షణ సాధ్యపడుతుందని 9నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికి తప్పనిసరిగా మీజిల్స్ రూబెల్లా టీకాలు వేయించాలని వి.సావరం సర్పంచ్ కేతానాగేశ్వరరావు, చెల్లూరు ఎంపీటీసీ దేవ వెంకట్రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని వి.సావరం, చెల్లూరు గ్రామాల్లో ఎంఆర్ టీకాల ను చిన్నారులకు అందజేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వరరావు, ఎంపీటీసీ దేవ వెంకట్రాజు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నుంచి చిన్నారులను రక్షించేందుకు ప్రతిఒక్కరు తమపిల్లలకు టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు. టీకాలపై వైద్యఆరోగ్యసిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యఆరోగ్య సిబ్బంది చిన్నారులకు ఎంఆర్ టీకాలు అందజేశారు.





మండపేటలో భారీ వాన

మండపేట: పట్టణం, మండలంలో శుక్రవారం భారీవర్షం కురిసింది. మండే ఎండతో ఉక్కిరిబిక్కిరైన ప్రజలు ఉదయం 10 గంటలకు వాతావరణం ఒక్కసారిగా చల్లబడి ఆకాశం మేఘావృతమై భారీవాన కురిసింది. శుక్రవారం మండపేట పరిసరాల్లో పిడుగుపడే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేయడంతో రెవెన్యూశాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. తహసీల్దార్ మేకావేంకటేశ్వర్లు పట్టణం, మండల గ్రామాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. మండపేట పట్టణం, మండలంలో కురిసిన వానతో వాతవరణం చల్లబడింది. ఈ వానకు ప్రజలు ఊరట చెందారు. మండపేట లో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ద్వారపూడి, జెడ్.మేడపాడు, కేశవరం, పాలతోడు, వెలగతోడు, ఏడిద తదితర గ్రామాల్లో కూడా వర్షం కురిసింది. పల్లపు ప్రాంతాలు జలమయమై మురుగు డ్రైన్లు పొంగి ప్రవహించాయి.





మొక్కలు నాటుతున్న సర్పంచ్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కపిలేశ్వరపురం: పర్యావరణ పరిరక్షణ అందరిబాధ్యతని, మొక్క నాటి పెంచాల్సిన అవసరం ఉందని సర్పంచ్ వెన్నేటి సత్యనారాయణ మూర్తి అన్నారు. శుక్రవారం మండలంలోని తాతపూడిలో ఎవెన్యూ ప్లానిటేషన్‌లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడకు విరివిగా చెట్లు నాటాలని కోరారు. గ్రామానికి చెందిన మేకా వీరవెంకట సత్యనారాయణ చౌదరి మాట్లాడుతూ మొక్కలు పెంచే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, ఇందుకు గ్రామానికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. సర్పంచ్ వెన్నేటి మాట్లాడుతూ చౌదరిని ఆదర్శంగా తీసుకుని గ్రామాభివృద్ధికి అందరూ తోడ్పాటునందించాలని కోరారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీ సభ్యులు, వెలుగు సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

ముద్రగడకు మద్దతుగా కాగడాల ప్రదర్శన

కపిలేశ్వరపురం: ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా మండలంలోని అంగర, పడమరఖండ్రిక గ్రామాల్లో కాపు సంఘం నాయకులు గురువారం రాత్రి కాగడాల ప్రదర్శన చేశారు. కాపు నాయకులు పి. అర్జునరావు, ఎస్, అచ్చన్న, జి. రాంబాబు, కె. కండేశ్వరరావు, టి. నాగబాబు, తదితరులు ఆధ్వర్యంలో కాగడాలతో ర్యాలీ జరిపారు. కాపులను బీసీల్లో చేర్చాలంటూ డిమాండ్ చేశారు.



రుణాలను అందిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

కాపుల సంక్షేమానికి టీడీపీ కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు

మండపేట: కాపుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేట, రాయవరం మండలం చెల్లూరుకు చెందిన 12 మందికి మంజూరైన కాపు కార్పొరేషన్ రుణాలను శుక్రవారం ఎమ్మెల్యే పంపిణీ చేశారు. టీడీపీ పట్టణ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ రుణాలు తీసుకున్న లబ్ధిదారులు జీవన స్థితిగతులను మెరుగుపరుచుకోవాలని ఆయన కోరారు. కాపులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వి.సాయికుమార్‌బాబు, రాయవరం మాజీ వైఎస్ ఎంపీపీ దేవువెంకట్రాజు, నీటి సంఘ సభ్యుడు చంద్ర రాజు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రి పంపిణీ

రాయవరం: మండలంలోని వి.సావరంలో అంగన్‌వాడీ కేంద్రాలకు శుక్రవారం వంట సామగ్రి పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి ఎ.గోవిందరాజులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మీనాక్షి, సర్పంచ్ కేతానాగేశ్వరరావు మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేసేందుకు ప్రభుత్వం అన్నఅమృత హస్తం పథకాన్ని ప్రారంభించిందన్నారు. పౌష్టికాహారం తయారు చేసేందుకు అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రిని అందజేస్తున్నట్టు సర్పంచ్ తెలిపారు. అనంతరం మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు వంట సామగ్రిని ఎంపీపీ, సర్పంచ్ అందజేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



వంట సామగ్రి అందజేస్తున్న సర్పంచ్, ఎంపీపీ →

కాలేజీలో ఆటల పోటీలు

కపిలేశ్వరపురం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని అంగర సిద్ధార్థ కళాశాలలో శుక్రవారం ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ, జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రికెట్, కబడ్డీ, మ్యూజికల్ చైర్, పాటలు, ఉపన్యాసం, తదితర పోటీలు జరిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి మంగళవారం కళాశాలలో నిర్వహించే స్వాతంత్ర వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్టు ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

● సినిమా గైడ్

మండపేట

సత్యశ్రీ	లై
రాజారత్న	జయ జానకి నాయక
రాజారత్న మినీ	లై
అంబికా	జయ జానకి నాయక
సప్తగిరి	నేనే రాజు నేనే మంత్రి
సప్తగిరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
కృష్ణ	...
విజయమహల్	ఫిదా

కపిలేశ్వరపురం

అంగర:శ్రీభీమేశ్వర	నేనే రాజు నేనే మంత్రి
శ్రీవెంకట మాణిక్యాంబ	లై

ప్రతీ చిన్నారికి ఎంఆర్ వ్యాక్సిన్ ఇవ్వాలి

కపిలేశ్వరపురం: ప్రతీచిన్నారికి ఎంఆర్ వ్యాక్సిన్ అందేలా వైద్యాధికారులు చర్యలు చేపట్టాలని సర్పంచ్ సలాది వీరబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని కోరుమిల్లి పంచాయతీ కార్యాలయం వద్ద వాకతిప్ప పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రెండు రకాల వ్యాధుల నివారణకు ప్రభుత్వం ఈ వ్యాక్సిన్ అందజేస్తోందన్నారు. పాఠశాల విద్యార్థులకు మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌ను అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఎస్. పరదేశి, ఎంపీహెచ్‌ఎస్ జె.మల్లికార్జునుడు, హెచ్‌వీ రాణి, ఏఎన్‌ఎం సత్యవతి, అంగన్‌వాడీ టీచర్లు మాచరమ్మ, తులసి, ఆశా వర్కర్లు పద్మావతి, బేబి, తదితరులు పాల్గొన్నారు.



ఎంఆర్ వ్యాక్సిన్లు అందజేస్తున్న వైద్య ఆరోగ్య సిబ్బంది

వర్గీకరణ జరిగితే సహించం

ఐ.పోలవరం: ఎస్సీ వర్గీకరణ జరిగితే సహించమని మాలమహానాడు సమావేశం హెచ్చరించింది. టి.కొత్తపల్లి అంబేద్కర్ విగ్రహం ఆవరణలో పచ్చిమాల విజయకుమార్ అధ్యక్షతన శుక్రవారం మాలమృతవీరుల సంస్మరణసభ జరిగింది. మాలమహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పీవీరావు చేపట్టిన ఉద్యమంలో భాగంగా అశువులు బాసిన మాలమృతవీరుల త్యాగాలను మరువలేమన్నారు. చంద్రబాబు రాజకీయ స్వార్థంకోసం మాల మాదిగల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటున్నారని నాయకులు ఆరోపించారు. సమావేశంలో మాలమహానాడు జిల్లా కార్యదర్శి రేవు శ్రీనివాస్, వడ్డి గౌతమ్, పందు విజయకుమార్, సాధనాల విజయకుమార్ పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నాయకుల ఖండన

ముమ్మిడివరం: ప్రతిపక్షనేత, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై చేసిన వ్యాఖ్యలను ముమ్మిడివరం మండల టీడీపీ ఎస్సీ సెల్ సమావేశం తీవ్రంగా ఖండించింది. స్థానిక టీడీపీ కార్యాలయంలో నిమ్మితి చిరంజీవి అధ్యక్షతన శుక్రవారం టీడీపీ ఎస్సీ సెల్ సమావేశం జరిగింది. ప్రతిపక్షనేత హోదాలో ఉన్న జగన్ ముఖ్యమంత్రిపై ఫ్యాక్షనిస్టు భావజాలాలతో కూడిన వ్యాఖ్యలు చేయడంపై సమావేశంలో పాల్గొన్న వక్తలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత హుందాగా వ్యవహరించి ప్రజాస్వామ్య విలువలు కాపాడే విధంగా వ్యవహరించాలని వారు హితవుపలికారు. ప్రతిపక్ష నేత జగన్ రాజకీయ పరిణితి చెందకపోవడం వల్లే ఇటువంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ గొలకోటి దొరబాబు, చెల్లి అశోక్, అర్థాని శ్రీనివాసరావు, చిక్కాల అంజిబాబు, దొమ్మేటి రమణకుమార్, పొద్దోకు బాలు, బొంతు నాగరాజు, దాసరి నాగేశ్వరరావు, ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, కేవీఎస్ఎన్ మూర్తి, కోరుకొండ శివ, కురసాల శివబాబు, అయినవిల్లి వల్లీబాబా, సకిలే రాధాకృష్ణ, జి.గోపి, బి.సూరిబాబు, పినిపే శ్రీను, పి.రాధాకృష్ణ పాల్గొన్నారు.



ఎర్రగరువులో బీజేపీ పథకాలపై అవగాహన కల్పిస్తున్న నాయకులు

బీజేపీని బలోపేతం చేయండి

ఐ.పోలవరం: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని ఆ నాయకులు సూచించారు. బీజేపీ బూత్‌కమిటీ వెరిఫికేషన్‌లో భాగంగా ఎర్రగరువులో పర్యటించారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నీలపల్లి నాగవేణి, సుంకర నాగేశ్వరరావు, దంతులూరి సాయిరాజ్, మల్లాడి రాంబాబు, గాలి కృష్ణమూర్తి, మలసాని కృష్ణమహేష్, కాలాడి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేటలో కంచాలతో నిరసన వ్యక్తం చేస్తున్న కాపునాయకులు

కంచాలతో కాపుల నిరసన

కొత్తపేట: మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు ప్రభుత్వం అడ్డంపడుతుందని మండల కాపు జేఏసీ నాయకులు స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. కంచాలను వాయిస్తూ కాపుల ఆకలికేకలకు ప్రభుత్వం స్పందించాలని, వెంటనే రిజర్వేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో కాపు జేఏసీ నాయకులు చీకట్ల ప్రసాద్, పెదపూడి బాపిరాజు, కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పల్లి హరిశ్చంద్రప్రసాద్, సలాది వెంకటేశ్వరరావు, సలాది బ్రహ్మాజీరావు, పాయసం సతీష్, మట్టా భాస్కరరావు, పేపకాయల చిన్నా తదితరులున్నారు.

నిరుద్యోగుల రుణాలపై స్టీరింగ్ కమిటీ చర్యలు



కార్పొరేషన్ రుణాలపై చర్చిస్తున్న తాళ్లరేవు స్టీరింగ్ కమిటీ

తాళ్లరేవు: మండలంలో 17గ్రామాలకు సంబంధించిన నిరుద్యోగులు చేసుకున్న కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులపై మండల స్టీరింగ్ కమిటీ ఎంపీడీవో సీహెచ్. చినబాబు అధ్యక్షతన శుక్రవారం సమావేశమైంది. ఇంజరం, తాళ్లరేవు, చొల్లంగిపేట ఆంధ్రాబ్యాంకు, స్టేట్‌బ్యాంకు, డీసీసీ బ్యాంకుల పరిధిలో దత్తత గ్రామాల ప్రకారం బ్యాంకులు రుణాలివ్వాలని చర్చించారు. ఈ నెల 16నుంచి రుణాల కోసం ఆయా బ్యాంకులోనే నిర్ణయించిన తేదీల ప్రకారం జరుగుతాయన్నారు. సమావేశంలో జడ్పీటీసీ పొన్నమండ రామలక్ష్మి, స్టీరింగ్ కమిటీ సభ్యులు టేకుమూడి లక్ష్మణరావు, దున్నా సత్యనారాయణ, పెన్మెత్స లక్ష్మీనారాయణ రాజు, ధూళిపూడి వెంకటరమణ, వాడ్రేవు వీరబాబు, కడలి సరస్వతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హైవే విస్తరణ పనులు పరిశీలించిన జేసీ-2

ఐ.పోలవరం: 216 జాతీయ రహదారి విస్తరణ పనులను జేసీ-2 రాధాకృష్ణమూర్తి శుక్రవారం పరిశీలించారు. కొమరగిరిలో పర్యటించిన ఆయన రోడ్డు విస్తరణకు సంబంధించి సేకరించిన భూములను పరిశీలించారు. ఇందుకు సంబంధించి భూమి, కొబ్బరిచెట్లు, ఇతర ఫలసాయాలకు సంబంధించి ఎస్టిమేట్లు తయారుచేయాలని రెవెన్యూ, హార్టికల్చర్ అధికారులను ఆదేశించారు. కొమరగిరిలో కొన్నిచోట్ల ఇబ్బందులు తలెత్తడంతో వాటి పరిష్కారానికి జేసీ-2 రాధాకృష్ణమూర్తి సంబంధిత భూయజమానులతో చర్చలు జరిపారు. ఈసందర్భంగా హైవే జేఈ ఎన్.వెంకటరమణ మాట్లాడుతూ రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ముమ్మిడివరం, ఐ.పోలవరం మండలాల్లో 14 ఆలయాలను తొలగిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు సంబంధించి సుమారు రూ.30లక్షల పరిహారం ఆయా ఆలయకమిటీల బ్యాంకుఖాతాలో జమచేశామన్నారు. వీరివెంట తహసీల్దార్ సీహెచ్ శివరామకృష్ణ, మాజీసర్పంచ్ గాదిరాజు బుచ్చికృష్ణంరాజు, కలిదిండి సూరపరాజు, పెన్మెత్స శరత్ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లమ్మకు గాజుల అలంకరణ



కొత్తపేట: కొత్తపేట కమ్మిరెడ్డిపాలెం గ్రామదేవత శ్రావణమాసాన్ని పురస్కరించుకుని శుక్రవారం గాజులతో అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు విశేష సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేకపూజలు చేశారు.

స్వామివారికి వెండి కవచం బహూకరణ



రావులపాలెం రూరల్: రావులపాలెం మునలిరామాలయం ప్రాంగణంలో సీతారామచంద్ర స్వామివారికి ఓ భక్తుడు అరకిలో బరువు గల వెండి కవచాన్ని బహూకరించాడు. యలమర్తి సత్యశేఖర్, ధనలక్ష్మి దంపతులు బహూకరించిన ఈ వెండి కవచాన్ని ఆలయ అర్చకులు పొడింగపల్లి జనార్దన కేశవమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామికి అలంకరించారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మహిళ మృతి

ముమ్మిడివరం: తాపీపనికి వెళ్లిన ఓ మహిళ ప్రమాదవశాత్తు డాబా పై నుంచి పడి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది. అయినాపురం బొర్రాగెట్టుకు చెందిన గెడ్డం పల్లాలమ్మ(48) గురువారం ముమ్మిడివరంలో తాపీపనికి వెళ్లింది. ప్రమాదవశాత్తు డాబా పై నుంచి పడి తీవ్రంగా గాయపడడంతో కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం రాత్రి ఆమె మృతిచెందింది. పల్లాలమ్మకు భర్త సత్యనారాయణ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈమేరకు ఎస్ఐ డి.ప్రభాకరరావు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాల మృతవీరులకు నివాళులు

ముమ్మిడివరం: ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయరాదంటూ మాలలంతా కలిసి ఉండాలని సాగించిన పోరాటంలో అశువులు బాసిన మాల మృతవీరులకు సంస్మరణ దినోత్సవ సభను ముమ్మిడివరంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాలమహానాడు ఆధ్వర్యంలో స్వర్గీయ పీవీ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాల మృతవీరులు జాతికి అందించిన సేవలను వక్తలు కొనియాడారు. ఎస్సీవర్గీకరణ చేపడితే తాము ఎంతటి ప్రాణత్యాగానికైనా సిద్ధమని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో దేవరపల్లి ఏడుకొండలు, దోనిపాటి ఆంజనేయులు, పాము రాజేంద్రప్రసాద్, పెయ్యల చిట్టిబాబు, చీకురుమిల్లి శ్రీనివాస్, జనిపల్లి బాలశ్రీనివాస్, కమిడి ప్రవీణ్, కాశి రామకృష్ణ, కాట్రు అప్పారావు, సబ్బితి శేఖర్, బళ్ల వెర్రబ్బాయి, కొండేపూడి లక్ష్మణరావు పాల్గొన్నారు.

నేడు ముమ్మిడివరంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

ముమ్మిడివరం: ముమ్మిడివరం విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం శనివారం సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ ఒ.చినమాల్యాద్రి తెలిపారు. 33కేవీ, 11కేవీ విద్యుత్‌లైన్ల మరమ్మతుల నిమిత్తం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

తాళ్లరేవు మండలంలో..

తాళ్లరేవు: మండలంలోని 11కెవి పల్లిపాలెం, 11కెవి గాడిమొగ ఫీడర్లపై ట్రీ కటింగ్, వార్షిక మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్టు ఎలక్ట్రికల్ ఏఈ కె. మురళీమోహన్ శుక్రవారం తెలిపారు. జార్జీపేట, సుంకటరేవు, పత్తిగొంది, పి.మల్లవరం, గ్రాంటు, నీలపల్లి, పోలేకుర్రు, కోరింగి, పటవల, శాంతమూల, చిన,పెదబొడ్డు వెంకటాయపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలుపుతున్నట్టు తెలిపారు. ఇందుమూలంగా వినియోగదార్లు సహకరించాలని కోరారు.

పోలేకుర్రులో 'గడపగడకు వైసీపీ'

తాళ్లరేవు: పోలేకుర్రు గ్రామంలో మండల వైసీపీ కన్వీనర్ మల్లాడి భైరవమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం గడపగడపకు వైసీపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముమ్మిడివరం నియోజకవర్గం కో ఆర్డినేటర్ పితాని బాలకృష్ణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాశి బాలమునికుమారి ఇంటింటా ప్రచారం చేసి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. సుంకటరేవు, జై భీమ్‌పేట, పోలేకుర్రు, తోటపేట, చినబాపనపల్లి, తూర్పుపేట గ్రామాల్లో పర్యటించి వైసీపీ భవిష్యత్ కార్యక్రమాలను ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు చిట్టూరి వెంకటేశ్వరరావు, కమిడి రత్నకుమారి, దున్నా కొండ, గుత్తుల సత్యనారాయణ, వెంటపల్లి నూకరాజు, పెయ్యల రాంజీ తదితరులు పాల్గొన్నారు.

'ఆక్వా చెరువులను ఆన్‌లైన్ చేయించుకోవాలి'

కాట్రేనికోన: మండలంలో ఆక్వా చెరువులను ఆన్‌లైన్ చేయించుకోవాలని మత్స్యశాఖ అధికారులు ఓ ప్రకటనలో రైతులకు విజ్ఞప్తి చేశారు. ఆక్వా చెరువులను ఆన్‌లైన్ చేసేందుకు సిబ్బంది నేరుగా చెరువుల వద్దకు వస్తారన్నారు. వారికి చెరువుల యజమానులు సహకరించాలని కోరారు. ఆధార్‌కార్డు, రేషన్, పాన్‌కార్డులు, పట్టాదారు పాస్‌పుస్తకాలు, లీజు డాక్యుమెంట్లు, కరెంటుబిల్లుల రసీదులు, చెరువు రిజిస్ట్రేషన్ పత్రాలతోపాటు పాస్‌పోర్టుసైజ్ ఫొటో అందుబాటులో ఉంచాలన్నారు.

విద్యార్థుల దాహం కేకలు

ఐ.పోలవరం: ఐ.పోలవరం జడ్పీ పాఠశాల వద్ద శుక్రవారం తాగునీరు అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు ఇక్కట్లకు గురయ్యారు. గ్రామపంచాయతీ సరఫరా చేసే తాగునీరు సక్రమంగా లేకపోవడంతో తరచూ ఇటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు విద్యార్థులు తెలిపారు. శుక్రవారం పంచాయతీ వారు నీరు సరఫరా చేయకపోవడం పట్ల విద్యార్థులు భోజన సమయంలో ఇబ్బందులకు గురయ్యారు. ఖాళీ సీసాలు వెంటపెట్టుకుని సమీపంలో ఉన్న చేతిపంపుల వైపు పరుగులు తీశారు. అంతేకాకుండా ఐ.పోలవరం గ్రామపంచాయతీ పరిధిలో తాగునీటి సమస్య తరచూ ఉత్పన్నమవుతోందని కొంతమంది గ్రామస్థులు ఆరోపించారు. ఇప్పటికైనా పాఠశాలల్లో ప్రతిరోజూ తాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండే విధంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఖాళీ సీసాలతో ఉన్న విద్యార్థులు →



● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	ఫిదా
శ్రీకృష్ణ	దండుపాళ్యం-2

అమ్మవారికి కిరీటం బహూకరణ

సామర్లకోట:సామర్లకోట కుమారారామ భీమేశ్వరాలయంలో బాలాత్రిపుర సుందరీ అమ్మ వారికి కాకినాడకు చెందిన అడుసుమిల్లి అశ్వనీకుమార్ దంపతుల సౌజన్యంతో రూ.10వేల వ్యయంతో ఏర్పాటు చేసిన స్వర్ణ కిరీటాన్ని శుక్రవారం అలంకారం నిమిత్తం వేదపండితులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన పూజలలో బిక్కిన కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దాపురం రూరల్ : మండలంలోని ఆర్‌బీ కొత్తూరు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు వార్షిక మరమ్మతుల చేయనున్న కారణంగా ఈ నెల 12న ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎలక్ట్రికల్ డీఈ డి.ప్రసాద్ తెలిపారు. మరమ్మతుల కారణంగా ఆర్‌బీ కొత్తూరు, ఆర్‌బీ పట్నం, సీబీ దేవం, పీబీ దేవం, మేడపాడు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్టు తెలిపారు.

ప్రాణాంతక వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

పెద్దాపురం రూరల్ : చిన్నారులకు వచ్చే ప్రాణాంతక వ్యాధుల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని శిరివాడ గ్రామ సర్పంచ్ బూరాడ రాఘవమ్మ పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మీజిల్స్, రూబెల్లా వాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె శుక్రవారం ప్రారంభించారు. చిన్నారులకు వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా ఎంఆర్ టీకాలను వేయించాలని సూచించారు. కాండ్రకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సీహెచ్ ధనలక్ష్మీ మాట్లాడుతూ తొమ్మిది నుంచి పదిహేను ఏళ్ల లోపు చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీహెచ్ఈవోలు ఎం.ఏలియా, శ్రీనివాస్, బూరాడ అప్పలరాజు, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. ఆర్‌బీ పట్నం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎమ్మార్ వ్యాక్సినేషన్ శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివరత్నం, అనూష, సత్యవతి, సాయిబాబు, గంగాభవాని, కరుణకుమార్, సీతామహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



శిరివాడలో ఎమ్ఆర్ వాక్సినేషన్ ప్రారంభిస్తున్న దృశ్యం

ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు



కట్టమూరులో వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

సామర్లకోట: కుమారారామ భీమేశ్వరస్వామి ఆలయంలో శనివారం బాలాత్రిపురసుందరి అమ్మవారికి సామూహిక వరలక్ష్మీ వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. సుమారు 600మంది మహిళలు పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్, సభ్యులు గొల్లపల్లి కామరాజు, ఇమ్మంది వెంకటేశ్వరరావు, పడాల వీరబాబు, వేదపండితులు వేమూరి సోమేశ్వరశర్మ, కొంతేటి జోగారావు జ్యోతి ప్రజ్వలన చేసి వరలక్ష్మి వ్రత పూజలు ప్రారంభించారు. అన్నదాన ట్రస్టు ప్రతినిధి బిక్కిన పరమేశ్వరసాయి సత్యనారాయణ సౌజన్యంతో వ్రత పూజలలో పాల్గొన్న మహిళలకు వరలక్ష్మి రూపులను అందజేశారు. ఫోటోగ్రాఫర్ తామరపల్లి దివాకర్ 600 లక్ష్మీదేవి చిత్రపటాలను అందజేశారు. దేవాదాయశాఖ సౌజన్యంతో గాజులు, పసుపు, కుంకుమ, తోరములు పంపిణీ చేశారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ కంటే జగదీష్ మోహన్, అరుణ దంపతులు ప్రసాద వితరణ చేశారు. అన్నదానట్రస్టు ఆధ ్వర్యంలో వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేశారు. పట్టణంలోని బడేలమ్మ చెరువు వద్ద నవదుర్గ ఆలయంలో ఆలయ వ్యవస్థాపకురాలు కనక విజయలక్ష్మి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అయోధ్య రామపురం కనకదుర్గమ్మ ఆలయం, నీలమ్మ చెరువు సత్తెమ్మ ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు



వ్రత పూజలను ప్రారంభిస్తున్న ధర్మకర్తల మండలి ఛైర్మన్

పెద్దాపురం రూరల్: మండల పరిధిలోని గ్రామాల్లో మూడవ శ్రావణ శుక్రవారాన్ని భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. కట్టమూరు కేశవ, పట్టాభిరామ స్వామి దేవస్థానం, తిరుపతి శృంగారవల్లభస్వామి దేవస్థానంలో సామూహిక కుంకుమ పూజలు, వరలక్ష్మీ వ్రతాలను మహిళలు ఆచరించారు. కాండ్రకోట, దివిలి, జి.రాగంపేట తదితర గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. ఎటువంటి అసౌ కర్యం లేకుండా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

సామర్లకోట: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సామర్లకోట అయోధ్య రామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు క్రీడా పోటీలు శుక్రవారం నిర్వ హించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోటకూర సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.వెంకటేశ్వర్లు నేతృత్వంలో పరుగుపందెం, కబడ్డీ, మ్యూజికల్ ఛైర్స్ పోటీలను నిర్వహించారు. దేశ భక్తి గేయాలను విద్యార్థులకు నేర్పించారు. ఈ పోటీలలో సర్దార్ వల్లీభాయ్ పటేల్ జట్టు ప్రథమ స్థానం సాధించగా, నేతాజీ టీమ్ ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. విజేతలకు మంగళవారం జరిగే స్వాతంత్ర్య దినోత్సవంలో బహుమతులు అందజేయనున్నట్టు హెచ్ఎం తెలిపారు. ఈ కార్యక్రమంలో సఫీయుల్లా, ఎవెల్‌వి.కుమారి, కె.అరుణ, సత్యనారాయణ, కేవీవీ.సత్యనారాయణ, ఎ.పి. రాజేంద్రకుమార్, శివ మాష్టారు, కె.శ్రీనివాస్, శ్రీవల్లీ, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులు

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

సామర్లకోట: సామర్లకోట మండలంలో గృహ నిర్మాణ పథకంలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు పూర్తి చేయాలని తహసీల్దార్ ఎల్.శివకుమార్ పేర్కొన్నారు. సామర్లకోట మండలంలో రూరల్ ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో 2016-17 సంవత్సరానికి 621 ఇళ్లు మంజూరు కాగా, ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకంలో 29 ఇళ్లు మంజూరయ్యాయి. గృహాల నిర్మాణ ప్రగతిపై శుక్రవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సమీక్షించారు. హౌసింగ్ ఏఈ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం సామర్లకోట మండలంలో నిర్మాణంలో ఉన్న 650 గృహాలు కాకుండా 2017-18 సంవత్సరానికి 480 ఇళ్లు, 2018-19 సంవత్సరానికి 214 ఇళ్లు మంజూరైనట్టు తెలిపారు. పట్టణ పరిధిలో 192 గృహాలకు పరిపాలనాపరమైన అనుమతులు లభించినట్టు తెలిపారు. వీటికి కేంద్ర ప్రభుత్వం రూ.లక్షా 50వేలు సబ్సిడీ కాగా, రూ.95వేలు గృహనిర్మాణశాఖ భరిస్తుందన్నారు. మిగిలిన 55 వేలు బ్యాంకు రుణాలుగా చేకూర్చనున్నట్టు చెప్పారు. దీనికి విధి విధానాలు త్వరలోనే మంజూరవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, ఆర్.ఐ.విశ్వనాధన్, వీఆర్వోలు, పాల్గొన్నారు.

పాండు రంగస్వామి ఆలయంలో ఏకాహం

సామర్లకోట సామర్లకోట పాండురంగ స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని ఆలయ వ్యవస్థాపకులు అయోధ్యల కుటుంబ సభ్యులు ఏకాహం పూజలు నిర్వహించారు. స్వామి వారికి, అమ్మవారికి అభిషేక పూజలు పుష్పార్చన నిర్వహించారు. ఏకాహంలో భాగంగా 24 గంటలు భజనలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.



ఏకాహ భజనలు

అవయవ దానంపై అవగాహన పెంచాలి

పెద్దాపురం: అవయవ దానంపై ప్రతి ఒక్కరికీ అవగాహన పెంచాలని మున్సిపల్ ఛైర్మన్ సూరిబాబురాజు అన్నారు. మన పెద్దాపురం ఫేస్‌బుక్ ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ సెంటర్‌లోని గాంధీపార్కులో పెదిరెడ్డి నరేష్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. నేడు అవయవదానం అవసరం ఎంతైనా ఉందన్నారు. పట్టణంలో నిర్వహిస్తోన్న సేవా కార్యక్రమాలు అభి నందనీయమన్నారు. ఆప్‌కో జిల్లా డైరెక్టరు ముప్పన వీర్రాజు మాట్లాడుతూ అవగాహన పెంచితే ఎక్కువ మంది అవయవ దానానికి ముందుకు వస్తారని అన్నారు. ఎన్‌సీసీ అఫీసర్ డాక్టర్ కృష్ణారావు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలలో ఎన్‌సీసీ, ఎన్ ఎస్ఎస్ వలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొనేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కొరుపురాజు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు, రంధి సత్యన్నారాయణ, ఆత్మ ఛైర్మన్ కలకపల్లి రాంబాబు, హెచ్‌డీసీ ఛైర్మన్ బి.బంగారుబాబు, తూతిక రాజు, వైసీపీ పట్టణ అధ్యక్షుడు విడదాసు రాజా. రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు శేషుకుమార్, ఆర్.విజయ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ సీహెచ్ ఏసుబాబు, సూర్యనారాయణ, వంగలపూడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్మన్

110 మందికి వైద్యపరీక్షలు

సామర్లకోట: సామర్లకోట మండలం, వి.కె.రాయపురంలో పంచాయతీ ఆవరణలో శుక్రవారం అచ్చంపేట హోమియో ప్రభుత్వ ఆసుపత్రి సహకారంతో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ కుర్రా నారాయణస్వామి అధ్యక్షతన నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్ సునీత 110 మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది ఎన్.చంటిబాబు, ఎన్.కుమారస్వామి పాల్గొన్నారు.



సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	లై
జయలక్ష్మి2	జయ జానకీనాయక
సత్యకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	ఫిదా
శ్రీలలిత	జయ జానకీనాయక
అరుణ	లై
వీరభద్ర	నేనే రాజు నేనే మంత్రి

మరిడమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

పెద్దాపురం: స్థానిక శ్రీమరిడమ్మ అమ్మవారి దేవస్థానం కల్యాణ మండపంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి. అధిక సంఖ్యలో మహిళలు పూజలు చేశారు. దేవస్థానం వేద పండితులు హరగోపాల శర్మ, వెంకటశాస్త్రి వ్రతాలు జరిపించారు. పూజ సామగ్రి దేవస్థానం అధికారులు అందజేశారు. కార్య నిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ ఆర్.పుష్పనాదం ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.



15న రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరం

సామర్లకోట: స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఈ నెల 15న స్థానిక ప్రసన్నాంజనేయ నగర్ ఆవరణలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించనునట్టు ప్రసన్నాంజనేయ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఒక ప్రకటనలో తెలిపింది. రోటరీ బ్లడ్‌బ్యాంక్ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్టు చెప్పారు. అనంతరం హోప్ ఇంటర్నేషనల్ ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు.

వర్షాలకు దుంప రైతుల హర్షం

సామర్లకోట: సామర్లకోట మండలం పరిధిలో వారం రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు మెట్టలో సాగవుతున్న కర పెండలం దుంప పంటలకు అదనపు నీటి తడులు ఏర్పడ్డాయి. దీంతో రైతులు గొర్రితోలు, ఎరువులు ఏత వంటి పనులను చేపట్టడంలో నిమగ్నమయ్యారు. వర్షాలు కురవడంతో మెట్ట ప్రాంతంలో కూలీలకు చేతి నిండా పని లభించింది. దుంప దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయని రైతులు పేర్కొన్నారు.

గెద్దాడలో స్వస్థవిద్యావాహిని

మామిడికుదురు: గెద్దాడ గ్రామంలో శుక్రవారం స్వస్థ విద్యావాహిని కార్యక్రమం జరిగింది. వైద్య విద్యార్థులు ఆర్.శిల్పా, ఎస్.జహీరాబేగంలు పాల్గొని గ్రామంలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రతి ఒక్కరూ చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గర్భిణిలు, బాలింతలు, తీసుకోవాల్సిన ఆహారం, జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ మద్దాల శ్రీనివాసరావు, అంగన్‌వాడీ సిబ్బంది అన్నపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.


ముంగండలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే పులపర్తి


పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

పి.గన్నవరం రూరల్: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి పేర్కొన్నారు. ముంగండలో ప్రధాన రోడ్డు చెంతనే ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ప్రభుత్వ స్థలాల తోపాటు రోడ్డుకిరువైపులా మొక్కలు నాటేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నేలపూడి చిట్టికుమారి, ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు, ఏపీవో రెడ్డిబాబు, ఏపీఎం వరహాలబాబు, హెచ్‌ఎం బి.సుభాషిణి, సంసాని పెద్దిరాజు, కార్యదర్శి దుర్గాశ్రీను, ఎంపీటీసీ పిండి వరదరాజు, నేలపూడి దుర్గారావు, ముచ్చెర్ల సాయి తదితరులు పాల్గొన్నారు.


పి.గన్నవరం హైస్కూలులో వాలీబాల్ కోర్టుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే పులపర్తి

విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

పి.గన్నవరం: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి పేర్కొన్నారు. పి.గన్నవరం, ముంగండ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో క్రీడాస్థలాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసి అనంతరం మాట్లాడారు. మండలంలోని నరేంద్రపురం, ముంగండ, పి.గన్నవరం హైస్కూళ్లలో ఆటస్థలాల అభివృద్ధి నిమిత్తం ఒక్కో పాఠశాలకు రూ.4 లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. ప్రతి పాఠశాల వద్ద ఖోఖో, ఫుట్‌బాల్ కోర్టులు, రన్నింగ్ ట్రాక్‌ల నిర్మాణం చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో ఎం.ప్రభాకరరావు, సర్పంచ్ నేలపూడి చిట్టికుమారి, ఏపీవో రెడ్డిబాబు, హెచ్‌ఎంలు కొక్కిరి దామోదరం, బి.సుభాషిణి, ఎంపీటీసీలు నక్కా వీరవెంకట సత్యనారాయణ, పిండి వరదరాజు, కార్యదర్శి ఎస్.దుర్గాశ్రీను, ముచ్చెర్ల సాయి, మట్టపర్తి రామకృష్ణ, కట్టా అబ్బు, కె.సీతామహలక్ష్మి, సుంకర రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


అంబాజీపేటలో వినతిపత్రాన్ని అందిస్తున్న పుల్లేటికుర్రు కాలనీవాసులు

నివాస ప్రాంతాల్లో మద్యం షాపును
తొలగించాలి

అంబాజీపేట: పుల్లేటికుర్రులో నివాస ప్రాంతాల మధ్య ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించే చర్యలు తీసుకోవాలని వీవర్స్‌కాలనీకి చెందిన ప్రజలు శుక్రవారం అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. ఎస్సీ, బీసీ కాలనీల సమీపంలో మద్యం షాపు నిర్వహించడంతో మందుబాబుల బీభత్సాలను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ దాసరి వీరవెంకట సత్యనారాయణ, ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకులు వై.లక్ష్మణరావుకు వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో నాయకులు దైవపు నందయ్య, అందె వెంకటముక్తేశ్వరరావు, కాశీన సత్యనారాయణ, జాన చంద్రమౌళి, కాసా మల్లిఖార్జునరావు, చింతా దొరబాబు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	జయ జానకి నాయక
పద్మప్రియ	రైల్వే ఆంటీ
వెంకటేశ్వర	లై
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

అంబాజీపేట:

వీరభద్ర	జయ జానకి నాయక

పంటకాల్వలోపడి వ్యక్తి మృతి

పి.గన్నవరం రూరల్: పి.గన్నవరం మండలం గంటిపెదపూడి గ్రామానికి చెందిన ఒకవ్యక్తి పంటకాల్వలో జారిపడి మృతి చెందినట్టు పోలీసులు తెలిపారు. గంటిపెదపూడి గ్రామానికి చెందిన సత్యాల అర్జునరావు(45) పంచాయతీలో స్వీపర్‌గా పని చేస్తున్నాడు. గురువారం రాత్రి పంటకాల్వలో స్నానం చేయడానికి దిగగా గల్లంతయ్యాడు. శుక్రవారం బెల్లంపూడి వద్ద అర్జునరావు మృతదేహం లభ్యమైంది. తల్లి మసేనమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ఐ పి.వీరబాబు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం కొత్తపేట తరలించినట్టు తెలిపారు.



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

మామిడికుదురు: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని జడ్పీటీసీ సభ్యుడు విత్తనాల మాణిక్యాలరావు కోరారు. వనమ్ ప్లాంటేషన్‌లో భాగంగా మామిడికుదురులో శుక్రవారం ఆయన మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఈలి శ్రీనివాస్, మామిడిశెట్టి వెంకటేశ్వరరావు, చుట్టుగుళ్ళ కిషోర్, సాపే ఏకాదశి, కంచి విశ్వనాథం, ఎంపీడీవో పి.రామశివాజీ, ఏపీఎం కె.విజయ్, కార్యదర్శి రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.


వీరవల్లిపాలెంలో తట్టు రూబెల్లా వ్యాక్సిన్ ప్రారంభిస్తున్న దృశ్యం

తట్టు రుబెల్లా వేయించుకోవాలి

అయినవిల్లి: తట్టు రుబెల్లా వ్యాక్సిన్ వేయించుకుని ఆ వ్యాధిని తరిమికొట్టాలని ఎంపీపీ సలాది పుల్లయ్యనాయుడు కోరారు. శుక్రవారం వీరవల్లిపాలెం జిల్లా పరిషత్ హైస్కూలులో తట్టు రుబెల్లా వ్యాక్సిన్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశానికి సర్పంచ్ పచ్చిమాల బేబీకుమారి అధ్యక్షత వహించారు. 8 నెలల వయసు నుంచి 15 ఏళ్ల వయసుగల పిల్లలు ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలని డాక్టర్ బి.మంగాదేవి తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఆదిత్యనాధ్, మేడిశెట్టి సత్తిబాబు, అడపా మోహనరావు, విద్యా కమిటీ చైర్మన్ సలాది పాముకాపు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన ట్రస్టుకు రూ.25వేల విరాళం

అయినవిల్లి: అయినవిల్లి సిద్ధివినాయక ఆలయంలో అన్నప్రసాద ట్రస్టుకు శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ రావు సిద్ధివినాయక స్వామిని దర్శించుకుని అన్నప్రసాద ట్రస్టుకు రూ.25వేలు విరాళం చెక్కును అందజేశారు. దాతకు అర్చకస్వామి వేదాశీర్వచనం చేసి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ దాతను అభినందించారు.


సిద్ధివినాయక ఆలయంలో దాతకు స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

అంతరపంటలతో అధిక ఆదాయం

అంబాజీపేట: కొబ్బరిలో అంతర పంటలు సాగు చేయడం ద్వారా రైతుల అధిక ఆదాయం సాధించవచ్చునని ఉద్యానశాఖ సహాయ సంచాలకులు సీహెచ్ శ్రీనివాస్ సూచించారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి ప్రాంతం నుంచి 80 మంది రైతులు కోనసీమలోని పంటలను పరిశీలించేందుకు శుక్రవారం వచ్చారు. ఏడీహెచ్ మాట్లాడుతూ కేవలం కొబ్బరి సాగుతో రైతులు ఆదాయం సాధించలేరని, అంతర పంటలుగా కోకో, అరటి, పోక సాగు చేపట్టాలన్నారు. సంప్రదాయ పద్ధతిలో కాకుండా డ్రిప్ పద్ధతిలో సాగు చేయడం ద్వారా అధిక లాభాలు సాధించవచ్చునన్నారు. కొబ్బరి ధరలు పతనమైన కాలంలో కాయలను నిల్వ ఉంచి ధరల పెరిగినప్పుడు విక్రయించుకొనేందుకు కోనసీమలో అధికంగా ఫ్యాక్ హౌస్‌లను రైతులు నిర్మించారన్నారు. కొబ్బరి దింపు కార్మికుల సమస్యలను అధిగమించేందుకు ఇటీవల పలు యంత్రాలు ప్రభుత్వం రాయితీపై అందిస్తుందన్నారు. ముమ్మిడివరం, అయినవల్లి, సాకుర్రు, బండారులంక, అంబాజీపేటలలో రైతులు పర్యటించి పలు అంశాలపై చర్చించినట్టు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉద్యాన పరిశోధన కేంద్ర అధిపతి డాక్టర్ జి.రామానందం, కవిటి, పలాస, మందాస, అయినవల్లి, అమలాపురం, పి.గన్నవరం ఉద్యానశాఖాధికారులు శంకర్ దాస్, సునీత, ఉమాభరణి, రైతులు దొంగ నాగేశ్వరరావు, ముత్యాల జమీలు, ఉప్పుగంటి భాస్కరరావు, పెదమల్లు భాస్కరరావు, శ్రీకాకుళం రైతులు బెందాల వెంకటేశ్వరరావు, గొండ్యాల భాస్కరరావు, ఆరంగి కృష్ణరావు, జోగి రామమూర్తి పాల్గొన్నారు.


అంబాజీపేటలో కొబ్బరి ఫ్యాక్ హౌస్‌ను పరిశీలిస్తున్న శ్రీకాకుళం రైతులు

కోకోలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

అంబాజీపేట: కోకో పంటలో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన కేంద్రం అధిపతి డాక్టర్ జి.రామానందం పేర్కొన్నారు. మార్కెట్ యార్డులో అమలాపురం ఏడీహెచ్ సీహెచ్.శ్రీనివాసులు అధ్యక్షతన కొబ్బరితోటల్లో అంతర పంటలు, కోకో పంటల సాగుపై రైతులకు శుక్రవారం శిక్షణ ఇచ్చారు. సభలో రామానందం మాట్లాడుతూ కోకో పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్‌బీవీ.చలపతిరావు మాట్లాడుతూ కోకో సాగులో చీడపీడల పురుగులు, నివారణ, కొమ్మ కత్తిరింపు, విధానంపై అవగాహన కల్పించారు. ఖండవిల్లి నాగేశ్వరరావు తోటలో కొమ్మ కత్తిరింపు విధానంపై అవగాహన కల్పించారు.


అంబాజీపేటలో కోకో పంటపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్త





అన్ని వీధుల్లో ఇలా ఇరుకుదారులే..



మంచినీటి కోసం మహిళల అవస్థలు



డ్రైన్లు లేకపోవడంతో.. ఎటుచూసినా అపరిశుభ్రత

సమస్యల ముంగిట..మత్స్యకారులు

14,15,16 డివిజన్లు వార్డు విజిట్

12,500లకు పైగా ఓటర్లు ☆ పెద్దల హల్‌చల్..అధికారులకు హడల్ ☆ విద్యలో వెనుకడుగు

జగన్నాథపురం (పోర్టు సిటీ): అంగట్లో అన్నీ ఉన్నా.. అన్నట్లు తయారైంది నగర పరిధిలో 14, 15 16 డివిజన్ల పరిస్థితి. సముద్ర తీరానికి చేరువగా ఉప్పుటేరుకు చెంతనున్న ఏటిమొగ తీరు మార్చే నాథుడు లేడన్న ఆవేదన అక్కడ మత్స్యకారులను వెంటాడుతోంది. ఏళ్ళ తరబడి ఏలికల హామీలతో మోసపోతూనే ఉన్నారనేందుకు ఇక్కడ నెలకొన్న సమస్యలను చూస్తే ఇట్టే అర్ధమవుతుంది. పూర్తిగా సముద్ర వేట తప్పించి మరో లోకం తెలియని మత్స్యకారుల వెతలు తీర్చేందుకు ఎవరో ఒకరు ఏనాటికైనా వస్తారన్న ఆశతో ఎదురు చూపులు తప్పడం లేదు.ఈ ఎన్నికలైన ఇక్కడ సమస్యలకు పరిష్కారం చూపే నాథుడి కోసం వేయి కళ్ళతో చూస్తున్నారు.

ఇరుకు దారులు, దుర్వాసనతో నిండిన డ్రైన్లు

ఏటిమొగలో నివాస ప్రాంతాలకు వెళ్ళాలంటే అందరూ నడిచి వెళ్లాల్సిందే.ఏ ఒక్కరూ వారింటి వరకు వాహనంపై వెళ్ళేందుకు అవకాశం ఉండదు. ఎందుకంటే ఇక్కడ ఇళ్లన్నీ ఒకరితో ఒకరు పోటీలు పడి నిర్మించుకున్నారు. మొదలు నుండి చివరి వరకు ఏ వీధి చూసినా.. ఖాళీ స్థలం కనిపించదు. రూల్స్ మాట్లాడే కార్పొరేషన్ అధికారులు .. మరెలా అనుమతులిచ్చారో తెలీదు. అక్కడ వారు వాడిన నీరు బయటకు వెళ్లే మార్గం లేక.. ఆ చుట్టు పక్కల నివాస ప్రాంతాల్లో చేరి తీవ్ర దుర్గంధంతో.. వీధులన్నీ అపరిశుభ్ర వాతావరణమే కనిపిస్తుంది.

కనిపించని అధికారులు..లోకల్ నాయకుల హల్‌చల్

14, 15, 16వ వార్డుల్లో మత్స్యకార నాయకులదే అంతా హావా. దీంతో ఇక్కడ అధికారులకు పని లేదు. ఏ పథకమైనా నాయకుల చేతి నుండే వెళ్ళాల్సి ఉంటుంది. ఏ పార్టీ అధికారంలో ఉన్నా పెద్దల అజమాయిషీనే సాగుతుందిక్కడ. ఆ ప్రాంత సమస్యలపై తలోదారిన పోయినా, బయట వారు ఇక్కడ పెత్తనం చేసేందుకు వస్తే మాత్రం అంతా ఐక్యతతో ముందుకు వచ్చి పోరాటం చేస్తుంటారు. నేతలను నిలదీసే ధైర్యం లేకపోవడం, నిరక్ష్యరాస్యత వీరి వెనకుబాటు తనానికి మరో కారణంగా చెప్పవచ్చు.

ఫిషింగ్ హర్బర్‌ను చొల్లంగిలో ఏర్పాటు చేయాలి

వేటపై జీవించే కుటుంబాలు ఇక్కడ ఎక్కువగా ఉండటంతో సముద్రంలో వేటాడి తెచ్చుకున్న చేపలు ఎక్కడ అమ్ముకోవాలో తెలియని అయోమయంలో ఉన్నారు. ఎందుకంటే ప్రస్తుతం నగరంలో ఉన్న ఫిషింగ్ హర్బర్ పోర్టు విస్తరణలో పోతుంది. దీంతో ప్రత్యామ్నాయంగా చొల్లంగిలో ఏర్పాటు చేస్తే దగ్గరగా ఉంటుందని, ఇదే హామి గత ఎన్నికలలో నాయకులు ఇచ్చారని అయినా హామిగానే మిగిలిపోయిందనేది స్థానికులు వాదన. దీనిపై పోరాడే వారికే మా మద్దతని అంతా ముక్త కంఠంతో చెపుతున్నారు.

విధ్యతోనే ఇక్కడ అభివృద్ధికి అవకాశం

ఈ మూడు వార్డుల్లో నిరక్ష్యరాస్యతను అధిగమించి విద్యకు ప్రాధాన్యత ఇస్తే భవిష్యత్తు తరాలకైనా మంచి జరిగే అవకాశం ఉంటుందని స్థానికుల్లో బలమైన వాదన ఉంది. ఎందుకంటే ఎక్కువ శాతం వేటనే జీవనాధారంగా చేసుకుంటారు. పదేళ్లు నిండితే సముద్రంపై వేటకు వెళ్లిపోతుంటారు. ఆ సంపాదన వస్తే చాలని ఒకప్పుడు అనుకునేవారు. కానీ ఇపుడిపుడే మారుతున్న కాలంతో పాటు పెద్దల పెత్తనం నుండి యువత బయట పడేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఇటీవల యువకులు వేటను పక్కనపెట్టి విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నారు. తమ పిల్లలను స్కూళ్లకు పంపించేందుకు అసక్తి చూపిస్తున్నారు. తమ బతుకుల్లాగే వారికి కాకూడదని

ఎవరినైనా నిలదీస్తాం: పొన్నాడ మధు, ఏటిమొగ

మా ప్రాంతంలో డ్రైనేజీలు లేక చాలా ఇబ్బంది పడుతున్నాం. ఇళ్లలో నీరు బయటకు వెళ్లేందుకు అవకాశం లేదు. ఎన్నికలపుడు వస్తున్నారు. తర్వాత మమ్మల్ని పట్టించుకునే వారుండడం లేదు. కార్పోరేషన్ అధికారులు మాత్రం మా ప్రాంతానికి రావడమే మరచిపోయారు. ఈసారి సమస్యలు పట్టించుకోక పోతే ఎవరినైనా నిలదీస్తాం.

అంతా మత్స్యకారులం..వెలుగులోకి తీసుకురండి

పి.రాజు, ఏటిమొగ

కాకినాడలో ఉంటున్నా ఎక్కడో దీవులలో ఉన్నట్టుగా ఉన్నాయి.. మా బతుకులు. మంచినీటికి ఇక్కట్లు తప్పడం లేదు. వీధులు శుభ్రం చేసే వారుండరు. దీంతో మా ఆడవాళ్లకు తరచూ చుట్టుపక్కల వారితో గొడవలు తప్పడం లేదు. సముద్రంలో వేటకు వెళ్లడం, ఖాళీ ఉంటే ఇళ్ళలో ఉండటం ఇదే మా జీవనం. ఇప్పటికైనా మా బతుకులను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నాం.

నగరంలో భారీ వర్షం



జడ్పీ సెంటర్‌లో..

నగరంలో ఉదయం 11గంటల నుంచి భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు విడవకుండా వర్షం కురవడంతో రహదారులన్నీ నీటితో నిండిపోయాయి. బయటకు వెళ్లిన ప్రజలు హఠాత్తుగా వాన కురవడంతో అలా తడుచుకుంటూనే ఇళ్లకు చేరుకున్నారు.





వర్షంలో తడుస్తూ ఇళ్లకు వెళుతున్న చిన్నారులు

క్లిక్.. క్లిక్..

కార్పొరేషన్ చూడర బాబు..చూడర బాబు!







కాకినాడ మున్సిపాలిటిలో ఎక్కడ చూసిన చెత్తా చెదారంగానే దర్శనమిస్తుంది. చాలా కాలంగా మేయర్ లేకపోవడంతో పాత కౌన్సిల్ హాలులో కుర్చీలను వదిలేయడంతో అవి విరిగిపోయి పాడైపోయాయి. స్మార్ట్ సిటీలో కొత్తగా ఏర్పాటు చేయాల్సిన తోపుడు బండ్లు కూడా మున్సిపల్ కార్యాలయం ఆవరణలోనే వదిలేశారు. అంతే కాకుండా కార్పొరేషన్ భవనం వద్ద పాత వస్తువులను వదిలేశారు. దీంతో మున్సిపల్ కార్యాలయంలో ఎక్కడ చూసిన చెత్తా చెదారమే దర్శనమిస్తుంది. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికల హడావిడి ఉన్న నేపధ్యంలో ఇప్పటికైన ఇక్కడ పరిస్థితి మారుతుందో లేదో చూడాలి.

-ఫొటోలు: ప్రసాద్ కాశి, కాకినాడ

మహారాజా ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తాం: ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం: విద్యాభివృద్ధి కోసం విలువయిన భూములను దానం చేసిన పిఠాపురం మహారాజా ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామని ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. సంస్థానసత్రంలో దూరప్రాంతాల కళాశాల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించడంతో పాటు బయోమెట్రిక్ విధానాన్ని పాటించడాన్ని అభినందించారు. కార్యక్రమంలో ఈవో చ ందక దొరబాబు, పలువురు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

పనిచేసే వారికి గుర్తింపు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం: కష్టపడి పనిచేసే వారికి తెలుగుదేశం పార్టీలో ఎల్లప్పుడు గుర్తింపు ఉం టుందని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. పిఠాపురం వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా నియమితులయిన మాదేపల్లి వినీల్‌వర్మ శుక్రవారం పిఠాపురంలోని ఏఎంసీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దివంగత మాదేపల్లి రంగబాబు పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన తనయుడు వినీల్‌వర్మకు ఈ పదవి లభించిందని తెలిపారు. రైతుల సంక్షేమానికి నిస్వార్థంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు టీడీపీనాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

'చెలికాని' జయంతి



చెలికాని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పిఠాపురం: పట్టణంలోని సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో పూర్వ అధ్యక్షుడు చెలికాని భావనరావు 102వ జయంతిని శుక్రవారం నిర్వహించారు. గ్రంథాలయ ఆవరణలోని చెలికాని విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రంథాలయ పరిరక్షణకు చెలికాని చేసిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ కె.వెంకటావురెడ్డి, మునగాల భరతుడు, కొండేపూడి శంకరరావు, భావనరావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వర్షంతో పంటలకు జీవం

తొండంగిరూరల్: కొద్దిరోజులుగా విపరీతమైన ఉష్ణోగ్రతలు నమోదయిన నేపథ్యంలో శుక్రవారం కురిసిన వర్షం మెట్ట పంటలకు జీవం పోసింది. ఆకాశం మబ్బులతో నిండి తేలికపాటి వర్షం కురవడంతో వాతావరణమంతా ఆహ్లాదకరంగా మారింది. కొన ఊపిరితో ఉన్న పత్తి, వరినారుమళ్లకు కురిసిన వర్షం మేలు చేకూరుస్తుందని రైతులు పేర్కొన్నారు. మరింతగా వర్షం పడిఉంటే ప్రయోజనం చేకూరేదని పలువురు రైతులు తెలిపారు. భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని ప్రకటించిన నేపథ్యంలో మరిన్ని వర్షాలు పడవచ్చునని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

పాదగయకు వరలక్ష్మీశోభ

పిఠాపురం: స్థానిక పాదగయక్షేత్రంలో శ్రావణమాసం మూడో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు వైభవంగా జరిగాయి. ఉదయం 5.30గంటలకు నుంచి ఒంటి గంట వరకూ మూడువిడతలుగా వ్రతాలు నిర్వహించారు. వేదపండితులమంత్రోశ్చారణల మధ్య శ్రావణలక్ష్మికి పూజలు జరిగాయి. పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ దంపతులతో పాటు 2,400 మందికి పైగా మహిళలు వ్రతాల్లో పాల్గొన్నారు. పూజా సామగ్రి, చీర, రవిక, వరలక్ష్మి రూపును ఉచితంగా అందజేశారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో..

రుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలోకూడా వరలక్ష్మి వ్రతాలు వైభవంగా జరిగాయి. తొలుత వేణుగోపాలస్వామికి అనంతరం శ్రావణలక్ష్మికి పూజలు నిర్వహించారు. దేవస్థానం, దాతల సహకారంతో పూజల్లో పాల్గొన్న మహిళలకు అమ్మవారి ఫోటో, ప్రతిమ, రవికల వస్త్రం, కుంకుమ ప్రసాదం అందజేశారు. అర్చకుడు పి.విజయజ నార్ధనాచార్యులు, వాడపల్లి రామకృష్ణాచార్యులు పూజాది కార్యక్రమాలు జరిపించగా ఈవో సీహెచ్‌వీ రమణమూర్తి పాల్గొన్నారు.



పాదగయక్షేత్రంలో చీరలు అందజేస్తున్న ఎమ్మెల్యే వర్మ



రూరల్‌లోని గోకివాడ కనకదుర్గమ్మ ఆలయంలో

పిఠాపురం రూరల్లో..

మండలంలోని గోకివాడ కనకదుర్గమ్మ ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు శుక్రవారం జరిగాయి. మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు జరిపారు. పూజలు చేసిన మహిళలకు పూజా సామగ్రి, పసుపు, కుంకుమ, జాకెట్టు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

కాపు నాయకుల వినూత్న నిరసన



మాజీమంత్రి ముద్రగడను కలిసిన పిఠాపురం కాపు సంక్షేమ సంఘం నాయకులు

గొల్లప్రోలు: కాపులను బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసిస్తూ కాపు నాయకులు శుక్రవారం రాత్రి వినూత్న రీతిలో ఆందోళన నిర్వహించారు. గొల్లప్రోలు పట్టణంలోని శివాలయం వీధిలో మోకాళ్లపై నిలబడి కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని, కాపులను బీసీల్లో చేరుస్తానన్న ముఖ్యమంత్రి హామీని నెరవేర్చాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో పలువురు కాపు నాయకులు పాల్గొన్నారు.

మంగితుర్తిలో కొవ్వొత్తుల ర్యాలీ

పిఠాపురం రూరల్: మాజీమంత్రి ముద్రగడ పద్మనాభంకు సంఘీభావంగా పిఠాపురం మండలం మంగితుర్తి గ్రామంలో కాపులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. పాదయాత్రను పోలీసులు అడ్డుకోవడాన్ని నిరసించారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతించాలని నినాదాలు చేశారు.

రేపు పిఠాపురంలో వంటావార్పు

పిఠాపురం: మాజీమంత్రి ముద్రగడ పద్మనాభంకు సంఘీభావంగా ఆదివారం పిఠాపురం పట్టణంలోని ఉప్పాడ సెంటర్‌లో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కాపు సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. వీరు శుక్రవారం కిర్లంపూడిలో ముద్రగడను కలిసి పాదయాత్రకు తమ మద్దతు ప్రకటించారు. కాపులను బీసీల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. ముద్రగడను కలిసిన వారిలో నాయకులు రెడ్డెం రమేష్, కర్నీడి శ్రీను, మాగాపు వెంకన్నబాబు, గొల్లపల్లి పెదబాబు, రాంబాబు, కోలా సాయి తదితరులు ఉన్నారు.

మూడు గ్రామాల్లో వ్యాక్సినేషన్



వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ ఇందుప్రియ

గొల్లప్రోలు రూరల్: మండలంలోని దుర్గాడ, చేబ్రోలు, చెందుర్తి గ్రామాల్లో ఎమ్ఆర్ వ్యాక్సినేషన్ మొదటి విడత కార్యక్రమం పూర్తిస్థాయిలో జరిగినట్లు చేబ్రోలు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఇందుప్రియ తెలిపారు. పాఠశాలల్లో జరుగుతున్న మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ఆమె శుక్రవారం పరిశీలించారు. అన్ని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో చదువుతున్న నాలుగువేల మంది విద్యార్థులకు వ్యాక్సిన్ అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో పలివెల శ్రీనివాసరావు, ఎమ్‌పీహెచ్ఎస్ గంగాధరం తదితరులు పాల్గొన్నారు.

అమర వీరుల త్యాగస్ఫూర్తితో ఉద్యమం



నివాళులు అర్పిస్తున్న మాలమహానాడు నాయకులు

పిఠాపురం: అమరవీరుల త్యాగస్ఫూర్తితో ఎస్సీ వర్గీకరణ జరగకుండా అందరూ ఉద్యమించాలని మాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుబ్బల రాజు పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అమరులైన మాల మృతవీరులు పొనంగి శేషయ్య, ఓపు తోట నారాయణల చిత్రపటాలకు పట్టణంలోని మంగాయమ్మరావుపేటలో మాలమహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దారా వెంకటావు, మాజీ కౌన్సిలర్ గుజ్జనపూడి యుగంధర్, కాకర ఏసు పాల్గొన్నారు.

పిఠాపురం రూరల్లో..

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని మాలమహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు కొంగు నూకరాజు కోరారు.

మరుగుదొడ్ల నిర్మాణాలుపూర్తిచేయాలి



వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

అమీనబాద్(కొత్తపల్లి): ఆగస్టునెలాఖరు నాటికి స్వచ్ఛభారత్‌కార్యక్రమంలో భాగంగా బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలను (ఓడీఎఫ్) తీర్చిదిద్దాల్సి బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో పాటంశెట్టి నారాయణమూర్తి సూచించారు. ఓడీఎఫ్‌గా ఎంపికైన అమీనబాద్‌లో నిర్మాణంలో ఉన్న మరుగుదొడ్లను ఆయన శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో ఎవరికైనా మరుగుదొడ్డి అవసరమైతే నిర్మించుకోవచ్చునన్నారు. సంబంధిత గ్రామకార్యదర్శి అనుమతితో నిర్మాణాలను చేపట్టాల్సి ఉంటుందన్నారు.

భారీ వర్షం

పిఠాపురంలో భారీ వర్షం

పిఠాపురం: పట్టణంలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. ఉదయం ఏడు గంటలు నుంచే ప్రారంభమయిన ఎండతీవ్రత, ఉక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వృద్ధులు, చిన్నారులు ఉక్కిరిబిక్కిరయ్యారు. కాని 11.30కు ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమయి వర్షం కురిసింది. 2గంటల వరకూ వర్షం కురవడంతో రహదారులు జలమయమయ్యాయి. వాతావరణం చల్లబడడంతో ప్రజలు సేదతీరారు.

గొల్లప్రోలులో...

పట్టణంలో శుక్రవారం మధ్యాహ్నం వర్షం కురిసింది. గంటపాటు కురిసిన వర్షంతో రహదారులు జలమయమయ్యాయి. డ్రైన్లు పొంగి ప్రవహించాయి. జాతీయరహదారి పైకి నీరు చేరింది. రాయవరం సెంటర్‌లో రోడ్డుపై నీరు ప్రవహించింది. దీనితో వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.



గొల్లప్రోలులో జాతీయరహదారిపై వర్షపు నీరు

కొమరగిరి ఏఎస్‌బీఐ మేనేజర్ బదిలీ



కొమరగిరి(కొత్తపల్లి): కొమరగిరి స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా బ్రాంచిమేనేజర్ ఎన్.రవీంద్రనాథ్ ఠాగూర్ కాకినాడ రీజనల్ బిజినెస్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. బ్రాంచి మేనేజర్‌గా పని చేసిన ఠాగూర్‌ను సిబ్బంది శుక్రవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. బ్రాంచిమేనేజర్‌గా రైతులకు, ఖాతాదారులకు చేసిన విశేష సేవలను పలువురు ప్రశంసించారు. సంశించారు.

● సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఫిదా
అన్నపూర్ణ	లై
వెంకటేశ్వర	--
శివదుర్గ	లై
శ్రీసత్యా	నేనేరాజు నేనేమంత్రి

డీఏ విడుదలపై పీఆర్‌టీయూ హర్షం

రామచంద్రపురం: ఉద్యోగ, ఉపాధ్యాయులకు డీఏ మంజూరు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన జీవో 140 ప్రకారం 2016జూలై నుంచి బేసిక్‌పే 18.34 శాతం నుంచి 22.008 శాతానికి పెరిగిందని పీఆర్‌టీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు తిలక్‌బాబు, మండల ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్యనారాయణ తెలిపారు. 2016 జూలై నుంచి 2017 ఆగస్టు వరకూ పీఎఫ్ ఖాతాకు జమచేస్తారని, సెప్టెంబర్ నుంచి నగదు తీసుకుంటామన్నారు. జీవో విడుదలపై తిలక్‌బాబు, పోలిశెట్టి సత్యనారాయణ, నాయకులు పాపాజీ, నాలం శ్రీనివాస్, అమత్యరావు, సీతారాం, బుంగా రాంబాబు, పంపన సురేష్, రవీంద్రనాథ్, దుర్గారావు, బి.శివరామకృష్ణమూర్తి, సీహెచ్.శ్రీరామచంద్రమూర్తి హర్షం వ్యక్తంచేశారు.

● మినీ ఇంటర్వ్యూ



12 కిలో మీటర్ల సీసీ రోడ్ల నిర్మాణ లక్ష్యం

వి.నాగేశ్వరరావు
ఇన్‌చార్జి మండల ఇంజనీరింగ్ అధికారి

●మండలంలో ఈఏడాది ఏమేరకు సీసీ రోడ్లు నిర్మించాలి లక్ష్యంగా పెట్టుకున్నారు
ఈఏడాది మండలంలో 12 కిలోమీటర్లు సీసీ రోడ్లు నిర్మాణం లక్ష్యంగా నిర్దేశించాం

●ఎన్ఆర్ఈజీఎస్, జీపీ నిధులు నిష్పత్తి ఎంత
9 గ్రామాల్లో 90 శాతం ఎన్ఆర్ఈజీఎస్, 10 శాతం జీపీ నిధులు, 12 గ్రామాల్లో 70-30 శాతం నిష్పత్తిలో నిర్మిస్తాం

●సీసీరోడ్లు మాత్రమే నిర్మిస్తారా.. డ్రైన్లు నిర్మాణం ఉందా
సీసీ రోడ్లతో పాటు డ్రైన్ల నిర్మాణం చేస్తాం

●12 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ఎంత మొత్తం అంచనాలు రూపొందించారు.
సుమారుగా రూ.6 కోట్ల అంచనాలు తయారు చేశాం

●ప్రస్తుతం సీసీరోడ్ల నిర్మాణం ప్రతిపాదనలు ప్రగతి వివరించండి
ప్రతిపాదనలు రూపొందించాం. పంచాయతీ తీర్మానాలు తీసుకుని రెండు రోజుల్లో పంపిస్తాం.

భీమేశ్వరాలయంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం



సామూహిక వరలక్ష్మీ వ్రతం ఆచరిస్తున్న ఎమ్మెల్యే తోట సతీమణి



సామూహిక వరలక్ష్మీ వ్రతం ఆచరిస్తున్న మహిళలు

ద్రాక్షారామ: ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఆధ్వర్యంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రతంలో వందల మంది భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో వ్రతం ఆచరించారు. ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు సతీమణి సూర్యకుమారి కూడా సామూహిక వరలక్ష్మీవ్రతంలో పాల్గొని వ్రతమాచరించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో మహిళలు ఆసీనులయ్యారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఈవో పీవీ చలపతిరావు వ్రతమాచరించిన భక్తులకు లక్ష్మీదేవి చిత్రపటం, వరలక్ష్మీ రూపు, జాకెట్టు, పూజా సామగ్రి అందచేశారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై అమ్మవారి విగ్రహం ప్రతిష్ఠించి దేవస్థానం బ్రహ్మ దేవులపల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేదపండితులు బులుసు రామకృష్ణ, పుట్టగుంట సతీష్‌కుమార్, సామంచి రామజోగి రాజేశ్వరశాస్త్రి, పురోహితులు దేవులపల్లి ఫణి రామకృష్ణ, మైలవరపు శ్రీమన్నారాయణ, ఇంద్రగంటి ఆంజనేయ శర్మ, అర్చకులు కళ్లేపల్లి ఫణికుమార్, జుత్తుక వీర్రాజు, కళ్లేపల్లి విశ్వకుమార్, మద్దిరాల రాజకుమార్ తదితరులు వరలక్ష్మీ వ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. వ్రతం అనంతరం వ్రతమాచరించిన భక్తులకు అన్నసమారాధన జరిపారు. కార్యక్రమంలో 2500 మంది భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాము కాటుకు వ్యక్తి మృతి



మృతి చెందిన సత్యనారాయణ

కె.గంగవరం: మండల పరిధి తాళ్లపొడులో గురువారం రాత్రి పాము కాటు వేయడంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చోడ సత్యనారాయణ గురువారం సాయంత్రం పొలం పనులు ముగించుకుని ఇంటికి వస్తున్న సందర్భంలో పాము కాటేసింది. అస్వస్థతకు గురై అతడికి వైద్యసహాయం అందేలోపు మృతి చెందాడు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అతడికి ఒక కుమారుడు ఉన్నాడు. సర్పంచ్ కడలి గౌరీ శంకర్ సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించారు. తన సానుభూతి తెలియజేశారు.

బెల్ట్‌షాపుల నిర్మూలనకు కఠిన చర్యలు: సీఐ

రామచంద్రపురం: స్థానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని రామచంద్రపురం, కె.గంగవరం, బిక్కవోలు, కపిలేశ్వరపురం మండలాల్లో బెల్టు షాపుల నిర్మూలనకు కఠిన చర్యలు చేపట్టామని ఎక్సైజ్ సీఐ వీవీవీఎస్ఎన్ వర్మ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనధికార మద్యం విక్రయదారులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నామని, ఇప్పటివరకూ స్టేషన్ పరిధిలో 15కేసులు నమోదుచేసి 15మందిని అరెస్టు చేశామన్నారు. వారి నుంచి 24.93లీటర్ల 141 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. గతంలో బెల్టుషాపులు నిర్వహించి, చట్టం కళ్లుగప్పి అమ్మకాలు నిర్వహించిన వారిని గుర్తించి వారిపై బైండోవర్ కేసులు పెడుతున్నామన్నారు. గత వారం రోజులుగా కె.గంగవరం మండలంలో ముగ్గురిపై, కపిలేశ్వరపురం మండలంలో ఎనిమిది మందిపై బైండోవర్ కేసులు నమోదుచేశామన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఓదూరు గ్రామానికి చెందిన రొక్కల మంగయ్యమ్మ, చోడవరం గ్రామానికి చెందిన రెడ్డి రామకృష్ణలపై బైండోవర్ కేసులు పెట్టామన్నారు. బెల్టు షాపుల నిర్మూలనకు ప్రజలే ముందు (పీపుల్‌ఫస్ట్)పేరిట ఫిర్యాదు సెల్‌ను ఏర్పాటుచేశామని, ఉన్నతాధికారుల పర్యవేక్షణలో ఆ సెల్ పనిచేస్తుందన్నారు. ఎవరైనా వ్యక్తులు దొంగచాటుగా వ్యాపారం చేస్తుంటే తెలియజేయాలన్నారు.

'ఎంఆర్ వ్యాక్సిన్‌తో పిల్లల ఆరోగ్యానికి రక్ష'



శ్యాంప్రసాద్ పాఠశాలలో వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ రత్నసుధ

కె.గంగవరం: ఎంఆర్ వ్యాక్సిన్ వలన పిల్లల ఆరోగ్యానికి రక్షణ ఉంటుందని కుందూరు ఆసుపత్రి వైద్యురాలు రత్నసుధ అన్నారు. శుక్రవారం గంగవరంలోని శ్యాంప్రసాద్ పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ క్యాంపును ఆమె నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. అద్దంపల్లి సబ్‌సెంటర్ పరిధిలో దంగేరు ఆసుపత్రి వైద్యురాలు ప్రియాంక ఆధ్వర్యంలో వ్యాక్సిన్ క్యాంపులు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా ఆసుపత్రుల సిబ్బంది గుడాల శ్రీమన్నారాయణ, జి.లక్ష్మి, పి.ధనలక్ష్మి, సిహెచ్.ఏసుబాబు, మాణిక్యాంబ పాల్గొన్నారు.

● ద్రాక్షరామ

రైల్వేస్టేషన్ వద్ద స్వచ్ఛభారత్



రామచంద్రపురం: స్థానిక ఎస్‌కేవీపీ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు రైల్వేస్టేషన్ వద్ద స్వచ్ఛభారత్ నిర్వహించారు. శుక్రవారం ఆ ప్రాంతంలో ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం.సత్తిరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఆర్ఎంఎస్ఏ నిధులను సక్రమంగా వినియోగించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్ఎంఎస్ఏ సుధాకర్

రామచంద్రపురం: ఆర్ఎంఎస్ఏ నిధులను సక్రమంగా వినియోగించాలని ఆర్ఎంఎస్ఏ ఉప విద్యాశాఖాధికారి ఎస్.సుధాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీ కృత్తివెంటి పేర్రాజుపంతులు సమావేశ మందిరంలో ఉప విద్యాశాఖాధికారి జంధ్యాల సూర్యప్రకాశరావు అధ్యక్షతన జరిగిన డివిజన్‌లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆర్ఎంఎస్ఏ డీవైఈవో సుధాకర్ ముఖ్యఅతిథిగా మాటాడారు. నిధులను ఖర్చుచేసిన వెంటనే సంబంధిత రికార్డులలో ఎప్పటికప్పుడు నమోదుచేయాలన్నారు. ఇంకా గ్రాంట్లు నిర్వహణపై ఆయన పలు సూచనలు చేశారు. ఏఎంవో చామంతి నాగేశ్వరరావు పాఠశాల సమీక్ష సమావేశాలపై పలు సూచనలు చేశారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

సన్‌షైన్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు



సన్‌షైన్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

రామచంద్రపురం: స్థానిక జగద్గురు జయేంద్రసరస్వతి సన్‌షైన్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆ పాఠశాలలో విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో నృత్యాలు చేస్తూ అలరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శిరిగినీడి రాంబాబు, శిరిగినీడి సురేష్, ప్రిన్సిపాల్ మడికి వెంకట్రావు, హెచ్ఎం చవాకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం	
అన్నపూర్ణ	లై
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	
సూర్య స్క్రీన్-1	నేనేరాజు నేనేమంత్రి
సూర్య స్క్రీన్-2	ఫిదా
ద్రాక్షారామ	
శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
సూర్య	లై

బదిలీ ఉద్యోగులకు ఘన సత్కారం

రామచంద్రపురం: బదిలీపై వెళ్లిన ముగ్గురు మున్సిపల్ ఉద్యోగులను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. నూతనంగా చేరిన ఉద్యోగికి స్వాగతం పలికారు. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో అమలాపురం బదిలీపై వెళ్లిన ఏ వీరకుమార్, మండపేట బదిలీపై వెళ్లిన కె.మాచరయ్య, కె.సత్తిబాబులను దుశ్శాలువా, జ్ఞాపికలతో ఇన్‌చార్జీ కమిషనర్ జి.రాధాకృష్ణ సత్కరించారు. బదిలీపై ఈమున్సిపాలిటీకి వచ్చిన జూనియర్ అసిస్టెంట్ రవికుమార్‌కు స్వాగతం పలికారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్‌వీవీ సత్యనారాయణ, ప్రధానకార్యదర్శి విజయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కాకినాడ శ్రీనివాస్, ఏఈలు వై.నాగేశ్వరరావు, శ్రీలక్ష్మి, ఆర్వో సాయిబాబు పాల్గొన్నారు.



ఉద్యోగులను సత్కరిస్తున్న కమీషనర్ రాధాకృష్ణ

సీఎం పర్యటనను విజయవంతం చేయాలి

సీతానగరం: ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీడీవో దబ్బాడ శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి గత పర్యటన విజయవంతానికి కృషిచేసిన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈనెల 15న జరిగే ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. ఈసారి పురుషోత్తపట్నంతోపాటు చీపురుపల్లిలోని వాటర్ డెలివరీ పాయింట్‌వద్దకు కూడా ముఖ్యమంత్రి వెళ్ళనున్నందున రెండుచోట్ల ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'గైట్'లో స్వచ్ఛ భారత్



స్వచ్ఛ భారత్‌పై ప్రదర్శన కల్పిస్తున్న విద్యార్థులు

రాజానగరం: గోదావరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (గైట్) అటానమస్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.వి.సుబ్బారావు ఆధ్వర్యంలో విద్యార్థులు గైట్ ప్రాంగణంలోని చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. జేఎన్టీయూకే ఆదేశాలు మేరకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వచ్ఛ భారత్ నిర్వహించామన్నారు. ప్రతిఒక్కరూ తమ ఇంటి నుంచి పరిశుభ్రతను పాటించడం ద్వారా గ్రామాలు, రాష్ట్రం, స్వచ్ఛంగా ఉండేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ్మూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ ఏపీవో కె.బాబులు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవికి పంచామృతాభిషేకం

కోరుకొండ: స్థానిక విశ్వేశ్వరస్వామి దేవస్థానంవద్ద పవిత్రశ్రావణ శుక్రవారం సందర్భంగా అన్న పూర్ణాదేవికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. శైవ ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ ప్రధానార్చకులు కాళ్ళకూరి మూలేశ్వరశర్మ ఆధ్వర్యంలో అన్నపూర్ణాదేవికి పంచామృతాలతో అభిషేకం, సహస్ర కుంకుమార్చన, సహస్ర చామంతి పూలఅర్చన నిర్వహించారు. అంతకుముందు విశ్వేశ్వరస్వామివారికి అభిషేకాలు నిర్వహించారు.


అన్నపూర్ణా దేవికి పూజలు చేస్తున్న దృశ్యం

రాజవరం సమీపంలో పేలుడు

● అడవిపందుల వేటలో బాటసారికి గాయాలు ● దుంపతోటల ముసుగులో కార్యకలాపాలు

కోరుకొండ: కోరుకొండ మండలం కణుపూరు గ్రామ పంచాయతీ పరిధిలోని శివారు గ్రామమైన రాజవరం దుర్గమ్మగుడి సమీపంలో గురువారంరాత్రి జరిగిన పేలుడు లో గుంపన వెంకటరమణ కాలుకి తీవ్రంగా గాయాలయ్యాయి. ఆయనను 108 అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి కోరుకొండ పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్‌ఐ ఆర్.మురళీమోహన్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కణుపూరు, రాజవరం గ్రామాల మధ్య సాగో, కర్రపెండలం దుంపతోటలు ఎక్కువగా పెంచుతారు. ఈ దుంపతోటలకు సమీప అటవీప్రాంతం నుంచి అడవి పందులు వస్తుంటాయి. నాటు బాంబులు ఇతర ప్రేలుడు పదార్థాలను పొదలచాటున అమర్చి అడవిపందులను వేటాడుతూ ఉంటారు. అడవిపంది మాంసానికి మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. వన్యప్రాణి సంరక్షణా చట్టం ప్రకారం అడవి పందులను వేటాడకూడదు. మాంసాన్ని బహిరంగంగా విక్రయించకూడదు. దుంపతోటల ముసుగులో కణుపూరు, రాజవరం గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు నాటుబాంబులతో, ప్రేలుడు పదార్థాలతో అడవి పందులను మట్టుపెట్టి వాటి మాంసాన్ని రహస్యంగా అమ్ముకుని భారీగా సొమ్ములు చేసుకుంటూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే రాజవరం ప్రేలుడు జరిగింది. రాజవరం దుర్గ మ్మగుడి సమీపంలో దుంపతోటలు వేసినవారు ఆ పక్కనే ఉన్న యూకలిప్టస్ తోటలో పొదలమాటున పేలుడుపదార్ధం ఉంచారు. దానిని భూమిలో పాతిపెట్టి ఒక వైర్‌ను తోట చుట్టూ కడతారు. అడవిపంది కాలికి ఈ వైర్ తగలగానే పెద్ద శబ్దంతో పేలిపోతుంది. ఆ పేలుడుకు అడవిపంది చనిపోతుంది. దురదృష్టవశాత్తు జగ్గంపేట మండలం గొల్లలగుండ గ్రామానికి చెందిన గుంపన వెంకటరమణ గతరాత్రి మోటారు బైక్‌పై రాజవరం మీదుగా శ్రీరంగపట్నం వస్తూ ఉండగా రాజవరం దుర్గమ్మగుడి సమీపంలో ఆగి టాయిలెట్‌కోసం ఒక రోడ్డు పక్కన ఉన్న యుకలిప్టస్ తోటలోకి వెళ్లాడు. అప్పటికే అడవిపందుల కోసం అమర్చిన వైరు వెంకటరమణ కాలికి తగిలింది. దాంతో పెద్దశబ్దమై వెంకటరమణ కాలికి గాయాలయ్యాయి. వెంటనే వెంకటరమణను చికిత్సకోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అడవిపందులు వేటాడటం చట్టప్రకారం నేరమని తెలిసినప్పటికీ తరచుగా అడవిపందులను వేటాడటంవల్ల బాటసారులకు, పశువులకు అనర్థాలు జరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయి.

అటవీశాఖకు చెందిన కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంవల్లనే ఈ ప్రాంతాల్లో అడవిపందుల వేట యథేచ్ఛగా సాగుతుంది. ఇప్పటికైన అటవీ, పోలీస్ శాఖల అధికారులు ఇటువంటి అడవిపందులను వేటాడే వారిపై కఠినచర్యలు తీసుకుంటే ఇటువంటి అనర్థాలు జరగకుండా ఉంటాయి. ఇప్పటికే పోలీసులు అడవిపందుల కోసం వైర్లను అమర్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు తెలిసింది.

యువ ఇంజనీర్లు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి

● గైట్‌లో ఘనంగా హెచ్‌ఆర్ స్టూడెంట్ సమ్మిట్

రాజానగరం: ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువ ఇంజనీర్లు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ప్రఖ్యాత బహుళజాతి సంస్థ జి.టి.కనెక్ట్ ఇండియా ప్రైవేట్ సీనియర్ హెచ్‌ఆర్ కోయల్ చక్రబోర్తి పిలుపునిచ్చారు. గోదావరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (గైట్) కళాశాలలో 17వ హెచ్‌ఆర్ స్టూడెంట్ సమ్మిట్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గైట్ మేనేజింగ్ డైరెక్టర్ కె.శశికిరణ్ వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు పొందడం డిగ్రీలు, బయోడేటాలపై ఆధారపడి లేదన్నారు. చేపట్టే ప్రతి పనిలోనూ చొరవ చూపి బాధ్యతలను తీసుకోవడంపైనే అంటే స్వీయ బాధ్యతపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. వ్యక్తులకు విజన్, మిషన్ స్పష్టంగా ఉండాలని సూచించారు. సాంకేతిక అభివృద్ధి చెందిన ప్రస్తుత నేపథ్యంలో ఆన్‌లైన్‌లో కూడా సబ్జెక్టు నేర్చుకోవచ్చని చెప్పారు. నిరంతరం సాధనతో నైపుణ్యాలు మరింత వృద్ధి చెందుతాయని, జి.టి.కనెక్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అసోసియేట్ మేనేజర్ కె.కృష్ణ చైతన్య మాట్లాడుతూ యువ ఇంజనీర్లుకు సృజనాత్మకతతో పాటు కార్యదీక్ష అవసరమని చెప్పారు. యువత భవిష్యత్ కోసం ఆలోచించాలని, దేశసమగ్ర సార్వభౌమాధికారాన్ని కాపాడే భుజస్కందాలపై ఉందన్నారు. ఈ సందర్భంగా గ్లోబుల్ ట్రేడ్ మేనేజ్‌మెంట్ గురించి వివరించారు. చైతన్య గ్రూపు అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ ఆంగ్లభాషను అనర్గళంగా మాట్లాడే ఇంజనీర్లును పరిశ్రమలు కోరుతున్నాయన్నాయని చెప్పారు. ఈసందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. దీనిలోభాగంగా అతిథులను కళాశాల తరపున దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ్మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ శిష్టా మూర్తి, డీన్ డాక్టర్ ఎం.వరప్రసాదరావు, డైరెక్టర్ డాక్టర్ టి.వి.ప్రసాద్, జి.టి.కనెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అసోసియేట్ మేనేజర్ జ్యోత్స్న తనూజీరావు, కార్పోరేట్ రిలేషన్స్ మేనేజర్ బాలచందర్, వివిధ విభాగాలకు చెందిన అధిపతులు పాల్గొన్నారు.


హెచ్‌ఆర్ సమ్మిట్‌కు జ్యోతి ప్రజ్వలన చేస్తున్న కోయల్

వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు

రాజానగరం: పవిత్ర శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మండలంలో వివిధ గ్రామాల్లోని దేవీ ఆలయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా మండలంలో తూర్పుగోనగూడెంలోని శివాలయం సన్నిధిలో ఉన్న దుర్గాదేవికి సాముహిక సహస్రనామాలతో కూడిన సాముహిక కుంకుమ పూజలు చేశారు. జాతీయ రహదారిని ఆనుకుని సూర్యారావుపేట-చక్రద్వారబంధం గ్రామ పొలిపేరల్లో ఉన్న దుర్గాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మండలంలోని చక్రద్వారబంధం, రాధేయపాలెం, కానవరం, ఫరిజెల్లిపేట, నరేంద్రపురం, వెలుగుబంద, నందరాడ, కలవచర్ల, సీతారాంపురం, పల్లకడియం గ్రామాల్లోని భక్తులు శ్రావణ శుక్రవారం పూజలు చేసి ఆలయాల్లోని అమ్మవారిని దర్శించుకున్నారు.

'సామాన్యుడిని ఉపరాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీకే దక్కింది'

దివాన్‌చెరువు: సామాన్య వ్యక్తిని ఉపరాష్ట్రపతిని చేసిన ఘనత బీజేపీకే దక్కుతుందని బీజేపీ రాజమహేంద్రవరం పార్లమెంట్ కన్వీనర్ మోదీ సత్తిబాబు అన్నారు. ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా దివాన్‌చెరువులో శుక్రవారం మండల బీజేపీ నాయకుల సమావేశం జరిగింది. బీజేపీ మండల అధ్యక్షుడు దొడ్డా అర్జునరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సత్తిబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నాయకుడిని ఉప రాష్ట్రపతికి ఎంపిక చేసిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ అనుభవం గల వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి పదవికి కొత్త అర్థం తెస్తారన్నారు. కార్యక్రమలో రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి బోయిడి దుర్గారావు పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బొమ్మల సతీష్, మండల నాయకులు సుంకర చిన్నారావు, పేపకాయల కాశీ, పెమ్మనబోయిన కాశీ విశ్వనాథ్, బీజేపీ జిల్లా మెడికల్ అసోసియేషన్ కన్వీనర్ నిడమర్తి సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు గాంధీ విగ్రహం బహూకరుణ

గోకవరం: తాను చదివిన పాఠశాలకు భవిష్యత్తులో మరెన్నో సహాయ సహకారాలందిస్తానని పూర్వ విద్యార్థి గజ్జిరపు శ్రీను అన్నారు. గోకవరం ఎంపీపీ మోడల్ పాఠశాలకు స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా శుక్రవారం గాంధీ విగ్రహాన్ని ఆయన అందజేశారు. గతంలో హెచ్‌ఎంగా పనిచేసిన జి.వెంకటరమణ, ప్రస్తుత హెచ్‌ఎం డివిఎస్.గణపతిరావు ఆధ్వర్యంలో శ్రీను గాంధీ విగ్రహన్ని ఆవిష్కరించారు. గతంలో ఆయన పాఠశాల ఆవరణను చదును చేయించిన విషయాన్ని ఉపాధ్యాయులు గుర్తుచేశారు. అనంతరం దాత శ్రీనును ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మలిరెడ్డి గంగయ్య, కె.పద్మనాభరావు, బి.రామకృష్ణ పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎమ్మార్ వ్యాక్సిన్

రాజానగరం: మండల కేంద్రమైన రాజానగరంలోని గాయత్రీ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది శుక్రవారం మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్లను వేశారు. ఈ కార్యక్రమాన్ని పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ తోటకూర నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్‌ను విధిగా చిన్నారులకు వేయించాలన్నారు. దీనివల్ల ఏవిధమైన దుష్పరిణామాలు ఉండవని వైద్య సిబ్బంది వివరించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వీరమణి మాట్లాడుతూ మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ పీహెచ్‌సీ పరిధిలో ఇప్పటివరకు 50శాతం పూర్తి చేశామని, నూరుశాతం పూర్తి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. 16న మండలంలో ఫరిజెల్లిపేట గ్రామంతోపాటు తూర్పుగోనగూడెం, కానవరం, తోకాడ, రాజానగరం గ్రామాల్లో ఈవ్యాక్సిన్ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలంతా తమ తమ పిల్లలకు ఎమ్మార్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్స్ జె.జి.సుదీర్, ఆకుల రామచంద్రరావు, టీడీపీ నాయకులు కొణతం నర్సింహారావు, రాపాక మోషే, గమిడి సత్యనారాయణ, కల్లపల్లి రామకృష్ణ, ప్రకాష్, పాఠశాల ప్రిన్సిపాల్ దేవి బంగారం, గాయత్రీ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ వి.వి.వి.ఎస్.ఎన్.మూర్తి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలందరికీ ఎంఆర్ టీకా వేయించాలి

దివాన్‌చెరువు: మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్‌ను పిల్లలందరికీ తప్పక వేయించాలని రాజానగరం మండల జన్మభూమి కమిటీ కన్వీనర్ బచ్చు ప్రసాద్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. దివాన్‌చెరువు గ్రామంలో శ్రీహర్షిత పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు శుక్రవారం ఎంఆర్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమాన్ని పాలచర్ల పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ చైర్మన్ బత్తుల త్రిమూర్తులతో కలిసి ప్రసాద్ పర్యవేక్షించారు. అనంతరం మాట్లాడుతూ పిల్లల్లో వ్యాధినిరోధక శక్తి పెంచేందుకు ప్రభుత్వం ఉచితంగా 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయిస్తోందన్నారు. ఈ సందర్భంగా పాలచర్ల పిహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి.రవికుమార్ మాట్లాడుతూ శుక్రవారం 844 మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలన్నది లక్ష్యం కాగా 758 మంది వేసి 89శాతం లక్ష్యం సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల జన్మభూమి కమిటీ సభ్యుడు మల్లారపు సత్యానందం, టీడీపీ నాయకుడు బెజవాడ హరి తదితరులు పాల్గొన్నారు.


గాయత్రీ పాఠశాలలో చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది


ఎంఆర్ టీకా కార్యక్రమం పరిశీలిస్తున్న బచ్చు

గోదాదేవికి విశేష పూజలు

దివాన్‌చెరువు: దివాన్‌చెరువుసమీపంలో గల ఆగమా శ్రమంలో కొలువై ఉన్న అమ్మవార్లు గోదాదేవి, లక్ష్మీదేవి, కాశీవిశాలాక్షి, అన్నపూర్ణాదేవిలకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో మూడవ శుక్రవారం సందర్భంగా గోదాదేవి అమ్మవారికి విష్వక్సేనపూజ, మండపారాధన, అభిషేకం అనంతరం అలంకరణ కార్యక్రమాలు ఆలయ అర్చకులు రొంపిచర్ల సత్య శ్రీనివాసాచార్యులు బ్రహ్మత్వంలో జరిగాయి.

లక్ష్మీదేవికి, కాశీ విశాలక్షి, అన్నపూర్ణమ్మ అమ్మవార్లకు విశేష పూజలు, అష్టోత్తర శతనామావళితో కుంకుమార్చనలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

19వ డివిజన్‌లో

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు



తుప్పు పట్టి ధ్వంసమైన సపోర్టింగ్ స్తంభం

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): ప్రమాదం పొంచి ఉండి బెంబేలెత్తుతున్నా విద్యుత్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నారని 19వ డివిజన్‌లోని ప్రజలు అంటున్నారు. ఈ డివిజన్‌లో పదికిపైగా ఇనుప కరెంటు స్తంభాలు ప్రమాదకర రీతిలో ఉన్నాయి. కళ్యాణ మండపంవద్ద మూడునెలల క్రితం ఇనుప స్తంభం మార్చుచేస్తూ సిమెంట్ స్తంభం వేశారు. ఇనుప స్తంభం మాత్రం అలాగే ఉంచేశారు. ప్రస్తుతానికి రెండింటికీ విద్యుత్ సరఫరా ఉంది. ఇనుప స్తంభం మొదట్లో తుప్పు పట్టిపోవడంతో నివాసాల వైపుగా ఒరిగిపోయింది. ఇది ప్రమాదభరితంగా ఉండడంతో నూతనంగా వేసిన సిమ్మెంట్ స్తంభానికి స్థానికులు తాడు తో కట్టారు. ఈదురుగాలులు, వర్షాలు వచ్చినప్పుడు అక్కడి నివాసితులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎప్పుడు కరెంటు స్తంభం ఇళ్ళపై పడుతుందో తెలియని దుస్థితి. మూడు నెలలుగా ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ విద్యుత్‌శాఖ సిబ్బందికి కానరావడం లేదని స్థానికులు అంటున్నారు. రైల్వేస్టేషన్ ప్రధాన రహదారి కన్యమాంబ గుడి జంక్షన్ వద్ద ఇనుప సపోర్టింగ్ స్తంభం మొదట్లో తుప్పుపట్టి దాదాపుగా విరిగిపోయేలా ఉంది. ఇక్కడే ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఉంది. ఈ సపోర్టింగ్ స్తంభం డ్రెయిన్‌లో ఉండడంతో పెద్ద ప్రవాహానికి పడిపోయే అవకాశం లేకపోలేదు. పోస్టాఫీస్ వీధిలో డ్రెయిన్‌లోనే కరెంటు స్తంభాలు ఉన్నాయి. చిన్న డ్రెయిన్‌లు కావడంతో మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి ఆ మురుగునీరంతా రోడ్లపైనే ఉంటుంది. ఇవన్నీ విద్యుత్ సరఫరా కలిగిన ఇనుప స్తంభాలు, వాటికిగాని నేరుగా విద్యుత్ సరఫరా జరిగితే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి. అనపాలవారి వీధి చివర సుమారు మూడేళ్ల క్రితం చెట్టు పడిన సందర్భంలో ఇనుప కరెంటు స్తంభం అక్కడ నివాసం ఉంటున్న ఇంటికి అడ్డంగా ఆర్చిలా వంగిపోయింది. ఏళ్ల గడుస్తున్నా ఇది అలాగే ఉంది. దీంతో ఆ ఇంట్లో వాళ్ల తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ డివిజన్‌లో ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో అస్తవ్యస్తంగా ఉన్న ఇనుప కరెంటు స్తంభాలు దాదాపు ప్రతి వీధిలో దర్శనమిస్తున్నాయి.

- మూడు నెలలుగా తాడు కట్టారు
- ఈదురుగాలులకు బెంబేలెత్తుతున్న స్థానికులు
- తుప్పు పట్టి, డ్రెయిన్‌లో అడ్డంగా సపోర్టింగ్ స్తంభాలు
- అధికారుల్లో స్పందన లేదు : కార్పొరేటర్



ఇంటికి అడ్డంగా వంగిన విద్యుత్ స్తంభం

మేమే తాడు కట్టాం



ఇనుప కరెంట్ స్తంభానికి సపోర్టింగ్‌గా తాడు కట్టి మూడు నెలలవుతుంది. ఈ స్తంభం ఇళ్ల వైపుగా ఒరిగిపోవడంతో వర్షాలు, ఈదురుగాలులకు కంటిపై కును కు ఉండడం లేదు. పిల్లలతో మరీ భయంగా ఉంటుం ది. ఈ సమస్యను అధికారులు త్వరగా పరిష్కరించాలి.

-ఈదరాడ సాయిలక్ష్మి, స్థానికురాలు

విద్యుత్ అధికారులలో స్పందన లేదు

డివిజన్‌లో ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాలను తొలగించాలని పలుమార్లు విద్యుత్ అధికారులకు చెప్పాం. అయినా వీటిని తొలగించడంలేదు. వీటికి విద్యుత్ సరఫరా జరిగితే ప్రమాదం ఊహించని రీతి లో ఉంటుంది. కాబట్టి ముందస్తు జాగ్రత్త తీసుకోవలసిన అవసరం ఉంది. ఇప్పటికైనా తుప్పు పట్టిన, డ్రెయిన్‌లలో ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలను తొలగించాలి.

-గొందేశి మాధవీలత, 19వ డివిజన్ కార్పొరేటర్

చర్యలు చేపడతాం

ప్రమాదకరంగా ఉన్న స్తంభాల విషయంలో తనిఖీ చేసి అవసరమైతే తొలగిస్తాం. తుప్పు పట్టిన వాటిని మార్పు చేయడంతోపాటు డ్రెయిన్‌లో ఉన్న వాటిని కూడా మార్చడానికి ప్రయత్నిస్తాం. వీటన్నింటిపై మా పై అధికారులకు నివేదిక సమర్పించి వారి ఆదేశాలకు అనుగుణంగా త్వరితగతిన చర్యలు చేపడతాం.

-మదర్‌షా, ట్రాన్స్‌కో ఏఈ, డీ-3 సెక్షన్



తాడుతో కట్టిన విద్యుత్ స్తంభం

'గిరిజనులకు పాస్ పుస్తకాలివ్వాలి'

గోకవరం: మండల శివారు గిరిజన గ్రామమైన భూపతిపాలెంలో కొండపోడు వ్యవసాయం చేసుకుని జీవిస్తున్న గిరిజనులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని కోరుతూ జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామస్తులు సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ కార్యదర్శి బుగతా బంగార్రావు ఆధ్వర్యంలో శుక్రవారం రెవెన్యూ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఆందోళనకారులు పంచాయతీ కార్యాలయం నుంచి ప్రదర్శనగా రెవెన్యూ కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం గంటసేపు ధర్నా చేపట్టారు. గోవిందపురానికి చెందిన 200మంది గిరిజనులు తమ సమీప గ్రామమైన భూపతిపాలెంలో కొండ పోరంబోకు భూమిని శుభ్రంచేసుకుని ఐదేళ్ల నుంచి సాగుచేసుకుంటున్నారు. వీరిలో 150 మందికి పట్టాదారుపాస్ పుస్తకాలు మంజూరు చేయాలని అధికారుల చుట్టూ అనేక పర్యాయాలు తిరుగుతున్నా ఫలితం కనిపించకపోవడంతో తాము ఆందోళన చేపట్టాల్సి వచ్చిందన్నారు. కావున ఉన్నతాధికారులు స్పందించి కొండపోడు భూమిని సాగు చేసుకుంటున్న గిరిజనులకు తక్షణం పట్టాదారుపాస్ పుస్తకాలు మంజూరుచేయాలని డిమాండ్ చేశారు.

● సినిమా గైడ్

సీతానగరం:

గీతా బాలాజీ :	నక్షత్రం
రామదుర్గ :	పటేల్ సార్

కోరుకొండ:

రామకృష్ణ :	శమంతకమణి

'పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించండి'



తల్లిదండ్రుల సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ నొక్కి అప్పారావు

కోరుకొండ: సర్పంచ్ అప్పారావు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని, గ్రామంలోని 5 సంవత్సరాలు నిండిన బాలబాలికలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సర్పంచ్ నొక్కి అప్పారావు కోరారు. కోరుకొండ మండలం నరసాపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాల తల్లిదండ్రుల సమావేశం శుక్రవారం మధ్యాహ్నం హెచ్.షేక్‌సాయిబాబ్జీ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సాయిబాబ్జీ మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం నుంచి విద్యార్థుల మధ్యాహ్న భోజనంలో విధిగా వారానికి 3కోడిగుడ్లు అందిస్తున్నామన్నారు. ఈనెల 1వ తేదీ నుంచి ప్రభుత్వమే పాఠశాలలకు కోడిగుడ్లను సరఫరా చేస్తుందన్నారు. అదేవిధంగా 9నెలలనుంచి 15 సంవత్సరాలలోపు విద్యార్థినీ విద్యార్థులందరికీ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్య సిబ్బంది త్వరలో టీకా మందు వేస్తారన్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలోగాని, విద్యా విషయాల్లోగాని విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలని తల్లిదండ్రులకు సూచించారు. తల్లిదండ్రులకు ఇబ్బంది లేకుండా పాఠశాలలో జరిగే ఉత్సవాలు సందర్భంగా పిలిచి అదే సందర్భంలో తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పుడు బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయుల అభినంద న సభ సందర్భంగా తల్లిదండ్రులను పిలిచి రెండు కార్యక్రమాలు కలిసి వచ్చే విధంగా తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు హాజరైన తల్లిదండ్రులచేత తెల్లకాగితాలపై సంతకాలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాయపాటి సత్తిబాబు, విద్యాకమిటీ చైర్మన్ రాయుడు శ్రీని వాస్, జన్మభూమి కమిటీ సభ్యుడు కట్టా సత్తిబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు పీతా శ్రీనివాస్, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'పరిపూర్ణ మాస్టార్ సేవలు ఆదర్శప్రాయం



పరిపూర్ణ మాస్టార్‌ను సత్కరిస్తున్న దృశ్యం

కోరుకొండ: కోరుకొండ మండలం నరసాపురం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో గత 8సంవత్సరాల నుంచి ఎం.వి. పరిపూర్ణ మాస్టారు సేవలు అదర్శప్రాయమని గ్రామ సర్పంచ్ నొక్కి అప్పారావు, ఎంపీటీసీ రాయపాటి సత్యనారాయణ కొనియాడారు. నరసాపురం ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై రాజమహేంద్రవరం రూరల్ మండలం కోలమూరు పాఠశాలకు బదిలీపై వెళ్లిన ఎం.వి.పరిపూర్ణ మాస్టార్‌ను శుక్రవారం నరసాపురం ఆదర్శప్రాథమిక విద్యాకమిటీ ఆధ్వర్యంలో గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. అంకితభావంతో పనిచేసే గురువులను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎప్పటికీ గుర్తు పెట్టుకుంటారని సమావేశంలో పాల్గొన్న వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరిపూర్ణ మాస్టార్ మాట్లాడుతూ గ్రామస్థులు తనపై చూపించిన ప్రేమానురాగాలను ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ రాయుడు శ్రీను, జన్మభూమికమిటీ సభ్యుడు కె.సత్తిబాబు, టీడీపీ నాయకులు దుర్గారావు, శ్రీను, ప్రసాదు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అపస్మారకస్థితిలో ఉన్న మహిళ ఆస్పత్రికి తరలింపు

రాజమహేంద్రవరం సిటీ: పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు నుంచి శుక్రవారం రాజమహేంద్రవరం చేరుకున్న ఆర్టీసీ బస్సులో అపస్మారకస్థితిలో ఉన్న ఒక మహిళను డ్రైవరు, కండక్టరు గుర్తించి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆమె వద్దనున్న సెల్‌ఫోన్ ఆధారంగా రాజమహేంద్రవరంలో బాస్కర్‌నగర్‌కు చెందిన జి.శ్యామ్‌సంజయ్ పోదరిగా గుర్తించారు. ప్రభుత్వాస్పత్రిలో ఆమె చికిత్స పొందుతోంది. నిద్రమాత్రలు మింగడంవల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లుగా వైద్యులు చెబుతున్నారు. ఈ మేరకు పోలీసులు ఆమెకుటుంబసభ్యులకు సమాచారం అందించారు.

రైతుబజార్లను సందర్శించిన ఏఎంసీ చైర్మన్ తనకాల

రాజమహేంద్రవరం అర్బన్: నగరంలోని రైతుబజార్లను రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు, కమిటీ వైస్‌చైర్మన్ శ్రీనివాసరావు, డైరెక్టర్లు శుక్రవారం సందర్శించారు. రైతుబజార్లలో రైతులకు సంబంధించిన వివరాలతోపాటు అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాలకమండలి నియామకం జరిగిన తర్వాత ఏఎంసీ చైర్మన్‌తోపాటు డైరెక్టర్లు రైతుబజార్లను సందర్శించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా చైర్మన్ నాగేశ్వరరావు తనతోపాటు వచ్చిన రైతుబజార్ల ప్రత్యేకాధికారి బి.రామచంద్రరావు, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎస్ఆర్‌జీ చౌదరిలను అడిగి పలు విషయాలు తెలుసుకున్నారు. రైతుబజార్లలో ఎంతమంది రైతులు ఉన్నారు, కూరగాయలు ఎక్కడి నుంచి తెస్తున్నారు, పంటలు సాగు చేసే రైతులు ఎంతమంది ఉన్నారు తదితర వివరాలపై ఆరా తీశారు. రైతులు నేరుగా ప్రజల ఇంటికే వెళ్లి కూరగాయలు విక్రయించే ఫామ్‌టు హోమ్‌గురించి వివరాలు తెలుసుకున్నారు. కాగా, శంభూనగర్ రైతుబజార్ అభివృద్ధిలో ఇటీవల కొత్తగా నిర్మించిన పైకప్పు పనులు ఇంకా పూర్తికాలేదు. వర్షపునీరు పోయేందుకు దోనెలు నిర్మించాల్సి ఉంది. శుక్రవారం మధ్యాహ్నం కురిసిన వర్షంతో రైతుబజార్‌లోకి వర్షపునీరు కురియడంతో ప్రజలు చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. పనుల కోసం ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించామని, అనుమతి రావాల్సి ఉందని ప్రత్యేకాధికారి రామచంద్రరావు వివరించారు. వీఎల్‌పురం రైతుబజార్ పరిస్థితిని తెలుసుకున్నారు. ఆర్ట్సు కళాశాల వద్ద డ్వాక్రా షాపుల మహిళలు పూలబొకేలతో చైర్మన్‌కు స్వాగతం పలికారు. కొందరు వినియోగదారులు, పింఛనుదారులు తమ సమస్యలు చెప్పుకున్నారు. రైతుబజార్ల ఎస్టేట్ అధికారులు, రైతులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.


రైతుబజార్లను పరిశీలిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు

‘ప్రైవేట్ విద్యాసంస్థల్లోని దోపిడీలను అరికట్టాలి’

రాజమహేంద్రవరం సిటీ: ప్రైవేట్ విద్యాసంస్థల్లో అరకొర సదుపాయాలు కల్పించడం, లక్షలాది రూపాయలను ఫీజుల రూపంలో దోపిడీ చేయడం వంటి వాటిని అరికట్టాలని మాలమహానాడు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరం ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో చదువుతున్న వెనుకబడిన, దళిత, గిరిజన విద్యార్థులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అనేక ప్రైవేట్ కళాశాలలు పుట్టగొడుగుల్లా వెలశాయని, నిబంధనలను తుంగలోకి తొక్కి సొసైటీల ముసుగులో లక్షల ఫీజులు గుంజుతున్నాయన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజులు కట్టించుకోవడం, సెలవు దినాలు పాటించడం, సదుపాయాలు కల్పించడం, నిబంధనలకు ప్రకారం విద్యాబోధన చేయడం వంటివి పాటించడం లేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 25శాతం సీట్లు కల్పించాలని, అది కూడా లేదని అన్నారు. ఈ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థలకు పెట్టిన నిబంధనలు అవి పాటిస్తున్నవీ, లేనివీ విద్యాశాఖ ద్వారా శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొల్లాపు వేణు, నన్నేటి పుష్పరాజ్, ఎం.నగేష్‌బాబు, దారా సురేష్, జి.మణిరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్

శ్రీ టెక్నాలజీ సంస్థకు జాతీయస్థాయి అవార్డు

రాజమహేంద్రవరం అర్బన్: దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల యోజన, ప్రధాన మంత్రి కౌసల వికాసయోజన పథకం ద్వారా నగరంలో నడుపుతున్న శ్రీటెక్నాలజీ సంస్థకు జాతీయ పురస్కారం లభించింది. ఈ నెల 9న న్యూఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి స్కిల్ డెవలప్‌మెంట్ వర్కుషాపులో వివిధ రాష్ట్రాలకు చెందిన శిక్షణాసంస్థలు పాల్గొన్నాయి. పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభకనబర్చిన శ్రీటెక్నాలజీసంస్థకు గోల్డ కేటగిరీ అవార్డును అందజేశారు. కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్‌శాఖ మంత్రి రాజీవ్ ప్రతాప్ రూడీ సంస్థ వ్యవస్థాపకుడు ముసులూరి సునీల్‌కుమార్‌కు అవార్డుతోపాటు ప్రశంసాపత్రం అందజేసినట్టు సంస్థ రాజమహేంద్రవరం ప్రతినిధులు బి.వెంకటేశ్వరరావు, దేవకి దేవి, అరుణ్ తెలిపారు.


కేంద్రమంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న సునీల్

విద్యుత్‌షాక్‌తో వెల్డర్‌కు తీవ్రగాయాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం రూరల్ మండలం కవలగొయ్య గ్రామంలోని ఒక భవనంలో వెల్డింగ్ పనులు చేస్తున్న కార్మికుడికి విద్యుత్‌షాక్ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. నామవరానికి చెందిన చిట్టూరి వెంకటేష్ వెల్డింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనేపథ్యంలో శుక్రవారం కవలగొయ్యిలోని ఒక ఇంట్లో వెల్డింగ్ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడ్ని స్థానికులు చికిత్స నిమత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి జైలు

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి గరిమెళ్ల నరసింహారావు తీర్పునిచ్చారు. ట్రాఫిక్ పోలీసుల కథనం ప్రకారం.. ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణకుమార్ ఆధ్వర్యంలో సీఐ చింతా సూరిబాబు, బాజీలాల్ 16వ నెంబరు జాతీయ రహదారి, నగరంలో పలు ప్రాంతాల్లో శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం తాగి బైక్‌లు, ఆటోలు నడుపుతున్న 15మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.వారిని ఫస్ట్ స్పెషల్ జేఎఫ్‌సీఎం న్యాయమూర్తివద్ద హాజరుపరచగా 13మందికి రూ.రెండు వేల చొప్పున జరిమానా విధించారు. మిగిలిన ఇద్దరు గాంధీపురానికి చెందిన ఆటోడ్రైవర్ రంధి వెంకన్న ఐదురోజులు జైలు, రూ.వెయ్యి జరిమానా, ఆటోడ్రైవర్ దమ్ము దివ్య సత్య కామేశ్వరరావుకు వారంరోజుల జైలు, రూ.వెయ్యి జరిమానా విధించారు. ఈ ఇద్దరిని రిమాండ్ నిమిత్తం సెంట్రల్‌జైలుకు తరలించారు.

‘నైతిక విలువలతో కూడిన విద్యనందించాలి’


సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.విశ్వనాథ్

రాజమహేంద్రవరం అర్బన్: దేశంలో నైతిక విలువలతో కూడిన విద్యనందించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఆర్ట్సు కళాశాలలో ఏఐఎస్ఎఫ్ 81వ ఆవిర్భావ దినోత్సవం, 71వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మేధావుల మధ్య చిచ్చుపెట్టిన ఎన్‌డీఏ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో మతోన్మాదానికి అనుకూలంగా ఉండేలా ఉపకులపతులను నియమిస్తుందని, తద్వారా విద్యార్థుల మధ్య గొడవలు పెట్టడానికి దేశవ్యాప్తంగా ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. దేశంలో విద్యవైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం అఖిలభారత యువజన సమాఖ్య, అఖిల భారత విద్యార్థి సమాఖ్యల ఆధ్వర్యంలో కన్యాకుమారి నుంచి జూలై 15న లాంగ్‌మార్చ్ ప్రారంభమైందని, సెప్టెంబర్ 12న పంజాబ్ రాష్ట్రంలో హుస్సేన్‌వాలాలో భగత్‌సింగ్ స్మారక స్థూపం వద్ద లక్షమంది విద్యార్థులు, యువకులతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. బాబు వస్తే జాబు వస్తుందని చెప్పిన చంద్రబాబు ఇప్పటివరకూ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం ప్రకటించాలన్నారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా నిరుద్యోగభృతి వెంటనే ఇవ్వాలని కోరారు. అనంతరం విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించేందుకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు నగదుబహుమతులను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టూరి ప్రభాకరచౌదరి, సీపీఐ నగర కార్యదర్శి నల్లా రామారావు, ఏఐవైఎఫ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నక్కా కిషోర్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగమణి, జాన్ ప్రకాష్, డి.రాజు, నాగలక్ష్మి పాల్గొన్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

11-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	24-00
టమాట	36-00
వంకాయలు (నలుపు, గులాబి)	22-00
తెల్ల వంకాయలు	24-00
దొమ్మేరు వంకాయలు	30-00
పచ్చిమిర్చి	32-00
బెండకాయలు	20-00
కాకరకాయలు	28-00
బీరకాయలు	22-00
క్యాబేజీ	17-00
క్యారెట్	28-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	28-00
దోసకాయలు	18-00
ఆనపకాయ	10-00
పొట్లకాయ	11-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	70-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	---
చిలకడదుంపలు	24-00
పెండలం	--
కంద	22-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	26-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	44-00
బీన్స్ గింజలు	40-00
బొబ్బర్లు	28-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	52-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

● మినీ ఇంటర్వ్యూ



రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణాష్టమి

పెద్దిరాజు, ఈవో, రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయం

ప్రశ్న: ఆలయానికి దేవుడి మాన్యం ఎంత ఉంది?

గోదావరి జిల్లాల్లో 90ఎకరాలవరకు దేవుడి మాన్యం ఉంది. దాంట్లో 30ఎకరాలు అర్చకులకు, 60ఎకరాలు ఆలయానికి వస్తుంది.

ప్రశ్న: సంవత్సరాదాయం ఎంత?

ఆలయానికి సంవత్సరాదాయం రూ.15లక్షల వరకు ఉంటుంది.

ప్రశ్న: పూజల వివరాలు తెలపండి?

వైశాఖ శుద్ధ ఏకాదశి నుంచి ఐదు రోజుల పాటు స్వామివారి కల్యాణ ఉత్సవాలు నిర్వహిస్తాం. శ్రావణమాసం రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు చేస్తాం. విజయదశమి ఉత్సవాలతోపాటు విజయదశమినాడు జమ్మిపూజ నిర్వహిస్తాం. క్షీరాబ్దిద్వాదశి నాడు శేషవాహనంపై స్వామి ఊరేగింపు జరుగుతుంది. ప్రతినెల అమావాస్య ముందు బహుళ ఏకాదశి నాడుస్వామికి లక్షతులసిపూజ జరుగుతుంది. ధనుర్మాసం నెలరోజులు గోదాదేవికి తిరువీధిసేవ చేస్తాం.

● గోదావరి సిటీ

వినూత్నంగా హ్యాపీ సండే

రాజమహేంద్రవరం అర్బన్: ప్రతి ఆదివారం ఉదయం పుష్కరఘాట్‌లో నిర్వహిస్తున్న హ్యాపీ సండే ప్రతివారం వినూత్నంగా చేయడానికి కార్పొరేషన్ అధికార యంత్రాంగం రూపకల్పన చేస్తోంది. కమిషనర్ విజయరామరాజు ఆధ్వర్యంలో సాంస్కృతిక విభాగం కార్యక్రమాలను రూపొందిస్తోంది. ఇందులో భాగంగా 13న నిర్వహించే కార్యక్రమాలను కల్చరల్ టీమ్ విడుదల చేసింది. ప్రదర్శనకు 9494008652 నెంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

● సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	లై
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	లై
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	టాయిలెట్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	లై

చంద్రన్న బీమా సొమ్ము అందజేత



రాజమహేంద్రవరం సిటీ: ఏడో డివిజన్ పరిధిలో ఇటీవల మృతిచెందిన పండు కుటుంబానికి ఆ డివిజన్ కార్పొరేటర్, టీడీపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ కోరిమిల్లి విజయశేఖర్ శుక్రవారం చంద్రన్న బీమా సొమ్ము అందజేశారు. పండు తల్లి వేమగిరి లక్ష్మికి ఈ చెక్కు అందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

వైసీపీ కార్పొరేటర్లు..

ప్రధాన మంచినీటి విభాగం తనిఖీ



ప్రధాన మంచినీటి విభాగాన్ని పరిశీలిస్తున్న వైసీపీ కార్పొరేటర్లు

నిబంధనల ప్రకారం శుద్ధి జరగడం లేదు... సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్తాం

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం ప్రధాన మంచినీటి విభాగాన్ని వైసీపీ ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్పొరేటర్లు శుక్రవారం తనిఖీ చేశారు. ల్యాబ్, ఫిల్టర్ బెడ్, ట్యాంకలను పరిశీలించారు. ఈ సందర్భంగా ట్యాంకలోని నీటిని కొద్దిగా తీసి కెమిస్ట్‌తో పరీక్ష చేయించారు. వాటర్‌లో పీహెచ్ వాల్యూ 6.5 నుంచి 7 వరకు ఉండాల్సి ఉండగా 5.7, 5.8, 6గా నమోదైనట్టు గుర్తించారు. లైమ్ స్టాక్ అసలు లేదని, వాటి నిలువలు ఎందుకు పాటించడం లేదని సిబ్బందిని ప్రశ్నించారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ తాగునీటివల్ల ప్రజలకు రోగాలు వస్తాయని వారు తెలిపారు. ఫిల్టర్ బెడ్‌లో ఇసుక లేదని షర్మిలారెడ్డి తెలిపారు. ప్రధాన మంచినీటి విభాగంలో చాలా లోపాలున్నాయని, దీన్ని ప్రక్షాళన చేయకపోతే ప్రజారోగ్యం దెబ్బతింటుందని ఆమె అన్నారు. సమస్యను పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమస్య కమిషనర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. కార్యక్రమంలో వైసీపీ కార్పొరేటర్లు పిల్లి నిర్మల, బొంతా శ్రీహరి, నాయకులు రామ్ జోగ్, ఆరిఫ్, నాని తదితరులు పాల్గొన్నారు.

రాజవరం సమీపంలో పేలుడు

కోరుకొండ: కోరుకొండ మండలం కణుపూరు గ్రామ పంచాయతీ పరిధిలోని శివారు గ్రామమైన రాజవరం దుర్గమ్మగుడి సమీపంలో గురువారంరాత్రి జరిగిన పేలుడులో గుంపన వెంకటరమణ కాలికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఆయనను 108 అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి కోరుకొండ పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్ఐ ఆర్.మురళీమోహన్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కణుపూరు, రాజవరం గ్రామాల మధ్య సాగో, కర్రపెండలం దుంపతోటలు ఎక్కువగా పెంచుతారు. ఈ దుంపతోటలకు సమీప అటవీప్రాంతం నుంచి అడవి పందులు వస్తుంటాయి. నాటు బాంబులు ఇతర ప్రేలుడు పదార్థాలను పొదలచాటున అమర్చి అడవిపందులను వేటాడుతూ ఉంటారు. అడవిపంది మాంసానికి మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. దుంపతోటల ముసుగులో కణుపూరు, రాజవరం గ్రామాలకు చెందిన కొందరు వ్యక్తులు నాటుబాంబులతో, ప్రేలుడు పదార్థాలతో అడవిపందులను చంపి వాటి మాంసాన్ని రహస్యంగా అమ్ముకుని భారీగా సొమ్ములు చేసుకుంటూ ఉంటారు. ఈ నేపథ్యంలోనే రాజవరం పేలుడు జరిగింది. జగ్గంపేట మండలం గొల్లలగుండ గ్రామానికి చెందిన గుంపన వెంకటరమణ గతరాత్రి మోటారు బైక్‌పై రాజవరం మీదుగా శ్రీరంగపట్నం వస్తూ ఉండగా రాజవరం దుర్గమ్మగుడి సమీపంలో ఆగి టాయిలెట్‌కోసం ఒక రోడ్డు పక్కన ఉన్న యకలిప్టస్ తోటలోకి వెళ్లాడు. అప్పటికే అడవిపందులకోసం అమర్చిన వైరు వెంకటరమణ కాలికి తగిలింది. దాంతో పెద్దశబ్దమై అతడికి గాయాలయ్యాయి. వెంటనే చికిత్సకోసం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అటవీశాఖకు చెందిన కొందరు అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంవల్లనే ఈ ప్రాంతాల్లో అడవిపందుల వేట యథేచ్ఛగా సాగుతోంది. పోలీసులు వైరును అమర్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు తెలిసింది.

సీఎం రిలీఫ్ ఫండ్ రూ.4లక్షల50వేలు అందజేత



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధితులకు అందజేస్తున్న ఎమ్మెల్సీ ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం సిటీ: సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.4లక్షల50వేల చెక్‌లను ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు బాధితులకు అందజేశారు. స్థానిక 19వ డివిజన్‌కు చెందిన ఎలక్ట్రీషియన్ పెనుమాక గోపి ఇటీవల ఒక రైల్వే కాంట్రాక్టర్ వద్ద ఎలక్ట్రికల్ కూలీగా పనిచేస్తూ ప్రమాదవశాత్తూ కరెంట్ షాక్‌తో కుడిచెయ్యిని కోల్పోయాడు. ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్ గొందేశి మాధవీలత ఎమ్మెల్సీ ఆదిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో సీఎం సహాయనిధి నుంచి రూ.4లక్షల50వేలను మంజూరు చేయించి ఆ చెక్కును బాధితుడి కుటుంబానికి శుక్రవారం తన నివాసంలో ఎమ్మెల్సీ అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గొందేశి మాధవీలత, రెడ్డి పార్వతి, టీడీపీ యువ నాయకుడు ఆదిరెడ్డి వాసు, నాయకులు పితాని కుటుంబరావు, మేరపురెడ్డి రామకృష్ణ, తురకల నిర్మల పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం, దుప్పట్ల పంపిణీ

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో సీనియర్ న్యాయవాది ఎస్ఆర్‌కే హనుమంతరావు శుక్రవారం వృద్ధులకు అన్నదానం చేసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన 86వ పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లి ధనుంజయ ముఖ్యఅతిథిగా హాజరై ఎస్ఆర్‌కే హనుమంతరావు సేవలను అభినందించారు. కార్యక్రమంలో న్యాయవాది పి.శారద, స్వర్ణాంధ్ర నిర్వాహకులు గుబ్బల రాంబాబు, సిపిరెడ్డి, పద్మకేసరి, సత్యకుమార్, నాగేంద్రబాబు, సత్యనారాయణ పాల్గొన్నారు.



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

యాంటీ ర్యాగింగ్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

రాజమహేంద్రవరం సిటీ: ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మరుకుర్తి దుర్గాయాదవ్ ఆధ్వర్యంలో ఎస్‌కేవీటీ డిగ్రీకళాశాలలో శుక్రవారం యాంటీ ఈవ్‌టీజింగ్ ర్యాగింగ్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ నాయుడు, టీడీపీ నాయకుడు ఆదిరెడ్డి వాసు ముఖ్యఅతిథులు గా హాజరయ్యారు. చెడు వ్యసనాలవల్ల విద్యార్థుల భవిష్యత్ పాడవుతుందని, విద్యార్థులంతా ఐక్యంగా ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్‌లను తరిమికొట్టాలని వారు పిలుపునిచ్చారు. దుర్గాయాదవ్ మాట్లాడుతూ ప్రతి కళాశాలలోను ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ నియంత్రణకు అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి విద్యార్థులను చైతన్యవంతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం నగర అధ్యక్షుడు కొల్లి దీపు జిల్లా అధికార ప్రతినిధి కొప్పాడి తమ్మాజీ, ప్రధాన కార్యదర్శి గాడి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు అనీల్, రాజు పాల్గొన్నారు.

మహాత్మా స్కూల్‌లో 344మందికి ఎంఆర్‌వ్యాక్సిన్

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండలం హుక్కుంపేటలోని మహాత్మాస్కూల్‌లో ఎంఆర్‌వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. దీనికి టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు మార్ని వాసుదేవరావు, మాజీ సర్పంచ్ బొప్పన నాగేశ్వరావు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. స్కూల్‌లోని 344మంది పిల్లలకు ఎంఆర్‌వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో జన్మభూమి కమిటీసభ్యులు, మార్ని దొరబ్బాయి, కనికిరెడ్డి దుర్గాప్రసాద్, మహాత్మాస్కూల్ కరస్పాండెంట్ అత్తిలి ఈశ్వర్, ప్రిన్సిపాల్ బాగ్యజ్యోతి పాల్గొన్నారు.



ఎంఆర్ వ్యాక్సినేషన్‌కు వచ్చిన మార్ని వాసుదేవరావును స్వాగతిస్తున్న దృశ్యం

'యువ ఇంజనీర్లు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి'

రాజానగరం: ప్రస్తుత పోటీ ప్రపంచంలో యువ ఇంజనీర్లు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని ప్రఖ్యాత బహుళజాతి సంస్థ జి.టి.కనెక్ట్ ఇండియా ప్రైవేట్ సీనియర్ హెచ్ఆర్ కోయల్ చక్రబోర్తి పిలుపునిచ్చారు. గోదావరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (గైట్) కళాశాలలో 17వ హెచ్ఆర్ స్టూడెంట్ సమ్మిట్ శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గైట్ మేనేజింగ్ డైరెక్టర్ కె.శశికిరణ్ వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు పొందడం డిగ్రీలు, బయోడేటాలపై ఆధారపడి లేదన్నారు. సాంకేతిక అభివృద్ధి చెందిన ప్రస్తుత నేపథ్యంలో ఆన్‌లైన్‌లో కూడా సబ్జెక్ట్ నేర్చుకోవచ్చని చెప్పారు. జి.టి.కనెక్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అసోసియేట్ మేనేజర్ కె.కృష్ణ చైతన్య మాట్లాడుతూ యువ ఇంజనీర్లకు సృజనాత్మకతతోపాటు కార్యదీక్ష అవసరమన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ ట్రేడ్ మేనేజ్‌మెంట్ గురించి వివరించారు. చైతన్య గ్రూపు అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ టి.వి.రావు మాట్లాడుతూ ఆంగ్లభాషను అనర్గళంగా మాట్లాడే ఇంజనీర్లను పరిశ్రమలు కోరుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు.

అపస్మారకస్థితిలో ఉన్న మహిళ ఆస్పత్రికి తరలింపు

రాజమహేంద్రవరం సిటీ: పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు నుంచి శుక్రవారం రాజమహేంద్రవరం చేరుకున్న ఆర్టీసీ బస్సులో అపస్మారకస్థితిలో ఉన్న ఒక మహిళను డ్రైవరు, కండక్టరు గుర్తించి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆమె వద్దనున్న సెల్‌ఫోన్ ఆధారంగా రాజమహేంద్రవరంలో భాస్కర్‌నగర్‌కు చెందిన జి.శ్యామ్‌సంజయ్ సోదరిగా గుర్తించారు. ప్రభుత్వాస్పత్రిలో ఆమె చికిత్స పొందుతోంది. నిద్రమాత్రలు మింగడంవల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లుగా వైద్యులు చెబుతున్నారు. ఈ మేరకు పోలీసులు ఆమెకుటుంబసభ్యులకు సమాచారం అందించారు.

● మినీ ఇంటర్వ్యూ



రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణాష్టమి

పెద్దిరాజు, ఈవో, రుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయం

ప్రశ్న: ఆలయానికి దేవుడి మాన్యం ఎంత ఉంది?

గోదావరి జిల్లాల్లో 90ఎకరాలవరకు దేవుడి మాన్యం ఉంది. దాంట్లో 30ఎకరాలు అర్చకులకు, 60ఎకరాలు ఆలయానికి వస్తుంది.

ప్రశ్న: సంవత్సరాదాయం ఎంత?

ఆలయానికి సంవత్సరాదాయం రూ.15లక్షల వరకు ఉంటుంది.

ప్రశ్న: పూజల వివరాలు తెలపండి?

వైశాఖ శుద్ధ ఏకాదశి నుంచి ఐదు రోజుల పాటు స్వామివారి కల్యాణ ఉత్సవాలు నిర్వహిస్తాం. శ్రావణమాసం రోహిణి నక్షత్రంలో శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు చేస్తాం. విజయదశమి ఉత్సవాలతోపాటు విజయదశమినాడు జమ్మిపూజ నిర్వహిస్తాం. క్షీరాబ్ధిద్వాదశి నాడు శేషవాహనంపై స్వామి ఊరేగింపు జరుగుతుంది. ప్రతినెల అమావాస్య ముందు బహుళ ఏకాదశి నాడుస్వామికి లక్షతులసిపూజ జరుగుతుంది. ధనుర్మాసం నెలరోజులు గోదాదేవికి తిరువీధిసేవ చేస్తాం.

● గోదావరి సిటీ

వినూత్నంగా హ్యాపీ సండే

రాజమహేంద్రవరం అర్బన్: ప్రతి ఆదివారం ఉదయం పుష్కరఘాట్‌లో నిర్వహిస్తున్న హ్యాపీ సండే ప్రతివారం వినూత్నంగా చేయడానికి కార్పొరేషన్ అధికార యంత్రాంగం రూపకల్పన చేస్తోంది. కమిషనర్ విజయరామరాజు ఆధ్వర్యంలో సాంస్కృతిక విభాగం కార్యక్రమాలను రూపొందిస్తోంది. ఇందులో భాగంగా 13న నిర్వహించే కార్యక్రమాలను కల్చరల్ టీమ్ విడుదల చేసింది. ప్రదర్శనకు 9494008652 నెంబరులో సంప్రదించవచ్చని తెలిపారు.

● సినిమా గైడ్

అశోక	నేనే రాజు నేనే మంత్రి
స్వామి	జయజానకి నాయక
గీతా అప్సర	జయజానకి నాయక
కుమారి	ఫిదా
నాగదేవి	లై
శ్రీ శివజ్యోతి	జయజానకి నాయక..
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	లై
మేనక	నిన్ను కోరి
అనూశ్రీ(సాయికృష్ణ)	లై
సూర్యప్యాలెస్	నేనే రాజు నేనే మంత్రి
సూర్యమినీ	టాయిలెట్
శ్యామల	నేనే రాజు నేనే మంత్రి
రాజా	లై

రైతుబజార్లను సందర్శించిన ఏఎంసీ చైర్మన్ తనకాల

రాజమహేంద్రవరం అర్బన్: నగరంలోని రైతుబజార్లను రాజమహేంద్రవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు, కమిటీ వైస్‌చైర్మన్ శ్రీనివాసరావు, డైరెక్టర్లు శుక్రవారం సందర్శించారు. రైతుబజార్లలో రైతులకు సంబంధించిన వివరాలతోపాటు అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాలకమండలి నియామకం జరిగిన తర్వాత ఏఎంసీ చైర్మన్‌తోపాటు డైరెక్టర్లు రైతుబజార్లను సందర్శించడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా చైర్మన్ నాగేశ్వరరావు తనతోపాటు వచ్చిన రైతుబజార్ల ప్రత్యేకాధికారి బి.రామచంద్రరావు, మార్కెట్ కమిటీ కార్యదర్శి ఎన్‌ఆర్‌జీ చౌదరిలను అడిగి పలు విషయాలు తెలుసుకున్నారు. రైతుబజార్లలో ఎంతమంది రైతులు ఉన్నారు, కూరగాయలు ఎక్కడి నుంచి తెస్తున్నారు, పంటలు సాగు చేసే రైతులు ఎంతమంది ఉన్నారు తదితర వివరాలపై ఆరా తీశారు. రైతులు నేరుగా ప్రజల ఇంటికే వెళ్లి కూరగాయలు విక్రయించే ఫామ్‌టు హోమ్‌గురించి వివరాలు తెలుసుకున్నారు. కాగా, శంభూనగర్ రైతుబజార్ అభివృద్ధిలో ఇటీవల కొత్తగా నిర్మించిన పైకప్పు పనులు ఇంకా పూర్తికాలేదు. వర్షపునీరు పోయేందుకు దోనెలు నిర్మించాల్సి ఉంది. శుక్రవారం మధ్యాహ్నం కురిసిన వర్షంతో రైతుబజార్‌లోకి వర్షపునీరు కురియడంతో ప్రజలు చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. పనుల కోసం ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపించామని, అనుమతి రావాల్సి ఉందని ప్రత్యేకాధికారి రామచంద్రరావు వివరించారు. వీఎల్‌పురం రైతుబజార్ పరిస్థితిని తెలుసుకున్నారు. ఆర్ట్సు కళాశాల వద్ద డ్వాక్రా షాపుల మహిళలు పూలబొకేలతో చైర్మన్‌కు స్వాగతం పలికారు. కొందరు వినియోగదారులు, పింఛనుదారులు తమ సమస్యలు చెప్పుకున్నారు. రైతుబజార్ల ఎస్టేట్ అధికారులు, రైతులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



రైతుబజార్లను పరిశీలిస్తున్న వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు

'ప్రైవేట్ విద్యాసంస్థల్లోని దోపిడీలను అరికట్టాలి'

రాజమహేంద్రవరం సిటీ: ప్రైవేట్ విద్యాసంస్థల్లో అరకొర సదుపాయాలు కల్పించడం, లక్షలాది రూపాయలను ఫీజుల రూపంలో దోపిడీ చేయడం వంటి వాటిని అరికట్టాలని మాలమహానాడు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్ డిమాండ్ చేశారు. రాజమహేంద్రవరం ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ప్రైవేట్ విద్యాసంస్థలో చదువుతున్న వెనుకబడిన, దళిత, గిరిజన విద్యార్థులతో శుక్రవారం ఆయన సమావేశమయ్యారు. ఈసందర్భంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అనేక ప్రైవేట్ కళాశాలలు పుట్టగొడుగుల్లా వెలశాయని, నిబంధనలను తుంగలోకి తొక్కి సొసైటీల ముసుగులో లక్షల ఫీజులు గుంజుతున్నాయన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజులు కట్టించుకోవడం, సెలవు దినాలు పాటించడం, సదుపాయాలు కల్పించడం, నిబంధనలకు ప్రకారం విద్యాబోధన చేయడం వంటివి పాటించడం లేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు 25శాతం సీట్లు కల్పించాలని, అది కూడా లేదని అన్నారు. ఈ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. ప్రభుత్వం ప్రైవేట్ విద్యాసంస్థలకు పెట్టిన నిబంధనలు అవి పాటిస్తున్నవీ, లేనివీ విద్యాశాఖ ద్వారా శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కొల్లాపు వేణు, నన్నేటి పుష్పరాజ్, ఎం.నగేష్‌బాబు, దారా సురేష్, జి.మణిరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేష్

శ్రీ టెక్నాలజీ సంస్థకు జాతీయస్థాయి అవార్డు

రాజమహేంద్రవరం అర్బన్: దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల యోజన, ప్రధాన మంత్రి కౌసల వికాసయోజన పథకం ద్వారా నగరంలో నడుపుతున్న శ్రీటెక్నాలజీ సంస్థకు జాతీయ పురస్కారం లభించింది. ఈ నెల 9న న్యూఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి స్కిల్ డెవలప్‌మెంట్ వర్కుషాపులో వివిధ రాష్ట్రాలకు చెందిన శిక్షణాసంస్థలు పాల్గొన్నాయి. పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభకనబర్చిన శ్రీటెక్నాలజీసంస్థకు గోల్డు కేటగిరీ అవార్డును అందజేశారు. కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్‌శాఖ మంత్రి రాజీవ్ ప్రతాప్ రూఢీ సంస్థ వ్యవస్థాపకుడు ముసులూరి సునీల్‌కుమార్‌కు అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందజేసినట్టు సంస్థ రాజమహేంద్రవరం ప్రతినిధులు బి.వెంకటేశ్వరరావు, దేవకి దేవి, అరుణ్ తెలిపారు.



కేంద్రమంత్రి నుంచి అవార్డు అందుకుంటున్న సునీల్

విద్యుత్‌షాక్‌తో వెల్డర్‌కు తీవ్రగాయాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం రూరల్ మండలం కవలగొయ్య గ్రామంలోని ఒక భవనంలో వెల్డింగ్ పనులు చేస్తున్న కార్మికుడికి విద్యుత్‌షాక్ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. నామవరానికి చెందిన చిట్టూరి వెంకటేష్ వెల్డింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనేపథ్యంలో శుక్రవారం కవలగొయ్యిలోని ఒక ఇంట్లో వెల్డింగ్ పనులు చేస్తుండగా విద్యుత్ షాక్ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడ్ని స్థానికులు చికిత్స నిమత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బొమ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి జైలు

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో మద్యం తాగి వాహనం నడిపిన ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి గరిమెళ్ల నరసింహారావు తీర్పునిచ్చారు. ట్రాఫిక్ పోలీస్‌ల కథనం ప్రకారం.. ట్రాఫిక్ డీఎస్పీ వైవీ రమణకుమార్ ఆధ్వర్యంలో సీఐ చింతా సూరిబాబు, బాజీలాల్ 16వ నెంబరు జాతీయ రహదారి, నగరంలో పలు ప్రాంతాల్లో శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మద్యం తాగి బైక్‌లు, ఆటోలు నడుపుతున్న 15మందిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు.వారిని ఫస్ట్ స్పెషల్ జేఎస్‌సీఎం న్యాయమూర్తివద్ద హాజరుపరచగా 13మందికి రూ.రెండు వేల చొప్పున జరిమానా విధించారు. మిగిలిన ఇద్దరు గాంధీపురానికి చెందిన ఆటోడ్రైవర్ రంధి వెంకన్న ఐదురోజులు జైలు, రూ.వెయ్యి జరిమానా, ఆటోడ్రైవర్ దమ్ము దివ్య సత్య కామేశ్వరరావుకు వారంరోజుల జైలు, రూ.వెయ్యి జరిమానా విధించారు. ఈ ఇద్దరిని రిమాండ్ నిమిత్తం సెంట్రల్‌జైల్‌కు తరలించారు.

'నైతిక విలువలతో కూడిన విద్యనందించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.విశ్వనాథ్

రాజమహేంద్రవరం అర్బన్: దేశంలో నైతిక విలువలతో కూడిన విద్యనందించాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఆర్ట్సు కళాశాలలో ఏఐఎస్‌ఎఫ్ 81వ ఆవిర్భావ దినోత్సవం, 71వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మేధావుల మధ్య చిచ్చుపెట్టిన ఎన్‌డీఏ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల్లో మతోన్మాదానికి అనుకూలంగా ఉండేలా ఉపకులపతులను నియమిస్తుందని, తద్వారా విద్యార్థుల మధ్య గొడవలు పెట్టడానికి దేశవ్యాప్తంగా ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. దేశంలో విద్య,వైద్యం, ఉపాధి హక్కుల సాధన కోసం అఖిలభారత యువజన సమాఖ్య, అఖిల భారత విద్యార్థి సమాఖ్యల ఆధ్వర్యంలో కన్యాకుమారి నుంచి జూలై 15న లాంగ్‌మార్చ్ ప్రారంభమైందని, సెప్టెంబర్ 12న పంజాబ్ రాష్ట్రంలో హుస్సేన్‌వాలాలో భగత్‌సింగ్ స్మారక స్థూపం వద్ద లక్షమంది విద్యార్థులు, యువకులతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని పెంపొందించుకోవాలని కోరారు. బాబు వస్తే జాబు వస్తుందని చెప్పిన చంద్రబాబు ఇప్పటివరకూ ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో శ్వేతపత్రం ప్రకటించాలన్నారు. చంద్రబాబుకు చిత్తశుద్ధి ఉంటే ఇప్పటికైనా నిరుద్యోగభృతి వెంటనే ఇవ్వాలని కోరారు. అనంతరం విద్యార్థుల్లో దేశభక్తి పెంపొందించేందుకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు నగదుబహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిట్టూరి ప్రభాకరచౌదరి, సీపీఐ నగర కార్యదర్శి నల్లా రామారావు, ఏఐవైఎఫ్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి నక్కా కిషోర్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నాగమణి, జాన్ ప్రకాష్, డి.రాజు, నాగలక్ష్మి పాల్గొన్నారు.

రైతు బజార్లలో కూరగాయల ధరలు

11-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	24-00
టమాట	36-00
వంకాయలు (నలుపు, గులాబి)	22-00
తెల్ల వంకాయలు	24-00
దొమ్మేరు వంకాయలు	30-00
పచ్చిమిర్చి	32-00
బెండకాయలు	20-00
కాకరకాయలు	28-00
బీరకాయలు	22-00
క్యాబేజీ	17-00
క్యారెట్	28-00
దొండకాయలు	20-00
బంగాళాదుంపలు	11-00
గోరుచిక్కుడు	28-00
దోసకాయలు	18-00
ఆనబకాయ	10-00
పొట్లకాయి	11-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	70-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	---
చిలకడదుంపలు	24-00
పెండలం	--
కంద	22-00
ములక్కాడ	5-00
బీట్‌రూట్	26-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	44-00
బీన్స్ గింజలు	40-00
బొబ్బర్లు	28-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	52-00
కొత్తిమీర కట్ట (హైబ్రిడ్)	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

ఆంధ్రజ్యోతి

రాజోలు

5

శనివారం 12/ 8/ 2017

రాజోలు | మలికిపురం | సఖినేటిపల్లి | అంతర్వేది

మలికిపురంలో వనం-మనం

మలికిపురం: ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకంపట్ల జాగ్రత్త వహించాలని విశ్వేశ్వరాయపురం, లక్కవరం సర్పంచ్‌లు చెల్లుబోయిన పెద్దిరాజు, మంగెన అలివేలు మంగతాయారులు అన్నారు. వనం-మనంలో భాగంగా మలికిపురం ఎంవీఎన్‌జేఎస్ అండ్ ఆర్‌వీఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మంగెన భూదేవి మాట్లాడుతూ మానవుని మనుగడ మొక్కలపైనే ఆధారపడి ఉందన్నారు. నాటిన మొక్కలను ప్రత్యేక శ్రద్ధతో పెంచినప్పుడే భావితరాలకు ఉపయోగమన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎంవీ సత్యనారాయణమూర్తి, ఎస్.ప్రభాకర్, ఎన్.రమేష్‌బాబు, కేవీహెచ్ విజయ్ కుమార్, మంగెన నాని తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం ఇవ్వకపోవడంపై రైతుల ఆందోళన



కేశవదాసుపాలెంలో రైతుల తరపున మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

అంతర్వేది: సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెంలో ఓఎన్‌జీసీ పైపులైన్లు వేసి ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదని రైతులు శుక్రవారం ఆందోళన చేపట్టారు. కేశనపల్లి వెస్ట్ నుంచి మోరి జీసీఎస్ వరకు వేస్ట్‌వాటర్ పైపులైన్ ఓఎన్‌జీసీ సంస్థ రైతుల భూముల్లో నిర్మాణం చేసి ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వనందుకు నిరసనగా మోరి టి-సైట్ వద్ద రైతులు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా సఖినేటిపల్లి మండల బీజేపీ నాయకులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర బీజేపీ కార్యదర్శి మానేపల్లి అయ్యాజీవేమా మాట్లాడుతూ రైతులకు జరిగిన నష్టానికి, దేవస్థానం రైతులకు ఓఎన్‌జీసీ అధికారులు గతంలో ఇచ్చిన హామీ మేరకు 1/10వ వంతు భూమి విలువ కొబ్బరిచెట్ల నష్టపరిహారం వెంటనే ఇవ్వాలని డిమాండు చేశారు. ఆయన మోరి జీసీఎస్ అధికారులతో, ల్యాండ్ ఎక్విజేషన్ డిప్యూటీ కలెక్టర్‌తో ఫోన్‌లో సంప్రదించారు. పైపులైన్ల వల్ల నష్టపోయిన రైతులకు 17వ తేదీలోపు సమస్యను పరిష్కరిస్తామని ఆయనకు హామీనిచ్చారన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మాలే శ్రీనివాసనగేష్, బీజేపీ కిసాన్‌మోర్చా కార్యవర్గ సభ్యులు ఉండపల్లి రామకృష్ణ, మండల అధ్యక్షులు చంపాటి శివరామకృష్ణంరాజు, కొల్లాబత్తుల నాగభూషణం, యెనుమల సుబ్బారావు, పోతురాజు వెంకటకృష్ణారావు, రైతులు పాల్గొన్నారు.

సామూహిక వరలక్ష్మి వ్రతాలు

అంతర్వేది: అంతర్వేది శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి ఆలయం శ్రావణ శుక్రవారం శోభతో కళకళలాడింది. పలువురు దాతల సహకారంతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలను రాజ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద అర్చక స్వాములు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. విశిష్టత కలిగిన శ్రావణ శుక్రవారాల్లో అమ్మవార్లకు పూజలు చేయడం ఎంతో పుణ్యం వస్తుందని, రాజ్యలక్ష్మి అమ్మవారికి దీపారాధనలు, కుంకుమ పూజలు అధికసంఖ్యలో భక్తులు నిర్వహించారు. ఆలయంలో వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామని ఆలయ ఎఫ్ఏసీ మాచిరాజు లక్ష్మీనారాయణ తెలిపారు.





పొన్నమండలో కంకర లేచి అధ్వాన్నంగా ఉన్న రోడ్డు

ఈ రోడ్డుపై వెళ్లాలంటే పాట్లే

రాజోలు: పొన్నమండలో శ్మశానవాటిక సమీపంలో ఉన్న రోడ్డు అధ్వాన్నంగా మారడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయంటూ ప్రయాణికులు, స్థానికులు వాపోతున్నారు. రోడ్డుకూడలిలో కంకరలేని గుంటలు ఏర్పడడంతో ప్రయాణం నరకంగా మారిందంటున్నారు. ప్రతిరోజు వందలాది మంది ప్రయాణించే ఈ రోడ్డును తక్షణమే మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. కాత్రేనిపాడు, పొన్నమండ, గోగన్నమఠం గ్రామాలకు ఈ రోడ్డు అనుసంధానంగా ఉండడంతో అధికసంఖ్యలో ప్రయాణికులు ఈ రోడ్డుమార్గం గుండానే ప్రయాణిస్తుంటారు. ఈ రోడ్డు మీదుగానే స్కూలు బస్సులు, ఆటోలు, విద్యార్థులు కాలేజీలు, పాఠశాలలకు వెళుతుంటారు. రోడ్డు గుంతలుగా మారడంతో ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయని, తక్షణం దీని నిర్మాణం చేపట్టాలని స్థానికులు, ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.



తాటిపాకలో పీవీరావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షుడు సత్యనారాయణ

దళితులు రాజకీయంగా ఎదగాలి

రాజోలు: దళితులు రాజకీయంగా ఎదగాలని రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షుడు జగడం సత్యనారాయణ కోరారు. రాష్ట్ర మాలమహానాడు ఆధ్వర్యంలో తాటిపాక సెంటర్‌లో మాలమృతవీరుల సంస్మరణ సభ శుక్రవారం నిర్వహించారు. అనంతరం పీవీ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గెడ్డం సురేష్, కారుపల్లి శ్రీను, గెడ్డం సూరిబాబు, కొల్లాబత్తుల సతీష్, తాడి సత్యనారాయణ, పుచ్చకాయల సాయి, జి.ప్రభాకర్, బద్దే సత్యనారాయణ, దాసరి దుర్గాప్రసాద్, కొల్లాబత్తుల రాజేష్, ఉండ్రు రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఎంఆర్ టీకా వేయించుకోవాలి

అంతర్వేది: మోరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మోరి, మోరిపోడు, శృంగవరప్పాడు గ్రామాల్లోని పాఠశాలల్లో ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు 7,950 మంది లక్ష్యంకాగా ఇప్పటి వరకు 6,296 మంది చిన్నారులకు టీకాలు వేశామన్నారు. మోరి పీహెచ్‌సీ పరిధిలో 80శాతం టీకాలు వేయడం పూర్తయిందని, నెలాఖరులోగా వందశాతం పూర్తిచేస్తామని పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ ఎం.పరిమళదేవి అన్నారు. అనంతరం ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు.

కళ్ళకుగంతలు కట్టుకొని కాపుల నిరసన

అంబాజీపేట: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు మద్దత్తుగా అంబాజీపేట సెంటర్‌లో కాపునేతలు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కాపు నేతలు సెంటర్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాదయాత్రకు ఆంక్షలను పెట్టి అడ్డుకోవడం దారుణమన్నారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాపునేతలు పత్తి దత్తుడు, మైపాల తాతాజీ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, అప్పన శ్రీను, అరిగెల సూరిబాబు, వంగా రామకృష్ణ, యర్రా వెంకటేశ్వరరావు, మైపాల నానాజీ, సంగినీడి దుర్గాప్రసాద్, కుంపట్ల శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	లై
శంకర్	నేనే రాజు నేనే మంత్రి
పద్మజ	జయ జానకి నాయక
సత్యజ్యోతి	గౌతమ్‌నంద

లక్కవరం:

వేణుగోపాల	గౌతమ్‌నంద

ఉపాధ్యాయుల పదోన్నతులు వెంటనే చేపట్టాలి

మలికిపురం: జిల్లాలో ఉపాధ్యాయుల పదోన్నతులను వెంటనే చేపట్టాలని మలికిపురంలో జరిగిన ఎస్‌టీయూ సమావేశం కోరింది. పీఆర్‌సీ బకాయి వెంటనే చెల్లించాలని కోరారు. పి.శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పి.శ్రీనివాసరావు, కె.మల్లిఖార్జునరావు, బత్తుల చిట్టిబాబు, ఈద వివేకానంద, కె.శ్రీనివాస్, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

మలికిపురం: రైతులకు స్టేట్‌బ్యాంకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బీఐ ఫీల్డు ఆఫీసర్ కె.ఏడుకొండలు కోరారు. విశ్వేశ్వరాయపురంలో జరిగిన ఎస్‌బీఐ రైతుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు తక్కువ వడ్డీకే రుణాలందిస్తున్నామని, రైతులు చేపట్టే పలు కార్యక్రమాలకు తమ బ్యాంకు చేయూతనిస్తుందన్నారు. రైతులు అడిగిన సందేహాలకు సమాధానమిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ చెల్లుబోయిన పెద్దిరాజు, గెడ్డం సింహా, జిల్లెళ్ల బాబూ ప్రసాద్, నల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనాలి

రాజోలు: ప్రతి ఒక్కరూ జీవితంలో ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కోనాలని కెనడా ఫిజియోథెరపిస్టు డాక్టర్ పీవీఎన్ఆర్ గుప్తా విద్యార్థులకు సూచించారు. రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సీహెచ్ సుందరరావు అధ్యక్షతన జవహర్ నాలెడ్జ్‌సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన పాజిటివ్ ఆటిట్యూడ్ ఫర్ హెల్తీ మైండ్ అండ్ పర్సనల్ లైఫ్ అనే అంశంపై జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు ఆయన పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జేకేసీ కోఆర్డినేటర్ వీఎస్‌వీ కృష్ణమూర్తి, వైస్‌ప్రిన్సిపాల్ ఎన్.వెంకటేశ్వరరావు, అధ్యాపకులు వీవీఎస్ సుబ్రహ్మణ్యం, చంద్రబోస్, బత్తుల మురళీకృష్ణ, కంబాల గోపీరాం, సతీష్, ఎస్.సువణ్య తదితరులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డిప్యూటీ సీటీఎం అప్పలనాయుడు

ఆర్టీసీ కార్మికులకు అవగాహన సదస్సు

రాజోలు: ఆర్టీసీ కార్మికులకు డీఎం ఎంయూవీ మనోహర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీటీఎం అప్పలనాయుడు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పార్శిల్ సర్వీస్ ద్వారా ఆదాయం పెంచేందుకు కార్మికులకు ఆయన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ ఐవీ రమణ, ఏఈ కె.మాధవ, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్

అంతర్వేది: అప్పనరామునిలంకలో సర్పంచ్ బర్రే శ్రీను అధ్యక్షతన శుక్రవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. పంచాయతీ పరిధిలో ఉన్న రోడ్డు మార్గాన ఇరువైపులా మొక్కలు నాటారు. గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టి పచ్చదనంగా ఉండేందుకు మొక్కలు నాటామని ఆయన తెలిపారు.



విద్యార్థి గణన వేగవంతం చేయండి: ఎంఈవో శ్రీనివాస్

కోటనందూరు: విద్యార్థి గణన వేగవంతంగా చేయాలని ఎంఈవో ఎవీ శ్రీనివాస్ ఆదేశించారు. శుక్రవారం ఎమ్మార్సీ కార్యాలయంలో సిబ్బందితో సమీక్షించారు. నిర్ణీత గడువులోగా నివేదికను అందించాలన్నారు. వలస వెళ్లిపోయిన, వివాహితులయినవారి వివరాలను పక్కాగా నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఆర్పీలు బాబ్జి, శేఖర్ వరహాలబాబు, పద్మ, రమణమ్మ, సత్యవేణి, నాగేశ్వరరావు, మన్నేష్ తదితరులు పాల్గొన్నారు.



కొండెక్కిన కూరగాయల ధరలు

సామాన్యులకు భారం

బెంబేలెత్తుతున్న పేద, మధ్యతరగతి ప్రజలు

తుని: ఒక పక్క ఎండల తీవ్రతతో బెంబేలేత్తుతున్న ప్రజలను మరో పక్క కూరగాయలు హడలెత్తిస్తున్నాయి. ధరలు అమాంతం పెరిగిపోవడంతో సామాన్యులు సతమతమవుతున్నారు. కూరగాయల ధరలు ఇలా కొండెక్కుతుంటే ఏం తినాలని పేద, మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది ఎన్నడులేని విధంగా టమోటా రూ.40, పచ్చిమిర్చి రూ.50, అల్లం రూ.60కు చేరాయి. రూ.500 పట్టుకుని మార్కెట్‌కు వెళ్తే కనీసం ఐదు రకాలు కూరగాయలు కూడా రాని పరిస్థితి తలెత్తిందని వారు వాపోతున్నారు. ప్రభుత్వం కూరగాయల ధరలు అదుపులో ఉండేలా చేసి ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.


కూరగాయలు

ప్రస్తుతం కూరగాయల ధరలు:

కాయగూరలు	ధరలు(కిలో)
ఉల్లి	30
టమోటా	40
పచ్చిమిర్చి	50
అల్లం	60
వంకాయలు	40
క్యారెట్	30
చిక్కుడుకాయలు	100
దొండకాయలు	24
బంగాళదుంపలు	12

● మినీ ఇంటర్వ్యూ



ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఎంఈవో షేక్ బాజ్జి

●ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమంలో విద్యాశాఖ ఎటువంటి పాత్ర పోషిస్తోంది?

టార్గెట్ గ్రూపు పిల్లలు పాఠశాలల్లో ఉన్నందున ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని సూచించాం. వారి నుంచి పూర్తి సహకారం అందుతోంది.

●విద్యార్థులకు పూర్తిస్థాయిలో పుస్తకాలు అందించారా?

గతంలో గరిష్టంగా అందించాం. ఇటీవల మరికొన్ని టైటిల్స్ వచ్చాయి. వాటి పంపిణీ జరిగింది. మరికొన్ని రావాల్సిఉంది.

●వారానికి మూడు గుడ్లు నాసిరకంగా ఉన్నవి సరఫరా చేస్తున్నది నిజమేనా?

గుడ్లు చిన్నవిగా ఉన్నట్లు ఉపాధ్యాయుల నుంచి ఫిర్యాదులు అందాయి. దీనిపై ఉన్నతాధికారులకు తెలిపాం.

తొండంగి సర్పంచ్ సురేష్ సస్పెన్షన్

రూ.25.59లక్షల నిధుల గోల్‌మాల్ ● రుజువైన అభియోగాలు ● పదవి నుంచి తొలగిస్తూ కలెక్టరు ఉత్తర్వులు



తొండంగి అర్బన్: తొండంగి సర్పంచ్ పెదిరెడ్ల సురేష్ కుమార్ (సురేష్)ను 3నెలల పాటు వదవి నుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టరు ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వుల పత్రాలు శుక్రవారం రాత్రి తొండంగి ఎంపీడీవో కార్యాలయానికి చేరాయి. గతంలో పంచాయతీలో అధికంగా నిధుల దుర్వినియోగం జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై పెద్దాపు రం డివిజనల్ పంచాయతీ అధికారి విచారణ జరపగా అభియోగాలు రుజువయ్యాయి. దీంతో సర్పంచ్‌ను 3నెలలపాటు విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టరు తన ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. పంచాయతీలో చేపట్టిన 13వ ఆర్థిక సంఘం, ఆర్‌జీపీఎస్‌ఏ నిధులు వెరసి మొత్తం రూ.25.59లక్షల నిధుల దుర్వినియోగం జరిగినట్లు పంచాయతీ ఉన్నతాధికారి విచారణలో రుజువైనట్లు కూడా ఉత్తర్వుల్లో కలెక్టరు స్పష్టం చేశారు. దీనిపై సురేష్‌ను 3నెలల పాటు పదవి నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలో తొండంగి ప్రధానమైన పంచాయతీ. గ్రామంలో అభివృద్ధి అడుగంటిందని, చేపట్టిన ప నుల్లో కూడా నిధులు దుర్వినియోగమైనట్లు ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై కలెక్టరు విచారణకు ఆదేశించారు. ఉన్నతాధికారులు రికార్డులను పరిశీలించి విచారణ జరిపారు. అభియోగాలు రుజువు కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో ఇటువంటి ఆరోపణలున్న ఇతర పంచాయతీ సర్పంచ్‌ల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నట్టు సమాచారం.

హెల్మెట్ భారం కాదు.. ప్రాణాలకు రక్షణ

● రూరల్ ఎస్ఐ సుధాకర్

తునిరూరల్: హెల్మెట్ తలకు భారం కాదు ప్రాణాలకు రక్షణని రూరల్ ఎస్ఐ సుధాకర్ అన్నారు. 16వ నంబరు జాతీయ రహదారి వి.కొత్తూరు కూడలిలో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రయాణాలు సాగిస్తున్న వాహనదారులకు అపరాధ రుసుము విధించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ద్విచక్రవాహనాలు నడుపుతున్న కొందరికి హెల్మెట్ అవశ్యకతను వివరించి కౌన్సిలింగ్ ఇచ్చారు.


తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్ఐ సుధాకర్

● తొండంగి రూరల్

వర్షంతో మెట్ట పంటలకు జీవం

తొండంగిరూరల్: కొద్దిరోజులుగా విపరీతమైన ఉష్ణోగ్రతలు నమోదయిన నేపథ్యంలో శుక్రవారం కురిసిన వర్షం మెట్ట పంటలకు జీవం పోసింది. ఆకాశం మబ్బులతో నిండి తెలికపాటి వర్షం కురవడంతో వాతావరణమంతా ఆహ్లాదకరంగా మారింది. కొన ఊపిరితో ఉన్న పత్తి, వరినారుమళ్లకు కురిసిన వర్షం మేలు చేకూరుస్తుందని రైతులు పేర్కొన్నారు. మరింతగా వర్షం పడిఉంటే ప్రయోజనం చేకూరేదని పలువురు రైతులు తెలిపారు. భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని ప్రకటించిన నేపథ్యంలో మరిన్ని వర్షాలు పడవచ్చునని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.


తొండంగిరూరల్‌లో కురుస్తున్న వర్షం

కోలాహలంగా కృష్ణాష్టమి వేడుకలు


కృష్ణాష్టమి వేడుకల్లో ఉట్టి కొడుతున్న చిన్నారులు

తుని: స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపిక ల వేషధారణలో కృష్ణజన్మవృత్తాంతాన్ని నృత్య రూపంలో ప్రదర్శించారు. ప్రిన్సిపల్ మాణి క్యాలరావు భగవద్గీత ప్రాముఖ్యతను వివ రించారు. అనంతరం ఉట్టి పగలగొట్టే కార్యక్ర మాన్ని విద్యార్థులు ఆనందోత్సాల నడుమ కోలాహలంగా నిర్వహించారు. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి ఎ.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


పలు వేషధారణల్లో చిన్నారులు

ఆకట్టుకున్న ఫ్యాన్సీ డ్రస్ పోటీలు

ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఫ్యాన్సీడ్రస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మకత పెంచడానికి ఇటువంటి పోటీలు దోహదపడతాయన్నారు. అనంతరం చిన్నారులు భగత్‌సింగ్, గాంధీజీ, పీఎం నరేంద్రమోడీ, డాక్టర్, పోలీసు వేషధారణలతో అందరినీ అలరించారు. ఆనందరం ఈపోటీల్లో గెలుపొందిన బి.సాయినాథ్, శరణ్య, కె.రాజేష్, ఎల్.ప్రీతిషాలనీ, వి.అశ్రీతలను అభినందించారు. కార్యక్రమంలో డీన్ ఊర్వశి, జోనల్ ఇన్‌చార్జి ఎ.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ అన్ని వర్గాలకూ అనుకూల వేదిక



తొండంగి అర్బన్:

అన్ని వర్గా ల వారికీ అనుకూల వేదిక తెలుగుదేశం పార్టీ అని ఆపార్టీ మండలశాక అధ్యక్షుడు యడ్ల బేతాళుడు అన్నారు. శుక్రవారం ఆయన కార్యకర్తలతో సమావేశమై మాట్లాడారు. పార్టీలోకి అన్ని వర్గాల వారిని ఆహ్వానించి తద్వారా పార్టీ ని బలోపేతం చేయాలని కోరారు. అందుకు అధికార పార్టీగా ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. మరింతమంది అర్హులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందించి పార్టీలోకి తీసుకొచ్చి గౌరవించాలన్నారు. మం డల అభివృద్ధికి యనమల సోదరులు చేస్తున్న కృషి, వందల కోట్ల పనులను ప్రజలకు వివరించాలన్నారు. అందుకనుగుణంగా అందరూ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. ప్రభుత్వం గృహనిర్మాణ రుణాలను మంజూరు చేస్తున్నదని వాటిని అర్హులందరికీ అం దించేందుకు కృషి చేయాలన్నా రు. మరిన్ని రుణాలను మంజూ రు చేసేందుకు యనమల సోదరులు ఉన్నతాధికారులకు ఆదే శాలిచ్చారన్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి మురాలశెట్టి సత్యనారాయణ, యన్నా మురళీకృష్ణ, పంపాచైర్మన్ మాకినీడి రాంబాబు, చీకట్ల చక్రరావు, కోట్ని నాగేశ్వరరావు, నరహరిశెట్టి సూర్యప్రకాశరావు తదితరులు మాట్లాడుతూ మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలకు నిధులు తీసుకురావాలని కోరారు. దూలం బుజ్జి, మాకినీడి సురేష్, తోట సత్యనారాయణ, తంగెళ్ళ శ్రీను, ఆదం బాబ్జి, యడ్ల సూరిబాబు, చొక్కా హరిబాబు, పేకేటి హరికృష్ణ, సారిపల్లి బాబూరావు, నేమాల దండు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైకిల్‌బుట్టల పంపిణీ

తొండంగిరూరల్: బడికొస్తా పథకంలో భాగంగా పంపిణీ చేసిన సైకిల్‌లకు అమర్చే బుట్టలను శుక్రవారం అద్దరిపేట హైస్కూల్‌లో పంపిణీ చేశారు. ఐరన్‌తో ఆకర్షణీయంగా ఉన్న బుట్టలపై బడికొస్తా లేబుల్ అంటించారు. విద్యార్థులు పుస్తకాలు భద్రపర్చుకునేందుకు వీలుగా అవి ఉపయోగపడతాయని ప్రధానోపాధ్యాయులు వి.అప్పారావు, అప్పలరాజు, రాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తుని:	
శ్రీరామ	డీజే
వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	నక్షత్రం
పాయకరావుపేట:	
గౌతమ్	దర్శకుడు
చిత్రమందిర్	రాధ
సాయిమహల్	గౌతమ్‌నంద
సూర్యమహల్	నక్షత్రం
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా



ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

తుని: ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవడం ద్వారా మానసిక ప్రశాంతత పొందవచ్చునని మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు అన్నారు. స్థానిక పాతబజారు వీధిలో గల వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించు కుని సామూహిక వరలక్ష్మీవ్రతాలు నిర్వహించారు. శుక్రవారం ఆయన జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆధ్యాత్మిక భావాలను పెంపొందించుకుని ఆయు రారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ యనుగంటి సత్యనారాయణ, దేవస్థానం చైర్మన్ కుక్కడపు బాలాజీ ప్రసంగించారు. అనంతరం సామూహిక వ్రతాలు ఆచరించేందుకు విచ్చేసిన మహిళలకు దేవస్థానం సమకూర్చిన వరలక్ష్మీ దేవి వెండి రూపులను అందించారు. కార్యక్రమంలో దేవ స్థానం ఈవో పులి నారాయణమూర్తి, మహంతారపు బాబురావు, చోడిశెట్టి రాంబాబు, మళ్ల గణేష్, గురజాపు సత్యదేవ్, ఆడారి కోటేశ్వరరావు, రాపేటి సూరిబాబు, గెడ్డమూరి శివ, కర్రి శివ, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



తునిలో మహిళలకు వరలక్ష్మీదేవి రూపును అందిస్తున్న యనమల కృష్ణుడు



కోటనందూరు: కాకారపల్లి దుర్గమ్మ ఆలయంలో..

శ్రీమహావిష్ణువు ఆలయంలో

తునిరూరల్: తిమ్మాపురం శివారు విష్ణుపురంలో శ్రీమహావిష్ణుసమేతమహాలక్ష్మి ఆలయంలో సామూ హిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. అధిక సంఖ్య లో భక్తులు హాజరై వ్రతాలాచరించారు. అర్చకుడు రే గడమిల్లి ప్రదీప్ శర్మ శ్రావణశుక్రవారం వ్రతను భ క్తులకు వివరించారు. ఆలయ వ్యవస్థాపకుడు పో ల్నాటి వెంకట్రావు దంపతులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.



తునిరూరల్ శ్రీమహావిష్ణు ఆలయంలో..

కోటనందూరులో.. మూడో శుక్రవారం సంద ర్భంగా మండలంలో ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు ఆలయాలను సందర్శించి ప్రత్యే క పూజలు చేశారు.

హాజరైన మూడువేల మంది మహిళలు

అన్నవరం: సత్యదేవుని సన్నిధిలో శుక్రవారం నిర్వహించిన ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతాలలో అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఉదయం 8.30నిమిషాలకు నిత్యకల్యాణ మండపంలో దేవస్థానం చైర్మన్ రాజా ఐవీ రోహిత్, ఈవో జగన్నాథరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక వేదికపై వరలక్ష్మిఅమ్మవారిని, మరో వేదికపై సత్య దేవుడు, అనంతలక్ష్మి అమ్మవార్లను ఆశీనులు గావించారు. ప్రధానార్చకుడు గాడేపల్లి వెంకట్రావు ఆధ్వర్యంలో వ్రత పురోహిత ముఖ్యులు ముత్య సత్యనారాయణ తదితరులు మహిళలతో పూజలు చేయించి వరలక్ష్మి వ్రత కథను చదివి వినిపించారు. నూతన కల్యాణ మండపం, వాయివ్య, నైరుతి కల్యాణ మండపాల్లో మూడు బ్యాచ్‌లలో సుమారు మూడువేల మంది మహిళలు జిల్లా నలుమూలల నుంచి విచ్చేసి వ్రతాల్లో పాల్గొన్నారు. వారందరికీ దేవస్థానం తరుపున అమ్మవారి రూపు, సత్యదేవుని ప్రసాదం, ప్రత్యేక దర్శనం, ఉచిత అన్నప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా ఆలయ విభాగ ఏఈవో ప్రసాద్, సూప రిండెంట్ బలువు సత్యశ్రీ నివాస్, పోల్నాటి లక్ష్మీనారా యణ ఏర్పాటు చేశారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఈవో, చైర్మన్

10వేల మందికి ఎమ్మార్ వ్యాక్సిన్



తుని: బెండపూడి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేస్తున్న సిబ్బంది



కేపీ మల్లవరంలో ..

తొండంగిరూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మీజిల్స్, రుబెల్లా టీకా కార్యక్రమం మండలంలో విజయవంతంగా కొన సాగుతోంది. 9నెలల నుంచి 15సంవత్సరాల లోపు వ యస్సు గల పిల్లలు మండలంలో సుమారు 21మంది ఉండగా వారిలో సుమారు 10వేల మంది పిల్లలకు టీకాల కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. కార్యక్రమం ప్రారంభించిన 5రోజుల లోపు 50శాతా నికి పైబడి లక్ష్యాన్ని చేరుకున్నారు. గడ్డిపేట పీహెచ్ సీ పరిధిలో 3400మందికి, రావికంపాడు పీహెచ్‌సీ పరిధిలో 3867మందికి, ఏవీ నగరం పీహెచ్‌సీ పరిధి లో 1764మందికి ఈటీకాలు వేసినట్లు వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ తెలిపారు. శుక్రవారం బెండపూడి ఉన్నత పాఠశాలలో ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ సాధనాల నూకరాజు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 350మంది పిల్లలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భారతి, గ్రామకార్యదర్శి టి.నం దన, డాక్టర్ రవికుమార్, సన్యాసయ్య, విద్యాకమిటీ చైర్మన్ బూసాల గణపతి, పెయ్యల తాతాజీ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోటనందూరులో.. ఎమ్మార్ వ్యాక్సిన్ పక్కాగా అమలు చేసేందుకు వైద్యసిబ్బంది కృషి చేయాలని సర్పంచ్ గాడి సైలజ అన్నారు. కేపీ మల్లవరం ప్రభు త్వ పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేసే కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ తొమ్మిది నెలలనుంచి 15సంవత్సరాల పిల్లలందరికీ తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఇందుకు వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్త లు, ఆశవర్కర్లు, ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.ఎర్రాపాత్రుడు, గుడివాడ నానాజీ, గాడి పద్మ పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



ఈవో జగన్నాథరావుకు విరాళమందిస్తున్న దాత

అన్నవరం: రత్నగిరిపై ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం తాడేపల్లిగూడెంకు చెందిన లంక శ్రీనివాస్ రూ.101116ను విరాళంగా అందించారు. దీనిపై వచ్చే వడ్డీతో ప్రతీఏటా మే 21న లంక కౌశల్య పేరున అన్నదానం జరిపించాలని కోరారు. ఈమొత్తాన్ని ఈవో జగన్నాథరావుకు అందజేశారు.

అర్హులైన సంఘాలకు డ్వాక్రా రుణాలు

కోటనందూరు: అర్హులైన డ్వాక్రా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టామని ఏపీఎం సూర్యకుమారి తెలిపారు. శుక్రవారం వెలుగు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలం లో ఈ ఏడాది సుమారు 15కోట్ల రూపాయలు రుణాలు ఇచ్చేందుకు లక్ష్యంగా పెట్టుకోగా ఇంత వరకు రూ.5కోట్లు ఇచ్చామన్నారు. మిగిలిన రుణాలను మార్చి నాటికి పూర్తిచేస్తామన్నారు. స్త్రీ నిధి రుణాలు కూడా వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల సమాఖ్య సభ్యులు చిటికల నాగమణి, భీమిరెడ్డి వెంకటలక్ష్మి, లోవమ్మ, సీసీలు భవాని, నాగమణి, రాజుబాబు, శ్రీనివాస్, దేవుడుబాబు తదితరులు పాల్గొన్నారు.

రూ.3.63కోట్ల అభివృద్ధి పనులకు కౌన్సిల్‌ఆమోదం



తుని: భవనాల క్రమబద్దీకరణ పథకంలో సమకూరిన 3.63కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం తెలి పింది. శుక్రవారం చైర్మన్ యనుగంటి సత్యనారాయణ అధ్యక్షతన అత్యవసర సమావేశం జరిగింది. దీనిలో ప్రభుత్వం ఉత్తర్వుల ప్రకారం భవనాల క్రమబద్దీకరణలో వచ్చిన మొత్తాన్ని అభివృద్ధి పనులకు కేటాయించినందున ఈ మొత్తంతో 165 పనులు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదం కోరగా ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. అనంతరం జీరో అవర్స్‌లో పట్టణంలో పలు సమస్యలపై కౌన్సిల్స్ చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట్రావు, కౌన్సిలర్లు మళ్ల గణేష్, జల్లు వాసు, రాపేటి సూరిబాబు, షేక్ వల్లీ, గురజాపు సత్యదేవ్, కుక్కడపు బాలాజీ, దిబ్బ అనంతలక్ష్మి, బంగారు సింహాచలం, బోడపాటి నాగమణి, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

పోలవరం నిర్వాసితుల అర్జీలపై విచారణ

● హాజరైన తాహసీల్దార్, నాలుగు బృందాలు

తునిరూరల్: మండలంలో కుమ్మరిలోవ కాలనీలో పోలవరం ఎడమకాలువ ని ర్మాణ పనుల్లో సర్వం కోల్పోతున్నా నిర్వాసితులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆర్ఆర్ ప్యాకేజీ చెల్లించేందుకు హామీ ఇచ్చిన విషయం విధితమే అయితే ఇళ్ళుకో ల్పోతున్న నిర్వాసితుల జాబితాలోంచి అర్హులైవారి పేర్లు తొలగించారంటూ 142 మం ది ఆర్డీవో, జిల్లాకలెక్టర్ కార్యాలయాలకు అర్జీలు తెలియపరచడంతో జిల్లాకలెక్టర్ అదే శాలతో తాహసీల్దార్ సూర్యనారాయణతోపాటుగా నాలుగు బృందాలు కాలనీలో పర్య టించి విచారణచేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సూర్యనారాయణ మాట్లా డుతూ ఇళ్లు కోల్పోతున్నవారిని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకుంటుందన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

● సీడీపీవో అమ్మాజీ

తుని: బిడ్డలకు తల్లిపాలు ఎంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సీడీపీవో అమ్మాజీ అన్నారు. స్థానిక 23వ వార్డులో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి తల్లి తన బిడ్డకు పాలించాలన్నారు. ముర్రి పాల వల్ల పిల్లల్లో రోగనిరోధకశక్తి పెరుగుతుందన్నారు. బిడ్డలకు పాలివ్వడంపై ఉన్న అపోహలు తగ్గించుకుని మాతృత్వపు మాధుర్యాన్ని ఆశ్వాదించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సిద్ధాంతపు సత్తిబాబు, సూపర్‌వైజర్ ఎస్.అమ్మాజీ అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



తల్లిపాల వారోత్సవాల్లో అవగాహన కల్పిస్తున్న సీడీపీవో అమ్మాజీ

మెట్టలో మోస్తరు వర్షం



రైల్వే స్టేషన్ సెంటర్‌లో కురుస్తున్న వర్షం

తుని: నగరంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ దారితెంచినా ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు సంభవించాయి. శుక్రవారం మధ్యాహ్నం అంతలోనే ఆకాశం మేఘావృతమై వర్షం ప్రారంభమయింది. 20నిమిషాల పాటు ఎడతెరిపి లేకుండా కురిసింది. అయితే మెట్టలో చాలా ప్రాంతాల్లో వర్షం కురవకపోవడంతో పరిసర ప్రాంతాల ప్రజలు నిరాశకు గురయ్యారు. గ్రామాల్లో ఇప్పటికే పత్తి, వరి నారుమళ్ళు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈవర్షం కురిసి ఉంటే పత్తి పంటకు ఎంతో ఉపయోగపడేదని రైతులు వాపోయారు.

ఈనెల 14న రత్నగిరిపై శ్రీకృష్ణాష్టమి వేడుకలు

అన్నవరం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుని సన్నిధిలో కృష్ణాష్టమి వేడుకలను ఈనెల 14న నిర్వహించాలని వైదిక కమిటీ నిర్ణయించినట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ప్రత్యేక పూజలు అనంతరం విశేష కార్యక్రమాలు నిర్వహిస్తారు. రాత్రి 8గంటలకు కొండపైన రామాలయం తొలిపావంచా వద్ద శాస్త్రోక్తంగా ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహిస్తారని అధికారులు తెలిపారు.

★★★★★★★

తంటికొండ వెంకన్న ఆలయంలో పూజలు

గోకవరం: మండలంలోని తంటికొండలో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం ఆచరించారు. ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన పూజలో పాల్గొన్న 300 మంది మహిళలకు జాకెట్టు ముక్క, గాజులు, శనగలు వాయునం, లడ్డూ ప్రసాదంతోపాటు స్వామి ఫొటో అందజేశారు. భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బదిరెడ్డి అచ్చన్నదొర, ధర్మకర్తలు పాలాడి వెంకటేశ్వరరావు, పూలపల్లి కృష్ణమూర్తి, నెల్లి శ్రీనువాసరావు, వై.వీరబాబు, దాసరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ తీరుపై నర్సరీ రైతుల ఆగ్రహం

- 14న ఎమ్మెల్యే గోరంట్ల, 19న సీఎం చంద్రబాబులను కలిసేందుకు సన్నాహాలు.
- ఆందోళనకు సిద్ధమవుతున్న రైతులు

కడియం: విద్యుత్ బిల్లుల విషయంలో నర్సరీ రైతులు ఉద్యమంబాట పట్టనున్నారు. ఇందుకోసం కార్యాచరణ రూపొందిస్తూ సన్నాహాలు చేస్తున్నారు. విద్యుత్‌శాఖ నుంచి తమకు తరచూ వేధింపులకు గురవుతున్నామని దీనిపై ఉద్యమానికి సిద్ధంకావాలని నిర్ణయించుకున్నారు.శుక్రవారం సర్ ఆర్థర్‌కాటన్ నర్సరీ సంఘం ఆధ్వర్యంలో అసోసియేషన్ కార్యాలయం వద్ద నర్సరీ రైతులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విద్యుత్‌బిల్లుల విషయంలో స్పష్టతలేక తమకు ఈ సమస్య తలెత్తిందని ఉచిత విద్యుత్ జీవో వచ్చేవరకు కలిసి ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. తమకు శాశ్వత పరిష్కారం లభించేవరకు ఈఉద్యమాన్ని కొనసాగించాలని రైతులు పేర్కొన్నారు. గతంలో దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి నర్సరీ రంగానికి ఉచిత విద్యుత్ కొనసాగించారన్నారు. అప్పటినుంచి రెగ్యులేటరీ కమిషన్ మాత్రం ఉచిత విద్యుత్‌ను ప్రకటించకపోయినా అమలు చేస్తూ వచ్చిందని తెలిపారు.

నెరవేరని నాయకుల హామీలు

టీడీపీ ప్రభుత్వం ప్రారంభంలో విద్యుత్ అధికారులు బిల్లులు చెల్లించాలని హడావిడి చేశారు. అప్పట్లో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఎంపీ మాగంటి మురళీమోహన్‌లు నర్సరీ రైతుల సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళి ఉచిత విద్యుత్ కొనసాగించేలా చర్యలు తీసుకున్నారు. మరలా నర్సరీ రైతులకు ఇబ్బందులు మొదలయ్యాయి. గత కొంతకాలంగా నర్సరీ రైతులపై విద్యుత్‌శాఖ అధికారులు బిల్లులు చెల్లించాలని ఒత్తిడి తేవడం మొదలుపెట్టారు. నర్సరీ రైతులు సర్వత్రా ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మార్చి 18న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి నర్సరీ రైతులకు ఉచిత విద్యుత్ హామీ ఇచ్చారు. విద్యుత్‌శాఖ అధికారులు బిల్లులు చెల్లించాలని మీటర్లు వేస్తే, బిల్లులు చెల్లించాలని ఒత్తిడి తెస్తే కొత్తగా వేసిన మీటర్లను పీకి కాలువలో వేసేయండి అంటూ తమకు భరోసా కూడా ఇచ్చారు.

విద్యుత్‌శాఖ అధికారులు అందుకు విరుద్ధంగా నర్సరీలపై తమ ప్రతాపాన్ని చూపుతున్నారు. దీంతో నర్సరీ రైతులు సంఘటితంగా పోరాటానికి సిద్ధం అవుతున్నారు. ఉచిత విద్యుత్ విషయంలో స్పష్టత ఇవ్వాలని అనేకసార్లు ఉన్నతాధికారులను, మంత్రులను కలిసినా ప్రయోజనం లేకుండాపోయింది. గత నాలుగు రోజుల నుంచి విద్యుత్‌శాఖ అధికారులు మరీ తీవ్రం గా ఒత్తిడి తెస్తూ ఫ్యూజులు తీసేస్తున్నారని కొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ముందు శాంతియుతంగా సమస్యను పరిష్కారం అయ్యే విధంగా ఈనెల 14న రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరిని కలవాలని, ఆయన నేతృత్వంలో ఈనెల 19న సీఎం చంద్రబాబును కలిసి తమ సమస్యను వివరించాలని అసోసియేషన్‌తో పాటు పలువురు నర్సరీ రైతులు తెలిపారు. లేకుంటే విద్యుత్‌సబ్‌స్టేషన్ల ముట్టడి, నిరాహార దీక్షలు, ఉద్యమాలు చేద్దామని అంతా సంఘటితం కావాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలో నర్సరీ సంఘం అధ్యక్షుడు పుల్లా చంటి, ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శివాజీ, మాజీ అధ్యక్షుడు తాడాల వీరాస్వామి, మాజీ సర్పంచ్ గట్టి నర్సయ్య, మల్లు పోలరాజు, నర్సరీ సంఘం డైరెక్టర్లు పంతం తమ్మాజీ, బొర్సు సుబ్బారాయుడు, సింగంశెట్టి శ్రీను, దర్మాసనం శివ, సుంకర గోవిందు, ఆకల చంటిబాబు, పుల్లా రామకృష్ణ, నర్సరీ రైతులు, మండలంలో నర్సరీ రైతులు, నర్సరీ సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న నర్సరీల రైతులు

• మినీ ఇంటర్వ్యూ



రెవెన్యూ సేవలను మీ సేవా కేంద్రంలో నమోదు చేసుకోవాలి

కె.రాజ్యలక్ష్మి, తహసీల్దార్, కడియం

● రేషనుకార్డులు ఎన్ని ఉన్నాయి? ఏమేమి సరుకులు ఇస్తున్నారు ?
మండలంలో 11 పంచాయతీల పరిధిలో 14 గ్రామాలకుగాను 27,042 తెలుపురంగు కార్డులు, 1129 ఏఏవై కార్డులు, 11 అన్నపూర్ణ కార్డులు ఉన్నాయి. ఏఏవై కార్డులకు బియ్యంతో పాటు పంచదార ఇస్తారు. మిగిలిన కార్డులకు బియ్యం మాత్రమే ఇస్తున్నారు.

●వీఆర్వో కార్యాలయాల నిర్మాణం జరుగుతోందా?
సబ్‌కలెక్టర్ ఆదేశాల మేరకు కడియం, వీరవరం, మురమండ, కడియపులంక, వేమగిరి, మాధవరాయుడుపాలెం గ్రామాల్లో వీఆర్వో కార్యాలయాల నిర్మాణం జరుగుతోంది.


●నీటితీరువా ఎంత? వసూలు ఎంత?
ఫసలీ సంవత్సరంఅంటే జూలై 1నుంచి జూన్ 30వరకు నీటితీరువా రెవెన్యూటాక్స్ వసూలు ఉంటుంది. ఈ ఏడాది జూలై1 నుంచి ఆయా గ్రామాల్లో వీఆర్వోలు రెవెన్యూ టాక్స్ వసూలు చేస్తున్నారు. ఈ ఫసలీ సంవత్సరానికిగాను రూ.18,5,988టాక్స్ డిమాండ్‌గా ఉంది.

● రైతులకు పట్టాదారు పాస్‌బుక్‌లు, అడంగళ్ళు, రెవెన్యూ సేవలు ఎలా పొందాలి?
రైతులు తమకు కావాల్సిన రెవెన్యూ సేవలను మీసేవ కేంద్రంలో నమోదు చేసుకోవాలి. తద్వారా ప్రభుత్వం నిర్దేశించిన రోజుల వ్యవధిలో రైతులకు తహసీల్దారు కార్యాలయం ద్వారా సదరు పుస్తకాలు ఇస్తున్నాం.

● కడియం

అడవిపంది మాంసం పట్టివేత

జగ్గంపేట: మండలంలోని మల్లిశాల శివారు తిరుమలాయపాలెం రోడ్డులో సింగరమ్మతల్లి దగ్గర కొండపై జీడిమామిడి తోటలో అడవిపంది మాంసాన్ని శుక్రవారం అటవీశాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. విద్యుత్ తీగలు ఏర్పాటుచేసి అడవిపందుల మాంసాన్ని అమ్మడానికి సిద్ధపడుతుండగా డోకు బుర్ర లాజరు, మర్రి మంగరాజు, సేనాపతి ప్రసాద్, బొండా అర్జునుడు, మత్తుల ఏసు, ఇంజరపు ఏసుపై కేసు నమోదుగా నలుగురు పరారైనట్టు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్టు అధికారులు తెలిపారు.



• సినిమా గైడ్

వీఎస్ మహల్	లై
శ్రీవిజయాటాకీస్	జయ జానకి నాయక
శ్రీవెంకటసూర్య	నేనే రాజు నేనే మంత్రి
మురళీకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి

తొర్రేడులో వనం మనం

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండలం తొర్రేడు గ్రామంలో వనం మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారు. తొర్రేడు రెవెన్యూ పరిధిలో 800 మొక్కలు నాటాల్సి ఉంది. శుక్రవారం గాడాల పుంత రోడ్డు తదితర ప్రాంతాల్లో సుమారు 400 మొక్కలు నాటినట్లు ఐకేపీ కమ్యూనిటీ కో ఆర్డినేటర్ ప్రసాద్, ఆర్.వీరవేణిలు తెలిపారు. ఈ కార్యక్రమం లో జన్మభూమి కమిటీ సభ్యులు మన్యం నరేంద్ర, కొత్తపల్లి శ్రీనివాస్, ఎస్.ఝాన్సీరాణి, నాగేశ్వరరావు, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు. వనం మనంలో భాగంగా గ్రామాల్లో మామిడి, నేరేడు, తెల్లముద్ద, రావిచెట్టు మొ క్కలు వేస్తున్నట్టు తెలిపారు.


తొర్రేడులో మొక్కలు నాటుతున్న దృశ్యం

నర్సరీ రైతుల విద్యుత్ సమస్య పరిష్కరించాలి

- వైసీపీ గ్రేటర్ ఇన్‌చార్జి కందుల దుర్గేష్

కడియం: అంతర్జాతీయంగా పేరుగాంచిన కడియం నర్సరీ రైతుల సమస్యలు పరిష్కరించాలని లేకుంటే రైతులకు మద్దతుగా నిలిచి తమ పార్టీ కూడా ఉద్యమిస్తుందని వైసీపీ గ్రేటర్ ఇన్‌చార్జి కందుల దుర్గేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కడియంలో తోరాటి సత్యనారాయణ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ నర్సరీ రైతులు ఉద్యమించాల్సిన సమయం ఇదే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నర్సరీ రైతులపై వివక్ష చూపుతోందని దుర్గేష్ తెలిపారు. గతంలో దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వంలో నర్సరీ రైతులకు ఉచిత విద్యుత్ ప్రకటించారు. ప్రస్తుతం తెలుగుదేశంపార్టీ ఉచిత విద్యుత్‌ను ఎందుకు కొనసాగించలేక పోతుందన్నారు. నర్సరీలకు విద్యుత్ మీటర్లు ఏర్పాటుచేయడం, రైతులపై విద్యుత్ బిల్లులు మోపాలని ఆలోచన చేయడం నర్సరీల మనుగడకు ప్రశ్నార్థకమే అన్నారు. ఈఏడాది మార్చి 18న కడియపులంకలో జరిగిన నర్సరీ రైతుల సమావేశంలో రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి నర్సరీలకు ఉచిత విద్యుత్ వర్తిస్తుందని స్వయంగా ప్రకటించారన్నారు. నర్సరీ రైతులు భయాందోళనలు చెందాల్సిన అవసరంలేదని, ఆ హామీ ఏమైందో తెలపాలని వైసీపీ గ్రేటర్ ఇన్‌చార్జి దుర్గేష్ తెలిపారు. నర్సరీ రైతులకు ఉచిత విద్యుత్ అమలు చేయాలని లేకుంటే రైతుల పక్షాన తమ పార్టీ ఉద్యమిస్తుందని దుర్గేష్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ దొంతంశెట్టి భద్రయ్య, మాజీ సర్పంచ్‌లు గట్టి నర్సయ్య, సాపిరెడ్డి సూరిబాబు, ముద్రగడ జమీ, చిక్కాల బాబులు, సాపిరెడ్డి కామేష్, యడ్ల మహేష్, పాటంశెట్టి శ్రీనివాస్, చిలుకూరి నాగేశ్వరరావు, తమ్మిశెట్టి ప్రసాదు, దొంతంశెట్టి చినవీరాజ్రు ఉన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న దుర్గేష్

లబ్ధిదారులకు బ్యాంకుల్లోనే ఇంటర్వ్యూలు

- పైరవీలకు చెక్

రాజమహేంద్రవరంరూరల్: బీసీ, ఎస్సీ, ఎస్టీ, కా పు, మైనార్టీ రుణాల మంజూరుకు గతంలో ఆయా మండల పరిషత్ కార్యాలయాల్లో అధికారులు, జన్మభూమికమిటీ సభ్యులు, బ్యాంకర్లు కలసి ఇంటర్వ్యూ లు నిర్వహించేవారు. ఈ విధానంతో అధికారులతో ను, కమిటీ సభ్యులు, బ్యాంకర్లు కలసి ఇంటర్వ్యూలు నిర్వహించేవారు. ఈ విధానంతో అధికారులతోను కమిటీ సభ్యులతోను సమన్వయం లేకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు కొంతమంది నష్టపోయేవారు. ఎవరికి వారు మంజూరైన యూనిట్లను పంచుకుని వారిదగ్గర బంధువులకు, కావలసిన వారికి రుణాలు మంజూరయ్యేలా బ్యాంకులకు జాబితా పంపించిన సంఘటనలు ఉన్నాయి. దీంతో బ్యాంకర్లకు కూడా తలపోటుగా తయారైంది. ఈ సంవత్సరం లబ్ధిదారులు తమ అప్లికేషన్‌లను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న తరువాత ఎంపీడీవో కార్యాలయం ద్వారా ఆయా గ్రామాలకు చెందిన బ్యాంకులకు పంపిస్తున్నారు. లబ్ధిదారుడు ఏ వ్యాపారం కోసం రుణం మంజూరు చేయాలని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారో ఆ వ్యాపారం తాలూకా ప్రాజెక్టు రిపోర్టు ఆధారంగా బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయనున్నట్టు తెలుస్తోంది.

రూరల్ మండల పరిధిలోని ఒక గ్రామంలో సుమారు 10మంది లబ్ధిదారులు పండ్ల వ్యాపారం కోసమే రుణాలు తీసుకున్నారు. ఇదంతా అధికారులు, కొంతమంది జన్మభూమి కమిటీ సభ్యుల సహకారంతోనే జరిగింది. మండల పరిషత్ కార్యాలయంలో కాకుండా ఆయా గ్రామాల పరిధిలో ఉన్న బ్యాంకులు లబ్ధిదారులకు టైమ్ కేటాయించి బ్యాంకుల్లోనే ఇంటర్వ్యూలు నిర్వహించి రుణాలు మంజూరుచేస్తే పారదర్శకంగా ఉంటుందని కొంతమంది లబ్ధిదారులు వాపోతున్నారు.

రవీంద్రభారతిలో కృష్ణాష్టమి వేడుకలు

రాజమహేంద్రవరం రూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండలం హుకుంపేటలోగల రవీంద్రభారతీ పాఠశాలలో కృష్టాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విచిత్రవేషధారణ సం ప్రదాయ నృత్యాలు కృష్ణుడిపై పాడిన పాటలు అలరించాయి. చిన్నారులతో ఉట్టి కొట్టించే కార్యక్రమం నిర్వహించారు.


చిన్నారులు ఉట్టుకొడుతున్న దృశ్యం

గోదాదేవికి విశేష పూజలు

దివాన్‌చెరువు: దివాన్‌చెరువుసమీపంలో గల ఆగమాశ్రమంలో కొలువై ఉన్న అమ్మవార్లు గోదాదేవి, లక్ష్మీదేవి, కాశీవిశాలాక్షి, అన్నపూర్ణాదేవిలకు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణమాసంలో మూడవ శుక్రవారం సందర్భంగా గోదాదేవి అమ్మవారికి విష్వక్సేనపూజ, మండపారాధన, అభిషేకం అనంతరం అలంకరణ కార్యక్రమాలు ఆలయ అర్చకులు రొంపిచర్ల సత్య శ్రీనివాసాచార్యులు బ్రహ్మత్వంలో జరిగాయి.

లక్ష్మీదేవికి, కాశీ విశాలక్షి, అన్నపూర్ణమ్మ అమ్మవార్లకు విశేష పూజలు, అష్టోత్తర శతనామావళితో కుంకుమార్చనలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

19వ డివిజన్‌లో

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

- మూడు నెలలుగా తాడు కట్టారు
- ఈదురుగాలులకు బెంబేలెత్తుతున్న స్థానికులు
- తుప్పు పట్టి, డ్రెయిన్‌లో అడ్డంగా సపోర్టింగ్ స్తంభాలు
- అధికారుల్లో స్పందన లేదు : కార్పొరేటర్


తుప్పు పట్టి ధ్వంసమైన సపోర్టింగ్ స్తంభం

దేవీచౌక్ (రాజమహేంద్రవరం): ప్రమాదం పొంచి ఉండి బెంబేలెత్తుతున్నా విద్యుత్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నారని 19వ డివిజన్‌లోని ప్రజలు అంటున్నారు. ఈ డివిజన్‌లో పదికిపైగా ఇనుప కరెంటు స్తంభాలు ప్రమాదకర రీతిలో ఉన్నాయి. కళ్యాణ మండపంవద్ద మూడునెలల క్రితం ఇనుప స్తంభం మార్పుచేస్తూ సిమెంట్ స్తంభం వేశారు. ఇనుప స్తంభం మాత్రం అలాగే ఉంచేశారు. ప్రస్తుతానికి రెండింటికీ విద్యుత్ సరఫరా ఉంది. ఇనుప స్తంభం మొదట్లో తుప్పు పట్టిపోవడంతో నివాసాల వైపుగా ఒరిగిపోయింది. ఇది ప్రమాదభరితంగా ఉండడంతో నూతనంగా వేసిన సిమ్మెంట్ స్తంభానికి స్థానికులు తాడు తో కట్టారు. ఈదురుగాలులు, వర్షాలు వచ్చినప్పుడు అక్కడి నివాసితులు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎప్పుడు కరెంటు స్తంభం ఇళ్ళపై పడుతుందో తెలియని దుస్థితి. మూడు నెలలుగా ఇదే పరిస్థితి ఉన్నప్పటికీ విద్యుత్‌శాఖ సిబ్బందికి కానరావడం లేదని స్థానికులు అంటున్నారు. రైల్వేస్టేషన్ ప్రధాన రహదారి కన్నమాంబ గుడి జంక్షన్ వద్ద ఇనుప సపోర్టింగ్ స్తంభం మొదట్లో తుప్పుపట్టి దాదాపుగా విరిగిపోయేలా ఉంది. ఇక్కడే ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఉంది. ఈ సపోర్టింగ్ స్తంభం డ్రెయిన్‌లో ఉండడంతో పెద్ద ప్రవాహానికి పడిపోయే అవకాశం లేకపోలేదు. పోస్టాఫీస్ వీధిలో డ్రెయిన్‌లోనే కరెంటు స్తంభాలు ఉన్నాయి. చిన్న డ్రెయిన్‌లు కావడంతో మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి ఆ మురుగునీరంతా రోడ్లపైనే ఉంటుంది. ఇవన్నీ విద్యుత్ సరఫరా కలిగిన ఇనుప స్తంభాలు, వాటికిగాని నేరుగా విద్యుత్ సరఫరా జరిగితే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి. అనపాలవారి వీధి చివర సుమారు మూడేళ్ల క్రితం చెట్టు పడిన సందర్భంలో ఇనుప కరెంటు స్తంభం అక్కడ నివాసం ఉంటున్న ఇంటికి అడ్డంగా ఆర్చిలా వంగిపోయింది. ఏళ్లు గడుస్తున్నా ఇది అలాగే ఉంది. దీంతో ఆ ఇంట్లో వాళ్లు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ డివిజన్‌లో ఇలాంటి ప్రమాదకర పరిస్థితుల్లో అస్తవ్యస్తంగా ఉన్న ఇనుప కరెంటు స్తంభాలు దాదాపు ప్రతి వీధిలో దర్శనమిస్తున్నాయి.


ఇంటికి అడ్డంగా వంగిన విద్యుత్ స్తంభం

మేమే తాడు కట్టాం



ఇనుప కరెంట్ స్తంభానికి సపోర్టింగ్‌గా తాడు కట్టి మూడు నెలలవుతుంది. ఈ స్తంభం ఇళ్ల వైపుగా ఒరిగిపోవడంతో వర్షాలు, ఈదురుగాలులకు కంటిపై కునుకు ఉండడం లేదు. పిల్లలతో మరీ భయంగా ఉంటుంది. ఈ సమస్యను అధికారులు త్వరగా పరిష్కరించాలి.

-ఈదరాడ సాయిలక్ష్మి, స్థానికురాలు

విద్యుత్ అధికారులలో స్పందన లేదు

డివిజన్‌లో ప్రమాదకరంగా ఉన్న ఇనుప స్తంభాలను తొలగించాలని పలు మార్లు విద్యుత్ అధికారులకు చెప్పాం. అయినా వీటిని తొలగించడంలేదు. వీటికి విద్యుత్ సరఫరా జరిగితే ప్రమాదం ఊహించని రీతి లో ఉంటుంది. కాబట్టి ముందస్తు జాగ్రత్త తీసుకోవలసిన అవసరం ఉంది. ఇప్పటికైనా తుప్పు పట్టిన, డ్రెయిన్‌లలో ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలను తొలగించాలి.

-గొందేశి మాధవీలత, 19వ డివిజన్ కార్పొరేటర్

చర్యలు చేపడతాం

ప్రమాదకరంగా ఉన్న స్తంభాల విషయంలో తనిఖీ చేసి అవసరమైతే తొలగిస్తాం. తుప్పు పట్టిన వాటిని మార్పు చేయడంతోపాటు డ్రెయిన్‌లో ఉన్న వాటిని కూడా మార్చడానికి ప్రయత్నిస్తాం. వీటన్నింటిపై మా పై అధికారులకు నివేదిక సమర్పించి వారి ఆదేశాలకు అనుగుణంగా త్వరితగతిన చర్యలు చేపడతాం.

-మదర్‌షా, ట్రాన్స్‌కో ఏఈ, డీ-3 సెక్షన్


తాడుతో కట్టిన విద్యుత్ స్తంభం


విజయ దుర్గాదేవీ ఆలయంవద్ద హోమం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా విజయదుర్గాదేవీ ఆలయ వార్షికోత్సవం

కడియం: దామిరెడ్డిపల్లి విజయదుర్గాదేవీ అమ్మవారి ఆలయ పదో వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి అమ్మవారికి పసుపు-కుంకుమ పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొర్రా శ్రీను-పద్మిని దంపతులు పీటలపై కూర్చుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గుర్రాల తాతాజీ ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు జరిగాయి. సుమారు పదివేల మందికి అన్నసమారాధన నిర్వహించారు. గ్రామస్థులతో పాటు వివిధ గ్రామాల ప్రజలు వచ్చి అన్నప్రసాదాలు స్వీకరించారు. గ్రామ సర్పంచ్ షేక్ తానీషాబేగం-సిద్దయ్య, ఎంపీటీసీ రంపం గోపాలకృష్ణ, భక్తులు, నర్సరీ రైతులు, గ్రామస్థులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.


అన్నసమారాధనలో పాల్గొన్న భక్తులు

జన్మభూమి కమిటీ సభ్యులకు ఉద్వాసన!

- సంక్షేమ పథకాల అమలుపై ప్రత్యేక దృష్టి

రాజమహేంద్రవరంరూరల్: ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిరుపేదలైన అర్హులకు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న జన్మభూమి కమిటీలకు ఉద్వాసన పలికేందుకు రంగం సిద్ధమవుతుంది. రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి పాలనపై పట్టు బిగిస్తున్నట్టు తెలుస్తోంది. నిన్న మొన్నటి వరకు నిధుల సేకరణకే పరిమితమై అభివృద్ధి కార్యక్రమాలు సంబంధిత అధికారులకు జన్మభూమి కమిటీ సభ్యులకు బాధ్యతలు అప్పగించి పూర్తి స్వేచ్ఛ వారికే ఇచ్చారు. సంక్షేమ పథకాలు అమలు, అభివృద్ధి పనుల పనితీరు, తదితర విషయాలపై ఎమ్మెల్యే గోరంట్ల ఆశించినరీతిలో అమలు జరగకపోవడం, గుర్తించిన ఆయన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు ప్రతి విషయం తన దృష్టికి తీసుకురావాలని అంటున్నట్లు సమాచారం. కోట్లాది రూపాయలు అభివృద్ధి పనులు నిమిత్తం తీసుకువస్తున్నా అవి వేగంగా పనులు జరగకపోవడంపై అధికారులపైన, కొంతమంది జన్మభూమి కమిటీల సభ్యులపైన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నట్టు తెలిసింది. గతంలో ఎస్సీ, బీసీ, ఎస్టీ మైనారిటీ, కాపు కార్పొరేషన్‌లద్వారా మంజూరైన రుణాల విషయంలో ట్రస్ట్రీ కమిటీని ఏర్పాటుచేసి, అధికారులతో సమన్వయపరుస్తూ తానేమీ జోక్యం చేసుకోకుండా అర్హులైన వారందరికీ జనాభా ప్రాతిపదికన ఇవ్వాలనిఆదేశాలు జారీ చేశారు. వీటి అమలు విషయంలో కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా అభివృద్ధి పనులు తదితర విషయాల్లో కూడా నిబంధనలకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలని అధికారులకే పూర్తి స్వేచ్ఛనిచ్చారు. వీటి అమలు కూడా ఆశించినరీతిలో కనపడడంలేదు. దీంతో ఎమ్మెల్యే గోరంట్ల రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం పరిధిలోని ముఖ్యంగా రూరల్ మండలంలో, గ్రామాల్లో ఏ రోడ్డు ఎక్కడి నుంచి ఎక్కడికి వేస్తున్నారు అది ప్రజలకు ఎంత అవసరమో, అదేవిధంగా హౌసింగ్ లబ్ధిదారులు, కార్పొరేషన్ రుణాలు మంజూరు తదితర వాటి జాబితాను తాను పరిశీలించిన మీదటే ముందుకు సాగాలని అధికారులను ఆదేశించినట్టు తెలిసింది. డిసెంబర్ చివరి నాటికి అభివృద్ధి విషయంలోను, సంక్షేమ పథకాలు అమలు విషయంలోను జిల్లాలోనే మొదటిస్థానంలో ఉండేలా ప్రణాళికలు తయారు చేస్తున్నారు.

మునకలో ముసలమ్మ ఆలయ ప్రాంతం

- డ్రైను సదుపాయం కల్పించాలని స్థానికుల వినతి


రోడ్లపై ప్రవహిస్తున్న మురుగునీరు

కడియం: కడియపులంక ముసలమ్మ అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతం శుక్రవారం మధ్యాహ్నం కురిసిన వర్షంతో పూర్తిగా నీట మునిగింది. లోతట్టు ప్రాంతం కావడం ఎవరికి వారు తమ తమ ఇళ్ల వద్ద మెరక చేసుకోవడంతో ఈ పరిస్థితి తలెత్తిందని, కొద్దిపాటి చినుకులనే తమ ప్రాంతం పూర్తిగా నీటమునిగిపోతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమకు డ్రైను సదుపాయం కల్పించి ఈ సమస్యను తప్పించాలని స్థానికులు పెద్దిరెడ్డి శ్రీను, చెక్కపల్లి వీరన్న, వీది వెంకటరామారావు, వెంకన్న తదితరులు కోరుతున్నారు. వర్షం వచ్చిన తరువాత తమ ప్రాంతంలో నీరు రెండు, మూడు రోజులు నిల్వ ఉండిపోతుందని దీంతో తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.


కడియపులంక ముసలమ్మ ఆలయం సమీపంలో రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపునీరు